

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం

: fb.com/vaartha Digital

Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

23-7-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 172 పేజీలు: 16 వెల: 6.50

**ఉభయ సభల్లో విపక్షాల ఆందోళనలు**

**గాజాలో యుద్ధం ఆగాలని 25 దేశాల సంయుక్త ప్రకటన**

5లో



## సంక్షేమ హాస్టళ్లు ఇలాగేనా?

### సోషల్ వెల్ఫేర్, బిసి, గురుకుల హాస్టళ్లలో ఏమిటీ దుస్థితి?

### కోట్లలో వ్యయం ఏమవుతోంది?

### పనులన్నీ కాంట్రాక్టర్ల లబ్ధికోసమేనా?

### పరిస్థితులపై నివేదిక ఇవ్వాలని సిఎస్‌కు హైకోర్టు ఆదేశం

**విజయవాడ,జూలై22,ప్రభాతవార్తప్రతినిధి:** సాంఘిక సంక్షేమ, బిసి, గురుకుల హాస్టల్స్‌లో వసతుల లేమిపై హైకోర్టు అసహనం వ్యక్తం చేసిందిజ హాస్టల్స్‌లో పరిస్థితులు చక్కదిద్దలేదంటూ అధికారులపై మండిపడింది. ఈ విషయంలో ఏమీ తెలియనట్లు ఎలా మిన్నకుండి పోతున్నారని ప్రశ్నించింది. ఏటా ప్రభుత్వంచేసే కోట్లాది రూపాయల ఖర్చులు ఎక్కడికి వెళుతున్నాయనే సందేహాన్నివ్యక్తంచేసింది. కాంట్రాక్టర్ల లబ్ధి కోసమే >>2

# పంటల వివరాలపై శాటిలైట్ సర్వే

## ల్యాండ్ రీసర్వే తర్వాత వ్యవసాయ రికార్డుల నవీకరణ

### 47 లక్షలు పైగా 'అన్నదాత సుఖీభవ' లబ్ధిదారుల ఇ-కెవైసి పూర్తి

### త్వరలో సాగునీటి సంఘాలతో వర్చువల్ సమావేశాలు

### జలవనరుల అధికారులతో సమీక్షలో సిఎం చంద్రబాబు



మంగళవారం సచివాలయంలో వ్యవసాయ, జలవనరుల శాఖపై సమీక్షిస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూలై22,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయరంగంలో ఆధునాత పద్ధతులను అవలంబిద్దాం,అన్ని రకాల పంటల్లో అత్యధిక దిగుబడులు సాధిద్దామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఉద్యాన పంటలను విస్తరిద్దామన్నారు. రాష్ట్రమంతటా ఏ సర్వే నెంబర్ భూమిలో ఏ పంటలు పండిస్తున్నారనే పంటల వివరాలు శాటిలైట్ సర్వే ద్వారా సేకరించాలని అధికారులను ఆదేశించారు. తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం భలభద్రాపురంలో చేపట్టిన శాటిలైట్ సర్వేతో సమగ్ర సమాచారం వెల్లడైందన్నారు. క్షేత్ర స్థాయిలో సేకరించిన సమాచారం, శాటిలైట్ సర్వే సమాచారం సరిపోల్చాలని స్పష్టం చేశారు. ఒక ప్రాంతంలో ఒకే తరహా పంటలు వేసేలా రైతులకు దిశా నిర్దేశం చేయాలని చెప్పారు. రైతు సేవా కేంద్రం నుంచి ఈ మేరకు నిరంతరం సూచనలు, సహకారం వారికి అందించాలన్నారు. రీసర్వే అనంతరం రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన జరిగిన తర్వాత వ్యవసాయ రికార్డులు కూడా నవీకరించాలని అధికారులను ముఖమంత్రి ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో వ్యవసాయం, అనుబంధ రంగాలపై సిఎం చంద్రబాబు సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. నాలుగు గంటలకు పైగా వ్యవసాయంఅనుబంధ రంగాలపై లోతైన చర్చజరిపి... రైతులకు మేలు చేసేలా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అలాగే, జలవనరులశాఖ అధికారులతోనూ సమీక్షనిర్వహించి నీటి నిర్వహణపై మార్గదర్శకాలు జారీ చేశారు.

**రైతులకు సహకారానికి ఎఐ చాట్ బోట్**

పంటల ప్రణాళిక, ఉత్పత్తులకు విలువ జోడింపు, రైతులకు సహకారం అందించేందుకు ఏఐ చాట్ బోట్ వినియోగంపై సమీక్షలో చర్చించారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా రైతులకు అవసరమైన సమాచారాన్ని వారికి అందేలా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మరోవైపు ఇప్పటి వరకూ 47,41,792 మంది రైతుల వివరాలతో అన్నదాత సుఖీభవ పథకం కింద ఇకెవైసి పూర్తయిందని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఇ పంట ద్వారా అర్హులను గుర్తించాలని, రాష్ట్రంలోని ప్రతీ రైతుకు ఈ పథకం ద్వారా ఆర్థిక సాయం అందాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సూచించారు. వ్యవసాయరంగం అభివృద్ధికి తాను అత్యధిక ప్రాధాన్యత ఇస్తానని... త్వరలో సాగునీటి సంఘాలతో >>2



మంగళవారం రాష్ట్రపతిని కలుసుకున్న రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నారాయణ్‌సింగ్

## బీహార్ జెడి (యు) నేతకే ఉపరాష్ట్రపతి!

### రాజ్యసభ ప్రస్తుత డిప్యూటీ చైర్మన్ హరివంశ్‌కే దక్కే అవకాశం

**న్యూఢిల్లీ, జూలై 22:** ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ తన పదవికి రాజీనామా చేశారు. మరో రెండేళ్ల పదవీకాలం ఉన్నప్పటికీ ఆయన కుర్చీని ఖాళీ చేశారు. ఆరోగ్య కారణాలను పేర్కొంటూ రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపించారు. రాజ్యాంగంలోని 67(ఎ) అధికరణ కింద ఇది తక్షణమే అమలులోకి వస్తుందని తెలిపారు. ఈ నేపథ్యంలో తదుపరి ఉపరాష్ట్రపతి ఎవరనే అంశంపై విస్తృతంగా చర్చ జరుగుతున్నది. అధికార పార్టీ పలువురు పేర్లను పరిశీలిస్తున్నట్లు తెలుస్తున్నది. బిజెపితోపాటు ఎన్డీయే పక్షాలకు చెందిన నేతకూ ఈ పదవి దక్కనుందని సమాచారం. ఈనేపథ్యంలో జనతాదళ్ (యునైటెడ్) ఎంపి, రాజ్యసభ డిప్యూటీ >>2



### భవిష్యత్తులో నటిస్తానో లేదో చెప్పలేను, సిఎంతో సంప్రదించాకే ఏ నిర్ణయమైనా.. పారదర్శకంగా ఉండాలన్నదే నా అభిమతం, ప్రజలు బుద్ధి చెప్పినా జగన్‌లో మార్పు రావడంలేదు మీడియాతో డి.సిఎం పవన్ కళ్యాణ్

# నా ప్రాధాన్యత రాజకీయాలే

**విజయవాడ,జూలై22,ప్రభాతవార్తప్రతినిధి:** ఏ విషయంలోనైనా నిక్కచ్చిగా తాను ఉంటానని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు. తాను విధానాలకు కట్టుబడి ఉంటానన్నారు. రాజకీయాల్లో పారదర్శకతే తనకు ఇష్టమన్నారు. మంగళవారం ఎపి సచివాలయంలో పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడారు. రాజకీయాంశాలపైన,తన కొత్త సినిమా హరిహర వీరమల్లు చిత్రం ప్రమోషన్స్‌పై ఆయన మాట్లాడారు,సినిమాలకు సంబంధించి తాను తీసుకునే ప్రతి నిర్ణయం ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టిలో పెడతానన్నారు. ఆయన అభిప్రాయాలను గౌరవించే దిశలో తన నిర్ణయాలుంటాయన్నారు. గత ఎన్నికల్లో ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పినప్పటికి మాజీ ముఖ్యమంత్రి జగన్‌లో మార్పు రావడంలేదన్నారు.

ఇక హరిహర వీరమల్లు చిత్రం కోసం కష్ట పడి పని చేసాను. నేను రాజకీయాల్లోకి వెళ్లినందున సినిమాలు ఏదో తూతూ మంత్రగా చేస్తాడని అనుకోవద్దని ఇందులో చాలాకష్టపడ్డాను. కెరీర్ ప్రారంభంలో ఎలా చేశానో ఇప్పుడు కూడా మార్షల్ ఆర్ట్స్ కోసం అంతేకష్టపడ్డా. అయితే కొన్నేళ్లుగా సినిమాలకు దూరంగా ఉండడం వల్ల బాడీ ఫ్లెక్సిబిలిటీ పోయింది. శరీరం సహకరించలేదు. అయినా శ్రమించా. క్లైమాక్స్‌ను నేనేకొరియోగ్రఫీ చేసి డిజైన్ చేశానుఅని పవన్ చెప్పారు. జగన్ పాలనలో ఎన్నో కుటుంబాలు మద్యం కారణంగా బలయ్యారన్నారు. జనసేన పార్టీ కార్యాలయానికి అనేక మంది బాధితులు వచ్చారన్నారు. ఇప్పుడు మద్యం కుంభకోణంలో అనేక మంది అరెస్టు అవుతున్నారని తెలిపారు. ఒకవైపు నిధులుతినేశారు.. జనం ప్రాణాలు తీశారని ధ్వజమెత్తారు. ఇంకా బెదిరింపుల ధోరణితో జగన్, వైసీపీ నేతలు మాట్లాడుతున్నారని పవన్ కల్యాణ్ ఫైర్ అయ్యారు. ఇటువంటి కాగితపు బెదిరింపులకి ఎవరూ భయపడరని.. ఇలాంటి తాటాకు చప్పుళ్లు చాలా చూశామని హెచ్చరించారు. ఎన్నో పోరాటాలుచేసి ఇక్కడ నిలబడ్డామని.. ఇంతటి ప్రజాతీర్పుతో అధికారంలోకి వచ్చామని ఉద్ఘాటించారు. అవినీతి, అడ్డగోలుగా వ్యవహరించి కూడా ఇంకా ఎందుకు అరుస్తున్నారని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వారి అరుపులను పట్టించుకోదని చెప్పుకొచ్చారు. వాళ్ల రప్పా రప్పా అంటే తాము మెడలు కోయించుకోవడానికి సిద్ధంగా లేమని హెచ్చరించారు. వాళ్లు కోస్తామంటే తాము మరోవైపు నుంచి మెడ చూపిస్తామా..? అని ప్రశ్నించారు. రాజధాని అమరావతి భూ సమీకరణపై తన నిర్ణయాన్ని ఇప్పటికే సిఎం చంద్రబాబుకి చెప్పానన్నారు. సిఎం కూడా తన అభిప్రాయంతో ఏకీభవించారని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. అందరిని ఒప్పించి వాళ్లనుకూడా భాగస్వాములుగా చేసి ముందుకు వెలుదామని >>2

## రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు

### జనజీవనం అస్తవ్యస్తం

**విజయవాడ, జూలై 22,ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం భారీ వర్షాలు కురుస్తున్నాయి. విజయవాడ నగరంలో మంగళవారం జోరు వాన కురిసింది. రోడ్లపై వాన నీరు చేరి వాహనచోదకులకు, పాదచారులకు ఇబ్బంది కలిగింది. నగరంలోని లోతట్టు ప్రాంతదారుల్లో వాన నీరు చేరింది. దీంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. ఏలూరు, గుంటూరు, రాజమండ్రి, కాకినాడ, శ్రీకాకుళం, విజయనగరం, భీమవరం నగరాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు పడ్డాయి. అల్లూరి సీతారామరాజు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్‌టిఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో కొన్నిచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు పడ్డాయి.. మిగతా జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడ్డాయి. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు పడుతున్నాయి. దీంతో పంట సాగు పనులు ఊపందుకున్నాయి. పశ్చిమ గోదావరి జిల్లా ఆచంటలో ఆదివారం రాత్రి కురిసిన భారీవర్షంతో ఎట్టకేలకు సార్వా సాగుకు రైతులు శ్రీకారం చుట్టారు. మొగల్తూరు మండలంలో చిరుజల్లులు కురుస్తున్నాయి. పెనుమంట్రలో చిరుజల్లులు పడుతున్నాయి. వాతావరణం చల్లబడడంతో జనం ఉపశమనం పొందారు. >>2



మంగళవారం ఉండవల్లిలో అధికారులతో సమీక్ష జరుపుతున్న మంత్రి లోకేష్

## మంగళగిరిపై ఐటి కంపెనీల ఆసక్తి!

### రెండోవిడత ఇళ్ల పట్టాల పంపిణికి చర్యలు

### నియోజకవర్గ వ్యాప్తంగా 10 వేల టిడ్కో ఇళ్ల నిర్మాణం

**మంగళగిరి, జూలై 22, ప్రభాతవార్త:** ఐటి, ఇతర కంపెనీలు మంగళగిరికి వచ్చేందుకు ఆసక్తి చూపిస్తున్నాయని, భవిష్యత్‌లో 50వేల మంది పనిచేసేందుకు అవకాశం ఉందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి నియోజకవర్గ వ్యాప్తంగా చేపట్టిన పలు అభివృద్ధి పనుల పురోగతిపై ఉండవల్లి నివాసంలో అధికారులతో మంత్రి సమీక్షి ంచారు. వివిధ పనుల పురోగతిని అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈసందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. మంగళగిరికి ఐటీ, నాన్ ఐటీ కంపెనీలు వచ్చేందుకు ఆసక్తి చూపిస్తున్నాయని, ఇందుకు అవసరమైన మౌలిక వసతుల కల్పనపై అధికారులు దృష్టిసారించాలన్నారు. మంగళగిరిలో వివిధ ప్రభుత్వ భూముల్లో దశాబ్దాలుగా నివాసం ఉంటున్నవారికి రెండో విడతలో 2వేల ఇళ్ల పట్టాల పంపిణీకు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు.

మిగిలిన ఇళ్ల పట్టాల విషయంలోనూ పనులను వేగవంతం చేయాలని సూచించారు. నియోజకవర్గ వ్యాప్తంగా 10వేల టిడ్కో ఇళ్ల నిర్మాణం!ప్రజలు నివసించేందుకు అనుకూలంగా వివిధ ప్రాంతాల్లో నియోజకవర్గవ్యాప్తంగా 10వేల టిడ్కో ఇళ్లను నిర్మించాల్సిన అవసరం ఉంది. >>2

## మాజీమంత్రి నారాయణ స్వామిని వీడియోకాల్‌తో విచారణ

**విజయవాడ, జూలై 22,ప్రభాతవార్త ప్రతినిధి:** ఎక్సైజ్ శాఖ మాజీ మంత్రి నారాయణస్వామిని సిట్ బృంద వీడియో కాల్ ద్వారా విచారించినట్లు సమాచారం. తాను అనారోగ్యం కారణంగా విచారణకు రాలేనని నారాయణస్వామి స్పష్టం చేసిన సందర్భంలో సిట్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెబు తున్నారు. ప్రభుత్వం దుకాణాలు తీసుకొస్తే మద్యం వినియోగంతగ్గుతుందని, ప్రజలను మద్యంనుండి దూరం చేయవచ్చుని తనకు చెప్పారని అంతకుమించి నూతన మద్యం విధానం గురించి తనతో ఏమీ చర్చించలేదు' అని గత ప్రభుత్వహయాంలోఎక్సైజ్‌శాఖ మంత్రిగా పనిచేసిన కె.నారాయణ స్వామి సిట్ >>2

**తిరుమలలో అన్ని వసతులతో విశ్రాంతి కేంద్రాలు**

**శ్రీవారి సేవ విస్తరణకు నలుగురు కోఆర్డినేటర్లు**

**రూ.4.35కోట్లతో ఒంటిమిట్టరామాలయంలో నూతన అన్నదాన భవనం**

**టిటిడి బోర్డు కీలక నిర్ణయాలు**

## వైకుంఠమ్-3 క్యూకాంప్లెక్స్ నిర్మాణంపై నిపుణుల కమిటీ!

**తిరుమల,జూలై 22ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి వస్తున్న భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరుగుతున్న నేపథ్యంలో వైకుంఠమ్ 3 క్యూకాంప్లెక్స్ నిర్మాణం అవసరాన్ని పరిశీలించేందుకు నిపుణులతో టిటిడి కమిటీ వేయనుంది. ఈ కమిటీ క్షుణ్ణంగా ఇప్పుడున్న పరిస్థితులను అంచనావేసి, ఆలయం వెలుపల క్యూలైన్లను నియంత్రించేందుకు అధ్యయనం చేయనుంది. ఆ తరువాత సమర్పించే నివేదిక ఆధారంగా భవిష్యత్ అవసరాల దృష్ట్యా తిరుమలలో వైకుంఠమ్ 3 క్యూకాంప్లెక్స్ నిర్మాణం చేపట్టేందుకు టిటిడి పాలకమండలి నిర్ణయం తీసుకోనుంది. ఇప్పటికే తిరుమలలో భక్తుల రద్దీ విపరీతంగా పెరుతుండటంతో అందుకు అనుగుణంగా భక్తుల సౌకర్యార్థం వివిధ ప్రాంతాల్లో లాంజ్‌ల తరహాలో విశ్రాంతి కేంద్రాలు ఏర్పాటుచేయనుంది. అనువైన నిర్మాణాలు చేపట్టడంపై కన్సల్టెన్సీలతో కమిటీ ఏర్పాటు కానుంది. లక్షలాదిగా తరలివస్తున్న భక్తులకు ఇతోధికంగా సేవలందిస్తున్న శ్రీవారిసేవ స్వచ్ఛంద సేవను మరింత విస్తరించి పటిష్టంగా అమలు చేసేందుకు నలుగురు >>2



మంగళవారం తిరుమల అన్నమయ్యభవనంలో జరిగిన టిటిడి పాలకమండలి సమావేశం దృశ్యం

## గ్రామాలకు కొత్త పేర్లు!

### మార్పుల పరిశీలనకు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు

**విజయవాడ,జూలై22,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో జిల్లాలు, మండలాలు, గ్రామాల సరిహద్దులు పేర్ల మార్పులు, చేర్పుల కోసం రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ అంశంపై అధ్య యనం చేసేందుకు మంత్రి వర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది. స్థానిక ప్రజలు, ప్రజా ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. దీనిలో సభ్యులుగా ఏడుగురు మంత్రులను నియమించింది. వీరిలో అనగాని సత్య ప్రసాద్, పొంగూరు నారాయణ, వంగలపూడి అనిత, బిసి జనార్దన్ రెడ్డి, నిమ్మల రామానాయుడు, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్‌లు ఉన్నారు. ఈ కమిటీకి కన్వీనరుగా రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వ్యవహరిస్తారని ఉత్తర్వుల్లో ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ ఉప మంత్రివర్గ ఉపసంఘంలోని మంత్రులు పరిపాలనా సౌలభ్యం కోసం తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. జిల్లా, రెవెన్యూ డివిజన్, మండల సరిహద్దుల మధ్య దూరాన్ని పరిగణనలోకి తీసుకోవాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో సూచించింది. సరిహద్దులు నిర్ణయించే ముందు స్థానిక ప్రాంతంచారిత్రక,సాంస్కృతికనేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకో వాలి. సామాజిక, ఆర్థిక,అభివృద్ధి కోసం అంతరాలు లేని విధంగా ప్రాంతాలను నిర్దేశించాలని పేర్కొంది. సరిహద్దులు, పేర్లపై ప్రజలు,ప్రజా ప్రతినిధులు నుంచి వచ్చిన సూచనలు, అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలని దిశా నిర్దేశం చేసింది.

## తోతాపురి మామిడి రైతుకు భారీ ఊరట

### క్వింటా మామిడికి మార్కెట్ ఇంటర్వెన్షన్ ధర రూ. 1490

**విజయవాడ,జూలై 22,ప్రభాతవార్త ప్రతినిధి:** తోతాపురి మామిడి రైతులకు ఉపశమనం లభించింది. క్వింటా మామిడికి మార్కెట్ ఇంటర్వెన్షన్ ధరను రూ.1490గా నిర్ణయిస్తూ కేంద్రం నుంచి ప్రకటన వెలువడింది. 50-50 నిష్పత్తిలో కేంద్రం, ఎపి ప్రభుత్వం మార్కెట్ ఇంటర్వెన్షన్ ధరను చెల్లించనున్నాయి. నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ కానుంది. 2025-26 సంవత్సరానికి ఎంఐసికింద ధరల లోపం చెల్లింపు (పిడిపి)ను కేంద్రం ఆమోదించించింది. కేంద్రం నిర్ణయంతో ఎపిలో 1.62 లక్షల మెట్రిక్ టన్నుల మామిడి కొనుగోలుకు అవకాశం లభించినట్లైంది. మామిడి రైతులకు క్వింటాల్‌కు రూ.1,490.73లు చెల్లించనున్నారు. కేంద్రం, ఎపి ప్రభుత్వం సగం,సగం నిష్పత్తిలో ఈ మద్దతు ధర చెల్లించనున్నాయి. కేంద్రం నిర్ణయంతో తోతాపురి రైతుకు భారీ ఊరట లభించే >>2



తోటలో ఆరబోసిన తోతాపురి మామిడి కాయలు

## నకిలీ మద్యం ముఠా పట్టివేత

### 36 మంది అరెస్టు, 2200 లీటర్ల అక్రమ స్పిరిట్ స్వాధీనం

**విజయవాడ, జూలై 22, ప్రభాతవార్త ప్రతినిధి:** నకిలీ మద్యంవ్యాప్తిని అడ్డుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ శాఖ నిర్వహిస్తున్న ప్రత్యేక దాడుల ఫలితంగా భారీవిజయం నమోదు అయ్యింది. ఆధునీకరించిన నిఘా వ్యవస్థ, డేటా విశ్లేషణ ఆధారంగా చేపట్టిన చర్యల్లో ముప్పై ఆరు మందిని అరెస్టు చేయడంతో పాటు రెండు వేల రెండు వందల ముప్పది రెండు లీటర్లకు పైగా అక్రమ స్పిరిట్, నకిలీ మద్యం బాటిళ్లు, లేబుళ్లు, ప్యాకింగ్ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వం ప్రధానంగా ప్రజారోగ్యం, నాణ్యమైన మద్యం సరఫరాపై దృష్టి సారించగా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పలుమార్లు నకిలీ మద్యం నిర్మూలనపై పూర్తిస్థాయి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ నేపథ్యంలో మంత్రి కొల్లు రవీంద్ర, ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ మీనా ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిఘా చర్యలు చేపట్టారు. నిఘా వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు డేటా ఆధారంగా స్పిరిట్ వినియోగంలో అనుమానాస్పద మార్పులను గుర్తించి ప్రత్యేక దాడులు నిర్వహించారు. జూన్ నెల 23 >>2

23-7pg2exHMNWJQE.qxd:23-7pg2exHMNWJQE.qxd 1/1/02 6:48 AM Page 1





మంగళవారం తిరువనంతపురంలో మాజీ సిఎం అచ్యుతానందన్ భౌతిక కాయంవద్ద నివాళులర్పిస్తున్న కేరళ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్, సిఎం పినరై విజయన్

## రైల్వే పరీక్ష పేపర్ లీకేజీ కేసులో 8 మందికి జైలు

### సిబిఐ ప్రత్యేక న్యాయస్థానంలో నేరారోపణలు రుజువు

**గుంతకల్లు రైల్వే, జూలై 22, ప్రభాత వార్త:** రైల్వే పరీక్ష పేపర్ లీకేజీ కేసులో 08 మంది రైల్వే సిబ్బందిపై నేరారోపణలు రుజువు కావడంతో ఐదేళ్ల జైలుశిక్ష, ఒకొక్కరు రూ.5లక్షల రూపాయల జరిమానా విధిస్తూ అహ్మదాబాద్ సిబిఐ ప్రత్యేక న్యాయమూర్తి తీర్పు ఇచ్చినట్లు తెలిసింది.

## మద్యం కేసు నిందితులకు రిమాండ్ పొడిగింపు

**విజయవాడ,జూలై22,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ మద్యం కుంభ కోణం కేసులో నిందితులకు విజయవాడ ఎసిబి కోర్టు రిమాండ్‌ను పొడిగించింది. ఆగస్టు1 వరకు రిమాండ్‌ను పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఈ కేసులో 11 మంది నిందితులకు రిమాండ్ ముగియడంతో సిట్ అధికారులు మంగళవారం కోర్టులో హాజరు పర్చారు.ఇరు పక్షాల వాదనలు విన్న కోర్డు నిందితులు చెవిరెడ్డి భాస్కరరెడ్డి, గోవిందప్ప బాలాజీ, ధనుంజయరెడ్డి, సజ్జల శ్రీధర్‌రెడ్డి సహా 11 మందికి రిమాండ్ పొడిగించింది.

## ప్రకాశం బ్యారేజికి కొనసాగుతున్న వరద

**విజయవాడ,జూలై 22,ప్రభాతవార్త ప్రతినిధి:** భారీ వర్షాల నేపథ్యంలో ప్రకాశం బ్యారేజీకి స్థానిక వరద నీరుచేరుతోంది. దీంతో జలవనరుల శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. ప్రకాశం బ్యారేజ్ ఇన్‌ఫ్లో 20,478 క్యూసెక్కులు కాగా,25 గేట్లు అడుగు మేర ఎత్తి దిగువకు 18,125 క్యూసెక్కులు,కాల్వలకు 2,623 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ఇదే సందర్భంగా బ్యారేజీ బ్రాంచ్ కెనాల్స్‌కు నీటి విడుదల చేసారు.

## ఎసిబి కోర్టులో భావోద్వేగానికి గురైన చెవిరెడ్డి

**విజయవాడ,జూలై22,ప్రభాతవార్తప్రతినిధి:** ఎసిబి కోర్టులో తన వాదనలు వినిపించుకునే క్రమంలో తుడా మాజీ చైర్మన్, చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి భావోద్వేగానికి లోనయ్యారు. తన తండ్రి, తన సోదరుడు మద్యం కారణంగానే చనిపోయారని న్యాయాధికారికిచెప్పిన చెవిరెడ్డి.. తనను మద్యం వ్యాపారం చేయవద్దని తండ్రి చెప్పినట్టు వెల్లడించారు. తండ్రి, తమ్ముడు చనిపోవడంతోనే తాను లిక్కర్ జోలికి వెళ్లలేదని, చేయని తప్పుకు శిక్షణ అనుభవిస్తున్నందుకు బాధగాఉందని ఎమోషనల్ అయ్యారు.



మంగళవారం న్యూఢిల్లీలో కన్వరియ యాత్రలో పాల్గొన్న ఢిల్లీ సిఎం రేఖాగుప్త

## మంగళగిరిపై ఐటి కంపెనీల ఆసక్తి!

>> ఇందుకు అవసరమైన స్థల సేకరణపై అధికారులు దృష్టి సారించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలో అందుబాటులో ఉన్న భూముల వివరాలను ఈ సందర్భంగా అధికారులు మంత్రికి వివరించారు. తాడేపల్లి రిటైనింగ్ వాల్, మంగళగిరి లక్ష్మీ ౖ నరసింహస్వామి దేవాలయం అభివృద్ధి, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్క్, సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, మోడ్రన్ లైబ్రరీ, పార్కులు, స్మశాన వాటికలు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణ పనులపైనా మంత్రి సమీక్షి ంచారు. ఈ సమావేశంలో గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ౖ, జాయింట్ కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సిన్హా, దేవాదాయ శాఖ కమిషనర్ కె.రామచంద్ర మోహన్, జిల్లా పరిషత్ సీఈవో జ్యోతిబసు తదితరులు పాల్గొన్నారు.

# నా ప్రాధాన్యత రాజకీయాలే

>> చెప్పానని.. అందుకు సిఎం కూడా ఒప్పుకున్నారని తెలిపారు. మనం అమరావతి ఏకైక రాజధాని అని చెప్పి అధికారంలోకి వచ్చామని గుర్తుచేశారు. అందుకనే వివాదాలు చేయకూడదని చెప్పానని అన్నారు. తమ ప్రభుత్వానికి ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమని ఉద్ఘాటించారు.

తన తాజా సినిమా ప్రమోషన్లలో ఉన్నానన్నారు. హరిహర వీరమల్లు ప్రమోషన్స్ కోసం పవన్ కళ్యాణ్ రంగంలోకి దిగి ప్రమోషన్స్ చేస్తున్నారు.. పవన్ సినిమా గురించి . ఈ క్రమంలో మీడియా అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. మంచి సినిమా కథలు వస్తే నిర్మాతగా వ్యవహారిస్తానని.. ఈ అంశాలన్నీ కూడా సిఎం చంద్రబాబుకు కూడా చెప్పానని గుర్తుచేశారు. సిఎంకు చెప్పిన అనంతరమే సినిమాల గురించి నిర్ణయాలు తీసుకున్నానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఈ క్రమంలో మీడియా అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.

జానీ ఫ్లాప్ గురించి అడగ్గా పవన్ సమాధానమిస్తూ.. నేను చిరంజీవి తమ్ముడు అయి ఉండి, అప్పటికి హిట్స్‌లో ఉన్నా జానీ ఫ్లాప్ అయ్యాక డిస్ట్రిబ్యూటర్స్, ఫైనాన్షియర్స్ నా ఇంటి మీదకు వచ్చేసారు డబ్బులు కోసం. అది సినిమా రిలీజయి అయిదు రోజులు, పది రోజుల తర్వాత కూడా కాదు. ఫస్ట్ షో పడింది బాగోలేదు అనగానే వచ్చేసారు సినిమా ఆడట్లేదు, మా డబ్బులు పోయాయి అని. అప్పుడు హిట్ అయితే నాకేం ఇచ్చారా అనే ప్రశ్న నామైండ్‌లో వచ్చింది. కానీ అక్కడ అది ఆలోచించరు. దానిని నేను కంప్లైంట్ చేయను. అప్పుడు అన్ని ఆర్థిక బంధాలే అని అనిపించింది. అప్పుడు నా రెమ్యునరేషన్ వెనక్కి ఇచ్చేసాను. సినిమా ఫ్లాప్ అయితే బాధపడమని ఇండైరెక్ట్‌గా చెప్పారు. అప్పుడు నేను ఒంటరిగా ఉన్నాను. ఆ సమయంలో 15 లక్షలు అప్పు చేశాను అవన్నీ క్లియర్ చేయడానికి. ఆ అనుభవం నన్ను బలమైన వ్యక్తిగా మార్చింది. జానీ ఫెయిల్యూర్ నాకు పాలిటిక్స్‌లో హెల్ప్ చేసింది. 2019లో ఓడిపోతే ఆ రోజులే గుర్తొచ్చాయి. ఫెయిల్యూర్ అనేది లైఫ్‌లో ఒక పార్ట్ అంతే అని అన్నారు. నా ప్రయారిటీ రాజకీయాలే ప్రస్తుతం. సినిమా నా లైఫ్‌లో భాగం. ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాతర్వాత యాక్టింగ్ చేస్తానో లేదో తెలీదు. కానీ నిర్మాతగా నా పవన్ కల్యాణ్ క్రియేటివ్ వర్క్స్ మీద మాత్రం సినిమాలు చేస్తాను అని తెలిపారు.

# శాటిలైట్ సర్వే

>> వర్చువల్ సమావేశాలు నిర్వహించి వారితో నేరుగా మాట్లాడతానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మరోవైపు ఖరీఫ్ సీజన్‌లో దక్షిణ కోస్తాలోని కొన్ని జిల్లాలు మినహా రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాల్లో సాధారణ వర్షపాతం నమోదైనట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. కృష్ణా, గోదావరి, వంశధార బేసిన్‌లలో ప్రధాన ప్రాజెక్టులు నిండుగా ఉన్నాయని.. సమృద్ధిగా కురుస్తున్న వర్షాలతో రాష్ట్రంలో సాగు విస్తీర్ణం కూడా పెరిగిందని తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్‌లో రాష్ట్రంలో 9.90 లక్షల హెక్టార్లలో వివిధ పంటల సాగు జరుగుతోందని చెప్పారు. అయితే, వర్షాధారంగానే పంటలు పండించేలా పంట కాలాన్ని ముందుకు తీసుకురావాలని ముఖ్యమంత్రి సూచించారు.

**ఎరువులు, పురుగుమందుల వినియోగం తగ్గాలి**

రాష్ట్రంలో ఎరువులు, పురుగుమందులను అవసరానికి మించి వినియోగిస్తున్నారని... ఈ కారణంగా భూసారం తగ్గిపోతోందని... ఎరువులు, పురుగు మందులు ఏమేరకు వాడాలో రైతులకు వివరించి... వాటిని అధికంగా వినియోగించకుండా నియంత్రించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ఎరువుల వినియోగం తగ్గించి ప్రకృతి సేద్యం దిశగా ప్రోత్సహించాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 36.71 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు వినియోగించగా, అంతకుముందు ఏడాదితో 12 శాతం మేర తగ్గిందని అధికారులు వెల్లడించారు. అలాగే, 202425లో 1,733 మెట్రిక్ టన్నుల పురుగుమందులు రాష్ట్రంలో వినియోగం జరిగిందని తెలిపారు. అయితే, ఆర్గానిక్‌బయో ఫెర్టిలైజర్ల వినియోగంపై అవగాహన పెంచాలని ముఖ్యమంత్రి చెప్పారు.

**పొగాకు, మామిడి కొనుగోళ్లపై కలెక్టర్లకు ఆదేశాలు**

ఈ సీజన్‌లో వ్యవసాయ అధికారులను ఇతర వ్యవసాయేతర విధులకు వినియోగించొద్దని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షలో పాల్గొన్న జిల్లా కలెక్టర్లను ముఖ్యమంత్రి ఆదేశించారు. హెచ్డీ బర్లీ, మ్యాంగో రైతులకు చెల్లింపులపైనా సీఎం మాట్లాడారు. మార్క్ ఫెడ్ నుంచి రెండు విడతల్లో బకాయిలు చెల్లించాలని సూచించారు. ఆగస్టు 20 లోగా హెచ్డీ బర్లీ పొగాకు కొనుగోళ్లు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. తోతాపురి మామిడి కొనుగోళ్లపై ఆయా జిల్లా కలెక్టర్లతో మాట్లాడిన ముఖ్యమంత్రి ఆగస్టు 15 లోగా మామిడి రైతులకు కూడా డబ్బులు చెల్లించాలని చెప్పారు. విలువ జోడింపులో భాగంగా కవర్ బ్యాగుల్లో పండించిన తోతాపురి మామిడి పళ్ల నాణ్యతను సీఎం పరిశీలించారు. టేబుల్ వెరైటీ పండించడం ద్వారా దేశీయంగా, పల్ప్ లాంటి ఉత్పత్తులతో విదేశాలకు ఉత్పత్తులు పంపేందుకు కార్యాచరణ చేపట్టాలన్నారు. రైతుల నుంచి కొనుగోళ్లు జరపని కంపెనీలపైనా కఠినంగా వ్యవహరించాలని చెప్పారు.

# యుఎఇ ఆర్థిక మంత్రితో సిఎం చంద్రబాబు భేటీ

**విజయవాడ,జూలై22,ప్రభాతవార్తప్రతినిధి:** యునైటెడ్ అరబ్ ఏమిరేట్స్ ఆర్థిక మంత్రి హెచ్ఇ అబ్దుల్లా బిన్ టౌక్ ఆల్మరీ తో ఏపీ సీఎం చంద్రబాబు కీలక బేటీ అయ్యారు.,తన క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబు మంగళవారం రాత్రి జరిగిన బేటీలో లులూ అంతర్జాతీయ వాణిజ్య సంస్ద యూసఫ్ ఆలీ ఎంఎ,ఆ సంస్ద వాణిజ్య విభాగం ఎండీ ఆదీమ్ అహ్మద్‌తోను సీఎం చంద్రబాబు వాణిజ్య,పెట్టుబడుల అంశాలపై చర్చించారు.ఈ విషయాన్ని సీఎం చంద్రబాబు తన "ఎక్స్" ఖాతాలో వెల్లడించారు.ఏపీ అభివృద్ధి శరవేగంతో జరుగుతున్న అంశంతో పాటు,రాష్ట్రంలో అనే జాతీయ,అంతర్జాతీయ సంస్దలు రూ.లక్షలకోట్లు పెట్టుబడులు ఆసక్తి చూపించడంతో క్షేత్రస్దాయిలో గ్రౌండింగ్ చేసిన విషయాన్ని వివరించారు. విజయవాడలో లులూ మాల్ ఏర్పాటు,అవసరమైన స్దల సేకరణ ఇతర కీలకంశాలుపై సీఎం యుఎఇ ఆర్థికమంత్రి,లులూ సంస్ద కీలక బాధ్యులతో చర్చించారు.ఈ చర్చలో చేసుకున్న ఒప్పందాలు,ఇతరంశాలు అధికారికంగా వెల్లడికావాల్సి ఉంది.ఈ బేటీలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు.

# మద్యం ముఠా పట్టివేత

>> తేదీ నుంచి జూలై 22వ తేదీ వరకు కోరింగిపాలెం, పశ్చిమ గోదావరి, అనకాపల్లి, బాపట్ల, నెల్లూరు జిల్లాల్లో దాడులు జరిగాయి. నకిలీ మద్యం తయారీకి ఉపయోగించే ఖాళీ బాటిళ్లు, సీలింగ్ యంత్రాలు, లేబుళ్లు, మిషన్ల స్వాధీనం చేసుకోవటం జరిగింది. తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్ జిల్లాలో ఉన్న కృష్ణ ఫార్మా కంపెనీ ఈ ముఠాకు మూలంగా గుర్తించబడింది. కరోనా మహమ్మారి సమయంలో తాత్కాలికంగా మంజూరైన అనుమతిని దుర్వినియోగం చేస్తూ, స్పిరిట్‌ను హ్యాండ్ రబ్ పేరుతో డెనేచర్ చేయకుండా నేరుగా నకిలీ మద్యం తయారీదారులకు పంపినట్లు విచారణలో తేలింది. కంపెనీ యజమాని మల్లికార్జున రావు నేరాన్ని ఒప్పుకున్నాడు. అతడు రుత్తల శ్రీనివాస్ అలియాస్ అబ్దుల్ కలాం, చరణ్జీత్ సింగ్ సెథీలకు స్పిరిట్ సరఫరా చేసినట్లు అధికారుల విచారణలో వెల్లడైంది.

ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ శాఖ ఇచ్చిన సమాచారంతో తెలంగాణ ఎక్సైజ్ అధికారులు స్పందించి, సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ లో జూలై 21 వ తేదీన ఎనిమిది వందల లీటర్ల స్పిరిట్, నకిలీ లేబుళ్లు, ఖాళీ బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. ముంబయిలోని సరఫరాదారుల నుంచి తెచ్చిన ఖాళీ బాటిళ్లు, బ్రాండ్ లేబుళ్లు కూడా నిందితుల వద్ద లభించాయి. డెనేచర్ చేయని స్పిరిట్‌ను నేరుగా మద్యం తయారీలో వాడటం వల్ల ప్రజారోగ్యానికి తీవ్రమైన ముప్పు ఏర్పడే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. కమిషనర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ, నిఘా వ్యవస్థను ఆధునీకరించి, డేటా ఆధారంగా చర్యలు చేపట్టడం వల్లే ఈ ముఠాను ఛేదించగలిగామని తెలిపారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ మాట్లాడుతూ, ప్రతి నేరంలో భాగమైన వ్యక్తిని గుర్తించి శిక్షించడానికి శాఖ పూర్తి స్థాయిలో కృషి చేస్తోందని అన్నారు. నిఘా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని, భవిష్యత్తులో ఇటువంటి ముఠాలకు రాష్ట్రంలో తావు ఉండదని స్పష్టం చేశారు.

కృష్ణ ఫార్మా కంపెనీ లైసెన్సు రద్దు చేయాలని తెలంగాణ అధికారులను ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ శాఖ కోరనుంది. అంతర్రాష్ట్ర సమన్వయంతో మిగిలిన నిందితులను గుర్తించి శిక్షించే ప్రక్రియ కొనసాగుతుంది. నకిలీ మద్యం వ్యాపారాన్ని పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోంది. ఈ ఆపరేషన్‌తో ప్రజలకు నాణ్యమైన మద్యం అందే మార్గం సుగమం అయింది. నిబంధనలు పాటించే మద్యం వ్యాపారానికి భరోసా పెరిగింది. ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం చర్యలను మరింత వేగవంతం చేసింది.

# నిర్మాణంపై నిపుణుల కమిటీ!

>> కోఆర్డినేటర్ పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీచేయనున్నారు. మంగళవారం తిరుమల అన్నమయ్యభవనంలో 85 ప్రతిపాదనలతో టిటిడి పాలకమండలి సమావేశం జరిగింది. టిటిడి చైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో భక్తులకు సౌకర్యాలు, పలు అభివృద్ధిపనులు చేపట్టడంపై కీలకంగా చర్చించి నిర్ణయాలు వెలువరించింది. మధ్యాహ్నం బోర్డు తీర్మానాలు, ఆమోదం పొందిన అంశాలను టిటిడి చైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ శ్యామలరావు మీడియాప్రతినిధులకు వెల్లడించారు. కడపజిల్లా ఒంటిమిట్టలోని టిటిడి ఆధ్వర్యంలోని కోదండరామస్వామి ఆలయానికి రోజువారీగా విచ్చేస్తున్న భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు అందించేందుకు 4.35కోట్ల రూపాయలతో నూతన అన్నదాన భవనం నిర్మించేందుకు ఆమోదించారు. ఆగస్టునెల నుండి ఒంటిమిట్ట ఆలయంలో మూడుపూటలా అన్నప్రసాదం వితరణ చేయాలని నిర్ణయం. కడపలో వేల సంవత్సరాల చరిత్ర ఉన్న శివాలయం అభివృద్ధికి నిధులు మంజూరుచేశారు. త్వరలోనే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఎఐ)అమలుచేసి సామాన్యభక్తులకు త్వరితగతిన దర్శనం కల్పిస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడిన ప్రాంతాల్లో శ్రీవారి ఆలయాల నిర్మాణానికి 10లక్షల రూపాయలనుండి 20లక్షల రూపాయలకు వ్యయం పెంచారు. తిరుమలలోని శిలాతోరణం, చక్రతీర్థం ప్రాంతాలను మరింత ఆధ్యాత్మికంగా అభివృద్ధి చేసేందుకు మాస్టర్‌ప్లాన్,డిపిఆర్ రూపొందించాలని నిర్ణయించారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో శ్రీవారి ఆలయాల నిర్మాణానికి ఒక సబ్‌కమిటీ ఏర్పాటుచేసి, ఆకమిటీ ఇచ్చే నివేదికప్రకారం తదుపరి చర్యలుతీసుకోనున్నారు. శ్రీవారి భక్తులు సైబర్‌మోసాలకు గురికాకుండా నియంత్రించేందుకు సైబర్‌సెక్యూరిటీ ల్యాబ్ ఏర్పాటుచేయడానికి ఆమోదం తెలిపారు. పరిపాలన సౌలభ్యంకోసం తిరుమలలో అన్ని విభాగాలు ఒకేచోట కేంద్రీకృతమయ్యేలా నూతన పరిపాలన భవనం నిర్మాణానికి ఆమోదించారు. తాళ్ళపాకలో అభివృద్ధి కార్యక్రమాలకు నిపుణులతో కార్యాచరణ ప్రణాళిక రూపొందించేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే శ్రీవాణి ట్రస్ట్ ద్వారా సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన 320 ఆలయాలకు 79.82లక్షల రూపాయల అంచనాతో 320 మైక్‌సెట్లను ఉచితంగా అందించాలని నిర్ణయించారు. ఒక్కోమైక్‌సెట్ ఖర్చు 25వేల రూపాయలుగా తెలిపారు. వేదపరిరక్షణలో భాగంగా 700మంది వేదపారాయణదారులను నియమించుకునేందుకు, అలాగే ముఖ్యమంత్రి చంద్రాబునాయుడు ఆదేశాలమేరకు వేదపారాయణదారులకు దేవాదాయశాఖద్వారా 600మందికి నెలకు 3వేల రూపాయలు లెక్కన నిరుద్యోగభృతి చెల్లించేందుకు 2.16కోట్ల రూపాయలు టిటిడి నిధులు మంజూరుచేసేందుకు ఆమోదం తెలిపారు.

రాష్ట్ర హైకోర్టు తీర్పునునుసరించి టిటిడిలో కాంట్రాక్టు డ్రైవర్లుగా పనిచేస్తున్న 142మందిని క్రమబద్ధీకరించేందుకు టిటిడి బోర్డు ఆమోదిస్తూ ప్రభుత్వ ఆమోదానికి పంపేందుకు నిర్ణయించారు. భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా కాలినడకన తిరుపతి అలిపిరి, శ్రీనివాసమంగాపురం సమీపంలోని శ్రీవారిమెట్టు నడకమార్గాల్లో భక్తులకు సౌకర్యవంతంగా ఉండేలా మౌలిక వసతులు, లైటింగ్, భద్రత, ఆధ్యాత్మిక ఆహ్లాదకర వాతావరణం పెంపొందించేందుకు నిర్ణయం తీసుకున్నారు. అన్యమత ఉద్యోగులపై నిఘా పెట్టామని, అలాంటి ఉద్యోగులను ఎవరినీ వదలిపెట్టే ప్రసక్తేలేదని చైర్మన్ నాయుడు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బోర్డుసభ్యులు భానుప్రకాశ్‌రెడ్డి, సి.దివాకర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, శాంతారాం. జాస్తిపూర్ణసాంబశివరావు, సదాశివరావు, ఎంఎస్ రాజు, పనబాక లక్ష్మి,టిటిడి జెఇఒ వీరబ్రహ్మాం, సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం,సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి తదితరులు పాల్గొన్నారు.

# విచారణ

>> అధికారులతో చెప్పినట్లు సమాచారం. మద్యం విధానాన్ని అడ్డం పెట్టుకొని దోపిడీ జరిగినట్లు తన దృష్టికి ఎన్నడూ రాలేదని, రాజ్ కెసిరెడ్డి ఎవరో కూడ తనకు తెలియదని వివరించినట్లు తెలిసింది. విజయవాడలోని సిట్ కార్యాలయంలో సోమవారం విచారణకు రావాలంటూ ఆయనకు అధికారులు నోటీసులివ్వగా అనారోగ్య కారణాల రీత్యా విచారణకు నేరుగా హాజరుకాలేనని సమాచారమిచ్చారు. దీంతో తిరుపతిలోని నారాయణస్వామి నివాసానికి సిట్ అధికారులు ఓ ఇనస్పెక్టర్‌ను పంపి, వీడియోకాల్ ద్వారా ఆయన్ను విచారించారు. దాదాపు 20 నిముషాల పాటు ఆయను ౖ ప్రశ్నించారు. ఏ ఒక్క ప్రశ్నకూ ఆయన సరైన సమాధానం చెప్పలేదని తెలిసింది.

## వారం - వర్జ్యం

23-07-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆషాఢ మాసం, దక్షిణాయనం
గ్రీష్మ ఋతువు, కృష్ణ పక్షం
చతుర్దశి రా.2.30
ఆరుద్ర సా.5.57
వర్జ్యం : తె.5.22-6.53
దు.ఉ.11.49-12.41
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** సంతానానికి నూతన విద్యా, ఉద్యోగ యత్నాలు లభిస్తాయి. బంధువుల నుండి అరుదైన ఆహ్వానాలు అందుతాయి.

**వృషభం :** సోదరుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. కోపతాపాలకు దూరంగా ఉండండి. ప్రయాణాలు.

**మిథునం:** ప్రయాణాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. కీలక నిర్ణయాలలో సొంతఆలోచనలు శ్రేయస్కరం.

**కర్కాటకం :** అకారణంగా వివాదాలు ఏర్పడినా జీవితభాగస్వామి సలహాతో పరిష్కరించుకొంటారు.

**సింహం:** కాంట్రాక్టులు లాభిస్తాయి. రాజకీయ, కళారంగాల వారికి అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**కన్య :** నూతన ప్రయత్నాలు సఫలమవుతాయి. పాతబాకీలు వసూలవుతాయి. వృత్తి, వ్యాపారాలు ప్రోత్సాహకరంగా వుండును.

**తుల :** నూతన మిత్రులు పరిచయమై కొత్త వ్యాపారాలు ప్రారంభిస్తారు. సంఘంలో గౌరవమర్యాదలు పొందుతారు.

**వృశ్చికం:** చిరకాల కోరిక నెరవేరే సమయం. ఉద్యోగాలలో విశేష ఆదరణ పొందుతారు. వస్తు, వస్త్రా కొనుగోలు.

**ధనుస్సు:** బంధువుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. నూతన విద్యా, ఉద్యోగావకాశాలు పొందుతారు.

**మకరం:** తండ్రి నుండి ఆస్తి లాభాలు పొందుతారు. ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు. శుభవార్తలు.

**కుంభం:** ఇంతకాలం పడిన కష్టానికి ఫలితం దక్కుతుంది. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**మీనం:** దీర్ఘకాలిక సమస్యల నుండి బయట పడతారు. కుటుంబసభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# సంక్షేమ హాస్టళ్లు ఇలాగేనా?

>> పనులు జరుగుతున్నాయా? అని నిలదీసింది. మన ఇంట్లో పిల్లలను నేలపై పడుకోబెడతామా? అని తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. జిల్లా స్థాయిలో అధికారులు విధిగా హాస్టల్స్ సందర్శించాలని ఆదేశించింది. నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ (ఎన్‌సిపిసిఆర్) గైడ్‌లైన్స్ ప్రకారం అన్ని మౌలిక వసతులను ప్రభుత్వమే కల్పించాలన్న నిబంధనలను గుర్తు చేసింది. తాగునీరు, పౌష్టికాహారం, బెడ్లు, బెడ్ షీట్లు, యోగ్యమైన మరుగుదొడ్లు, బాత్ రూమ్స్ ఉండి తీరాలని తేల్చి చెప్పింది. వసతుల కల్పన అంశంపై నిర్లక్ష్యం వహిస్తే, సాంఘిక, బిసి, గురుకుల సంక్షేమశాఖల ముఖ్యకార్యదర్శులను బాధ్యులను చేస్తామని హెచ్చరించింది. మీరే కనుక (సిఎస్) దృష్టి పెట్టి ఉంటే ఈ విధంగా ఉండవని వ్యాఖ్యానించింది. హాస్టల్స్ పరిస్థితులు మార్చాలన్న సంకల్పంతోనే స్వయంగా కోర్టుకు పిలిచామని చెప్పింది. ఇప్పటికైనా ఆ గైడ్‌లైన్స్ ప్రకారం చర్యలు తీసుకోవాలని సిఎస్‌ను ఆదేశించింది. జిల్లా స్థాయిలో సీనియర్ అధికారులు క్రమం తప్పకుండా హాస్టళ్లను తనిఖీ చేయాలంది. ఇకపై నెలవారీ నివేదికలను అందజేసేలా చర్యలు తీసుకోవాలని సిఎస్‌ను ఆదేశించింది. ఈ మేరకు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన డివిజన్ బెంచ్ ఆదేశించింది. రాష్ట్రంలోని హాస్టళ్లలో నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ మార్గదర్శకాల మేరకు వసతుల కల్పన లేవంటూ కాకినాడకు చెందిన కీతినీడి అఖిల్ శ్రీగురు తేజ వేసిన పిల్‌పై విచారణను 4 వారాలకు వాయిదా వేసింది. గతంలో న్యాయ సేవాధికార సంస్థ జిల్లా అధికారులతో హాస్టల్స్‌లోని పరిస్థితులపై నివేదిక తెప్పించుకున్న హైకోర్టు వాటిని పరిశీలించి విస్తుపోయింది. సంక్షేమ హాస్టళ్లలో దుస్థితి వర్ణణాతీత మని వ్యాఖ్యానించింది. ఈ పరిస్థితుల్లో మార్పులు చేసేందుకు నిర్దిష్ట ప్రతిపాదనలతో సిఎస్ వ్యక్తిగతంగా విచారణకు రావాలని గతంలో ఆదేశించింది. ఆన్‌లైన్‌లో సిఎస్ విజయానంద్ విచారణకు హాజరయ్యారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధికారుల నివేదికలను చూస్తే హాస్టల్స్ ఎలా ఉన్నాయో అర్థమవుతుందని సిఎస్‌ను ఉద్దేశించి చెప్పింది. నర్సీపట్నంలోని ఓ సంక్షేమ హాస్టల్‌లో 228 మంది విద్యార్థినులుంటే ఒక్క మరుగుదొడ్డి మాత్రమే ఉందని గుర్తు చేసింది. విజయనగరం జిల్లాలోని అంధుల పాఠశాలలో 33 మంది విద్యార్థులుంటే, వారి సహాయ పోస్టులన్నీ ఖాళీగా ఉన్నాయని చెప్పింది. సిఎస్ స్థాయి అధికారి కదిలితేనే పరిస్థితుల్లో మార్పు వస్తుందని చెప్పింది. దీనిపై సిఎస్ విజయానంద్ స్పందిస్తూ, హాస్టల్స్‌లోని పరిస్థితులపై సమీక్ష నిర్వహించామని, కొత్త బిల్డింగ్స్ నిర్మిస్తామని, మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కొన్నిచోట్ల పనులు ప్రారంభమయ్యాయని, రెండేళ్లలో చేయబోయే పనులపై నివేదిక ఇస్తామని తెలిపారు.

# బీహార్ జెడి (యు) నేతకే ఉపరాష్ట్రపతి!

>> చైర్మన్ హరివంశ్ నారాయణ్‌సింగ్ పేరు ప్రముఖంగా వినిపిస్తున్నది. బీహార్‌కు చెందిన హరివంశ్‌కు రాజకీయాల్లో అనుభవజ్ఞునిగా పేరున్నది. ఉన్నత విద్యావంతుడిగా పేరుపొందారు. ఆయన తొలిసారి 2014లో రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఆర్థికశాస్త్రంలో పిజి చేసిన ఆయన జర్నలిస్టుగా డిప్లొమా అందుకున్నారు. రాజకీయాల్లోకి రాకముందు చాలాయేళ్ల జర్నలిస్టుగా పనిచేశారు. ప్రభుత్వ బ్యాంకులో ఉద్యోగం వచ్చినప్పటికీ జర్నలిజంపై మక్కువతో 'ధర్మయుగ్'లో సబ్‌ఎడిటర్‌గా కెరీర్ ప్రారంభించారు. రవివర్, ప్రభాత్ ఖబర్ వంటి ప్రముఖ ప్రింట్ మీడియా సంస్థల్లో పనిచేశారు. ప్రభాత్ ఖబర్‌కు చీఫ్ ఎడిటర్‌గానూ వ్యవహరించారు. మాజీ ప్రధాని చంద్రశేఖర్‌కు సలహాదారుగా పనిచేసిన ఆయన.. ఆ ప్రభుత్వం కూలిపోవడంతో మళ్లీ జర్నలిజంలోకి వచ్చేశారు. నితీశ్‌కుమార్ నేతృత్వంలోని జెడి(యు) నుంచి తొలిసారి ఎంపిగా ఎన్నికయ్యారు. 2020 నుంచి రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. త్వరలో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు కూడా ఉండనుండటంతో హరివంశ్‌నే ఉపరాష్ట్రపతిగా ఎన్డీయే ప్రభుత్వం నియమించే అవకాశాలు అధికంగా ఉన్నాయి.

పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ తన పదవికి రాజీనామా చేశారు. ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వడం, వైద్యుల సలహాను పాటించడం కోసమే పదవి నుంచి తప్పుకుంటున్నానని ధన్‌ఖడ్ తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. ఈ మేరకు ఉపరాష్ట్రపతి కార్యాలయం ఈ లేఖను విడుదల చేసింది. తన బాధ్యతలను నిర్వర్తించడంలో పూర్తి సహకారాన్ని అందచేసిన రాష్ట్రపతి ద్రౌపదిముర్ముకు, ప్రధాని మోడీకి ,కేంద్రమంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

కాగా, మరో రెండేళ్ల పదవీకాలం ఉండగానే ధన్‌ఖడ్ రాజీనామా చేయడం చర్చనీయాంశంగా మారింది. 2022లో ఎన్డీయే తరఫున ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నామినేట్ కావడంతో ఆయన బెంగాల్ గవర్నర్ పదవికి రాజీనామా చేశారు. విపక్ష అభ్యర్థి మార్గరేట్ అల్వాపై విజయం సాధించి ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. 710 ఓట్లకుగాను 528 ఓట్లు గెలుచుకుని 1997 తర్వాత అత్యధిక ఓట్లతో ఉపరాష్ట్రపతిగా విజయం సాధించిన వ్యక్తిగా రికార్డు సృష్టించారు. ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన మూడో వ్యక్తి ధన్‌ఖడ్. అంతకుముందు 1969లో రాష్ట్రపతి పదవికి పోటీ చేసేందుకు వివి గిరి, 1987లో రాష్ట్రపతిగా ఎన్నిక కావడంతో ఆర్. వెంకటరామన్ ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేశారు. కానీ, అలాంటిదేమీ లేకుండానే ధన్‌ఖడ్ రాజీనామా చేయడం ఢిల్లీ రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది.

# రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు

>> ఏలూరు జిల్లాలోనూ విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. నగరంలోని పలు వీధులు జలమయమయ్యాయి. అమీనాపేట, అశోక్‌నగర్, ఆర్‌ఆర్‌పేట, పవర్‌పేట, పత్తేబాద్ ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిలిచింది. ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షం వరి చేలకు జీవం పోసింది. 20 రోజులుగా వర్షాలు పడకపోవడంతో నాట్లు వేసిన పొలాలు, వెదజల్లిన చేలు, నారుమళ్లు ఎండిపోయాయి. చాలా గ్రామాల్లో రైతులు ఎండిపోతున్న పైరును కాపాడుకునేందుకు నానాపాట్లు పడ్డారు. ఈ పరిస్థితుల్లో ఆది, సోమవారాల్లో కురిసిన వర్షంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గుంటూరు, పల్నాడు జిల్లాల్లో గత మూడ్రోజుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి.

సోమవారం పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి. మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు పల్నాడు జిల్లా సత్తెనపల్లి, గుంటూరు జిల్లా ప్రత్తిపాడులో భారీ వర్షం కురిసింది. గుంటూరులో సగటున 110 మిల్లీ మీటర్లు, పల్నాడులో 80 మిల్లీ మీటర్లు వర్షపాతం నమోదు అయింది. వర్షాల వల్ల లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి.గుంటూరు జిల్లాలో కొండవీటి వాగు, పాల వాగు, కోటెళ్ల వాగుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో పొలాల్లోకి నీరు చేరడం,రహదారులు, చప్టాలపై నీరు వచ్చి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉమ్మడి విశాఖలో పలుచోట్ల వర్షం పడింది. విశాఖ నగరంలోని గాజువాక, కూర్మన్నపాలెం ప్రాంతంలో ఏకధాటిగా రెండు గంటలపాటు కురిసిన వర్షానికి డ్రెయినేజీల్లోని మురుగునీరు రోడ్లపైకి చేరింది. అనకాపల్లి జిల్లాలోని కె కోటపాడు, దేవరాపల్లి మండలాల్లో జోరు వాన కురిసింది. ఈ మేరకు ఆ సంస్థ ఎమ్‌డి ప్రఖర్‌జైన్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 22నఈ నెల 23న అల్లూరి సీతారామరాజు, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్‌టిఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో కొన్నిచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. 24న అల్లూరి సీతారామ రాజు, విశాఖపట్నం, అనకాపల్లి, అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల్లో కొన్నిచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్నారు.

## తోతాపురి మామిడి రైతుకు భారీ ఊరట

>> అవకాశం ఉంది.రైతులకు లాభాలు భారీగా లభించకున్న పెట్టుబడి చేతికి వస్తుందంటున్నారు.ప్రధాని నరేంద్ర మోడీ, వ్యవసాయ శాఖా మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ధన్యవాదాలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ ఈ చర్య ధరల పతనాల నుండి రైతులను కాపాడటానికి అవకాశం లభించిందన్నారు. ఈ చర్య న్యాయమైన రాబడిని నిర్ధారించడంతో పాటూ గ్రామీణ జీవనోపాధిని బలోపేతం చేస్తుందని కేంద్ర మంత్రి పెమ్మసాని పేర్కొన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు సిఎం చంద్రబాబు,డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌కు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

23-07Pg3exHMNWJQECT.qxd:23-07Pg3exHMNWJQECT.qxd 1/1/02 5:58 AM Page 1



# రాష్ట్రంలో భూసేకరణ దశలో 13 ఇఎస్ఐ ఆస్పత్రుల మంజూరు

- లోక్‌సభలో వెల్లడించిన కేంద్రం

**విజయవాడ,జులై 22,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌కు మొత్తం 13 ఈఎస్ఐ ఆసుపత్రులు మంజూరు చేసినట్లు కేంద్ర కార్మిక శాఖ మంత్రి శోభా కరంథ్లాజే తెలిపారు. అందులో ఇప్పటికే ఐదు పనిచేస్తున్నాయని, 4 నిర్మాణ దశలో,మరో నాలుగు భూసేకరణ దశలో ఉన్నాయని చెప్పారు. వీటిలో మొత్తం131 పోస్టులు ఖాళీగా ఉండగా,వాటిలో 93 పోస్టులె కాంట్రాక్ట్ పద్ధతిలో భర్తీచేసినట్లు చెప్పారు. ఈ ఐదు ఆస్పత్రుల్లో గత ఐదేళ్ళలో 10.29 లక్షల మంది ఓపీ,43,205 మంది ఐపీ రోగులకు వైద్యసేవలందించినట్లు తెలిపారు.లోక్‌సభలో ఒంగోలు టిడిపి సభ్యులు మాగుంట శ్రీనివాసుల రెడ్డి అడిగిన ప్రశ్నకు ఆమె ఈ మేరకు సమాధానమిచ్చారు. కాకినాడ,విశాఖపట్నం,రాజమహేంద్రవరం,తిరుపతి,విజయవాడ ఆస్పత్రులు ప్రస్తుతం వైద్యసేవలందిస్తున్నట్లు తెలిపారు. మరో వైపు విజయనగరం ఆస్పత్రి 50% విశాఖపట్నం ఆస్పత్రి 56%,అచ్యుతాపురం ఆస్పత్రి 25% నిర్మాణ పనులు పూర్తయినట్లు వివరించారు. నెల్లూరు ఆస్పత్రి నిర్మాణ భాధ్యతలు కాంట్రాక్టర్‌కు అప్పగించినట్లు వెల్లడించారు. మిగిలిన గుంటూరు, కర్నూలు,శ్రీకాకుళం ,శ్రీసిటీలకు మంజూరు చేసిన ఆస్పత్రులు భూసేకరణ దశలో ఉన్నట్లు తెలిపారు.

# రైల్వేలో 30వేల ఖాళీల భర్తీకి త్వరలో నోటిఫికేషన్

**గుంతకల్లు రైల్వే, జూలై 22,ప్రభాతవార్త** భారతీయ రైల్వేలో ఖాళీగా ఉన్న 30వేలకుపైగా ఎన్‌టిపిసి కేటగిరి పోస్టులను భర్తీ చేసేందుకు రైల్వే శాఖ శ్రీకారం చుట్టింది. దేశవ్యాప్తంగా ఉన్న రైల్వే జోన్‌లలో నాన్ టెక్నికల్ పాపులర్ కేటగిరి గ్రాడ్యుయేట్ లెవెల్ (ఎన్‌టిపిసి) చీఫ్ కమర్షియల్ టిక్కెట్ సూపర్‌వైజర్ కేటగిరిలో 6,235 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అలాగే స్టేషన్ మాష్టర్-5,623పోస్టులు,గూడ్స్ ట్రైన్ మేనేజర్(గూడ్స్ గార్డ్)-3,562పోస్టులు,అకౌంట్ అసిస్టెంట్ కమ్ టైపిస్ట్-7,520పోస్టులు, సీనియర్ క్లార్ క్ కమ్ టైపిస్ట్ కేటగిరికి సంబంధించి-7,367చొప్పున మొత్తం 30,307 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటిని ఆర్ఆర్‌బిల ద్వారా భర్తీ చేసేందుకు నియామకాల ప్రక్రియను చేపట్టాలని రైల్వే శాఖ ఈ మేరకు నిర్ణయించినట్లు అధికార వర్గాల సమాచారం.

# ఖతర్ నుంచి విడుదలై స్వస్థలాలకు చేరుకున్న తెలుగు పాస్టర్లు

**విజయవాడ,జులై22,ప్రభాతవార్తప్రతినిధి:** ఖతర్ దేశంలో చట్ట నిబంధనలకు విరుద్ధంగా మతప్రచారం చేస్తున్నారనే అభియోగంపై పోలీసులు అదుపులోకి తీసుకున్న 9 మంది ప్రవాస క్రైస్తవ పాస్టర్లకు ఊరట లభించింది. వీరిలో ముగ్గురు ఏపీకి చెందిన వారు కాగా, దేశం విడిచి వెళ్లకుండా వీరిపై ఉన్న నిషేధాన్ని తొలగించడంతో వీరంతా ఖతర్ నుంచి విడుదలై స్వస్థలాలకు చేరుకున్నారు. పశ్చిమ గోదావరి, విజయనగరం, కృష్ణా జిల్లాలకు చెందిన ఈ ముగ్గురూ క్రైస్తవ ప్రముఖ బోధకులు.



# శ్రీవాణి ట్రస్ట్ ద్వారా ఆలయాల నిర్మాణానికి నిధులు పెంపు

- అమలవుతున్న రూ.10లక్షలు స్థానంలో మూడు కేటగిరీల్లో చెల్లింపులు
- పాతబడిన భవనాలు తొలగింపునకుబోర్డు నిర్ణయం

**తిరుమల,జూలై 22ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతోబాటు ఇతర ప్రాంతాల్లోనూ సనాతన హిందూ ధర్మాన్ని మరింత విస్తృతంగా జనబాహుళ్యంలోనికి తీసుకెళ్ళేందుకు ,మతమార్పిడులను అరికట్టేందుకు శ్రీవాణిట్రస్ట్ ద్వారా నిర్మించే ఆలయాలకు నిధులు మూడు కేటగిరీలుగా విడుదల చేయనున్నారు .ఇందుకు దీనిపై సుదీర్ఘంగానే చర్చించిన ప్రస్తుత టిటిడి పాలకమండలి పూర్తిస్థాయిలో నిర్ణయం తీసుకుంది. మారుమూలగ్రామాల్లోనేగాక ఎస్సీ,ఎస్టీ వెనుకబడిన ప్రాంతాలు, గిరిజన తాండాల్లో శ్రీవారి ఆలయాలను నిర్మించాలని టిటిడి ఇప్పటికే ఆమోదించింది. ఈ ఆలయాల నిర్మాణాలు పక్కాగా నిర్వహించేందుకు శ్రీవాణి ట్రస్ట్ నిధులు ఇది వరకు 10లక్షలు రూపాయలు మాత్రమే విడుదలయ్యేది. ఈ నిధులు విడుదల ఇప్పుడు మూడు కేటగిరీల్లో చేపట్టనున్నారు. మంగళవారం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి పాలకమండలి సమావేశం జరిగింది. టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి నేతృత్వంలో శ్రీవాణిట్రస్ట్ ద్వారా ఆలయాల నిర్మాణంపై సమీక్షించి అనుగుణంగా నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో నిరాదరణకు గురైన ఆలయాల ధూప దీపనైవేద్యాల నిర్వహణకు ప్రణాళికలు, వెనుకబడిన ప్రాంతాల్లో నిర్మించిన ఆలయాలకు అవసరమైన నిదులు కేటాయింపుపై సమీక్షించారు.

శ్రీవాణి ట్రస్ట్‌లో ప్రస్తుతం ఉన్న నిబంధనలను పున:సమీక్షించి 10లక్షలు రూపాయలకు బదులు మూడు కేటగిరీల్లో 10లక్షలు రూపాయలు, 15లక్షలు, 20లక్షల రూపాయలుగా నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటివరకు ఒకే కేటగిరి క్రింద చెల్లించే 10లక్షల రూపాయల్లో మార్పుచేశారు. సనాతనధర్మాన్ని జనంలోకి తీసుకెళ్ళేందుకు ఆలయాల నిర్మాణాలు పునాదుల్లాంటివని, ఆలయాల నిర్మాణాలతో దైవచింతన, ఆధ్యాత్మికత, సేవాభావం సమభావంతో మానవ సంబంధాలు పెరుగుతాయని బోర్డు అభిప్రాయం వ్యక్తం చేసింది. ఇప్పటికే సమరసత సేవా ఫౌండేషన్, దేవాదాయశాఖ సంయుక్తంగా నిర్మితమవుతున్న ఆలయాల ప్రస్తుత స్థితి, జీర్ణోద్ధారణ పనులు ఏ దశలో ఉన్నాయోనని కూడా చర్చించారు. రాష్ట్రదేవాదాయశాఖ ఆదేశాలతో శ్రీవాణి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎస్సీ,ఎస్టీ వెనుకబడిన ప్రాంతాల్లో నిర్మించే శ్రీవారి ఆలయాలు ,భజన మందిరాలకు నిధులు చెల్లించేందుకు ఈ మూడు కేటగిరీలు దోహదపడుతాయి. ఇప్పటి వరకు నిర్మించిన 320 ఆలయాలకు 79.82 లక్షల రూపాయలతో మైక్‌సెట్లను ఉచితంగా అందించేందుకు నిర్ణయించారు. వివిధ దేశాల్లోనూ ఆలయాలను నిర్మించాలని ఇందుకు సబ్‌కమిటీ ఏర్పాటుచేయాలని ఆమోదించారు. తిరుమలలో పాతబడిన పురాతన విశ్రాంతి భవనాలు, కాటేజీలను ఐఐటి నిపుణుల సూచనలతో తొలగించి ఆ స్థానంలో పున:నిర్మాణం చేయాలని నిర్ణయం తీసుకున్నారు. తిరుమల విజన్ 2047 అమలులో భాగంగా వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం దేశం నలుమూలల నుండేగాక విదేశాల నుండి విచ్చేస్తున్న భక్తులకు వసతి,దర్శన సదుపాయాలు మరింత సులభం చేయడానికి వీలుగా అలిపిరి వద్ద బేస్‌క్యాంపు ఏర్పాటుకు టిటిడి బోర్డు నిర్ణయించింది. భక్తులకు వసతి సౌకర్యంతో బాటు దర్శన టిక్కెట్లు, టోకెన్లు జారీచేసే కౌంటర్ల ఏర్పాటు చేయాలని ఆలోచనకు శ్రీకారం చుట్టనున్నారు. ఆద్యాత్మిక, ఆహ్లాద వాతావరణం నెలకొల్పేలాచూడనున్నారు. ఈ బోర్డు సమావేశంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మాం, బోర్డుసభ్యులు భానుప్రకాశ్‌రెడ్డి, సి.దివాకర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, సుచిత్ర ఎల్లా, శాంతారాం. జాస్తిపూర్ణసాంబశివరావు, సదాశివరావు, ఎన్.నర్సి రెడ్డి, జ్యోతులనెహ్రూ, ఎంఎస్ రాజు, పనబాక లక్ష్మి, మునికోటేశ్వరరావు, దర్శన్ ,టిటిడి జెఇఒ వీరబ్రహ్మాం, సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ ,ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం,సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి తదితరులు పాల్గొన్నారు.

# నానో ఎరువుల వినియోగానికి సబ్సిడీ ప్రతిపాదనలేదు

**రాజ్యసభలో కేంద్రం స్పష్టం - వైసిపి ఎంపి మేడా రఘునాథరెడ్డి వెల్లడి**



**రాజంపేట, జూలై 22 ప్రభాతవార్త** దేశంలో నానో ఎరువుల వాణిజ్య వినియోగాన్ని వేగవంతం చేయడానికి సబ్సి డీ ఇవ్వాలన్న ప్రతిపాదన ఏది లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.ప్రోత్సా హక పథకం కూడా ఏది ఇప్పటివరకు పరిశీలనలేదని రాజ్యసభలో వైసీపీ ఎంపీ మేడా రఘునాథరెడ్డి అడిగిన ప్రశ్నకు సమానంగా లిఖిత పూర్వకంగా పేర్కొంది. నానో ఎరువుల వాణిజ్య వినియోగాన్ని వేగవంతం చేయడానికి తీసుకున్న చర్యలు, ఎరువుల వినియోగాన్ని ప్రోత్స హించడానికి ప్రభుత్వం వాటి ఉత్పత్తికి సబ్సిడీ ఇవ్వాలని భావిస్తుందా అని ఎంపీ ప్రశ్నించారు. నానో ఎరువుల వినియోగానికి తీసుకున్న చర్యల గురించి ప్రస్తావించారు. అందుకు మంగళవారం కేంద్ర రసాయనాలు,ఎరువుల మంత్రిత్వ శాఖ మంత్రి స్మాత్ అనుప్రియ పటేల్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. నాను ఇరువుల వినియోగానికి అవగాహన శిబిరాలు, వెబ్‌నార్లు, నుక్కడ్ నాటకాలు, క్షేత్ర ప్రదర్శనలు, కిసాన్ సమ్మేళన్‌లు,ప్రాంతీయ భాషలలో చలనచిత్రాలు వంటి వివిధ కార్యకలాపాల ద్వారా నానో ఎరువుల వాడకాన్ని ప్రోత్స హిస్తున్నట్లు తెలిపారు.నానో ఎరువులను సంబంధిత కంపెనీలు ప్రధాన మంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాలలో అందుబాటులో ఉంచుతున్నట్లు పేర్కొన్నారు.ఎరువుల శాఖ క్రమం తప్పకుండా జారీ చేసే నెలవారీ సరఫరా ప్రణాళికలో నానో ఎరువులు చేర్చినట్లు వివరించారు. నానో యూరియా వంటి నానో ఎరువులను ఆకులపై వేయడం ద్వారా సులభంగా ఉపయోగించడం కోసం ఖికిసాన్ డ్రోన్స్ఖి వంటి వినూత్న స్ప్రేయింగ్ ఎంపికలు , రిటైల్ పాయింట్ల వద్ద బ్యాటరీతో పనిచేసే స్ప్రేయర్ల పంపిణీ వంటి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అందుకు గ్రామ స్థాయి వ్యవస్థాపకుల ద్వారా పైలట్ శిక్షణ మరియు కస్టమ్ నియామక స్ప్రేయింగ్ సేవలను చురుకుగా ప్రోత్స హించడం జరుగుతుందన్నారు. ఎరువుల కంపెనీలతో కలిసి డిఒఎఫ్ దేశంలోని 15 వ్యవసాయ వాతావరణ మండలాల్లో సంప్రదింపులు, క్షేత్ర స్థాయి ప్రదర్శనల ద్వారా నానో డిఎపిని స్వీకరించడానికి మహా అభియాన్ ను ప్రారంభించిందన్నారు.నానో ఎరువులకు ఎటువంటి సబ్సిడీని అందించడం లేదని పేర్కొన్నారు. అయితే, శాఖ తన ప్రభుత్వ రంగ సంస్థలను (శిలీగేలు) నానో ఎరువుల ఉత్పత్తి ప్లాంట్లను స్థాపించడానికి చురుకుగా ప్రోత్స హిస్తోందన్నారు.డ్రోన్లను ఉపయోగించి నానో ఎరువుల వాడకం ఖర్చుతో కూడుకున్న సాంకేతికతగా ఉద్భవించిందన్నారు. వ్యవసాయం రైతు సంక్షేమ శాఖ , నమో డ్రోన్ దీదీ పథకాన్ని అమలు చేసిందన్నారు.



# ఆహారపదార్థాల తనిఖీకి అత్యాధునిక పరిశోధనశాల

**తిరుమల,జూలై 22ప్రభాతవార్తప్రతినిది:** అత్యాధునిక పరికరాలతో తిరుమలలో ఏర్పాటుచేసిన ఆహార నాణ్యాత పరీక్ష పరిశోధనశాల ద్వారా ఇతర రాష్ట్రాలపై ఆధారపడాల్సిన అవసరంలేదని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. గతంలో స్వామివారి ప్రసాదాలు,నెయ్యి తదితర వస్తువుల నాణ్యతను పరీక్షించేందుకు తిరుమలలో నూతనంగా ఏర్పాటుచేసిన ఆహార పరిశోధనశాలను మంగళవారం సాయంత్రం ఈ ముగ్గురు కలసి ప్రారంభించారు. 75 లక్షలు రూపాయలు విలువైన ఈ పరికరాలను గుజరాత్ లోని నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు విరాళంగా అందజేసిందని వివరించారు. ఇందులో పనిచేసే సిబ్బంది మైసూర్‌లోని సిఎఫ్‌టిఆర్ఐలో ప్రత్యేక శిక్షణ తీసుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు శాంతారామ్, సదాశివరావు, నరేష్ ,సిఈ సత్యనారాయణ, డిప్యూటీ ఇఒలు భాస్కర్, సోమన్నారాయణ, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి అధికారులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## ఆగస్ట్ 8న టిటిడి ఆలయాల్లో సౌభాగ్యం

- 28న సద్గమయ కార్యక్రమం
- హెచ్‌డిపిపి నూతన కార్యక్రమాల బ్రోచర్ ఆవిష్కరణ



**తిరుమల,జూలై 22ప్రభాత వార ప్రతినిధి:** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలోని అన్ని ఆలయాల్లో ఆగస్ట్ 8వతేదీ శుక్రవారం సౌభాగ్యం కార్యక్రమం నిర్వహించనున్నారు. ఆలయా లను సందర్శించే మహిళలకు గాజులు, పూలు,పసుపు,కుంకుమ,అక్షతలు సమర్పించే ప్రత్యేక కార్యక్రమంగా దీన్ని రూపొందించారు. సనాతన ధర్మాన్ని క్షేత్రస్థాయికి తీసుకెళ్ళేందుకు ,విద్యార్థులకు మానవీయ విలువలు నేర్పేందుకు ఈనెల 28న సద్గమయ కార్యక్రమం ప్రారంభం కానుంది. టిటిడి హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఏడాదిపాటు చేపట్టే పలు కార్యక్రమాలతో రూపొందించిన బ్రోచర్‌ను మంగళవారం మధ్యాహ్నం అన్నమయ్యభవనంలో ఆవిష్కరించారు. టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడిఇ ఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మాం, బోర్డు సభ్యులు భానుప్రకాశ్‌రెడ్డి, సి.దివాకర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, పనబాకలక్ష్మి,శాంతారాం, నర్సి రెడ్డి పలువురు బోర్డు సభ్యులతో కలసి ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఛైర్మన్ నాయుడు మాట్లాడుతూ టిటిడి .ధర్మప్రచారపరిషత్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన కార్యక్రమాలు సనాతన హిందూ ధర్మవ్యాప్తికి దోహదపడుతాయన్నారు. సనాతన ధర్మాన్ని క్షేత్రస్థాయికి తీసుకెళ్ళేందుకుఈ బ్రోచర్ ఉపయోగపడుతుందన్నారు. ఆగస్ట్ 8న సౌభాగ్యం, అక్టోబర్ 2వతేదీ మన వారసత్వం, ఆగస్ట్ 15న సన్మార్గం, ఆగస్ట్ 31న హరికథవైభవం, అక్టోబర్ 12న అక్షరగోవిందం, డిసెంబర్ 1వతేదీ భగవద్గీతానుష్టానం,బోధన, 2026 వేసవిసెలవుల్లో 16సంవత్సరాల లోపు పిల్లలకు సంప్రదాయ భజనపై భజే శ్రీనివాసం, సంప్రదాయ భజన శిక్షణ కార్యక్రమాన్ని చేపడుతామన్నారు. వీటితో బాటు వన నిధి, గిరిజనార్థనం వంటి కార్యక్రమాలను రూపొందించడం చక్కగా ఉందన్నారు.

## వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అంతా శుభాలు

- స్వామివారిసేవలో తరించడం అదృష్టం
- మైసూరు మహారాణి రాజమాత ప్రమోదాదేవి



**తిరుమల,జూలై 22 ప్రభాతవార్తప్రతినిధి:** మైసూరు మహారాజు సంస్థానంకు చెందిన తామంతా కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనంతో ఆనందంగా ఉన్నామని మైసూరు సంస్థానం రాజమాత ప్రమోదాదేవి, మహారాజు యదువీర్ కృష్ణదత్త చామరాజ్ వడియార్‌లు తెలిపారు. స్వామివారిసేవలో పాల్గోని స్వామి వారికి పల్లవోత్సవంతో ఆతిధ్యం ఇవ్వడం మా అదృష్టమన్నారు. శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సు లతో దేశం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. మంగళవారం ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకున్న మైసూరు సంస్థానం కుటుంబం దేవదేవుని ఆశీస్సులందుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వెంకన్న దర్శనంతో ఆనందం : ప్రముఖులు



**తిరుమల,జూలై 22ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడంతో మనసు ఆనందంగా ఉంటుందని పలువురు ప్రముఖులు విశ్వాసం వ్యక్తం చేశారు. మంగళవారం ఉదయం విఐపి బ్రేక్‌లో తెలంగాణ ఎమ్మెల్యే గడ్డం వివేక్, ఎమ్మెల్యే సూర్యనారాయణ, నటుడు నందు తిరుమలకు చేరుకుని దేవదేవుడిని దర్శించుకున్నాడు. టిటిడి అధికారులు చక్కటి ఏర్పాట్లుచేసి తనకు స్వామివారి దర్శనం కల్పించారని ఆనందం వ్యక్తం చేశారు.

## వేగంగా బ్రహ్మోత్సవ ఏర్పాట్లు

- సుందరంగా సిద్ధమవుతున్న ఏడుకొండలు!

**తిరుమల,జూలై 22ప్రభాత వార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామికి సెప్టెంబర్ 23నుండి మొదలు కానున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలకు తిరుమ లలో ఏర్పాట్లు వేగంగా సాగుతున్నాయి. తొమ్మిది రోజులుపాటు జరిగే దేవుని ఉత్సవాలకు దేశవిదేశాల ఉండి అశేషంగా భక్తులు తరలివస్తారనే ముందుచూపుతో అన్ని విధాలా అవసరమైన ఏర్పాట్లు, సౌకర్యాలు,గ్యాలరీలు నిర్మాణం, ఆలయానికి ఎదురుగా చలువపందిళ్ళు, జర్మన్‌షెడ్లు,ఆస్థాన మండపం వద్ద భక్తులు వానకు తడవకుండా ఉండేలా షెడ్ల నిర్మాణం జరుగుతోంది. మాఢవీధుల్లో ఎండకు.వానకు రక్షణగా గ్యాలరీలు నిర్మితమవుతున్నాయి. ఇంజనీరింగ్ పనులు జోరుగా సాగుతున్నాయి. ఈ ఏడాది సాలకట్ల బ్రహ్మోత్సవాలు మాత్రమే జరగనున్నాయి.ఈ వాహనసేవలను భక్తుల మధ్య జరిపించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం సిద్ధమవుతోంది. ఆలయం పరిసరాలు ,మాఢవీధుల్లో గ్యాలరీలు, ఇనుప పైపులతో నింపేస్తున్నారు. బ్రహ్మోత్సవాలకు కొండను సర్వాంగసుందరంగా ముస్తాబుచేసే పనులు ఆరంభమయ్యాయి.

## సమాచార కమిషనర్ల పోస్టులకు నోటిఫికేషన్

**విజయవాడ,జులై 22,ప్రభాతవార్త ప్రతినిధి:**రాష్ట్ర ముఖ్య సమాచార కమీషనర్,సమాచార కమీషనర్ పోస్టుల బర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన జారీ చేసింది. న్యాయ,శాస్త్ర సాంకేతిక సామాజిక సేవ,పాత్రికేయం,మాస్ మీడియా,ప్రభుత్వ పాలన రంగాల్లో విశేష పరిజ్ఞానం,అనుభవం ఉన్నవారు ధరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది. ఔత్సాహికులు తమ వివరాల్ని ఆగస్టు నాలుగో తేదీ సాయంత్రం 55.30 లోపు రిజిష్టర్ పోస్టు ద్వారా ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి,సాధారణ పరిపాలన శాఖ,రాష్ట్ర సచివాలయం,వెలగపూడి,అమరావతి' చిరునామాకు పంపాలని సూచించింది.వివరాలను ఈ-మెయిల్ ఐడీ జిఏడి.ఎఆర్‌సెక్షన్ అట్ ది రేట్ ఆఫ్ జిమెయిల్.కాం ద్వారా కూడ పంపొచ్చంది.

# ఏపి నుంచి వారానికి 1,194 విమానాల రాకపోకలు

- కుప్పం ఎయిర్‌పోర్టు స్థలానుమతి కోసం దరఖాస్తు - 11 చోట్ల నుంచి సీప్లేన్ నిర్వహణకు ఎల్ఓఐల జారీ - రాజ్యసభలో వెల్లడించిన కేంద్ర ప్రభుత్వం

**విజయవాడ,జులై 22,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రస్తుతం వారానికి 1,194 విమానాలు రాకపోకలు సాగిస్తున్నట్లు కేంద్ర విమానయాన శాఖ సహాయమంత్రి మురళీధర్ మొహోల్ తెలిపారు. రాజ్యసభలో టిడిపి సభ్యుడు బీద మస్తాన్‌రావు అడిగిన ప్రశ్నకు ఈ మేరకు బదులిచ్చారు. రాష్ట్రంలో 2021లో ఓర్వకల్లు విమానాశ్రయం అందుబాటులోకి వచ్చిందని, ప్రస్తుతం భోగాపురం విమానాశ్రయ నిర్మాణం పురోగతిలో ఉందన్నారు. గతదర్తి విమానాశ్రయం నిర్మాణం కోసం 2018లో కుదుర్చుకున్న కన్సెషన్ అగ్రిమెంట్‌ను ఆ తర్వాత రాష్ర ప్రభుత్వం రద్దు చేసిందని పేర్కొన్నారు. 2008 గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్స్ పాలసీ ప్రకారం ఈ ప్రాజెక్ట్‌ను అమలు చేయాలంటే కొత్త ఎయిర్‌పోర్టు డెవలపర్‌ను ఎంచుకోవడంతో పాటు భూసేకరణ,చట్టబద్దమైన అనుమతులు,ఆర్థిక వనరులను సమకూర్చుకోవాల్సి ఉంటుందన్నారు. కుప్పంలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ అభివృద్ధికి అవసరమైన స్థలానుమతి కోసం రాష్ట్ర ప్రభుత్వం గత జూన్‌లో ధరఖాస్తు పంపిందని చెప్పారు.ఉడాన్ 5.5కింద అరకు,గండికోట,కాకినాడ, కోనసీమ, లంబసింగ్, నర్సాపూర్,ప్రకాశం బ్యారేజీ, రుషికొండ, శ్రీశైలం, తిరుపతి, నాగార్జునసాగర్ ల నుంచి సీప్లేన్‌ల నిర్వహణక అవసరమైన బిడ్డింగ్‌లు దాకలు చేసుకోవాడానికి వీలుగా ఎయిర్‌లైన్ ఆపరేటర్లకు లెటర్ ఆఫ్ ఇండెం ట్(ఎల్ఓఐ)లు జారీ చేసినట్లు వైకాపా సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి అడిగిన మరో ప్రశ్నకు సమాధానంగా తెలిపారు. సీ ప్లేన్‌ల నిర్వహణ కోసం డిజీసీఏ భద్రతా నిబంధనల్లో సవరణలు చేసిందని, దీని ప్రకారం శిక్షణావసరాలు, అనుమతుల ప్రక్రియ,స్థలం ఎంపిక సరళంగా ఉంటుం దన్నారు. కేంద్ర ప్రభుత్వ రక్షణలో 135 పురాతన స్మారక కేంద్రాలు కేంద్ర ప్రభుత్వ రక్షణలో ఆంధ్రప్రదేశ్‌లో 135 పురాతన సా మ్రరక కేంద్రాలు ఉన్నట్లు కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్రసింగ్ తెలిపారు. ఆయన లోక్‌సభలో టిడిపి సభ్యుడు జీఎం హరీష్ మాథుర్ అడిగిన ప్రశ్నకు బదులిచ్చారు. వీటి కోసం గత నాలుగేళ్ళలో రూ.36 కోట్లు కేటాయించగా, అందులో రూ.35 కోట్లు ఖర్చయినట్లు వెల్లడించారు.

# యూరియాను వ్యవసాయేతర రంగాల్లో వినియోగిస్తే కఠిన చర్యలు

- వ్యవసాయశాఖ డైరెక్టర్ ఢిల్లీరావు



**విజయవాడ, జూలై 22, ప్రభాత వార్త ప్రతినిధి:** యూరియాను వ్యవసా యే తర రంగాల్లో అక్రమంగా వినియోగిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను ఏపీ వ్యవసాయశాఖ డైరెక్టర్ ఢిల్లీరావు ఆదేశించారు. యూరియా వినియోగం ఏటా 15 నుంచి 20 శాతం పెరుగుతుండటం గమనించినట్లు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతులకు సబ్సిడీపై అందిస్తున్న యూరియా పక్కదారి పడుతున్నట్లు కేంద్ర నిఘా సంస్థలు తెలిపాయని వెల్లడించారు.

రైతుల కోసం కేటాయించిన యూరియాను ఆక్వా, చేపల చెరువులకు, పశువుల దాణా పరిశ్రమకు, నాటుసారా తయారీకి, ప్లాస్టిక్, ప్లైవుడ్, రసాయనిక పరిశ్రమలకు, కల్తీ పాల తయారీ, అమ్మోనియం నైట్రేట్ వంటి పేలుడు పదార్థాల తయారీకి వినియోగిస్తున్నట్లు నిఘా సంస్థలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. మరోవైపు రైతులు సిఫార్సు చేసిన మోతాదుకు మించి వినియోగించడం, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రెండోసారి విత్తనాలు వేసుకోవాల్సి రావడం వల్ల యూరియా వాడకం అధికమవుతుందని చెప్పారు.

యూరియా అక్రమ వినియోగం నిరోధించడంపై జిల్లా అధికారులు దృష్టి సారించాలని ఆదేశించారు.

# నూతన శ్రీవాణి దర్శన టికెట్ల కేంద్రంతో భక్తులకు మరింత సౌలభ్యం

**తిరుమల,జూలై 22 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవారి భక్తులకు మరింత సౌకర్య వంతంగా శ్రీవాణి దర్శన టికెట్లు జారీ చేసేందుకు తిరుమల అన్న మయ్య భవనం ఎదురుగా నూతన శ్రీవాణి దర్శన టికెట్ల కేంద్రం సిద్ధ మైంది.ఈ కేంద్రాన్ని మంగళ వారం సాయంత్రం టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, ఇఓ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరితోకలసి ప్రారంభించారు. అత్యాధునిక మౌలిక సదుపాయాలతో రూ. 60 లక్షల వ్యయంతో కొత్త కౌంటర్లను నిర్మించినట్లు తెలిపారు. నేటి నుంచి కౌంటర్ల ద్వారా భక్తులకు టికెట్ల పంపిణీ ప్రారంభమవుతుందని,భక్తులు ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అనంతరం హెచ్‌వీసీ, ఏఎన్సీ పాంతాల్లో భక్తుల సౌలభ్యం కోసం నూతనంగా ఆధునీకరించిన ఉప విచారణ కార్యాలయాలను టిటిడి ఛైర్మన్ ప్రారంభించి భక్తుల కోసం ఏర్పాటు చేసిన మౌలిక సదుపాలయాలను పరిశీలించారు.

# భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా వైకుంఠమ్ 3 కాంప్లెక్స్

- అన్యమత ఉద్యోగులను ఎవరినీ వదలిపెట్టం
- టిటిడి బోర్డులో చర్చ
- 'వార్త' కథనాలపై సమీక్ష

**తిరుమల,జూలై 22ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం రోజురోజుకూ భక్తుల సంఖ్య అనూహ్యంగా రెట్టింపవుతున్న నేపథ్యంలో తిరుమల వెలుపల కిలోమీటర్ల క్యూలైన్లకు స్వస్తిపలకడానికి వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్-3 నిర్మాణం చేపట్టేందుకు నిపుణుల కమిటీని టిటిడి బోర్డు ఏర్పాటు చేసింది. ఈ కమిటీ భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నివేదికలిస్తే వైకుంఠమ్ 3 క్యూకాంప్లెక్స్ నిర్మాణం చేపట్టేందుకు బ్రహ్మోత్సవాల్లోపు నిర్ణయం తీసుకునే దిశగా అడుగులేస్తోంది. అలాగే హిందూ ధార్మికసంస్థ టిటిడిలో పనిచేస్తున్న అన్యమత ఉద్యోగులపై నిఘా పెట్టామని, ,అలాంటి ఉద్యోగులను ఎవరినీ వదలిపెట్టే ప్రసక్తేలేదని కూడా బోర్డు ఛైర్మన్ బిఆర్‌నాయుడు స్పష్టం చేశారు. ఈ రెండు అంశాలపై ఈనెల 13వతేదీన 'వార్త'దినపత్రికలో "వెలుపల క్యూలైన్ల నియంత్రణకు వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్-3 నిర్మాణంతోనే !2000లో వైకుంఠమ్ -2 కాంప్లెక్స్ నిర్మాణం"శీర్షికతో ప్రత్యేక కథనం, మూడురోజుల క్రిందట "అన్యమత ఉద్యోగులపై చర్యలేవీ!?"కథనాలు ప్రచురితమయ్యాయి. ఈ కథనాలపై టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, బోర్డు సభ్యులు మంగళవారం సమావేశంలో కీలకంగా చర్చించి అభిప్రాయాలు వెలువడించారు. వేలాదిమంది భక్తుల వెలుపల క్యూలైన్ల నియంత్రణకు వైకుంఠమ్ 3 క్యూకాంప్లెక్స్ నిర్మాణం శరణ్యమనే అభిప్రాయాలపై ఏకీభవించారు. వైకుంఠమ్ 1, వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్ లలో 62కంపార్టుమెంట్లు నిండిపోతున్నాయి. ఒక్కోకంపార్టుమెంట్‌లో 400మంది లెక్కన 25వేలమంది వరకు భక్తులు కూర్చునేందుకు సౌకర్యంగా ఉంటుంది. ప్రస్తుతం తిరుమలలో 40వేలమంది భక్తులు వస్తేనే వైకుంఠమ్ -1,2 క్యూకాంప్లెక్స్‌లు నిండిపోయి నారాయణగిరిషెడ్లు నిండి ఆలయం వెలుపల మూడుకిలోమీటర్ల దూరం శిలాతోరణం వరకు భక్తుల లైన్లు వ్యాపిస్తున్నాయి. 1980లో భక్తులకు అప్పటి సంఖ్యకు తగ్గట్లు అవసరాలకు కనీసం తలదాచుకునేందుకు వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్ నిర్మాణం చేపట్టారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ & అర్బన్ డెవలప్‌మెంట్ (A1) విభాగం
నెం.01/2025-26 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన తేది: 18.07.2025
పనిపేరు: బొబ్బిలి మునిసిపాలిటీలో TIDCO లే అవుట్స్‌లో రూ.2,80,000/-. అంచనా విలువతో ప్రస్తుతం వున్న బోర్ల యొక్క పున: స్థాపన. స్వీకరణకు చివరి తేదీ: 04.08.2025 మ.3.00గం. వరకు. తదుపరి వివరాలు ఇ-మార్కెట్ ప్లేస్ www.apeprocurement.gov.in వద్ద 19.07.2025 ఉ.10.00 వద్ద ఆపై చూడవచ్చును.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (PH), విజయనగరం.
DIPR.NO. 17069/CL/ADVT/1/1/2022-23 తేది: 22.07.2025

# బోయకొండ గంగమ్మ ఆలయంలో పట్టుబడ్డ ఇంటి దొంగలు

## - పెద్దభోగం టిక్కెట్లలో చేతివాటం - ఆరుమందిపై వేటు

**బోయకొండ(చౌడేపల్లి), జూలై 22 ప్రభాతవార్త** చిత్తూరు జిల్లా చౌడేపల్లి మండలంలో వెలసిన శక్తిక్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో ఇంటి దొంగలు పట్టుబడ్డారు...నెలల తరబడి గుట్టుచప్పుడు కాకుండా టిక్కెట్ల విక్రయాల్లో చేతివాటం ప్రదర్శిస్తూ వేలాది రూపాయలు కొట్టేస్తున్న వైనాన్ని పసిగట్టి పట్టుకొన్నారు...ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వారిపై వేటు వేసారు...ఉన్నతాధికారులు కథనం మేరకు...శక్తిస్వరూపిణీ బోయకొండ గంగమ్మ ఆలయంలో అమ్మవారికి ఆదాయం పెంచే క్రమంలో కొన్ని సంస్కరణలు తీసుకొచ్చారు. కొండపై భక్తులు అమ్మవారికి సమర్పించే పెద్దభోగం, చిన్నభోగం విషయంలో అమ్మవారికి చెందేలా రూ. 200ల టిక్కెట్టును ఏర్పాటు చేసారు. పెద్దభోగం, చిన్నభోగం చెల్లించే భక్తులు టిక్కెట్టును తీసుకోవాల్సి వుంది. అక్కడ ఆలయానికి చెందిన కొందరు టిక్కెట్టు పుస్తకాలను వారికి తగ్గట్టుగా మలచుకొన్నారు. ఆలయ అధికారులు ఏప్రిల్ నుంచి వందటిక్కెట్లుగల పుస్తకాన్ని అందించి సాయంత్రం సంబంధిత కలెక్షన్‌ను చెల్లించేవారు. ఈక్రమంలో టిక్కెట్టు పుస్తకంలోని ఓ భాగాన్ని భక్తులకందించి తర్వాత మిగిలిన సగంలో ఎవరైతే డ్యూటీలో వుంటారో వారి సంతకంతో కూడినదిగా వుంటుంది. ఇక్కడే ఇంటి దొంగలు తమ చేతికి పనిపెట్టారు. భక్తులకు ఇచ్చే టిక్కెట్టుతో పాటు పుస్తకంలో ఎవరూ గుర్తించరాదని అక్కడక్కడా తక్కిన టిక్కెట్టును ఇచ్చేసి భక్తులనుంచి ప్రతి టిక్కెట్టుకూ రూ. 200లు జేబులోకి వేసుకొన్నారు. ఏప్రిల్ నుంచి దాదాపు 55పుస్తకాలను విక్రయించారు. ఒక్కో పుస్తకానికి 100టిక్కెట్లుంటాయి. ఇప్పటి వరకు ఆయా టిక్కెట్ల నుంచి అక్కడక్కడా రూ. 47,200ల వరకు స్వాహా అయినట్లుగా అధికారులు గుర్తించారు. టిక్కెట్ల వ్యవహారంలో ఉన్నవారందరిపై ఎండోమెంట్ కమీషనర్ ఆదేశాల మేరకు వేటు వేసినట్లు ఇఒ, ఉపకమీషనర్ ఏకాంబరం తెలిపారు. వారిపై పోలీసులకు సైతం ఫిర్యాదు చేశామన్నారు. టిక్కెట్ల వ్యవహారంలో ఎక్కడ ఎలా జరిగిందనే విషయంపై ఆరా తీస్తున్నట్లు వివరించారు. విక్రయాల్లో చేతివాటం ప్రదర్శించారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న నాగముని, సోమశేఖర్‌రాజు, మునిశేఖర్, గంగ రాజు, హరిప్రసాద్, విజయ్‌కుమార్‌రెడ్డిలపై వేటు వేసి విచారిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.



మెగా జాబ్ మేళాలో ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్

# యువతకు ఉద్యోగాలు వారి కుటుంబాలకు గేమ్ ఛేంజర్

## - ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, జూలై 22 ప్రభాతవార్త** నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడం వారి కుటుంబాలకు గేమ్ ఛేంజర్ లాంటిదని ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. మంగళ వారం కుప్పం కడ కార్యాలయంలో కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కడ) అధ్వర్యంలో వన్‌ఎంటువన్‌బి సంస్థ ద్వారా నిరుద్యోగ యువతకు మెగా జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలకు 35కు పైగా ప్రముఖ సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. సుమారు 600మందికి పైబడి యువతీయువకులు ఇంటర్వ్యూలకు హాజర య్యారు. ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు సిఎం చంద్ర బాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. యువగళ ం పాదయాత్ర సందర్భంగా ప్రకటించిన 20 లక్షల ఉద్యోగాలను రానున్న నాలుగేళ్లలో పూర్తి చేయడం జరుగుతుందన్నారు. కుప్పం ప్రాంతంలో యువతకు ఉపాధి కల్పించేందుకు సిఎం చంద్రబాబు ప్రత్యేక చొరవ చూపుతు న్నారన్నారు. కడ ద్వారా కుప్పానికి వివిధ సంస్థల ద్వారా జాబ్ మేళాల నిర్వహణకు ఆదే శించారన్నారు. యువత తమకు అందివచ్చిన అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. అతిత్వర లోనే స్థానికంగానే యువతకు ఉపాధి కల్పనకు వివిధ రకాల పరిశ్రమలు వస్తున్నాయన్నారు. యువత ఆత్మస్థైర్యంతో ముందుకుసాగాలని సూచించారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, కడ పి.డి. వికాస్ మర్మత్‌లు మాట్లాడుతూ కుప్పంలో మరిన్ని జాబ్ మేళాలను నిర్వహించడం జరుగు తుందన్నారు. యువతీయువకులు కష్టపడి చదివించిన దానికి ఫలితాలు ఇవ్వాలని సూచించారు. కుప్పంలో ఇది రెండో మెగా జాబ్ మేళా అని పేర్కొన్నారు. అనంతరం ఉద్యోగాలకు ఎంపికైన వారికి నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమాల్లో కడ సభ్యులు డా॥ బిఆర్ సురేష్‌బాబు, రాజ్‌కుమార్, రామచంద్ర, సుగుణమ్మ, సతీష్, వెంకటేష్, రఘు, వన్‌ఎంటువన్‌బి సంస్థ ప్రతినిధులు స్నేహ, దీపిక వెంకటేష్,మాజీ ఎంపిపి డా॥ వెంకటేష్, వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# శబరి ఎక్స్‌ప్రెస్ సూపర్ ఫాస్ట్‌గా అప్‌గ్రేడ్

### - రైలునెంబర్లు, వేళల్లో మార్పులు
### - సెప్టెంబరు 29నుంచి వర్తింపు

**గుంతకల్లు రైల్వే, జూలై 22,ప్రభాతవార్త** సీమాంధ్ర మీదుగా సికింద్రాబాద్-తిరువనంతపుర-సికింద్రాబాద్‌ల మధ్య తిరిగే శబరీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను సెప్టెంబరు 29నుంచి సూపర్‌ఫాస్ట్‌గా అప్‌గ్రేడ్ చేయడంతో పాటు రైలు నెంబర్లను సైతం మార్పులు చేసి నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం తిరువనంతపురం- సికింద్రాబాద్-తిరువనంతపురం మధ్య తిరిగే నెంబర్ 17229/17230శబరీ ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబరు 29నుంచి 20630/20629గా నెంబర్లను కేటాయించారు. తిరువనంతపురం నుంచి సికి ంద్రాబాద్ వెళ్లే నెంబర్ 20630శబరీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ సెప్టెంబరు 29నుంచి ప్రతిరోజు ఉదయం 6.45గంటలకు తిరువ నంతపురం నుంచి బయలుదేరి మరుసటిరోజు ఉదయం 11గంటలకు సికింద్రాబాద్ చేరు కుంటుంది. తిరుగు ప్రయాణంలో సికింద్రాబాద్ నుంచి తిరువనంతపురం వెళ్లే నెంబర్ 20629శబరీ సూపర్ ఫాస్ట్ సెప్టెంబరు 29నుంచి మధ్యాహ్నం 2.25గంటలకు సికింద్రాబాద్ నుంచి బయలుదేరి మరుసటిరోజు సాయంత్రం 6.20గంటలకు తిరువనంతపురం చేరుకుంటుంది. ఈ రైళ్ల మార్గమధ్యలో తెలుగు రాష్ట్రాల్లో చిత్తూరు, తిరుపతి,రేణిగుంట, గూడూరు, నెల్లూరు,సింగరాయకొండ, ఒంగో లు, చీరాల,బాపట్ల, నిడుబ్రోలు, తెనాలి, గుంటూరు, సత్తెనపల్లి,పిడుగురాళ్ల, నడికూడి, మిర్యాలగూడ, నల్గొండ,చర్లపల్లి స్టేషన్లలో నిలుస్తాయి.

### ఆదాయపు పన్ను ఫైలింగ్‌పై అవగాహన కార్యక్రమం

# విజయవంతంగా నిర్వహించిన ఎపి ట్రాన్స్‌కో

**విజయవాడ, జులై 22,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఆదాయపు పన్ను (ఇన్‌కమ్ టాక్స్) ఫైలింగ్ పై అవగాహన కల్పించడం ద్వారా సంస్థకు సమగ్ర ప్రయోజనం కలగడం తో పాటు , ఉద్యోగుల వ్యక్తిగత ఆర్థిక బాధ్యతల్లో స్పష్టత పెరుగుతుందని ఏపీ ట్రాన్స్‌కో డైరెక్టర్ (ఫైనాన్స్) ఎన్.వి. రమణ మూర్తి పేర్కొన్నారు. మంగళవారం విజయవాడలోని విద్యుత్ సౌధ లో నిర్వహించిన ఈ అవగాహనా కార్యక్రమంలో ఉద్యోగులకు టాక్స్ ఫైలింగ్ ప్రాసెస్, కీలక సమాచారం, లాభాలు, తప్పక పాటించాల్సిన నిబంధనలు తదితర అంశాలపై జాయింట్ కమీషనర్ ఇన్కమ్ టాక్స్ అభినయ, ఇన్‌కమ్ టాక్స్ డిప్యూటీ కమిషనర్లు డాక్టర్ టీ. సవీష్ వర్మ ప్రేమ్ కుమార్, ఐఆర్‌ఎస్ సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ట్రాన్స్‌కో ఎఫ్‌ఏ సిసిఏ వీ.డి. సర్వేశ్వర రావు, ఎఫ్‌ఏ సిసిఏ కె.వి.ఎస్.ఎన్. మూర్తి తదితరులు పాల్గొన్నారు.ఈ తరహా అవగాహనా కార్యక్రమాలు ఉద్యోగుల ఆర్థిక పరిజ్ఞానాన్ని పెంపొందించడంలో సహాయపడతాయని, ముందుగానే పన్నుల ఫైలింగ్ పూర్తి చేయడం ద్వారా లెక్కల లోపాలు నివారించగలమని డైరెక్టర్ ఫైనాన్స్ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా డా. సవీష్ వర్మ ఏ పీ ట్రాన్స్‌కో కు సంబంధించి సెక్షన్ 192, 194డి, 194ı, 194ఠ, 194 వంటి ముఖ్యమైన టిడిఎస్ నిబంధనలు, 2025 ఏప్రిల్ 1 నుండి అమల్లోకి వచ్చిన తాజా మార్పులపై వివరించారు. టిడిఎస్ చెల్లింపు, రిటర్న్ ఫైలింగ్ మరియు సర్టిఫికెట్ల జారీ వాయిదా వేయడం వల్ల ఎదురయ్యే వడ్డీ, జరిమానా, శిక్షలపై ఉద్యోగులను అప్రమత్తం చేశారు. సాధారణంగా జరిగే తప్పిదాలు (సెక్షన్ కోడ్లు, చలాన్ వివరాల పొరపాట్లు) నివారించేందుకు చాలన్ చెక్‌లిస్ట్‌లు, సాఫ్ట్‌వేర్ టూల్స్ ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రేమ కుమార్ 2024-25కి సంబంధించిన ఆదాయపు పన్ను రిటర్న్ ఫైలింగ్ ప్రాముఖ్యతను వివరించారు. ఫైలింగ్ కేవలం చట్టబద్ధ విధినే కాకుండా, రిఫండ్‌లు పొందడం, ఆర్థిక పారదర్శకత కోసం అవసరమని చెప్పారు. ఆచా ఫారాల అనుసంధానం, పాత మరియు కొత్త పన్ను విధానాల మధ్య తేడాలు, సెక్షన్ 87 కింద రూ 75,000/ వరకు రిఫండ్, మరియు తప్పిద దావాలపై శాఖ చర్యలు వంటి అంశాలపై కూడా వివరంగా చర్చ జరిగింది. ఏపీ ట్రాన్స్‌కో డిప్యూటీ సిసిఏ బీ. నాగరాజు, డిప్యూటీ సిసిఏ పీ.బీ.కె. శర్మ, విద్యుత్ సౌధలో పనిచేస్తున్న సిబ్బంది తో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యుత్ ఉద్యోగులు వర్చువల్ విధానంలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జగన్మాతకు వేడుకగా పారిశుద్ధ్య విభాగం ఆషాఢం సారె

**ఇంద్రకీలాద్రి, జూలై 22, ప్రభాతవార్త** దుర్గమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు పవిత్ర కృష్ణానదిలో పుణ్యస్నానాలాచరించి అక్కడినుండి ప్రత్యేకమార్గం ద్వారా శ్రీ అమ్మవారి దర్శనానికి సులభంగా వచ్చేలా నూతన ప్రణాళిక గురించి ఇఒ వికె శీనా నాయక్ మంగళవారం చర్చించారు. లిఫ్టుమార్గ ంలో భక్తుల రద్దీ తగ్గించడానికి ఈఓ ప్రణాళికలు సిద్దం చేస్తున్నారు. దుర్గమ్మవారికి ఆలయంలో అన్నదాన



ఆషాడం సారె ను తీసుకొచ్చిన పారిశుద్ధ్య విభాగంవారు



వన్‌టౌన్ పోలీస్, ట్రాఫిక్ విభాగం వారితో కలిసి ఈ మేరకు భక్తులు దుర్గమ్మ దర్శనానికి వచ్చే మార్గాన్ని పరిశీలించారు. ముందుగా కేశఖండన శాల వద్ద నుండి భక్తులు నేరుగా దుర్గాఘాట్ వద్దకు చేరుకుని అక్కడ స్నానాలాచరించి, అక్కడ వారి సెల్‌ఫోన్లు, బ్యాగులు పెట్టుకోడానికి కౌంటర్ల వద్ద పెట్టుకుని అక్కడినుండి నేరుగా దుర్గమ్మ దర్శనానికి నడక మార్గం ద్వారా కాని, లేదా రిటైనింగ్ వాల్ వద్ద నుండి ఏర్పాటు చేసిన బస్సు ద్వారా రావడానికి ఏర్పాట్లు చేయడానికి ఈవో పరిశీలన చేశారు. దీనిద్వారా కనకదుర్గానగర్, జమ్మిదొడ్డిలో ప్రారంభ కార్యక్రమం నందు శ్రీ జగద్గురు మఠం నందు శ్రీ అమ్మవారికి ఇఒ వికె శీనా నాయక్ కొబ్బరికాయకొట్టి పూజలు నిర్వహించారు. అనంతరం ఆషాడం సారెను తీసుకుని శ్రీ అమ్మవారి ఆలయానికి రాగా అక్కడ మేళతాళాలు, మంగళవాయిద్యాలతో మంత్రపఠనాల నడుమ స్వాగతం పలికి ఆషాడం సారెను శ్రీ అమ్మవారికి నివేదించారు. దుర్గమ్మవారికి ఆలయంలో పారిశుద్ధ్య విభాగంలో సేవలందిస్తున్న ఉద్యోగులు మంగళవారం ఆషాడం సారెను అందించారు. ముందూ విభాగంలో సేవ లందిస్తున్న ఉద్యో గులు మంగళవారం ఆషాడం సారెను అందించారు. ముందూ అర్జున వీధిలోని శ్రీ శృంగేరీ అమ్మవారికి ఇఒ వికె శీనా నాయక్ కొబ్బరికాయకొట్టి పూజలు నిర్వహించారు. అనంతరం ఆషాడం సారెను తీసుకుని శ్రీ అమ్మవారి ఆలయానికి రాగా అక్కడ మేళతాళాలు, మంగళవాయిద్యాలతో మంత్రపఠనాల నడుమ స్వాగతం పలికి ఆషాడం సారెను శ్రీ అమ్మవారికి నివేదించారు. జగన్మాత దుర్గమ్మ వారికి మంగళవారం భక్తబృందాలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆషాడం సారెను సమరి ్పంచారు.

మేళతాళాలు, డప్పువాయిద్యాల నడుమ పలు ప్రాంతాలకు చెందిన బృందాలు తమ ఇంటి ఆడపడుచుగా భావించి దుర్గమ్మవారికి సారె సమర్పించారు.

ఆషాడం సారె సమర్పించిన భక్తుల బృందాలకు దుర్గమ్మవారి దర్శనంఏర్పాటు చేసిన అధికారులు అన్నప్రసాదాలు అందించారు.

# గత ప్రభుత్వం మద్యం అమ్మకాలలో డిజిటల్ పేమెంట్ ఎందుకు చేయలేదు : మంత్రి అనగాని సత్యప్రసాద్

**రేణిగుంట జూలై 22 ప్రభాతవార్త** గత ప్రభుత్వం మద్యం దుకాణాల్లో డిజిటల్ పేమెంట్లు ఎందుకు చేయలేదని మంత్రి అనగాని సత్య ప్రసాద్ ఘాటుగా స్పందించారు. రేణిగుంట పట్టణంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్య ప్రసాద్ గత వైసిపి ప్రభుత్వం మద్యం అమ్మకాలపై ఘాటుగా విమర్శించారు. చిన్న బత్తాయి జ్యూస్ అమ్ముకునే బండ్లలో డిజిటల్ పేమెంట్లు పెట్టినప్పుడు లక్షల కోట్లు రూపాయల వ్యాపారం జరిగే మద్యం దుకాణాల్లో డిజిటల్ పేమెంట్ విధానాన్ని ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. మద్యం షాపులకు వచ్చిన నగదు ఏమైంది అంటూ ప్రశ్నించారు. నాసిరకమైన మందు తయారు చేసి ఎంతోమందిని చావుకు కారకులయ్యారన్నారు.చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని అన్నారు. తమ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు ఎప్పటికీ పాల్పడదని అన్నారు. 30 సంవత్సరాలు వెనక్కు వెళ్లిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టడమే తమ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత సంవత్సర కాలంలో ఎన్నికల మేనిఫెస్టోలని అంశాలను అమలుపరుస్తూ వస్తున్నారు. సబ్సిడీపై గ్యాస్ సిలిండర్లు, పింఛన్ల పెంపుదల, విద్యార్థులకు చదువుల కోసం తల్లికి వందనం పథకాలను అమలుపరుస్తున్న ఘనత తమ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న జిల్లా ఇన్చార్జి మంత్రి

# విద్యుత్ కార్మికులకు అన్యాయం చేస్తారా!

## సిపిఐ రామకృష్ణ

**విజయవాడ,జులై 22,ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యుత్ రంగ సమస్యలపై యాజమాన్యం ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,మాజీ ఎంఎల్‌ఏ కె రామకృష్ణ ఆరోపించారు.ఈ రంగాన్ని అదానీకి కట్టబెట్టి కార్మికుల పొట్టగొండతారా అని ప్రశ్నించారు. విద్యుత్ ఉద్యోగులు,కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆ సంస్థ ఉద్యోగులు కార్మికులు ఆందోళన చేస్తున్నారు. వారి సీపీఐ సంఘీభావం ప్రకటించింది.ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ కార్మి కులకు న్యాయం జరిగే వరకు పోరాడతామని చెప్పారు. ఏపీ ఎలక్ట్రికల్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు బి.రామలింగారెడ్డి మాట్లాడుతూ...జేఎల్ఎం గ్రేడ్-2 ఉద్యోగులకు సర్వీస్ సిబంధనల్లో వివిక్ష తొలగించి, అందరికీ సమానమైన ఏపీఎస్‌ఈబీ నిబంధనలు అమలు చేయాలని ఏఎల్ఎంలుగా పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొన్నా శివయ్య,గ్రామ,వార్డు సచివాలయ ఎనర్జీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.మల్లిఖార్జునరెడ్డి, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.రవీంద్రనాథ్ తదితరులు మాట్లాడారు.

## పౌరసరఫరాలశాఖ గోదాములో మంత్రి మనోహార్ ఆకస్మిక తనిఖీ

**గన్నవరం(కృష్ణా), జులై 22, ప్రభాతవార్త :** పౌరసరఫరాలశాఖ గోదాములో పౌరసరఫరాలశాఖా మంత్రి నాదెండ్ల మనోహార్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గన్నవరం మార్కెట్ యార్డులోని పౌరసరఫరాలశాఖ స్టాక్‌పాయింట్‌లో మంగళవారం మధ్యాహ్నం మ ంత్రి మనోహార్ తనిఖీలు చేసారు. ఈసందర్భంగా గోదామును మొత్తం పరిశీలించారు. గోదాములో బియ్యం సంచులకు చిల్లులు పడి కారిపోయిన బియ్యాన్ని వేరే సంచుల్లోకి నింపిన సంగతిని గుర్తించిన ఆయన అధికారులను మందలించారు. గత మూడు నెలలుగా గోదాముకు వచ్చిన స్టాక్ డీలర్లకు పంపిణీ చేసిన స్టాకు వివరాలను తనకు పంపించాలని అధికారులను ఆదేశించారు. రేషన్ బియ్యాన్ని బడి బియ్యాన్ని వేరే వ్రురుగా నిల్వచేయాలని సూచించారు. గత కొంతకాలంగా రేషన్ సంచుల్లో బియ్యం తగ్గుతున్నాయన్న డీలర్ల ఫిర్యాదు మేరకు బియ్యం బస్తాలను తూకం వేసి బరువులు పరిశీలించారు. పేదలకు పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం అక్రమాలకు పాల్పడితే సహించేదిలేదని అక్రమాలర్కుపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈసందర్భంగా మంత్రి హెచ్చరించారు.

# యేడాదిలో 9.50 లక్షల కోట్ల పెట్టుబడులు

## - రూ.1.50 కోట్లతో నిర్మించిన రహదారి ప్రారంభోత్సవం - సమస్యలపై పోరాడే నాయకులు ఉండటం మీ అదృష్టం - పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్

**కోవూరు (నెల్లూరు), జూలై 22, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రం పదిలంగా ఉందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్ అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా ప్రజలకు ఏడాది కాలంలో చేసిన మంచిని వివరించేందుకు ప్రజల మధ్యకు వచ్చినట్లు ఆయన వివరించారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొనేందుకు కోవూరు మండలం పోతిరెడ్డిపాలెంకు వచ్చిన రాష్ట్ర మంత్రి టిజి భరత్ కి కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ఆధ్వర్యంలో ప్రజలు, నాయకులు, కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. ముందుగా పోతిరెడ్డిపాలెంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం.. రూ.1.50 కోట్ల వ్యయంతో నిర్మించిన పోతిరెడ్డిపాలెం బ్రాంచ్ రోడ్డు, పోతిరెడ్డిపాలెం నుంచి గిరిజన తిప్ప వెళ్లే రోడ్లను ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి తో కలిసి మంత్రి భరత్ ప్రారంభించారు. అనంతరం పోతిరెడ్డి పాలెం గ్రామంలో 15 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత రోడ్లకు ఈ సందర్భంగా శంకుస్థాపన చేశారు. పోతిరెడ్డిపాలెం గ్రామంలోని శ్రీవాణి కాలనీలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి, మంత్రి భరత్‌కు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరుగుతూ.. ఆప్యాయంగా పలకరించారు. సుపరిపాలన కరపత్రాలు అందించి ఏడాదికాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పథకాలు అందుకున్న వారి కళ్లలో సంతోషం చూశారు. ప్రభుత్వ పాలనపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు పాలనలో సంతోషంగా ఉన్నామని స్పష్టం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని నేతలు ఆరా తీశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి టిజి భరత్ మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గ సమస్యలే పరిష్కారంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పనిచేస్తున్నారని, ఆ విషయాన్ని తాము ప్రత్యక్షయంగా చూస్తున్నామన్నారు. ఎప్పుడు ఎక్కడ పలకరించినా.. ప్రజా సమస్యలనే ప్రస్తావిస్తుంటారన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పనితీరును ఆయన కొనియాడారు. గత పాలనలో అధ్వానంగా మారిన రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబు గాడిన పెడుతున్నారన్నారు. ప్రజలు వైసీపీని 11 సీట్లకే పరిమితం చేసి బుద్ధి చెప్పినా వారి తీరు మారడం లేదని, ఇటీవల ప్రశాంతమ్మను అసభ్య పదజాలంలో మాట్లాడిన తీరును ఆయన తప్పుబట్టారు. సీఎం చంద్రబాబు ఒక విజన్‌తో పాలన సాగిస్తున్నారని, ఆయన విజన్‌కు నేటి హైదరాబాద్ నిదర్శనమన్నారు. రాష్ట్ర అభివృద్ధికి సుస్థిర ప్రభుత్వాలు అత్యవసరమని ఆయన వ్యాఖ్యానించారు.

భవిష్యత్తులో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వమే రావాలన్నారు. రాష్ట్రంలో

ఈ ఏడాదిలో 9.50 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. ఇది చంద్రబాబు నాయుడు బ్రాండ్ అని చెప్పారు. ఇది పనిచేసే ప్రభుత్వమని, ఎంజాయ్ చేసే ప్రభుత్వం కాదన్నారు.



# బంగారు కుటుంబాల గుర్తింపునకై ప్రత్యేక సర్వే

**విజయవాడ,జూలై 22,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పీ4 జీరో పావర్టీ కార్యక్రమంపై ప్రత్యేక సర్వే చేయిస్తోంది. 12 ప్రశ్నలతో సర్వే నిర్వహిస్తోంది. ప్రత్యేకంగా యాప్ ద్వారా సర్వే చేస్తోంది. గ్రామ, వార్డ్ సచివాలయాల పరిధిలో ఈ సర్వే కొనసాగుతోంది. కుటుంబంలో ఎంతమంది ఉన్నారు.. ఇతర ప్రాంతాల్లో ఎవరున్నారు అనే అంశంపై సర్వే చేయిస్తోంది. ఆస్తులు ఎన్ని.. ప్రభుత్వం ఇస్తున్న పథకాల వివరాలపై సంబంధిత అధికారులు ఆరా తీస్తున్నారు. కార్, టూ వీలర్, భూమి ఉన్నాయా అని ప్రశ్నలు అడుగుతున్నారు. టీవీ ఫ్రిజ్..ఉన్నాయా...అని ప్రశ్నిస్తూ అధికారులు సర్వే చేస్తున్నారు. భవిష్యత్‌లో ఉద్యోగం కావాలా?.. బ్యాంక్ లోన్ కావాలా?..లేదా బిజినెస్ పెట్టుకుంటారా?. ఇలా పలు ప్రశ్నలని అడుగుతూ అధికారులు సర్వే చేస్తున్నారు. వ్యవసాయ రుణాలు, ఆదాయం వృద్ధి కోసం ఏమి కావాలనే అంశంపై ప్రశ్నలు అడుగుతున్నారు. వచ్చే నెల (ఆగస్టు) 5వ తేదీ వరకు ప్రభుత్వం సర్వే చేయనుంది. ఈ సర్వే అనంతరం ఆగస్టు 15వ తేదీన ఏపీ ప్రభుత్వం బంగారు కుటుంబాల ప్రకటన విడుదల చేయనుంది.

# నలుగురిని చదివించేందుకు ముందుకు వచ్చిన విదేశీ విద్య పథకం లబ్ధిదారుడు సాత్విక్



స్కాలర్ షిప్ పేరుతో ఆర్థిక సాయం అందిస్తానంటూ సీఎం చంద్రబాబుకు ధృవీకరణ పత్రం అందిస్తున్న సాత్విక్

**విజయవాడ జులై 22,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు పేదల అభ్యున్నతికి ఉపయోగపడాలి. అప్పుడే ఆ పథకాలకు సార్థకత చేకూరుతుంది. 2014-19 మధ్య కాలంలో టీడీపీ ప్రభుత్వం పేదలను ఆదుకునేందుకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేసింది. ఇప్పుడు ఆ పథకాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. నాడు ఆర్థిక సాయం పొందిన చేతులు.. ఇప్పుడు పేదలకు సాయం చేయడానికి ముందుకు వస్తున్నాయి. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును యువ వ్యాపారవేత్త సాత్విక్ మురారి కలిశారు. 2016 సంవత్సరంలో విదేశీ విద్యా పథకం కింద ఐర్లాండులో చదువుకోవడానికి నాటి టీడీపీ ప్రభుత్వం సహకరించిందని ముఖ్యమంత్రికి సాత్విక్ వివరించారు. ప్రభుత్వం అందించిన సాయంతో బిజినెస్ మేనేజ్మెంట్లో ఐర్లాండులో ఎంఎస్ విద్యను అభ్యసించానని చెప్పారు. ఆ తర్వాత అక్కడే ఉద్యోగం చేసిన తాను.. ఇప్పుడు ఐర్లాండులో వ్యాపారాన్ని ప్రారంభించినట్టు తెలిపారు. నాడు ప్రభుత్వం నుంచి సాయం పొందిన తాను.. ఇప్పుడు విదేశాల్లో చదవాలని ఆసక్తి చూపించే పేద విద్యార్థులకు సాయం చేయాలనే ఉద్దశంతో ఉన్నట్టు సాత్విక్ చెప్పారు.

# లోకాయుక్త జోక్యంతో.. పోలవరం నిర్వాసితులకు న్యాయం

**కర్నూలు, జూలై 22, ప్రభాతవార్త :** పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులలో కొందరికి అన్యాయం జరగడంపై లోకాయుక్త స్పందించి విచారణ చేపట్టింది. ఆ మేరకు బాధితుల ఫిర్యాదును సమర్థిస్తూ వారికి పరిహారం అందేలా చర్యలు తీసుకుంది. పోలవరం ప్రాజెక్టు పునఃనిర్మాణం మరియు పునః నిర్మాణ ప్యాకేజీ కింది నిర్వాసితులకు సరైన పరిహారం అందజేయడం ద్వారా పౌరుల హక్కులను వరిరక్షించడంలో ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త మరియు ఉపలోకాయుక్త సంస్థ మరోసారి కీలక పాత్ర వహించింది. పోలవరం ప్రాజెక్టు క్రింద ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ప్రయోజనాల నుండి తమను మినహా ఇంచటంపై నల్లాల వెంకట రమణమ్మ మరియు నల్లాల శేషగిరి లోకాయుక్త లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదిదారుల నివాసాలు ప్రభావిత ముంపు ప్రాంతంలో ఉన్నప్పటికీ... వారిని లబ్దిదారుల జాబితాలో చేర్చకపోవటంపై లోకాయుక్త సంస్థ విచారణ చేపట్టింది. వారి ఫిర్యాదులో న్యాయం ఉందని తేల్చడంతో పాటు.. బాధితులకు లబ్ధి చేకూర్చాలని ఆదేశించింది. ఆ మేరకు ధవలేశ్వరం పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్వాహకుడు జిల్లా జాయింట్ కలెక్టర్ లోకాయుక్త కు నివేదిక సమర్పించారు. అందులో ఫిర్యాదిదారులను సప్లమెంటరీ డ్రాఫ్ట్ ఆర్ అండ్ ఆర్ పథకంలో చేర్చరని, మరియు ఫిర్యాదిదారులకు ఇంటిస్థలం కేటాయింపుతో పాటు రూ.6,36,000 మరియు రూ.25,000 ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి క్రింద చెల్లించబడిందని నిర్ధారించారు.

## జులై నెల పెన్షన్ల పంపిణీ కోసం రూ.617.54 కోట్ల నిధులు కేటాయింపు

**విజయవాడ,జూలై22,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ పథకంలో భాగంగా జులై నెల పెన్షన్ల పంపిణీ కోసం రూ.617.54 కోట్లను బలహీన వర్గాల సంక్షేమశాఖకు ప్రభుత్వం కేటాయించింది. ఈ మేరకు పరిపాలనా అనుమతి మంజూరు చేస్తూ ఆ శాఖ ముఖ్యకార్యదర్శి కె సునీత సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఏడు కార్పొరేషన్ల సిఇఒ, పర్సన్ ఇన్‌ఛార్జుల పీడీ ఖాతాలకు ఈ మొత్తాన్ని జమ చేశారు. ఎపి స్టేట్ ఐబిసి కార్పొరేషన్‌కు రూ.28.73 కోట్లు, ఎపి కాపు కార్పొరేషన్‌కు రూ.292.37 కోట్లు, ఎపి రెడ్డి కార్పొరేషన్‌కు రూ.120.84 కోట్లు, ఎపి కమ్మ కార్పొరేషన్‌కు రూ.104.73 కోట్లు, ఎపి క్షత్రియ కార్పొరేషన్‌కు రూ.16.95 కోట్లు, ఎపి బ్రాహ్మిణ్ కార్పొరేషన్‌కు రూ.18.48 కోట్లు, ఎపి వైశ్య కార్పొరేషన్‌కు రూ.35.41 కోట్లు మంజూరు చేశారు.

# అల్లూరులో బైకులు అడ్డు తగలడంతో వ్యక్తి మృతి

**అల్లూరు (నెల్లూరు), జూలై 22, ప్రభాతవార్త :** అల్లూరులోని గోడౌన్స్ లు వద్ద బైకులు ఢీకొని ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు వివరాలు మేరకు అల్లూరు మండల పరిధిలోని పురిణి పంచాయితీ మందిర ప్రాంతంలోని హరిజనవాడకు చెందిన పొంగులూరి శ్రీహరి 28 మృతి చెందాడు మృతుడు శ్రీహరి అల్లూరు వైపు బైక్ మీద వస్తుండగా గోడౌన్స్ లోపల నుండి రోడ్డుపైకి వచ్చిన బైకును రాసుకుంటూ ఎదురుగా వస్తున్న మరో బైక్ కు మృతుడు చొక్కా తగులుకొని రోడ్డు మీద పడటంతో తలకు బలమైన దెబ్బ తగిలి రక్తపు మడుగులో అక్కడే మృతి చెందాడు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి దర్యాప్తు చేపట్టారు.

## రేపు ఎన్‌జి.రంగా వ్యవసాయవిశ్వవిద్యాలయం స్నాతకోత్సవం

**గన్నవరం(కృష్ణా), జులై 22, ప్రభాతవార్త :** ఆచార్య ఎన్‌జి.రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం స్నాతకోత్సవాన్ని ఈనెల 24వతేదీ నిర్వహించ నున్నట్లు యూనివర్శిటీ వైస్‌చాన్సలర్ డాక్టర్ ఆర్.శారదా జయలక్ష్మిదేవి తెలిపారు. కృష్ణాజిల్లా ఉంగుటూరు మండలం ఆత్కూరు గ్రామంలోని స్వర్ణభారత్‌ట్రస్ట్ ఆవరణలో గురువారం జరుగుతుందన్నారు.

## ఎన్‌ఎంసి ప్రమాణాలు లేని బలీజ్, కొలంబస్, వాషింగ్టన్, చిర్జిక్ విదేశీ వైద్య విశ్వవిద్యాలయాలో చేరకండి

### - వైద్య విద్యకోసం విదేశాలకు వెళ్లే వారికి ఎన్‌ఎంసి హెచ్చరిక

**విజయవాడ,జులై 22,ప్రభాతవార్త ప్రతినిధి:** విదేశాల్లో వైద్య విద్య అభ్యసించాలనుకునే విద్యార్థులు కొన్ని అంశాలు గుర్తించాలనిజాతీయ వైద్య మండలి (ఎన్ఎంసీ) హెచ్చరించింది.అది గుర్తించకపోతే నష్టపోతారని స్పష్టం చేసింది. ఆయా దేశాల్లోని వైద్య కళాశాలలు ఎన్ఎంసీ ప్రమాణాలకనుగుణంగా ఉన్నాయో లేదో సరిచూసుకోకపోతే నష్టపోతారని తెలిపింది ఆ మేరకు ఎన్ఎంసీ విడుదల చేసిన 'అలర్ట్ నోటీస్'లో హెచ్చరించింది. ముఖ్యంగా బలీజ్ దేశం లోని సెంట్రల్ అమెరికన్ హెల్త్ అండ్ సైన్సెస్ యూనివర్సిటీ, పాటు...ఉజ్బెకిస్థాన్ లోని చిర్చిక్ బ్రాంచ్ ఆఫ్ చేరవద్దని సూచించింది.

# ఉభయ సభల్లో విపక్షాల ఆందోళనలు



## గందరగోళంతో సభ నేటికి వాయిదా!

## ధన్‌ఖడ్ రాజీనామా, బీహార్ ఓటర్ల జాబితాల సవరణపై చర్చకు పట్టుపట్టిన విపక్షాలు

### విపక్షాల వాయిదా నోటీసులను తిరస్కరించిన హరివంశ్

**న్యూఢిల్లీ, జూలై 22:** ఆపరేషన్ సిందూర్ తదితర అంశాలపై చర్చించాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష పార్టీలు నిరసనలు వ్యక్తం చేయడంతో మంగళవారం లోక్‌సభ కార్యకలాపాలు వాయిదా పడ్డాయి. కాంగ్రెస్ సహా ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేస్తూ, ఆపరేషన్ సిందూర్‌పై చర్చించాలని డిమాండ్ చేస్తూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఆందోళనలు చేయడంతో, దిగువ సభ కార్యకలాపాలను తొలుత మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. అయితే తిరిగి సభ ప్రారంభం కాగానే ప్రతిపక్ష సభ్యులు నిరసనలు కొనసాగించడంతో, స్పీకర్ ఓం బిర్లా సభను మధ్యాహ్నం రెండు గంటల వరకు వాయిదా వేశారు. ప్రతిపక్ష పార్టీల ఆందోళనల మధ్య రాజ్యసభ కార్యకలాపాలు మధ్యాహ్నం రెండు గంటల వరకు వాయిదా పడ్డాయి. రాజ్యసభ చైర్మన్, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ సోమవారం రాత్రి ఆకస్మిక రాజీనామా చేయడంపై ప్రతిపక్ష సభ్యులు ఆందోళన మధ్య ఎగువ సభ ఉదయం కార్యకలాపాలు మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడ్డాయి. తరువాత కూడా నిరసనలు కొనసాగడంతో మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. డిప్యూటీ చైర్మన్ హరివంశ్ సమావేశాలకు అధ్యక్షత వహించారు. ధన్‌ఖడ్ రాజీనామా, బీహార్‌లో ఓటర్ల జాబితాల ప్రత్యేక ఇంటెన్సివ్ సవరణ అంశాలపై చర్చ చేపట్టడానికి ప్రతిపక్షాలు ఇచ్చిన వాయిదా నోటీసులను హరివంశ్ తిరస్కరించారు.

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు రెండో రోజు ప్రారంభమయ్యాయి. అయితేఉభయ సభల్లోనూ ప్రతిపక్ష సభ్యులు ఆందోళనకు దిగడంతో గందరగోళం నెలకొంది. తొలిరోజున ప్రతిపక్షాలు పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌పై చర్చకు డిమండ్ చేయడంతో ఉభయసభలు వాయిదా పడిన సంగతి తెలిసిందే. తొలిరోజు నిరసనల మధ్యనే రాజ్యసభ షిప్పింగ్ డాక్యుమెంటేషన్ చట్టాలను ఆధునీకరించే లాడింగ్ బిల్లును విజయవంతంగా ఆమోదించింది. ఈ బిల్లు లోక్‌సభలో ఇప్పటికే ఆమోదం పొందింది. సమావేశాల మొదటి రోజున హైకోర్టు న్యాయమూర్తి యశ్వంత్‌సిన్హాపై మోపిన అభిశంసనపై రాజ్యసభలో ప్రసంగించిన అనంతరం ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ తన పదవికి రాజీనామా చేశారు. జులై 21న ప్రారంభమైన వర్షాకాల సమావేశాలు ఆగస్టు 21 వరకు జరగనున్నాయి. ఆగస్టు 12 నుండి ఆగస్టు 17 వరకు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల విరామం ఉంటుంది. ఆగస్టు 18న తిరిగి సమావేశాలు ప్రారంభం కానున్నాయి.

ఇదిలా ఉండగా తాజాగా జస్టిస్ యశ్వంత్ వర్మపై మోపిన అభిశంసన తీర్మానంపై ఐయుఎంఎల్ ఎంపిఇటి మహ్మద్ బషీర్ మాట్లాడుతూ, ఈ అభిశంసన చాలా ముఖ్యమైనది. ఆ న్యాయమూర్తి వ్యవహారాల కారణంగా భారత న్యాయ వ్యవస్థ స్థితి మరింత దిగజారింది. అందుకే తాము దీనిపై మెమోరాండంను స్పీకర్‌కు సమర్పించామన్నారు. ప్రభుత్వం దీనిపై స్పందిస్తుందని ఆశిస్తున్నామని బషీర్ పేర్కొన్నారు.



# గాజాలో యుద్ధం ఆగాల్సిందే

## 25 దేశాల సంయుక్త ప్రకటన

### 59 వేలు దాటిన పాలస్తీనియన్ల మరణాలు

**లండన్, జూలై 22 :** గాజాలో యుద్ధం ఆగితీరాలని, అంతర్జాతీయ చట్టాలను ఇజ్రాయెల్ గౌరవించాలని బ్రిటన్, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, కెనడా, జపాన్‌లతో సహా మొత్తం 25 దేశాలు సోమవారం ఒక సంయుక్త ప్రకటన వెలువరించాయి. కొనసాగుతున్న దాడుల కారణంగా గాజాలో సామాన్యుల కష్టాలు మరింతగా పెరిగాయని ఆయా దేశాల విదేశాంగ మంత్రులు పేర్కొన్నారు. చాలీచాలని సాయం అందించడమే కాక, కనీస అవసరాలైన ఆహారం, నీళ్ల కోసం వేచి వున్న అమాయక ప్రజలను, మహిళలు, పిల్లలను విచక్షణారహితంగా హతమార్చడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. 'ఇజ్రాయెల్ ప్రభుత్వం అనుసరిస్తున్న సహాయ పంపిణీ విధానం అత్యంత ప్రమాదకరం. ఇది అస్థిరతను పెంపొందించడంతోపాటు గాజా వాసుల కనీస మానవ గౌరవాన్ని హరిస్తోంది' అని సంయుక్త ప్రకటన తెలియజేసింది. గాజాలోని అన్నార్తుల పట్ల ఇజ్రాయెల్ అనుసరిస్తున్న వైఖరిని ఐరాస తీవ్రంగా ఖండించింది. ఆహార కేంద్రాల వద్ద వచ్చే వారిపై ఇజ్రాయెల్ ఆర్మీ యథేచ్ఛగా కాల్పులు జరుపుతోందంటూ మండిపడింది.

ఆదివారం ఒక్కరోజే 80 మంది ఉసురు తీయడాన్ని ప్రస్తావించిన ఐరాస ఆహార విభాగం (డబ్ల్యుఎఫ్‌పి).. పాలస్తీనియన్ల పాలిట భయంకరమైన రోజుల్లో ఒకటని అభివర్ణించింది.

సెంట్రల్ గాజాలోని నెట్‌జరిమ్ కారిడార్ వద్ద గుంపుగాచేరిన పాలస్తీనియన్లపైజరిపిన కాల్పుల్లో ఇద్దరు చనిపోయారు. హమాస్‌శ్రేణులు లక్ష్యంగా 21 నెలలుగా యథేచ్ఛగా ఇజ్రాయెల్ ఆర్మీ సాగిస్తున్న దాడుల్లో మరణాలు 59 వేలు దాటాయని గాజా ఆరోగ్య విభాగం సోమవారం తెలిపింది. 2023 అక్టోబరు 7 నుంచి సాగిస్తున్న దాడుల్లో క్షతగాత్రుల సంఖ్య 1,42,135కు చేరుకుందని వివరించింది.



## భారత్-పాక్ సరిహద్దుల్లో బిఎస్‌ఎఫ్ 'డ్రోన్ స్క్వాడ్రన్'

**న్యూఢిల్లీ, జూలై 22:** ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా పిఒకెతోపాటు పాక్‌లోని ఉగ్రస్థావరాలను భారత్ ధ్వంసం చేసిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో అటునుంచి దాయాది దేశం కూడా మనపై డ్రోన్లతో దాడులకు యత్నించింది. దీంతో భారత బలగాలు అప్రమత్తమయ్యాయి. భవిష్యత్తులో ఇటువంటి ప్రయత్నాలను దీటుగా ఎదుర్కొనేందుకు వీలుగా భారత్-పాక్ సరిహద్దులో గస్తీ పెంచడంతోపాటు 'డ్రోన్ స్క్వాడ్రన్'లను ముమ్మరంగా మోహరించే పనిలో నిమగ్నమయ్యాయి. సరిహద్దులో నిర్దిష్ట ఔట్ పోస్టుల్లో ఉండే డ్రోన్ దళాల్లో నిఘాకు సంబంధించి అనేక వ్యవస్థలు ఉంటాయి. ఈ స్క్వాడ్రన్‌లో నిఘాతోపాటు మానవరహిత విమానాలు లేదా డ్రోన్లు ఉంటాయి. ఈ పరికరాలను ఆపరేట్ చేసేందుకు ప్రత్యేకంగా శిక్షణ పొందిన సిబ్బంది ఇక్కడ విధులు నిర్వర్తిస్తారు. చండీగఢ్‌లోని బిఎస్‌ఎఫ్ వెస్టర్న్ కమాండ్ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ఈ బృందాలకు దిశానిర్దేశం చేస్తుంది. రక్షణ పరిశోధన, నిఘా సంస్థలతో ఈబృందాలు కీలకవివరాలను పంచుకుంటాయని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఆపరేషన్ సిందూర్ వంటి పరిస్థితులు తలెత్తినప్పుడు శత్రు డ్రోన్లపై దీటుగా విరుచుకుపడతాయి.

# గడ్చిరోలిపై అర్బన్ నక్సల్స్ దుష్ప్రచారం

## మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్



**గడ్చిరౌలి, జూలై 22:** విదేశీ నిధులతో గడ్చిరౌలిపై అర్బన్ నక్సల్స్ దుష్ప్రచారం చేస్తున్నారని, ఈ ప్రాంతాన్ని అభివృద్ధికి దూరం చేస్తున్నారని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఆరోపించారు. లాయిడ్స్ అండ్ ఎనర్జీ లిమిటెట్ సంస్థ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గడ్చిరౌలి జిల్లాలో జరిగిన వేర్వేరు ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపన చేశారు. గడ్చిరౌలిలో నక్సలిజం తగ్గుతోందని, ప్రస్తుతం కొంతమంది నక్సలైట్లు మాత్రమే ఉన్నారని, వాళ్లను వేళ్ల మీద లెక్కపెట్టవచ్చు అని, ఇక్కడి అడువుల్లో వాళ్లు ఉన్నారని ఆయన అన్నారు. హింసను వీడాలని నక్సలైట్లకు విజ్ఞప్తి చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ఫడ్నవీస్ తెలిపారు. ప్రధాన జీవనస్రవంతిలో కలవాలని కోరుతున్నట్లు తెలిపారు. అయితే తుపాకీ పట్టుకుని తిరిగే నక్సలైట్లు తగ్గుతున్న దశలో.. అర్బన్ నక్సల్స్ సంఖ్య పెరుగుతోందని సిఎం ఫడ్నవీస్ పేర్కొన్నారు. అర్బన్ నక్సల్స్ పట్ల అలర్ట్‌గా ఉండాలని, వాళ్లు తప్పుడు సమాచారాన్ని చేరవేస్తున్నారని, గడ్చిరౌలిలో స్టీల్ ప్లాంట్ కోసం శంకుస్థాపన చేయగా, మరుసటి రోజే సోషల్ మీడియాలో దుష్ప్రచారం మొదలుపెట్టారని, గిరిజనులను చంపుతున్నారని ప్రచారం చేస్తున్నట్లు సిఎం ఆరోపించారు. భారీ స్థాయిలో అడవుల్ని నరికివేస్తున్నట్లు ప్రచారంచేస్తున్నారని ఆయన అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం ప్రభుత్వం పని చేస్తుంటే.. ఎలా వ్యతిరేక ప్రచారం చేపడుతున్నారని ఆయన అడిగారు.

మహారాష్ట్రకు సంబంధం లేని వ్యక్తులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారని, ఇద్దరు కోల్‌కతాలో ఉన్నారని, మరో ఇద్దరు బెంగళూరులో ఉన్నారని, వాళ్ల విదేశీ నిధులతో.. సోషల్ మీడియా పోస్టులతో ప్రజల్ని రెచ్చగొడుతున్నారని సిఎం ఫడ్నవీస్ పేర్కొన్నారు. అబద్ధాలు చెబుతూ అర్బన్ నక్సల్స్ గడ్చిరౌలిని అభివృద్ధికి దూరం చేస్తున్నారని ఆయన తెలిపారు.

## ఎట్టకేలకు కేరళను వీడిన బ్రిటన్ ఫైటర్ జెట్

**తిరువనంతపురం, జూలై 22:** సాంకేతిక సమస్యల కారణంగా కేరళలోని తిరువనంతపురం ఎయిర్‌పోర్టులో నెల రోజులుగా నిలిచిపోయిన బ్రిటిష్ రాయల్ నేవీ ఎఫ్-35 బి స్టెల్త్ యుద్ధ విమానం ఎట్టకేలకు టేకాఫ్ అయ్యింది. మంగళవారం ఉదయం కేరళను వీడింది. ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన యుద్ధ విమానాల్లో ఒకటైన బ్రిటన్ దేశానికి చెందిన ఎఫ్-35 బి 40 రోజులుగా కేరళలోని తిరువనంతపురం ఎయిర్‌పోర్టులోనే నిలిచిపోయిన విషయం తెలిసిందే. ఇండో-యుకె నేవీ విన్యాసాల్లో పాల్గొన్న ఈ ఎఫ్-35బి విమానంలో సాంకేతిక సమస్య తలెత్తింది. దాంతో ఆ విమానాన్ని జూన్ 14న అర్ధరాత్రి తర్వాత తిరువనంతపురం ఎయిర్‌పోర్టులో దించేశారు. తొలుత ప్రతికూల వాతావరణం, ఇంధన కొరత కారణంగా విమానాన్ని అత్యవసరంగా దించినట్లు వార్తలు వచ్చాయి. కానీ ఆ ఫైటర్ జెట్‌లో ఇంజినీరింగ్ సమస్య తలెత్తినట్లు ఆ తర్వాతే యుకె అధికారులు వెల్లడించారు.

ఈ ఫైటర్ జెట్‌కు ఇక్కడ మరమ్మతులు చేయడానికి వీలుకాకపోవడంతో బ్రిటన్ నుంచి నిపుణులను రప్పించారు. 24 మంది స్పెషల్ ఎక్స్‌పర్ట్స్ బృందం వచ్చి విమానానికి మరమ్మతులు చేపట్టింది. విమానంలోని లోపాలను సరిచేసింది. దీంతో విమానం ఎట్టకేలకు గాల్లోకి ఎగిరింది. దాదాపు ఐదు వారాల తర్వాత మంగళవారం ఉదయం కేరళ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయి బ్రిటన్‌కు బయల్దేరి వెళ్లింది.

## ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో 9.74 లక్షల టన్నుల డిఎపి దిగుమతి

### ఎరువుల లభ్యతపై రాజ్యసభలో కేంద్రమంత్రి అనుప్రియ పటేల్ ప్రకటన



**న్యూఢిల్లీ, జూలై 22:** దేశీయ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో భారతదేశం 9.74 లక్షల టన్నుల డై-అమ్మోనియం ఫాస్ఫేట్ (డిఎపి)ని దిగుమతి చేసుకుందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ప్రస్తుత సంవత్సరానికి డిఎపి దిగుమతికి గణాంకాలను కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ సహాయ మంత్రి అనుప్రియపటేల్ రాజ్యసభలో వెల్లడించారు. దేశం ఏప్రిల్‌లో 2.89 లక్షల టన్నులు, మేలో 2.36 లక్షల టన్నులు, జూన్‌లో 4.49 టన్నులు దిగుమతి చేసుకుందని చెప్పారు.

2024-25 ఆర్థికసంవత్సరంలో 45.69 లక్షల టన్నులు, 2023-24 ఆర్థిక సంవత్సరంలో 55.67 లక్షల టన్నులు, 2022-23 ఆర్థిక సంవత్సరంలో 65.83 లక్షల టన్నులు, 2021-22 ఆర్థిక సంవత్సంలో 54.62 లక్షల టన్నులు, 2020-21 ఆర్థిక సంవత్సరంలో 48.82 లక్షల టన్నులు దిగుమతి చేసుకుందని వివరించారు. యూరియాను 2024-25లో 56.47 లక్షల టన్నులు, 2023-24లో 70.42 లక్షల టన్నులు, 2022-23లో 75.80 లక్షల టన్నులు, 2021-22లో 91.36 లక్షల టన్నులు, 2020-21లో 98.28 లక్షల టన్నులు దిగుమతి చేసుకున్నట్లు వివరించింది. ఖరీఫ్ నేపథ్యంలో రైతుల అవసరాలను తీర్చేందుకు అవసరమైన ఎరువులు ఉన్నాయని తెలిపారు.

ఖరీఫ్ సీజన్‌లో రసాయన ఎరువుల అవసరం గతేడాది కంటే ఎక్కువగా ఉందన్నారు. రుతుపవనాలతోపాటు సాగు విస్తీర్ణం పెరిగింది. ఏప్రిల్ 2010 నుంచి కేంద్రం ఫాస్ఫేటిక్, ఫొటాసిక్ (పిఅండ్‌కె) ఎరువుల కోసం పోషక ఆధారిత సబ్సిడీ (ఎన్‌బిఎస్) విధానాన్ని అమలుచేసింది.

ఎరువుల డిమాండ్, ఉత్పత్తి మధ్య అంతరాన్ని దిగుమతుల ద్వారా తీరుస్తామని కేంద్రమంత్రి అనుప్రియ పటేల్ చెప్పారు. భౌగోళిక రాజకీయ కారణంగా సరఫరా గొలుసులో ఎదురైన అంతరాయాల ప్రభావాన్ని తగ్గించేందుకు.. ఎరువుల కంపెనీలు నిరంతరాయంగా సరఫరాను చేసేలా డిఎపి ఉత్పత్తి చేసే దేశాలతో దీర్ఘకాలిక ఒప్పందాలను కుదుర్చుకున్నాయి.

## ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన మహిళ

### ఇంట్లో గొయ్యితీసి పూడ్చేసి పరార్

**ముంబై, జూలై 22:** ప్రియుడి సాయంతో భర్తను చంపి, ఇంట్లోనే పూడ్చిపెట్టిన ఓ మహిళ .. ఆ తర్వాత గుట్టుచప్పుడు కాకుండా ప్రియుడితో పారిపోయింది. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ దారుణ ఘటన మహారాష్ట్రలోని పాల్ఘర్ జిల్లాలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ధనివ్‌బాగ్ ప్రాంతానికి చెందిన విజయ్ చౌహాన్ (34), చమన్ అలియాస్ గుడియాదేవి (32) పదేళ్ల క్రితం వివాహం చేసుకున్నారు. ప్రస్తుతం వారికి రెండేళ్ల కుమారుడు ఉన్నారు. అయితే గుడియాదేవి తమ పొరుగునే ఉన్న మోనువిశ్వకర్మ (33)తో వివాహేతర సంబంధాన్ని ఏర్పరుచుకుంది. దీంతో వారిద్దరూ తమకు అడ్డుగా ఉన్న విజయ్ చౌహాన్‌ను చంపడానికి ప్రణాళిక వేసుకున్నారు. దాదాపు 15 రోజుల క్రితం వీరిద్దరూ విజయ్‌ను హత్యచేసి, అతని ఇంట్లోనే గొయ్యి తీసి పాతిపెట్టారు. తర్వాత ఎవరికీ అనుమానం రాకుండా ఉండడానికి అక్కడ కొత్త టైల్స్‌తో కప్పి ఏమీ తెలియనట్లుగా ఉన్నారు.

అయితే ఈ కేసు ఎలా వెలుగులోని వచ్చిందంటే.. విజయ్ తోబుట్టువులు ఓ ఇల్లు కొనాలని అనుకుని డబ్బులకోసం వారు విజయ్‌కు ఫోన్ చేయగా, ఎన్నిసార్లు ఫోన్ చేసినా విజయ్ స్పందించలేదు. దీంతో వారు తమ సోదరుడి ఇంటికి వెళ్లి ఆరా తీయగా, తన భర్త పని కోసం కుర్లాకు వెళ్లాడని గుడియా చెప్పింది. దీనితో వారు వెళ్లిపోయారు. ఆ తర్వాత విజయ్ తిరిగి ఇంటికి వచ్చాడో, లేదో తెలుసుకోవడానికి ఈ నెల 19న మళ్లీ గుడియాకు ఫోన్ చేశారు. కానీ ఆమె ఫోన్‌ను స్విచ్ ఆఫ్‌చేసి ఉంది. దీంతో విజయ్ సోదరులకు అనుమానం వచ్చి ఇంటికి వెళ్లిచూశారు. ఆమె కనిపించకపోవడంతో పెల్హార్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

దీంతో రంగంలోకి దిగిన పోలీసులు విజయ్ ఇంటిని పరిశీలించగా, అక్కడ కొత్తగా వేసిన టైల్స్ కనిపించాయి. వాటిని తొలగించి చూడగా, దుర్వాసనవచ్చింది. దీనితో అక్కడ తవ్విచూడగా కుళ్లిపోయిన స్థితిలో విజయ్ మృతదేహం కనిపించింది. ఆ మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ముంబయిలోని జెజె ప్రభుత్వ ఆస్పత్రికి పంపించారు.

# ధన్‌ఖడ్ రాజ్యాంగ విలువలను కాపాడారు

## ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ, జూలై 22,ప్రభాతవార్త ప్రతినిధి:** ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాపై ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాన్ స్పందించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. 'మీ పదవీ కాలంలో ఉప రాష్ట్రపతి పదవి గౌరవాన్ని అచంచలమైన నిబద్ధతతో నిలబెట్టారు. రాజ్యాంగ విలువలను కాపాడుతూ దయ, నిష్పాక్షికత, సమగ్రతతో భాధ్యతలు నిర్వహించారు. రాజకీయ ఒత్తిడి లేకుండా నిర్భయంగా మీ అభిప్రాయాలను వ్యక్తీకరించారు. గౌరవనీయమైన పాత్ర నుంచి వైదొలగుతున్న మీకు మంచి ఆరోగ్యం, ప్రశాంతమైన జీవనం ఉండాలని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియచేస్తున్నా' అని పవన్ పేర్కొన్నారు. ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ గత రాత్రి రాజీనామా చేశారు. రాజ్యసభ చైర్మన్ హోదాలో పార్లమెంటు వర్షాకాల సమావేశాల తొలిరోజున కార్యక్రమాలను సజావుగా నిర్వహించిన ఆయన రాత్రికల్లా అనూహ్యంగా రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపదిముర్ముకు పంపారు. అనారోగ్య కారణాల వల్లే తాను పదవి నుంచి వైదొలగుతున్నట్లు అందులో పేర్కొన్నారు. ఆయన రాజీనామాతో రాజ్యసభ సమావేశాలను ప్రస్తుతానికి డిప్యూటీ చైర్మన్‌గా ఉన్న జెడియూ నేత హరివంశ్ నడిపించనున్నారు. 2022 ఆగస్టు 11న ఉప రాష్ట్రపతిగా భాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకూ పదవీకాలం ఉంది. అయితే రెండేళ్ళ 344 రోజులకే ఆయన వైదొలగాలని నిర్ణయించుకున్నారు. ధన్‌ఖడ్ ఆదర్శనీయ రాజకీయ వేత్తని పవన్ అన్నారు.

## హాకీ క్రీడాకారిణిపై సామూహిక అత్యాచారంకేసులో

# నలుగురు కోచ్‌ల అరెస్టు

### ఒడిశా 'సాయ్' సెంటర్‌లో శిక్షణ పొందుతున్న ప్లేయర్

**భువనేశ్వర్, జూలై 22:** ఒడిశాలోని సుందర్‌గఢ్ జిల్లాలో 15 యేళ్ల టీనేజ్ హాకీ క్రీడాకారిణిపై కోచ్‌లే సామూహికంగా అత్యాచారానికి పాల్పడిన ఘటన నివ్వెరపరుస్తోంది. ఈ కేసులో నలుగురు హాకీ కోచ్‌లను పోలీసులు అరెస్టు చేశారు. ఈ దారుణం రూర్కెలాలోని సాయ్ (స్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా) సెంటర్‌లో చోటుచేసుకుంది. బాధితురాలు గత రెండేళ్లుగా ఈ కేంద్రంలో శిక్షణ పొందుతోంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 3న సాయంత్రం స్థానిక స్టేడియంలో కోచింగ్ సెషన్ ముగిసిన తర్వాత నలుగురు కోచ్‌లు .. ఆ క్రీడాకారిణిని ఒక లాడ్జికి తీసుకెళ్లారు. అక్కడ వారు తనపై సామూహిక లైంగిక దాడికి పాల్పడ్డారని బాధితురాలు ఆరోపించారు. ఈ విషయం ఎవరికైనా చెబితే తీవ్ర పరిణామాలు ఉంటాయని బెదరించినట్లు బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నెల 21వ తేదీ రాత్రి బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. భువనేశ్వర్ డిసిపి ప్రతీక్‌సింగ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఫిర్యాదు అందిన వెంటనే పోలీసులు చర్యలు తీసుకుని నలుగురు శిక్షకులను అదుపులోకి తీసుకున్నారు. వారిపై భారతీయ న్యాయ సంహిత (బిఎన్‌ఎస్)లోని వివిధ సెక్షన్లతోపాటు సామూహిక అత్యాచారం, పోక్సో చట్టం సెక్షన్ 6 కింద కేసులు నమోదు చేశారు. సోమవారం కోర్టులో బాధితురాలి వాంగ్మూలాన్ని నమోదు చేశారు. ఈ సంఘటన క్రీడా వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది.

# సంక్షిప్తంగా..

## అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టుకు బాంబు బెదిరింపు



**గాంధీనగర్, జూలై 22:** దేశంలో బాంబు బెదిరింపులు కొనసాగుతున్నాయి. తాజాగా అహ్మదాబాద్ విమానాశ్రయానికి ఇలాంటి బెదిరింపులే వచ్చాయి. దీంతో అప్రమత్తమైన అధికారులు సోదాలు చేపట్టారు. విమానాశ్రయంలో బాంబు పెట్టినట్లు అహ్మదాబాద్ క్రైంబ్రాంచ్‌కు మంగళవారం ఉదయం బెదిరింపు ఈమెయిల్ వచ్చింది. దీంతో అప్రమత్తమైన అధికారులు ఎయిర్‌పోర్ట్‌లో సోదాలు చేపట్టారు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే అక్కడికిచేరుకుని బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టారు. అయితే ఇప్పటివరకు జరిపిన సోదాల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ కనిపించలేదు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు అహ్మదాబాద్ క్రైంబ్రాంచ్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ శరద్ సింఘాల్ తెలిపారు.

## రాజస్థాన్‌లో ఘోర ప్రమాదం, ఐదుగురు మృతి

**జైపూర్, జూలై 22:** రాజస్థాన్‌లో ఘోర రోడ్డుప్రమాదం చోటు చేసుకుంది. బికనీర్ జిల్లాలోని సిఖ్వాల్ ప్రాంతంలో రెండు కార్లు ఢీకొన్నాయి. ఈ ఘటనలో అయిదుగురు ప్రాణాలు కోల్పోగా, పలువురు గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం రాత్రి 11 గంటల సమయంలో జాతీయ రహదారి 11పై ఈ ఘటన చోటుచేసుకుంది. రాజస్థాన్‌లోని వివిధ ప్రాంతాలకు చెందిన పలువురు రెండు కార్లలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఖతుష్యం ఆలయ సందర్శనకు వెళ్లారు. తిరుగు ప్రయాణంలో వీరు ప్రయాణిస్తున్న కార్లు ప్రమాదానికి గురయ్యాయి. ప్రమాదం తీవ్రంగా ఉండటంతో కార్లు రెండూ నుజ్జునుజ్జు అయ్యాయి. కార్లలో చిక్కుకున్న వారిని బయటకు తీసేందుకు విద్యుత్ కట్టర్లను ఉపయోగించాల్సి వచ్చింది. కార్లలో ఉన్న మృతదేహాలను బయటకు తీసేందుకు దాదాపు గంట సమయం పట్టినట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదంలో నలుగురు అక్కడికక్కడే మరణించగా మరో వ్యక్తి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో ప్రాణాలు కోల్పోయాడు.

## భారత్‌కు అపాచీ ఎటాక్ హెలికాప్టర్లు



**న్యూఢిల్లీ, జూలై 22:** భారత ఆర్మీ ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న అపాచీ ఎటాక్ హెలికాప్టర్లు చేరుకున్నాయి. హిండన్ ఎయిర్‌బేస్‌లో తొలి విడితగా మూడు హెలికాప్టర్లు అమెరికా మిలిటరీ ట్రాన్స్‌పోర్టు ప్లేన్‌లో హిండన్ ఎయిర్‌బేస్‌కు చేరుకున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. వీటిని పూర్తిస్థాయిలో అసెంబుల్ చేసి తనిఖీలు నిర్వహించాక సైన్యానికి చెందిన ఏవియేషన్ కోర్ విభాగానికి అందించనున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తయ్యాక వీటిని జోధ్‌పూర్‌కు తరలిస్తారు. అపాచీ హెలికాప్టర్‌లు భారత్‌కు చేరుకోవడంపై సైన్యం హర్షం వ్యక్తంచేసింది. ఇదో ముఖ్యమైలు రాయి అని వ్యాఖ్యానించింది. భారత అమ్ములపొదిలో అత్యాధునిక హెలికాప్టర్ల చేరికతో కార్యనిర్వాహకసామర్థ్యాలు మరింతపెరిగాయని పేర్కొంది. అపాచీ హెలికాప్టర్‌లతోకూడిన ప్రత్యేక స్క్వాడ్రన్‌ను గతేడాది మార్చిలోనే జోధ్‌పూర్‌లో ఏర్పాటు చేశారు. అపాచీ ఎహెచ్-64ఇ అటాక్ హెలికాప్టర్ల కోసం 2020లో అమెరికాతో భారత ఆర్మీ 600 మిలియన్ డాలర్ల ఒప్పందం కుదుర్చుకుంది.

## బీహార్ ఓటర్ లిస్టు నుంచి 51 లక్షల పేర్లు తొలగింపు

**పాట్నా, జూలై 22:** బీహార్ ఎన్నికల జాబితా నుంచి 51 లక్షల పేర్లు తొలగించినట్లు ఎన్నికల కమిషన్ మంగళవారం ప్రకటించింది. ఓటర్లు మరణించడం, వలస వెళ్లడం ఇందుకు కారణాలుగా తెలిపింది. ముసాయిదా ఎన్నికల జాబితాలో అర్హులైన ఓటర్లను చేరుస్తామని హామీ ఇచ్చింది. ఆగస్టు 1న ఓటర్ల జాబితాను ప్రచురిస్తామని ఒక ప్రకటనలో తెలిపింది. 'బీహార్ ఎస్ఐఆర్ ఇంతవరకూ వెల్లడైన నిజాలు' అనే పేరుతో ఎన్నికల కమిషన్ ఇక నోట్ విడుదల చేసింది. ఇంతవరకూ నిర్వహించిన బీహార్ స్పెషల్ ఇన్‌టెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)లో 18 లక్షల మంది ఓటర్లు చనిపోయినట్లు తమ దృష్టికి రాగా, 26 లక్షల మంది వివిధ నియోజకవర్గాలకు మారిపోయారని, రెండుచోట్ల పేరు నమోదు చేసుకున్న వారు 7 లక్షల మంది ఉన్నారని వివరించింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రాజ్యాంగ బాధ్యతగా ఎస్ఐఆర్‌ను నిర్వహిస్తున్నామని ఇసి తెలిపింది.

Main tab page 2_2_Main tab page 2_2.qxd 7/22/2025 11:34 PM Page 1



## సుపరిపాలనలో తొలడుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: ప్రగడ



**ఎలమంచిలి, జూలై 22, (ప్రభాతవార్త**

పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు, రాష్ట్ర కార్యదర్శి యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం వేగవంతం చేయాలని. ఇప్పటికే 45 పూర్తి చేసామని, మండలాల్లోని మండల అధ్యక్షులు ప్రతిరోజు రెండు మూడు గ్రామాలు పర్యటన చేసి, తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన ప్రోత్సాహిత కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు క్లస్టర్, యూనిట్ ,బూత్ ఇన్చార్జిలతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి ఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేయాలని, మన కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను వివరిస్తూ, వైసీపీ పార్టీ చేస్తున్న అబద్ధపు ప్రచారాలను తిప్పి కొట్టాలని, గత ప్రభుత్వంలో జరిగిన అరాచకాలను ప్రజలకు వివరించాలని, సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసేందుకు మన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేస్తున్నారని, ఆగస్టు 15వ తేదీ నుండి ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమిరెడ్డి శ్రీనివాసరావు, మాది కార్పొరేషన్ డైరెక్టర్ దొక్కా నాగభూషణం, జిల్లా ఉపాధ్యక్షులు కొలకలూరి విజయబాబు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆరాది మంజు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి రాజాన సూర్య నాగేశ్వరరావు, మండల అధ్యక్షులు ఉత్తరసెట్టి సన్యాసినాయుడు, గొర్ల నానాజీ, లాలం భరత్, పీల తులసీరామ్, పెంటకోట విజయ్, క్లస్టర్ ఇన్చార్జిలు పాల్గొన్నారు

## లింగంపేటలో ప్రమాదకరంగా మారిన విద్యుత్ వైర్లను సరిచేయాలి

**గొలుగొండ జూలై 22, (ప్రభాతవార్త**



మండలంలోని లింగంపేట గ్రామం ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న విద్యుత్తు లైన్లను సరిచేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. ప్రమాదకరంగా అతుకులతో కూడిన విద్యుత్ వైర్లు చేతికి అందేలా ఉన్నాయని ఈ ప్రమాదం నుండి తక్షణం రక్షణ కల్పించాలన్నారు. ఏడాది క్రితం నుండి ఇదే విషయంపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఇంత ప్రమాదకరంగా విద్యుత్ వైర్లు వేలాడుతూ కర్రలను ఎత్తిపెట్టి ప్రమాదం జరగకుండా కాపాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. ఈ వేలాడుతున్న వైర్లతో భయాందోళన గురవుతున్నామని ఎప్పుడు ఏ ప్రమాదం పొంచి ఉంటుందో తెలియని పరిస్థితి నెలకొందని చెబుతున్నారు. లింగంపేట ప్రారంభంలోనే మామిడి చెట్టుకు ఆనుకొని ఈ వైర్లు దర్శనమిస్తున్నాయి. తక్షణమే విద్యుత్ శాఖ అధికారులు పరిశీలించి సమస్యలు పరిష్కారం చేసి ప్రాణ నష్టం కాకుండా చూడాలని కోరుతున్నారు.

## జూనియర్ నేషనల్ హాకీకి అనకాపల్లి జిల్లా చెందిన నలుగురు క్రీడాకారులు ఎంపిక..



**అనకాపల్లి, జూలై 22, (ప్రభాతవార్త**

జాతీయస్థాయిలో చెన్నైలో ఈనెల 28వ తేదీ నుంచి జరగబోవు సబ్ జూనియర్ నేషనల్ బాలుర టోర్నమెంట్ కు అనకాపల్లి జిల్లా కి చెందిన నలుగురు క్రీడాకారులు ఎంపికయ్యారని జిల్లా ప్రధాన కార్యదర్శి కే నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఈ నలుగురు క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. క్రీడాకారులను అభినందించిన వారిలో ఎస్ రమేష్ డి మహేష్ స్థానిక క్రీడాకారులు ఉన్నారు.

## కార్యకర్తలకు ఏకష్టం వచ్చినా అండగా ఉంటా: ఎమ్మెల్యే

**రాంబిల్లి జూలై 22, (ప్రభాతవార్త**



రాంబిల్లి మండలం వెంకటాపురం గ్రామంలో ఉన్న జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన పార్టీ కోర్ కమిటీ సమావేశంలో ఎలమంచిలి శాసనసభ్యుడు సుందరపు విజయ్ కుమార్ పాల్గొన్నారు, ముందుగా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ నన్ను నమ్ముకొని నా వెన్నంటే ఉంటూ నా గెలుపుకి కారణమైన మీకు ఎటువంటి కష్టం వచ్చినా కుటుంబ సభ్యుడిగా అండగా ఉంటానని ఆయన స్పష్టం చేశారు, ప్రతి కార్యకర్తను ముందుకు తీసుకెళ్లానని హామీ ఇచ్చారు, నాపన్న ఈ దుండు స్వభావం వలనే అనేక ఆటుపోట్లను ఎదుర్కొన్న మీ అందరి సహకారంతో ఎమ్మెల్యేగా గెలుపొందానని అన్నారు, కొంతమంది నాయకులు ఈ నియోజకవర్గంలో సుదీర్ఘ కాలం పాటు తామే రాజకీయాలు చేయాలనుకుని వారిని ఎదిరించి ఈ ఎమ్మెల్యే పదవి సాధించామన్నారు, పార్టీలకు అతీతంగా నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా పెట్టుకొని పని చేస్తున్నానని చెప్పారు, మీరు కూడా నాలాగే కష్టాన్ని నమ్ముకొని పార్టీ కోసం ఎల్లవేళలా పనిచేయాలని కోరుకుంటున్నాను, ఈ సందర్భంగా మన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నటించిన "హరిహర వీరమల్లు" సినిమా ఈ నెల 24 వ తేదీన విడుదల అవుతున్న సందర్భంగా ప్రతి ఒక్కరూ తప్పకుండా వీక్షించి విజయవంతం చేయాలని కోరారు, ఈ సమావేశంలో నాలుగు మండలాల జనసేన నాయకులు మోటూరు శ్రీవేణి,బైలపూడి శ్రీరామదాసు, జనపరెడ్డి శ్రీనివాసరావు, పప్పల నూకన్న దొర, రాజాన శేషు, వెల్లూరి కొండబాబు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధికి కేరాఫ్..! అయ్యన్న, ఆయనపై విమర్శలా..

**మాకవరపాలెం జూలై 22 (ప్రభాతవార్త**



నర్సీపట్నం నియోజకవర్గం సర్వతో ముఖాభివృద్ధి చెందింది అంటే దానికి కారణం అయ్యన్నపాత్రుడేనని, అతనిని విమర్శించేముందు గతం తెలుసుకోవాలని మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ కు మండల టిడిపి అధ్యక్షులు ఆర్. వై. పాత్రుడు ఘాటుగా బదులిచ్చారు. ఈ మేరకు మాకవరపాలెంలో మంగళవారం మండల నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. బాబు సూరిటీ మోసం గ్యారంటీ అనే కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే అయ్యన్న పై చేసిన ఆరోపణలను మండల తెలుగుదేశం పార్టీ తీవ్రస్థాయిలో ఖండించింది. సందర్భంగా పాత్రుడు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే గణేష్, గతం తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. నర్సీపట్నం నియోజకవర్గంలో అయ్యన్నపాత్రుడు అంటే అభివృద్ధి, అభివృద్ధి అంటే అయ్యన్న అని నినాదం నియోజకవర్గ ప్రజలు అందరూ అంగీకరించే విషయం అన్నారు. మాకవరపాలెం మండలానికి సంవత్సర కాలంలో 25 కోట్లు మంజూరు చేయించి వివిధ అభివృద్ధి పనులను శర వేగంతో చేయించిన ఘనత అయ్యన్నదే చెబుతున్నారు. అయ్యన్నపాత్రుడు నీ నేత సలహాలు చెప్పించుకునే స్థాయిలో లేదని, నియోజకవర్గాన్ని ఏవిధంగా అభివృద్ధి పథంలో నడిపించాలో విజన్ తో పని చేసే నాయకుడు అన్న విషయం గణేష్ గుర్తించుకోవాలన్నారు. టిడిపి సీనియర్ నాయకుడు అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేని నువ్వు జాతీయ నాయకుల అంటూ సభలో మాట్లాడడం నీలాంటి వ్రతాని ప్రజలు అర్థమవుతుందన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి సీనియర్ నాయకులు శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే గణేష్, అయ్యన్న పాత్రుని విమర్శించే ముందు నీ స్థాయి తెలుసుకుని మాట్లాడాలన్నారు. ఎమ్మెల్యే సీటు కోసం బాబాయి కొత్తపల్లి నుంచి నర్సీపట్నం వచ్చిన నీకు, నర్సీపట్నంలో పుట్టి పెరిగి నాలుగు శకాబ్దాలుగా రాజకీయాలు, వివిధ హోదాలు అలంకరించి నర్సీపట్నం నియోజకవర్గం సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తున్న అయ్యన్నకు చాలా తేడా ఉందన్న విషయం తెలుసుకోవాలన్నారు. ఎలక్షన్ పాలెం సమీప వాకరోడ్ నిర్మాణం చేస్తుంటే ఫారెస్ట్ పరిధిలో ఉందని,నిబంధనల ఎక్కడ నుంచి వస్తాయంటూ న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని చెప్పడం వెనుక ప్రజల పట్ల నీకున్న అభిమతం అర్థం అవుతుందన్నారు. ప్రజల స్వప్నంగా రోడ్డు నిర్మాణం చేస్తుంటే నీకు వచ్చిన ఇబ్బంది ఏంటో స్పష్టంగా చెప్పాలన్నారు. దొండ వైఖరి మానాలని అభివృద్ధిని అడ్డుకునే నువ్వు కనీసం ప్రతిపక్ష పాత్రనైనా నిలుపుకోవాలని హితవు పలికారు. 500 కోట్లతో మెడికల్ కళాశాల తెచ్చామని, చెబుతున్న నువ్వు ఎందుకు అనుమతులు తేలేకపోయావని ప్రశ్నించారు. రాజకీయ మనుగడ కోసం ఎన్నికల ముందు అనుమతులు లేకుండా ఆర్భాటంగా ప్రారంభించిన మెడికల్ కళాశాల అర్ధాంతరం ఆగిపోవడానికి కారణం ఏమిటి అని ప్రశ్నించారు. కేంద్ర అనుమతులు లేకుండా ప్రజలను మభ్యపెట్టేదుకే భవన నిర్మాణాలు ప్రారంభించారని, నాయుడు విమర్శించారు. మా నాయకుడు అయ్యన్న ఆదేశాలతో ఆసుపత్రికి అవసరమైన భూసేకరణకు మండల తెలుగుదేశం పార్టీ పూర్తిస్థాయిలో సహకరించిన విషయం మాజీ ఎమ్మెల్యే మరిచిపోయారా అంటూ దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన సంవత్సర కాలంలో ప్రతి గ్రామంలో అభివృద్ధి జరుగుతుందన్నారు. మాకవరపాలెం మండలంలో ఏ గ్రామంలో అభివృద్ధిపై చర్చకు వస్తే సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. 3000 పింఛన్ ఇచ్చేందుకు ఐదు సంవత్సరాల సమయం తీసుకున్న మీరు అధికారం చేపట్టిన వెంటనే 4 వేలు పింఛన్ అందజేసిన ఘనత కూటమి ప్రభుత్వానిది కాదా? అన్నారు. కార్యక్రమంలో పిఏసిఎస్ అధ్యక్షులు శీరంరెడ్డి వెంకటనాగ దినబాబు, నర్సీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ యర్రంశెట్టి వెంకటరమణ, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మట్లపల్లి గోవింద, టిడిపి నాయకులు కేతిరెడ్డి చిరంజీవి, సుర్ల గౌరీ శంకర్రావు, కోసూరు శీను, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీ బకాయి డబ్బులను లబ్ధిదారుల ఖాతాల్లో తక్షణమే జమ చేయాలి

- గిరిజన సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం వద్ద నిరసన
- సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అధికారుల హామీ

**ముంచంగిపుట్టు, జూలై 22, (ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో ఉన్న ఉపాధి హామీ కూలి బకాయి డబ్బులు తక్షణమే ఆదివాసి గిరిజనులు అకౌంట్లో జమ చేయాలని ఆదివాసి గిరిజన సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో. నిరసన తెలుపుతూ మండల ప్రజా పరిషత్ సర్వసభ సమావేశంలో మండల ప్రజా పరిషత్ అధికారి ఎంపీడీవోకు ఎనర్జీ ఎస్ ఏపీఓ కి లిఖితపూర్వకంగా వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దీనికి స్పందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం మండల అధ్యక్షులు ఎం ఎం శ్రీను లక్ష్మంపురం సర్పంచ్ కుర్ర త్రినాథ్ జి.నారాయణ. జి జీనబంధు. మాట్లాడుతూ టీడీపీ. జనసేనా బీజేపీ. ఈ మూడు పార్టీలు కూటమిగా ఏర్పడి ప్రభుత్వం ఏర్పాటు చేసుకుని సంవత్సరం దాటిన గాని ఉపాధి హామీ కూలీలకు గిట్టుబాటు ధరలు శ్రమకు తగ్గిన వేతనం పెంచకుండా ఉపాధి హామీ డబ్బులు విడుదల చేయకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి హామీ కార్మికులందరికీ పూర్తిగా మోసం చేస్తుందని కూటమి ప్రభుత్వం పై విమర్శలు చేశారు వారం రోజుల్లోగా రైతులు అకౌంట్లో డబ్బులు జమ చేయకపోతే మండలంలోని రైతులందరినీ సమీకరించి. స్థానిక ఉపాధి హామీ కార్యాలయం ముట్టడి చేస్తామని వారు హెచ్చరించారు .ఆదివాసి గిరిజన ప్రాంతంలో జూన్ నెల నుండి అక్టోబర్ నెల వరకు ఆర్థికంగా చాలా ఇబ్బందులు గురి అవుతూ నిత్యవసర సరుకులు కూరగాయలు తప్పులు ఒప్పులు ఏమి తినాలో ఏమి కొనాలో అర్థం కాని స్థితిలో ఆదివాసి గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఇదే పరిస్థితుల్లో ఉపాధిహామీ కూలి డబ్బులు విడుదల చేయకుండా నెలలు గడుస్తున్న రైతులు డబ్బులు చెల్లించకపోవడం చాలా దుర్మార్గం అని కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం కళ్లు తెరిచి ఉపాధి హామీ కార్మికులకు రావలసిన బకాయి డబ్బు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కర్రీ ముఖి పుట్టు.పంచాయితీ తాంగులతోపాటు గేదెలబంద గ్రామస్తులు గిరిజనులు పాల్గొన్నారు.

## డుంబ్రిగుడలో బాబు షూరిటి మోసం గ్యారంటి కార్యక్రమం

**డుంబ్రిగూడ:రూరల్, జూలై 22, (ప్రభాతవార్త**



ప్రజాస్వామ్యదేశంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నిల బట్టుకోలేక పోతే ప్రజాలు ఎలా జీవిస్తారని అరకులోయ ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం అన్నారు. ఈసందర్భంగా మండలంలోని బాబు ష్యూరిటి మోసం గ్యారంటి విస్తృతస్థాయి సమావేశంను మండల పార్టీ అధ్యక్షుడు పాంగి పరశురాం అధ్యక్షతన నిర్వహించారు. ఈ ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత కూటమి సరా ర్కు మోసాలను ఎండగడదామని వైఎస్ఆర్సీపీ మండల నాయక లకు పిలుపునిచ్చారు. సూపర్ సిక్స్ పథకాలతో పాటు 143 వాగ్ధానాలు ఇచ్చి వాటి అమలులో ఘెరంగా విఫలమైన కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది గ ఎడుస్తున్న ఇచ్చిన హామిలో 4 వేలు పింఛన్ తప్ప ఏ ఒక్క హామి నెరవేర్చలేదన్నారు. వైఎస్సార్సీపీ ఓటమి కారణమైన కూటమి ప్రభత్వం ప్రజా వ్యతిరేక పాలన గురించి ప్రతీ గడపగడప వెళ్లి వివ రించాలన్నారు. జగనన్న ప్రభుత్వం హయంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామిలైన సూపర్ సిక్స్ వల్ల ఎంత నష్టపోయరో క్లుప్తంగా వివరించాలన్నారు.ప్రతీ గడపకు వెళ్లి క్యూఆర్కోడ్ స్కాన్ చేయించి చంద్రబాబు మోసాలను తెలుసుకునేలా చేయలన్నారు. కార్యకర్తలకు ఏసమస్య వ చ్చినా తన దృష్టికి తీసుకు వస్తే పార్టీ అధినేత జగన్ మోహన్రెడ్డి దృష్టికి తీసుకు వెళ్ళి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. స్వార్థ రాజకీయాలు విడనాడీ పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలకు భవిష్యత్ ఉంటుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపె లక్ష్యంగా పనిచేయలన్నారు. ఎమ్మెల్సీ, శ్రీకాకుళం పార్లమెంట్ పరిశీలకుడు డాక్టర్ కుంభ రవిబ బు మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామిలను కూటమి ప్రభుత్వ పాలకులు చంద్రబాబు, పవన్ కళ్యాణ్, అమలు చేసిన దాఖాలాలు లేవన్నారు. జగనన్న పాలనకు కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకా అమలు వ్యత్యసాన్ని ప్రజలకు వివరించాలన్నారు. తల్లికి వందన అరకొరగా తల్లుల ఖాతలో జమ చేశారన్నారు. నిర ద్యోగులకు భృతి ఇస్తానని చ్చిన మాట ప్రకారం అమలు చేయలేదని గడిచిన ఏడాదిలో 36 వేల రూపాయిలు ప్రభుత్వం నిరుద్యోగులకు బ కాయి ఉందన్నారు. మండల, గ్రామ స్థాయిలో నాయకులు ఇంటింటికి వెళ్ళి చంద్రబాబు, పవన్ అమలు చేయలేని హామిలపై ప్రజలకు వివరించాలన్నిరు. తండ్రికి తగ్గ తనయుడిలా వైఎస్ జగన్ పాలనలో వైఎస్సారీ ప్రవేశ పెట్టిన పథకాలను కొనసాగించి మరలా అనేక కొత్త పథకాలు ప్రవేశ పెట్టారన్నారు. నెరవేర్చలేని హామిలు ఇచ్చి తీరా గెద్దనెక్కిన తరువాత అమలు చేయలేని చంద్రబాబు ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం మడమ తిప్పని నేత జగనన్న అంటే ఈప్రాంత ప్రజాలకు ఎంతో ఇష్టమని అందుకే మూడు పర్యాయాలు ఎంపీగా, ఎమ్మెల్యేలుగా గెలిపించారని, మరో 35 సంవత్సరాలు ఈప్రాంతంలో వైఎస్ఆర్సీపీనే గెలుస్తుందన్నారు. ఎన్నికల ముందు విడుదల చేసిన మెనిపెస్టో బాడ్లు హామి ప్రత్రాలు వంటివి చంద్రబాబుకు కొత్తేమి కాదన్నారు. గతంలో మూడు సార్లు వ ఖ్యమంత్రిగా పనిచేసిన సమయంలో కూడ ఇచ్చిన హామీలు ఒక్కటి నెరవేర్చలేదన్నారు. ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయలని నిలదిసేందుకే గడపగడప వెళ్ళి బాబు ష్యూరిటి మోసం గ్యారంటి కార్యక్రమన్ని జగన్మోహన్ రెడ్డి శ్రీకా రం చూట్టరన్నారు. రాష్ట్రంలో రెడ్బుక్ రాజ్యంగం అమాలు చేసి లాఠిలు. తూటలకు అరెసుకు వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలభయపడే ప్రశక్తి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధినే గడగడలాడించిన నాయకుడు జగన్మోహన్రెడ్డి అన్నారు. ఈసమావేశంలో ఎంపీపీ, బాకా ఈశ్వరి, జడ్పీటీసీ జానకమ్మా, ఎస్టీసెల్ ప్రదాన కార్యదర్శి పాంగి చిన్నారావు, రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు రేగం చాణక్య, విశాఖ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు కమ్మిడి అశోక్కుమార్, వైస్ ఎంపీపీలు శెట్టి ఆనందరావు, పి లలీత, మండల మహిళ అధ్యక్షురాలు పి శాంతి, నాయకులు సింహచలం, ఎంపీటీసీలు, సర్పంచ్లు వైకాపా ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## వర్షంలో తడుస్తూ డిఎస్సీ అభ్యర్థులు డైరెక్టర్ భార్గవి వినతి

**పాడేరు, జూలై 22, (ప్రభాతవార్త**



ఆదివాసీ గిరిజనులకు ప్రత్యేక డిఎస్సీ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ డిఎస్సీ సాధన కమిటీ,నిరుద్యోగ సంఘం చేపట్టిన 48 గంటలు ధర్నా శిబిరానికి భారీ వర్షంతో గిరి జన సంక్షేమ శాఖ సంచాలకులు భార్గవి వచ్చారు.డిఎస్సీ అభ్యర్థులు వర్షంలో తడుస్తూ ప్రత్యేక డిఎస్సీ ప్రకటించి గిరిజన నిరుద్యోగులకు న్యాయం చేయాలని వర్షంలో తడుస్తూ సమస్యను వివరించగా సంచాలకు



సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేస్తానని ధర్నా విరమించాలని కోరడం తో డైరెక్టర్ హామీతో ధర్నా విరమించారు.

## విశ్రాంతి విద్యాశాఖ అధికారి గురువులకే ఆదర్శం

**మాకవరపాలెం జూలై 22 (ప్రభాతవార్త**



మండల విద్యాశాఖ అధికారిగా (విశ్రాంతి) సుదీర్ఘకాల ఉపాధ్యాయులుగా పనిచేసి విద్యాశాఖకు అంకితమైన అప్పలస్వామి మాస్టారు అందరికీ ఆదర్శనీయుడని శెట్టిపాలెం సర్పంచ్ అల్లురామునాయుడు అన్నారు. ఈ మేరకు మండలంలోని శెట్టిపాలెం ఎంపీయుపీ స్కూల్ విద్యార్థులకు అవసరమైన నోట్ బుక్స్,భోజనం చేసేందుకు కంచాలు, జామెంట్రీ బాక్స్ విద్యార్థులకు అవసరమైన వస్తువులను అప్పలస్వామి మాస్టారు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా విద్యా అభివృద్ధికి అప్పలస్వామి మాస్టారు అందిస్తున్న సహకారానికి విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామస్తులు తరపున ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. శెట్టిపాలెం స్కూలు ఇటీవల జరుగుతున్న అభివృద్ధి హాజరు పెరగడం అంశాలను ప్రచార సాధనాల ద్వారా తెలుసుకున్న మాస్టారు పాఠశాలలో విద్యార్థులకు తనవంతు సహకారం అందించాలని ముందుకు రావడం అభినందనీయమన్నారు. మండల విద్యాశాఖ అధికారి మూర్తి మాట్లాడుతూ అప్పలస్వామి మాస్టారు ఉపాధ్యాయులుగా మండల శాఖ విద్యాధికారిగా పనిచేసి పదవీ విరమణ పొంది 14సంవత్సరాల అయినప్పటికీ నేటికీ విద్యాభివృద్ధికి అలుపెరగని కృషి చేయడం మాలాంటి వారికి ఆదర్శనీయమన్నారు. అప్పలస్వామి మాస్టారు స్వచ్ఛందంగా పాఠశాల విద్యార్థులకు ఇంగ్లీష్ లెక్కలు బోధించడం ప్రత్యేకంగా అభినందించాలన్నారు. ఎటువంటి లాభాపేక్ష లేకుండా విద్యార్థులకు తన వంతు విద్యను అందించాలన్న సదుద్దేశం ఉన్న మాస్టారికి ఆయురారోగ్యాలు నిండుగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భీమబోయినపాలెం సర్పంచ్ రుత్తల నందకిషోర్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు

## సర్వసభ్య సమావేశంలో విద్య, వైద్యం అధికారుల పనితీరు అంశాలపై రచ్చ

- అభివృద్ధి, సంక్షేమంపై అధికారులను నిలదీసిన సభ్యులు
- అధికారులు, సభ్యుల మధ్య వాగ్వివాదం

**ముంచంగి పుట్టు, జూలై 22, (ప్రభాతవార్త**






అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల కేంద్రంలో ఎంపీడీవో సమావేశం మందిరంలో మంగళవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో మండలంలో విద్య, వైద్యం, అధికారుల పనితీరుపై రచ్చ రచ్చ జరిగింది. మండలంలో కొంతమంది అధికారుల పనితీరుపై సభ్యులు అధికారులను నిలదీస్తూ పలు ప్రశ్నల వర్షం కురిపించారు. స్థానిక ఎంపీడీవో సూర్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో ఎంపీపీ అరిసెల సీతమ్మ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ప్రధానంగా విద్య వైద్యం, త్రాగునీరు, గృహ నిర్మాణ శాఖ, పంచాయతీరాజ్, ఐసిడిఎస్, గిరిజన సహకార సంస్థ వంటి శాఖల పనితీరుపై ప్రధానంగా చర్చ జరిగింది. విద్య వైద్యం పై ఆ శాఖ అధికారుల పనితీరుపై సభ్యులు నిలదీశారు. పాఠశాలలు తెరిచి నెల రోజులు గడుస్తున్నప్పటికీ నేటికీ మండలంలో చాలా గ్రామాల్లో పాఠశాలలో తెరుచుకోలేదని ఇలా అయితే విద్యార్థులు మెరుగైన విద్యను ఎలా పొందుతారని పాఠశాలల్లో పూర్తిస్థాయి ఉపాధ్యాయులను నియమించడంలో ప్రభుత్వంతో పాటు విద్యాశాఖ కూడా పూర్తిగా నిర్లక్ష్యం చేయడం తగదంటూ ఎంపీపీ పరిశీల సీతమ్మ తో పాటు సభ్యులు మండల విద్యాశాఖ అధికారి కృష్ణమూర్తి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యాశాఖ అధికారి కృష్ణమూర్తి విద్యాశాఖ పనితీరు అభివృద్ధిపై వివరిస్తుండగా సభ్యులు ఒక్కసారిగా లేచి మండలంలో తెరుచుకొని పాఠశాలలు, భవనాలు లేని పాఠశాలలు, సక్రమంగా విధులకు వెళ్ళని ఎంటీఎస్ ఉపాధ్యాయుల పనితీరుపై ప్రశ్నల వర్షం కురిపించారు. మండలంలో 41 పాఠశాలలు నేటికీ తెరుచుకోలేదని, ఉన్న ఉపాధ్యాయులను కూడా బదిలీపై పంపించేసి వారి స్థానంలో కొత్త ఉపాధ్యాయులను నియమించకపోవడం అన్యాయమని, అధిక శాతం పాఠశాలలకు సరైన భవనాలు లేకపోవడంతో గిరిజన విద్యార్థులు పాకంలోని చెట్ల కింద ఆరుబయట విద్యను అభ్యసించాల్సిన దుస్థితి ఏర్పడిందని సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. తల్లికి వందనం సైతం చాలామంది విద్యార్థులకు వివిధ కారణాలతో నేటికీ జమ కాలేదని ఎంఈఓ ను సభ్యులు నిలదీశారు. సమావేశంలో సభ్యులు అడిగిన సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మండల విద్యాశాఖ అధికారి కృష్ణమూర్తి సభ్యులకు హామీ ఇచ్చారు. అనంతరం వైద్యశాఖ తనిఖీలు పై చర్చ జరిగింది. స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం మరియు లబ్బూరు కిలగాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది కొరత, ఆసుపత్రుల్లో నెలకొన్న సమస్యలు, గ్రామస్థాయిలో అందుతున్న వైద్య సేవలపై సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరిండెంట్ గీతాంజలి, లబ్బూరు వైద్యాధికారి శ్యాంప్రసాద్, కిలగాడ వైద్యాధికారిని శిరీషాలను సభ్యులు నిలదీశారు. వైద్యం కోసం ఆసుపత్రులకు వచ్చే రోగులకు సకాలంలో మెరుగైన వైద్యం అందడం లేదని గంటల తరబడి వైద్యం కోసం రోగులు వేచి చూడాల్సిన దుస్థితి ఏర్పడుతోందని అదేవిధంగా స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో మరుగుదొడ్లు సక్రమంగా పనిచేయటం లేదని, ఆసుపత్రిలో మెరుగైన సౌకర్యాలు వైద్యం కోసం వచ్చే రోగులకు అందడం లేదని, ప్రధానంగా ఆసుపత్రిలో నీటి సమస్య పట్టిపీడిస్తోందని,గైనిక్ వైద్యాధికారిని లేకపోవడం కారణంగా గర్భిణీ స్త్రీలు నెలవారి చెకప్ లకు వచ్చే సమయంలో వారికి స్కానింగ్ తీసే ఆస్కారం లేకపోవడంతో వారు నిరాశతో ఇంటి ముఖం పట్టాల్సిన పరిస్థితి ఏర్పడుతుందంటూ సభ్యులు సూపరిండెంట్ గీతాంజలి ని నిలదీశారు. అదేవిధంగా ఆసుపత్రి కమిటీ ఏర్పాటు విషయంలో సంబంధిత అధికారులు గోప్యంగా కమిటీని ఏర్పాటు చేశారని ప్రజాప్రతినిధులకు సమాచారం లేకుండా ఈ కమిటీని ఏర్పాటు చేయటం ఏమిటని, ఆసుపత్రి నిర్వహణకు వచ్చే నిధులు ఏమవుతున్నాయని వాటి విషయంలో స్థానిక ప్రజాప్రతినిధులకు కనీస సమాచారం లేదని, కమిటీలో ప్రధానంగా మండల స్థాయి నాయకులు కమిటీలు ఉండాల్సి ఉన్నప్పటికీ అందుకు భిన్నంగా కమిటీ ఏర్పాటు జరిగిందని సభ్యులు ధ్వజమెత్తారు. ఈ విషయంపై ఎంపీడీవో సూర్యనారాయణమూర్తి స్పందిస్తూ జిల్లా ఉన్నతాధికారులకు తెలియజేసి తగు చర్యలు చేపడతామని సభ్యులకు హామీ ఇచ్చారు. ప్రస్తుతం వ్యాధులు వ్యాపించే సీజన్ కావున మారుమూల గ్రామాల్లో జ్వరాలు అధికంగా ఉన్నాయని సంబంధిత వైద్య సిబ్బంది ఆయా గ్రామాల్లో మెరుగైన వైద్యం అందించేలా చూడాలని సభ్యులు కోరారు. ఈ విషయంపై స్పందించిన ఆసుపత్రి సూపరిండెంట్ గీతాంజలి మాట్లాడుతూ ముంచంగి పుట్టు సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రభుత్వ జీవో ప్రకారం 30 పడకల ఆసుపత్రి మాత్రమేనని, కానీ 50 పడకల ఆసుపత్రిగా ప్రస్తుతం నడుస్తుందని, ఈ ఆసుపత్రిలో కేవలం 30 పడకల ఆసుపత్రికి సంబంధించిన సిబ్బంది మాత్రమే ఉన్నారని 50 పడకల ఆసుపత్రి కి కావలసిన వైద్యులు గాని వైద్య సిబ్బంది గానీ లేకపోవడం వలన ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించలేకపోతున్నామని. ఈ విషయాన్ని జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె అన్నారు. అనంతరం హౌసింగ్, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, రెవెన్యూ శాఖల పనితీరుపై అధికారులు సభ్యుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా మండల అధ్యక్షురాలు సీతమ్మ, సభ్యులు మాట్లాడుతూ మండల స్థాయి అధికారులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, అభివృద్ధి కార్యక్రమాల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యులను చేస్తూ మంచి స్నేహభావంతో ముందుకు నడవాలని, అలాకాకుండా విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన, ప్రజాప్రతినిధులను చులకనగా చూసిన ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులతో పాటు మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, పాల్గొన్నారు.

## సోలార్ డ్రాయర్ గోడౌన్ కాఫీ రైతులకు ఆశావహక ప్రగతి రేఖ

**చింతపల్లి జూలై 22 (ప్రభాతవార్త**



మండలంలోని దిగువ పాకల గ్రామంలో ఎఫ్ బి ఓ ఆధ్వర్యంలో సోలార్ డ్రాయర్ ప్రారంభమైంది. ఈ గోడం కాఫీ రైతులకు ఆశావాహక ప్రగతిరేకగా పేర్కొనబడింది. అల్లూరి సీతారామరాజు జిల్లా మాడుగుల మండలానికి చెందిన ఎం నిటాపుట్టు మార్క్స్ ఆధ్వర్యంలో పాడేరు డివిజన్ మినుములూరు కాఫీ బోర్డు సహకారంతో చింతపల్లి మండలం దిగువపాకల గ్రామంలో ఎఫ్ పి ఓ సోలార్ డ్రాయర్ గోడౌన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని బెంగళూరు సెంట్రల్ కాఫీ బోర్డు డైరెక్టర్, జాయింట్ డైరెక్టర్ పాడేరు డివిజన్ కాఫీ డైరెక్టర్ మరియు ఎస్ ఎల్ ఓ రమేష్ చేతుల మీదుగా మంగళవారం ఘనంగా ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా కాఫీ రైతులతో కార్యక్రమం నిర్వహించారు. రైతుల సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకుని తగిన సూచనలు ఇచ్చారు. నిచ్చెనలు, బేబీ పల్పర్, డ్రైన్ యాడ్స్, కాఫీ కట్టర్స్ వంటి అవసరమైన పరికరాలను రైతులకు 75 సబ్సిడీపై కాఫీ బోర్డు నేరుగా అందించాలన్న విజ్ఞప్తిని ఎస్ ఎల్ ఓ రమేష్ ఎఫ్ పి ఓ తరఫున వినతిపత్రం అందించారు. అదేవిధంగా ఏపీ సీఎం ఎఫ్ జె పి ఈ రవీంద్ర ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో కాఫీ సాగు పి జి ఎస్ సర్టిఫికేషన్ మరియు రెయిన్ ఫారెస్ట్ అలియన్స్ సర్టిఫికేషన్ గురించి నా వివరాలు వెల్లడించారు. ప్రకృతి వ్యవసాయానికి అనుగుణంగా సాగు చేసే రైతులకు ఈ సర్టిఫికేషన్ ద్వారా మార్కెట్లలో మేరుగైన ధర లభించే అవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా ప్రాంతీయ కాఫీ రైతులకు మోలిక సదుపాయాలు అందుబాటులోకి రావడంతో పాటు మున్ముందు మార్కెటింగ్ లో అధిక విలువను పొందే అవకాశం కలగనిందని వారు పేర్కొన్నారు ఇది స్థానిక కాఫీ రైతుల జీవనోపాధిని మరింత బలపాతం చేయడంలో కీలక అడుగు కావడం మరో విశేషంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్పిఓసి ఈఓ గంగరాజు, చైర్మన్ మాస్టర్ ట్రైనర్ రామలింగం, మరియు సిబ్బంది, ఎం నిటాపుట్టు చింతపల్లి మండలానికి చెందిన కాఫీ రైతులు కుశలవుడు, అబ్బాయి నాయుడు, సత్యనారాయణ, విష్ణుమూర్తి, వెంకటేశ్వరరావు, యశ్వంత్, సోమయ్య పాల్గొన్నారు.

## నమాజ్‌లు ఆచరించేందుకు ముస్లిం మహిళలకు గూడు ఏర్పాటు

**చింతపల్లి జూలై 22 (ప్రభాతవార్త**



వక్ఫ బోర్డు ఆధీనంలో నిర్వహించబడుతున్న చింతపల్లి కి చెందిన మజీద్ ఈ క్యాబా ఆవరణలోని ఖాళీ స్థలంలో ముస్లిం మహిళలు నమాజ్ (ప్రార్థన) లు ఆచరించేందుకు గూడు ఏర్పాటయింది. శతాబ్ది కాలానికి పైగా చరిత్ర కలిగిన చింతపల్లి మజీద్ కు అంచెలంచెలుగా సదుపాయాలు సమకూరాయి. ఈ క్రమంలో మహిళలు నమాజ్ లు ఆచరించేందుకు స్థలం ఉన్నప్పటికీ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా గూడు ఏర్పాటు కాకపోవడంతో ముస్లింలు నిర్వహించుకునే ఇస్తిమా(ముస్లింలు ఏర్పాటు చేసుకునే సమావేశం), జుమ్మా (శుక్రవారం), ఈద్ (పర్వదినాలు) నమాజ్ లలో పరదా ( పైన టెంట్, చుట్టూ గుడ్డకట్టి) ఏర్పాటు చేసుకొని నమాజ్ లు ఆచరించే పరిస్థితి ఉండేది. ఈ క్రమంలో మసీద్ వక్ఫ్ బోర్డు లో విలీనం అయిన మీదట వారి (వక్ఫ్ బోర్డు) సహకారంతో మహిళలకు శాశ్వత గూడు గా రేకుల షెడ్ ఏర్పాటయింది. దీంతో ముస్లిం మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



# కోర్టుకు హాజరైన వీఎంఆర్డీయే చైర్మన్ ప్రణవ్

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 22, ప్రభాత వార్త

వైఎస్ఆర్సీపీ ప్రభుత్వ హయంలో అక్రమ కేసు నమోదు చేసిన నేపథ్యంలో వీఎంఆర్డీయే చైర్మన్ ఎం. వి ప్రణవ్ గోపాల్ మంగళవారం విశాఖ జిల్లా కోర్ట్ కు హాజరయ్యారు. వైఎస్ఆర్సీపీ ప్రభుత్వ హయాంలో ఋషికొండ ప్యాలెస్ నిర్మాణం పై నాడు టీడీపీ ఛలో రుషికొండ అనే కార్యక్రమం పేరిట పిలుపు ఇవ్వటంతో పోలీసులు నాటి ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు నమోదు చేసి, దాదాపుగా అందరినీ గృహ నిర్బంధం చేశారు. కొంత మందిని పార్టీ కార్యాలయం నుంచి బయటకు రాకుండా 8వ పేజీలో

# పరిశ్రమల్లో మాక్ డ్రిల్స్, సేఫ్టీ ఆడిట్లు క్రమం తప్పకుండా నిర్వహించాలి

**భద్రతా ప్రమాణాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ పటిష్ట చర్యలు చేపట్టాలి..**
**క్రైసిస్ మేనేజ్మెంట్ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్**



విశాఖపట్టణం ప్రతినిధి, జూలై 22, ప్రభాతవార్త

పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను పాటిస్తూ ప్రమాదాల నివారణకు రక్షణ చర్యలు చేపట్టాలని, తరచూ మాక్ డ్రిల్స్ నిర్వహించి కార్మికులను, ప్రజలను అప్రమత్తం చేయాలని సంబంధిత అధికారులను, పరిశ్రమల నిర్వాహకు లను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. కలెక్టరేట్ మీటింగ్ హాలులో మంగళవారం సాయంత్రం వివిధ విభాగాల అధికారులు, పరిశ్రమల నిర్వాహకులతో కూడిన జిల్లా క్రైసిస్ మేనేజ్మెంట్ గ్రూప్ మీటింగ్ నిర్వహించారు. పరిశ్రమల్లో పాటించాల్సిన భద్రతా ప్రమాణాలపై పలు మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రాణ నష్టం లేని విధంగా పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు పాటించాలని, అన్ని చోట్లా ఆటోమెటిక్ అలారం మెకానిజం ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను, కంపెనీల యాజమాన్యాలను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పరిశ్రమల్లో పని చేసే సిబ్బందికి ప్రమాదాల నుంచి తప్పించుకోవటం ఎలా అనే అంశంపై శిక్షణ ఇప్పించాలని చెప్పారు. ఆయా కంపెనీల్లో పని చేసే సిబ్బందికి, కార్మికులకు తప్పనిసరిగా భీమా పాలసీ చేయించాలని, పీపీఈ కిట్లు అందజేయాలని ఆదేశించారు. కంపెనీల్లో తరచూ సేఫ్టీ ఆడిట్లు చేపట్టాలని, పైప్ లైన్లు, విద్యుత్ వైరింగ్, ఇతర పరికరాలను తనిఖీ చేయాలని సూచించారు. ఆఫ్ సైట్, ఆన్ సైట్ ఎమెర్జెన్సీ ప్లాన్ ఎల్లప్పుడూ సిద్ధం చేసుకొని ఉంచుకోవాలని చెప్పారు. కార్మికులకు అన్ని రకాల వసతులు కల్పించాలని, పర్యావరణ హిత విధానాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కంపెనీ యాజమాన్యాలకు కలెక్టర్ సూచించారు. అన్ని చోట్లా ఎమెర్జెన్సీ రెస్పాన్స్ టీంలను నిత్యం అందుబాటులో ఉంచాలని, ప్రమాదాలు జరిగినప్పుడు ఎలా వ్యవరించాలో తగిన శిక్షణ అందించాలని సూచించారు. కార్మికులు, ప్రజల ప్రాణాల విషయంలో ఎవరూ ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించడానికి వీలు లేదని కలెక్టర్ ఈ సందర్భంగా హెచ్చరించారు. కార్మికులకు పీపీఈ కిట్లు, శిక్షణ ఇవ్వటంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అలా అయితే ప్రమాదాల నుంచి స్వీయ రక్షణ పొందవచ్చని కలెక్టర్ హితవు పలికారు. ఫ్యాక్టరీల చీఫ్ ఇన్స్పెక్టర్ సురేష్, విశాఖపట్టణం, భీమిలి ఆర్డీవోలు శ్రీలేఖ, సంగీత్ మాథుర్, జిల్లా పరిశ్రమల శాఖ జీఎం ఆదిశేషు, డీఎఫ్వో, ఎన్.డి.ఆర్.ఎఫ్., ఎస్.డి.ఆర్.ఎఫ్., పోలీసు, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు, పరిశ్రమల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో చేనేత సహకార సంఘాల ఎన్నికల నోటిఫికేషన్

**రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత -బీసీ హాస్టల్ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపండి -ఖాదీ గ్రామీణాభివృద్ధి బోర్డు ద్వారా స్వయం ఉపాధి యూనిట్లు -ఎమ్మెల్యేలను సమన్వయం చేసుకుంటూ యువతకు ఉపాధి కల్పించండి : అధికారులతో మంత్రి సవిత**


9లో

# మోసపూరిత హామీలిచ్చి అమలు చేయడం లేదు


విశాఖపట్నం ప్రతినిధి, జూలై 22, ప్రభాతవార్త

ఎన్నికల్లో ప్రజలకు కూటమి పార్టీలు మోసపూరిత హామీలు ఇచ్చి ఇప్పుడు హామీలు అమలు చేయడం లేదని వైసిపి విశాఖ జిల్లా అధ్యక్షులు కె.కె రాజు అన్నారు. మంగళవారం విశాఖ ఉత్తర నియోజకవర్గ స్థాయి బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ కార్యక్రమం 26 వార్డు పరిధి మధుర ఇన్ ఫంక్షన్ హాల్ లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు పీలా వెంకట లక్ష్మీ, 26వ వార్డు అధ్యక్షుడు బొడ్డేటి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విశాఖ జిల్లా అధ్యక్షులు, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయ కర్త కె.కె.రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల కూటమిగా ఏర్పడిన టీడీపీ ,బిజెపి, జనసేన పార్టీలు వారి యొక్క ఎన్నికల మేనిఫెస్టోలో అమలు కాని హామీలు ఇచ్చి మేము అధికారంలోకి వస్తే వైసిపి ప్రభుత్వం కంటే ఎక్కువ సంక్షేమ పథకాలు అందజేస్తామని ప్రజలకు మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి చేపట్టారని తీర అధికారంలోకి వచ్చిన తర్వాత మీరు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రజలు అడిగితే సమాధానం చెప్పే పరిస్థితి లేదని 8వ పేజీలో



# కేంద్ర ఆర్థిక మంత్రి ప్రశంసలు అందుకున్న డెయిరీ చైర్మన్ ఆనంద్ కుమార్




8లో

# ప్రణాళికా బద్ధంగా జీఓ నెం-3 పునరుద్ధరణకు కృషి

**ఆదివాసీల సంక్షేమం అభివృద్ధే లక్ష్యం -గిరిజన సంక్షేమశాఖ సంచాలకులు సదా భార్గవి -వరకూ షాపులో వివిధ సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలు సేకరణ -ప్రోఫార్మా ద్వారా అభిప్రాయ సేకరణ**



8లో

# బంగారు కుటుంబాలకు మార్గదర్శుల మ్యాపింగ్ త్వరితగతిన పూర్తి చేయాలి

**ఆగస్టు 15 నాటికి 73% లక్ష్యం సాధించే దిశగా ప్రణాళికలు సిద్ధం : జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్**

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 22, ప్రభాతవార్త

స్వర్ణాంధ్ర జీరో పోవర్టి-పీ4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్స్ పార్ట్నర్ షిప్)లో భాగంగా మార్గదర్శులకు బంగారు కుటుంబాల మ్యాపింగ్‌పై మంగళవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ బంగారు కుటుంబాలను మ్యాపింగ్ చేయడానికి 8వ పేజీలో



# తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు

**రాష్ట్ర జనసేన నేత 'బోడపాటి'**




(నక్కపల్లి, ప్రభాతవార్త)

ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత, ప్రముఖ సినీ నటులు పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు సినిమాపై తప్పుడు ప్రచారం చేయాలని చూసే ప్రతిపక్ష పార్టీ నాయకులకు, 8వ పేజీలో

# కూటమి ప్రభుత్వం ఉద్యోగస్తుల పక్షపాతి

**రాష్ట్రంలో ఆర్టీసీకి పూర్వవైభం తేవడానికి విశేషంగా కృషి చేస్తున్నాం: మంత్రి రాంప్రసాద్ రెడ్డి**




8లో

## తంగుడబిల్లి హౌసింగ్ కాలనీలో మౌలిక సౌకర్యాలు

**భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు**



విశాఖపట్నం, జూలై 22, ప్రభాతవార్త

మండలంలోని తంగుడుబిల్లిలో 690ఎకరాల్లో నిర్మిస్తున్న మెగా హౌసింగ్ ప్రాజెక్ట్‌లో యుద్ధ ప్రాతిపదికన అవసరమైన మౌలిక సౌకర్యాలను కల్పిస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. ప్రతిపాదిత 16,996 ఇళ్లలో ప్రస్తుతం 2,036 ఇళ్లు పూర్తయ్యాయని ఆయన తెలిపారు. తంగుడుబిల్లిలో హౌసింగ్ ను మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. కీలకమైన అన్ని వ్యవస్థల మాదిరిగా హౌసింగ్ పేరుతో వైసీపీ నాయకులకు దోచిపెట్టడం కోసమే పాలసీ విధానాన్ని రూపొందించారని దుయ్యబట్టారు ఒక మున్సిలిటీ సరిపడా ప్రజలు నివాసం ఉండాల్సిన తంగుడబిల్లి హౌసింగ్ టౌన్ షిప్‌లో మౌలిక సౌకర్యాల అంశానిన వైసీపీ ప్రభుత్వం పూర్తిగా గాలికి వదిలేసిందని ఆవేదన వ్యక్తం చేశారు ఈ ప్రాంతంలో అర్హులున్నప్పటికీ 30కిలో మీటర్ల దూరంలో ఉన్న విశాఖపట్నం నగరంలో నివాసముంటున్న వారికే ఇళ్లు కేటాయించడం విచిత్రంగా ఉందన్నారు. హౌసింగ్ పై కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, గ్రామీణ ప్రాంతాల్లో 3సెంట్లు , పట్టణ ప్రాంతాల్లో 2సెంట్లు స్థలాన్ని ఇవ్వనున్నామని తెలిపారు. టిడ్కో ఇళ్ళు కోసం బ్యాంకు నుంచి రుణాలు తీసుకున్న లబ్దిదారులు వాయిదాలు కట్టలేక ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. ఉద్దాత్తాశయంతో నిర్మించిన టిడ్కో ఇళ్ల లక్ష్యానికి వైసీపీ ప్రభుత్వం తూట్లు పొడిచిందన్నారు.

### లబ్దిదారులతో మాట్లాడిన ఎమ్మెల్యే..

లబ్దిదారుల జాబితా నుంచి ఎంపిక చేసిన ముగ్గురితో ఎమ్మెల్యే గంటా ఫోన్‌లో మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణ నాణ్యత మౌలిక సదుపాయాలు కల్పిస్తే నివాసముంటారా నిర్మాణ విషయంలో ఏమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయా వంటి వివరాలను కనుక్కున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్‌తో మాట్లాడారు వీఎంఆర్‌డీఏ, జీవీఎంసీ, ఈపీడీసీఎల్ తదితర విభాగాల సమన్వయంతో యుద్ధప్రతిపదికన హౌసింగ్ కాలనీలో కరెంట్, రోడ్లు, డ్రెయిన్లు మంచినీరు వంటి అత్యవసర సదుపాయాలు కల్పించాలని కోరారు.

### కాంట్రాక్టర్ తీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం:

మెగా హౌసింగ్ కాలనీ నిర్మిస్తున్న కాంట్రాక్టర్ వ్యవహార శైలిపై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇళ్ల నిర్మాణాన్ని పర్యవేక్షిస్తున్న సమయంలో కనీస బాధ్యత లేకుండా గైర్హాజరయ్యారని ఆయన పేర్కొన్నారు. ఇళ్ల నిర్మాణ నాణ్యతపై పలువురు ఫిర్యాదు చేశారన్నారు. ఇక్కడ పనుల విషయంలో అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో హౌసింగ్ పీడీ సత్తిబాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సూరిబాబు ఎమ్మార్వో ఎస్ సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ కార్యక్రమాపై ఇంటింటి ప్రచారం..

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మంగళవారం ముచ్చర్ల గ్రామ పంచాయితీ తంగుడుబిల్లి గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు చేపట్టి అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చే దిశగా ముందుకు వెళ్లున్నామని చెప్పారు. ఈకార్యక్రమంలో టిడీపీ నాయకులు ఘట్టమనేని సుభాష్ చంద్రబోష్, తాత్రాజు అప్పారావు, బిఆర్‌బి నాయుడు, గండ్రెడ్డి స్వామినాయుడు, ఎర్ర రాజు బలిరెడ్డి మల్లికార్జునరావు, శ్రీకాంత్ రాజు, ఎస్ శివ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ రాజకీయ నాయకులు ప్రముఖులు ఆశీర్వాదం తీసుకుంటున్న వైసీపీ సమన్వయకర్త

రాంబిల్లి, జులై 22 ప్రభాతవార్త



ఎలమంచిలి నియోజకవర్గం వైసిపి ఇంచార్జ్ కరణం ధర్మశ్రీ కుటుంబమంతా నియోజకవర్గం లో ఉన్న సీనియర్ రాజకీయ నాయకులను ప్రముఖులను కుటుంబ పెద్దలను కలిసి వారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. ఈరోజు అచ్చుతాపురం మండలం మాటూరు గ్రామంలో స్వర్గీయ కేకే రాజు కుటుంబ సభ్యులను, హరిపాలెం గ్రామంలో ఉన్న సీనియర్ నాయకులు ఎం.సూర్యనారాయణ మరియు పార్టీ పెద్దలను, అలాగే రాంబిల్లి మండలం దిమిలి గ్రామంలో ఉన్న రాజకీయ కురువృద్ధుడు టిడిపి మాజీ ఎంపీ పప్పల చలపతిరావును మరియు ధర్మ శ్రీ అత్తగారి కుటుంబం ను కలిసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది, ఎలమంచిలి రాజకీయ ఉద్దండులు స్వర్గీయ కోటారు రాంబాబు కుటుంబీకులను కలిసి సహకారం ఆశీస్సులు కోరడం జరిగింది, ఈ కార్యక్రమంలో అచ్చుతాపురం జడ్పిటిసి లాలం రాంబాబు, పార్టీ ప్రెసిడెంట్ శంకర్రావు, మాజీ ఎంపీపీ శ్రీనివాసరాజు , రాంబిల్లి మండలం జడ్పిటిసి దూళి నాగరాజు, సీనియర్ నాయకులు నెట్టెం సత్యనారాయణ, ఎలమంచిలి వైస్ చైర్మన్ గుప్తా, బెజవాడ నాగేశ్వరరావు ,గోకాడ వెంకట సూరి మాస్టర్, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోర్టు హాస్పిటల్ ప్రైవేటీకరణ వ్యతిరేక పోరాటానికి 295రోజులు



విశాఖపట్నం ప్రతినిధి, జూలై 22, ప్రభాతవార్త

పోర్టు హాస్పిటల్ ప్రైవేటీకరణ అపాలని చేపట్టిన పోరాటం 295వ రోజులకు చేరుకుందని సిఐటియు ప్రధాన కార్యదర్శి కే సత్యనారాయణ అన్నారు. దీక్షా శిబిరంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మన పోరాటం వలన గోల్డెన్ జూబ్లీ హాస్పిటల్ టెండర్ కి ఎవరి రాలేదు, హాస్పిటల్ అభివృద్ధి కోసం చైర్మన్ కమిటీ వేయడం జరిగిందని అన్నారు. పోర్ట్ దగ్గర ఉన్న సొంత నిధులతో అభివృద్ధి చేయాలని అన్నారు. హాస్పిటల్ ప్రైవేటీకరణ పై రాష్ట్రంలో ఉన్న టిడిపి జనసేన కూటమి ప్రభుత్వం కూడా స్పందించాలని, హాస్పిటల్ ప్రైవేటీకరణ అనైతికమని, హాస్పిటల్ అభివృద్ధి కార్మికుల కృషితోనే సాధ్యమైందని అన్నారు. సుమారు 40 వేల మంది కార్మికుల ఆరోగ్యానికి సంబంధించిన సేవలను ప్రైవేట్ వారికి అప్పగించడం అనర్థమని తెలిపారు. విశాఖపట్నం పోర్టు విశాఖ అభివృద్ధికి కీలకమని, ప్రతీ ఏటా మున్సిపాలిటీకి సగటున 65 కోట్ల రూపాయలు పన్నులు కడుతున్న పోర్టును ప్రైవేట్ వారికి ఇచ్చి ధారాదత్తం చేయడం అభివృద్ధికి అడ్డుగా నిలుస్తుందని అన్నారు. పోర్టు యాజమాన్యం వద్ద రిజర్వ్ ఫండ్స్, వేల ఎకరాల భూమి ఉన్నప్పటికీ, ప్రైవేటీకరణపై తీసుకున్న నిర్ణయం అన్యాయమని, ఈ విధానాన్ని వెంటనే విరమించు కోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేటీకరణ కొనసాగితే, కార్మికులు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు కలిసి పెద్ద ఎత్తున ఉద్యమించేందుకు సిద్ధమని హెచ్చరించారు. ఐద్వా డివైఎఫ్ఐ నాయకులు వచ్చి సంఘీభావం తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కే సత్యనారాయణ, చి.హెచ్ నాయుడు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు యుఎస్ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణమాస వేడుకలకు ఎమ్మెల్యే వంశీకృష్ణకు ఆహ్వానం

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 22, ప్రభాతవార్త



శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో నిర్వహించే శ్రావణమాస వేడుకల ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌కు ఆలయ ఈవో శోభారాణి మంగళవారం అందచేసారు. ఆమె మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించనున్నారని తెలిపారు. ఉత్తరాంధ్ర జిల్లాల ఇలవేల్పు, జగజ్జనని, లోక కళ్యాణి,అష్టైశ్వర్య ప్రధాయిని అయిన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో ఈనెల 25 నుంచి వచ్చే నెల 23వ తేదీ వరకు జరగబోయే శ్రావణమాస వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శ్రావణమాసంలో ప్రత్యేక కుంకుమ పూజలు మరియు మహాలక్ష్మి హోమములు నిర్వహిస్తారని ఆలయ ఈవో తెలిపారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ అమ్మవారి శ్రావణ మాస పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించుటకు ఏర్పాట్లు చేయాలని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా తగు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా తెలిపారు. కార్యకమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సీహెచ్. రమణ, వేద పండితులు వెంకటేశ్వర ఘనపాటి , ఇతర పెద్దలు పాల్గొన్నారు.

## ప్రణాళికా బద్ధంగా జిఓ నెం-3 పునరుద్ధరణకు కృషి

పాడేరు, జూలై 22, ప్రభాతవార్త

గిరిజన సంక్షేమానికి అభివృద్ధికి సంజీవినీ లాంటి జీ.ఓ.3 పునర్దురణకు ప్రణాళికా బద్ధంగా కృషి చేస్తున్నామని గిరిజన సంక్షేమశాఖ సంచాలకులు సదా భార్గవి స్పష్టం చేసారు. మంగళవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో జీ.ఓ నెం.3 పునరుద్దరణ, గిరిజన చట్టాలు అమలుపై గిరిజన ఉపాధ్యాయ సంఘాలు, గిరిజన నాయకులు, గిరిజన సంఘాలతో అభిప్రాయ సేకరణ సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గిరిజన ప్రాంతాల్లో నూరు శాతం ఉద్యోగాలు గిరిజనులకే రిజర్వేషన్ వర్తించేలా చర్యలు చేపట్టామన్నారు. జిఓ నెం.3 పునరుద్దరణకు రంపచోడవరం, పార్వతీపురం ఐటిడి ఏలలో ప్రజాభిప్రాయ సేకరణ చేసామన్నారు. నిర్దేశించిన ప్రాఫార్మాలో అభిప్రాయ సేకరణ చేస్తున్నామని ఆమె చెప్పారు. వీటన్నిటిని క్రోడీకరించి ప్రభుత్వానికి ప్రతిపాదిస్తామన్నారు. జీ.ఓ నెంబరు 3 వలన 4 వేల పై చిలుకు ఉద్యోగాలు గిరిజనులు పొందారని అన్నారు. జీ.ఓ నెం 3 చచ్చిపోయిందని తిరిగి బతికిస్తారా అంటూ ప్రశ్నిస్తున్నారని అన్నారు. లక్షణుడుకు సంజీవినీలా అన్ని ప్రయత్నాలు చేసి పునరుద్దరణ కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఆదివాసీల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యం అన్నారు. పాడేరు ఐటిడిఏ ఇంచార్జి పి ఓ జెసి డా. ఎం. జె. అభిషేక్ గౌడ మాట్లాడుతూ జీ. ఓ నెం .3 ని వాపసు తీసుకుని రావాలని ప్రభుత్వం, గిరిజన సంక్షేమ దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగిందన్నారు. వర్కుషాపును విజయవంతంగా నిర్వహించడానికి అందరూ సహకారం అందించాలని కోరారు. 1986 లో జి. ఓనెం. 279ను గిరిజనులకు పూర్తి స్థాయిలో రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వ జీ.ఓ జారీ చేసిందన్నారు. న్యాయవాది పల్లా త్రినాధరావు మాట్లాడుతూ జీ.ఓ నెం 3 రద్దు, జి. ఓనెం .275, 73, 375, 1/70 చట్టాల గురించి వివరించారు. గిరిజన చట్టాలు అమలు, హక్కులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఎమ్మెల్సీ కుంభా రవిబాబు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర, గిరిజన సంఘాల నేతలు అప్పల నరస, ముఖి శేషాద్రి, కిల్లో సురేంద్ర ,జే ఏ సి జిల్లా అధ్యక్షులు రామారావు దొర, తదితరులు మాట్లాడారు. ఈ సమావేశంలో పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజా, అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం, ఆర్టీసీ రీజన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర, మాజీ మంత్రి మత్స్యరాస మణికుమారి, టూరిజం డైరెక్టర్ కిల్లు రమేష్ నాయుడు, మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి,జనసేన పార్టీ పాడేరు ఇంచార్జి డా.పంపూరు గంగులయ్య,బిజెపి నాయకులు కురుసా ఉమా మహేశ్వర రావు,ట్రైబల్ డైరెక్టర్ కూడా కృష్ణారావు, సల్లా రామకృష్ణ,శాంత కుమారి,అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం, ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసీ జె ఎసి, గిరిజన విద్యార్థి సంఘాలు, గిరిజన సంక్షేమ ఉపాధ్యా సంఘం, ఆల్ ఇండియా ఆదివాసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్, ఆదివాసీ సంక్షేమ పరిషత్ సంఘాల ప్రతినిధులు, ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వెంకటేశ్వరరావు, పరిపాలనాధికారి ఎం.హేమలత, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోర్టుకు హాజరైన వీఎంఆర్డీయే చైర్మన్ ప్రణవ్

7వ తరువాయి ..

చేశారు. ఐతే %uచీూఖీ% టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు హోదాలో ఎం వి ప్రణవ్ గోపాల్ పోలీసులు నిలువరించినా రుషికొండ చేరుకొని నిరసన తెలిపారు. దీంతో ఆయనపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసు కు సంబంధించి జిల్లా కోర్ట్ కు చైర్మన్ ప్రణవ్ గోపాల్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఆరేటి మహేశ్ లు హాజరు కాగా, టీడీపీ లీగల్ సెల్ ప్రతినిధులు శోభన్ బాబు, బుగత సత్యనారాయణ, సారధి తదితరులు వాదనలు వినిపించారు.

## తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు

7వ తరువాయి ..

వారు పెంచి పోషిస్తున్న వ్యక్తులకు ఇప్పుడే చెబుతున్నాం తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని తీవ్రంగా ప్రతిఘటిస్తామని రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్తు హెచ్చరించారు. మధ్యాహ్నం నక్కపల్లి జనసేన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బోడపాటి శివ దత్ మాట్లాడుతూ ఈ నెల 24న ప్రేక్షకుల మధ్యకు విడుదల కాబోతున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు సినిమాపై తప్పుడు ప్రచారం చేయాలని వైఎస్ఆర్ సీపీ నాయకులు అనేక ప్రయత్నాలు చేస్తున్నారని అటువంటి వారికి మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి బుద్ధి చెప్పాలని సూచించారు. తప్పుడు ప్రచారం చేయాలని చూసేవారు పద్ధతి మార్చు మార్చుకోవాలని మార్చుకోకపోతే ఊరుకునే ప్రసక్తి లేదని, ఎవరిని ఎవరు తొక్కడానికి సరిపోరని శివ దత్ అన్నారు. ఎదిగే కొద్ది ఒదిగి ఉండే మనస్తత్వం గల పవన్ కళ్యాణ్ అన్నం పెట్టిన కళామ్మతల్లికి అండగా నిలబడే సంస్కృతి కలిగిన వ్యక్తిని అన్నారు. సోషల్ మీడియాలో మీ తప్పుడు ప్రచారాలు మానుకోకపోతే తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. హరి హర వీరమల్లు సినిమాపై తప్పుడు ట్రోల్స్ చేస్తున్న వై.సి.పి నాయకులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. హరి హర వీరమల్లు పోస్టర్ను విడుదల చేస్తూ బ్లాక్ బస్టర్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అనకాపల్లి జిల్లా కార్యదర్శి ఆకేటి గోవిందరావు, సహాయ కార్యదర్శి కురందాసు అప్పలరాజు, పోగ్రాం కమిటీ సభ్యులు పిక్కి స్వామి, పిక్కి గోవిందు, బొడ్డు సూర్యశేకర్, మేరుగు మహేష్, రాజు బంగారి, బత్తిన గోవిందరావు, తులసీరావు, చేపల రాము, అర్జిలి శ్రీను, పొన్నాడ భూలోక, దయలపిల్లి కాశి, పిక్కి కోటి, చొక్కా ప్రసన్న కుమార్, మురళి, సుంకర సాయి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రిపెయిడ్ స్మార్ట్ మీటర్లను తిరస్కరించండి..

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 22, ప్రభాతవార్త



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజల ఇళ్లకు బిగిస్తున్న అదానీ విద్యుత్ ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లను తిరస్కరించాలని జిల్లా కార్మిక, ప్రజా సంఘాల ఐక్యవేదిక పిలుపునిచ్చింది. వేదిక రౌండ్‌టేబుల్ సమావేశం మంగళవారం సిఐటియు జిల్లా కార్యాలయంలో ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సిఎస్‌జె అచ్చుతరావు అధ్యక్షతన జరిగినది. సమావేశంలో సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఆర్.కెఎస్‌వి కుమార్, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి ఎస్‌కె రెహమాన్, ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. వెంకటేశ్వర్లు, జిల్లా కార్మిక, ప్రజా సంఘాల జెఎసి చైర్మన్ ఎం. జగ్గునాయుడు మాట్లాడుతూ అదానీ లాభాల కోసం మోదీ ప్రభుత్వ ఆదేశాలతో రాష్ట్రంలోని టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు బిగింపుకు పూనుకుంటున్నదని, విద్యుత్తును సంపూర్ణంగా ప్రైవేటీకరించే కుట్రలో వుందని ప్రజలు వీటిని తిరస్కరించాలని కోరారు. అదానీ స్మార్ట్ మీటర్లు బిగించిన షాపులకు, వ్యాపారులకు పెద్దఎత్తున ఛార్జీలు పెరిగి బిల్లులు వస్తున్నాయి. వీరు తీవ్ర ఆందోళనలో వున్నారని అన్నారు. ప్రభుత్వం ఇప్పుడు ప్రజల ఇళ్లకు బిగించడానికి సిద్ధపడిందని, ఈ మీటర్ల వలన నష్టం లేదని ఎపిఈపిడిసిఎల్ సిఎండి ద్వారా మోసపూరిత ప్రకటనలు మీడియా ద్వారా చేయిస్తున్నారని అన్నారు. సింగల్ ఫేజ్ మీటరుకి రూ.8927లు త్రీఫేజ్ మీటరుకు రూ.17,286లు వసూలు చేయాలన్నది ప్రభుత్వ నిర్ణయం. ఈ మొత్తం ఒకేసారి వసూలు చేస్తే ప్రజలు తిరగబడతారని ప్రతినెల బిల్లుల్లో 93 నెలలు పాటు వసూలు చేయాలని నిర్ణయించారని అన్నారు. అదానీ మీటర్లు వలన ప్రజలపై 25వేల కోట్ల రూపాయిలు అదనపు భారం పడుతుందని, పీక్‌టైము పేరుతో రాత్రులు, సెలవు దినాలు, వేసవికాలాల్లో మరింత పెద్దఎత్తున ఛార్జీలు వేస్తారని. ఇంతవరకు కరెంటువాడి, బిల్లు వచ్చిన 15 రోజులలోపు బిల్లు కట్టే అవకాశముందని, అదానీ స్మార్ట్ మీటర్లకు ముందుగానే డబ్బు చెల్లించి ఛార్జ్ చేసుకోవాలని అన్నారు. జగన్ ప్రభుత్వం రైతులు పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లు బిగిస్తే ఇది దోపిడీ. ప్రజలకు తీవ్రనష్టం. ఈ మీటర్లు బద్దలు కొట్టండని నేటి రాష్ట్రమంత్రి నారా లోకేష్ ప్రతిపక్షంలో ఉండగా ప్రజలకు పిలుపునిచ్చారని అన్నారు. కూటమిని గెలిపించండి. స్మార్ట్ మీటర్లు ట్రూ అఫ్ ఛార్జీలు, సర్దుబాటు ఛార్జీలు రద్దు చేస్తామని టిడిపి, జనసేన, బిజెపి కూటమి నేతలు హామీఇచ్చారని, ఇచ్చిన హామీ ప్రకారం చంద్రబాబు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్‌లు వీటిని రద్దు చేయాలని ఐక్య వేదిక డిమాండ్ చేస్తున్నదని అన్నారు. స్మార్ట్ మీటర్లు, అదనపు ఛార్జీలు రద్దుకై రాష్ట్ర వ్యాప్తంగా కార్మిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమం జరుగుతోందని, దీనిలో భాగంగా విశాఖలో జరిగే క్రింది కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జుల్కై 23 నుండి 28 వరకు జోన్లు, మండలాలు వారీ రౌండ్‌టేబుల్ సమావేశాలు, సెమినార్లు, జుల్కై 29న విశాఖ జిల్లా సదస్సు, జుల్కై 30 నుండి ఆగస్టు 1 వరకు కాలనీలు వారీ సమావేశాలు, ప్రదర్శనలు, ఆగస్టు 2న జిల్లాలోని అన్ని విద్యుత్ కార్యాలయాల వద్ద నిరసనలు, ఆగస్టు 5న ఎపిఇపిడిసిఎల్ సిఎండి ఆఫీస్ వద్ద మహాదర్నా నిర్వహించాలని సమావేశం నిర్ణయించిందని తెలిపారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో మహిళా సమాఖ్య జిల్లా నాయకులు కె. వనజాక్షి, ఎం.ఎ.బేగం, ఐద్వా జిల్లా నాయకులు ఆర్. విమల, బి. మమత, జిల్లా ఎపిఎఫ్‌టియుఎఫ్ జిల్లా కార్యదర్శి కె. దేవ సహాయం పౌరహక్కుల సంఘం జిల్లా నాయకులు టి. శ్రీరామమూర్తి, వార్వా నివాస్ జిల్లా అధ్యక్షులు ఎన్. ప్రకాష్‌రావు, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు వై. రాంబాబు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎల్.జె.నాయుడు , కెవిపిఎస్ జిల్లా నాయకులు వై. రాజు, సిఐటియు జిల్లా నాయకులు కె.ఎం.కుమార మంగళం, ఎం. సుబ్బారావు, ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక నాయకులు కె. వెంకటరావు, బాలల సంఘం నాయకులు సుశీల, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు డి.శైలజ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ఉద్యోగస్తుల పక్షపాతి

ఎలమంచిలి, జూలై 22, ప్రభాతవార్త

పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద రాత్రి సమయంలో డ్రైవర్లు విశ్రాంతి తీసుకునే వీలుగా నూతన భవనాన్ని నిర్మించారు దీనిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన క్రీడ మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, రాష్ట్ర రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ ప్రగడ నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ పట్టణములోని చుట్టుపక్కల ప్రాంతాలకు ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రధానమైన బస్ చేసిందని దీనికి సరైన వసతులు లేక చుట్టుపక్క గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఇక్కడ నుంచి వెళ్లాలంటే తునువైపు వెళ్ళాలంటే అనకాపల్లి నుండి టిక్కెట్లు తీసుకోవలసిన పరిస్థితి నెలకొందని అదేవిధంగా వైజాగ్ వెళ్లాలంటే అడ్డరోడ్డు నుండి టికెట్లు తీసుకోవాల్సిన పరిస్థితి ఉందని దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి ఎలమంచిలికి సరియైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరారు. క్రీడల్లో హాకీ ఎలమంచిలికి పుట్టినిల్లు లాంటిదని ఇక్కడ నుండి ఎంతోమంది క్రీడాకారులు జాతీయస్థాయిలోనూ ఉద్యోగస్తులుగా ఉన్నారని అలాంటిది ఎలమంచిలి పట్టణానికి హాకీ క్రీడాకారులకు సరైన వసతులు లేవని కనీసం టర్ఫ్ కోర్టు కూడా లేదని దీనిపై మంత్రి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఎలమంచిలికి ప్రధానంగా బస్సులో రావాలన్న వెళ్లాలన్న కాంప్లెక్స్ కూడలి వద్ద వైయస్సార్ విగ్రహం ఉన్నదని దీనిని తొలగించిన ప్రధాన బస్సులు రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ఉంటాయని చట్ట ప్రకారం దీన్ని తొలగించే చర్యలు చేపడతామని అన్నారు. అనంతరం మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ అనేది రాష్ట్ర ప్రభుత్వంలోని అతిపెద్ద కార్మికుల వ్యవస్థని ఆర్టీసీ మీద ఎన్నో కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని, గత ప్రభుత్వం ఆర్టీసీను పూర్తిగా నష్టాల్లోకి నెట్టిందని ప్రస్తుత ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆర్టీసీని అన్ని విధాలుగా ఆదుకుని ముందుకు తీసుకు వెళ్లేందుకు సరియైన చర్యలు చేపట్టారని కార్మికులు శ్రేయస్సు ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఆర్టీసీ కార్మికులకు రాత్రి అలవెన్స్ గత ప్రభుత్వం 90 రూపాయలు ఇచ్చేదని ప్రస్తుతం 150 రూపాయలు చేసామని అన్నారు.2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఘనవిజయం సాధించడానికి ప్రభుత్వ ఉద్యోగస్తులే ప్రధాన కారణమని ఈ ప్రభుత్వం ఉద్యోగస్తుల పక్షపాతి ప్రభుత్వం అని అన్నారు. స్థానిక శాసనసభ్యులు ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ తన దృష్టికి తీసుకువచ్చిన ఆర్టీసీ కాంప్లెక్స్ అభివృద్ధికి పరచడం అనంతరం క్రీడాకారులకు మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు త్వరిత గతిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం రాష్ట్రంలో త్వరలో 3000 ఎలక్ట్రికల్ బస్సులు కొత్తవి తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ దూళి రంగనాయకులు, వైస్ ఎంపీపీ రాజానసేషు,విజయనగరం జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.ఎస్ బ్రహ్మానందరెడ్డి, ఈ ఈ విజయనగరం జోన్ కె అరుణ్ కుమార్, డి పి టి ఓ అనకాపల్లి వి ప్రవీణ, డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ కే పద్మావతి, డి ఈ సివిల్, డి ఈ ఎలక్ట్రికల్, సూపర్వైజర్లు ,రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు చెందిన అధికారులు స్థానిక కూటమి నాయకులు బొద్దపు శ్రీను, కరణం రవికుమార్, ఊటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, గంధం శివ,పాల్గొన్నారు.

## మోసపూరిత హామీలిచ్చి అమలు చేయడం లేదు

7వ తరువాయి ..

అన్నారు. ఈ సమావేశం లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ'బాబు అనే కరపత్రాలను ఆవిష్కరించి 2024 ఎన్నికల ప్రచార సభలో కూటమి నాయకులు మాట్లాడిన వీడియోలు, మరియు వారు ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టోను స్క్రీన్ మీద వేసి ప్రజలకు వివరించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదు కాబట్టే మా పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైసీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ సభ్యులు అందరు కలిసి బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ అనే నినాదం తో ప్రతి ఇంటికి వెళ్ళి కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను గుర్తు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్, యువజన విభాగం రీజినల్ కో – ఆర్డినేటర్ అంబటి శైలేష్, 26 వార్డు నాయకులు సునీల్ ,పాతోజు అమ్మాజీ, దేవుడు బాబు, విజయ పాల్ ,ప్రకాష్ ఫరూక్ ,బాబ్జాని ,శ్రీదేవి, రమాదేవి ,సుశీల ,కార్యకర్తలు బూత్ కన్వీనర్లు, బూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ఆర్థిక మంత్రి ప్రశంసలు అందుకున్న డెయిరీ చైర్మన్ ఆనంద్ కుమార్

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 22, ప్రభాతవార్త

విశాఖ డెయిరీ చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు భేష్ అని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. విశాఖ డైరీ ఛైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్ ను మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ విశాఖ డైరీ చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు, పాడి రైతుల సంక్షేమం కోసం చేపడుతున్న పథకాలు, ముఖ్యంగా ఆర్థిక శక్తిగా ఎదిగిన మహిళా రైతుల ప్రస్తానాల గురించి ఆమెకు వివరించారు. గ్రామాలలో నిధులు లేక నిలిచిపోయిన ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలును విశాఖ డెయిరీ నిధులతో చేపట్టిన వైనాలను కూడా చెప్పారు. ఈ సందర్భంగా ఆమె డెయిరీ అందిస్తున్న సేవలపై చైర్మన్ ఆనంద్ కుమార్‌ను అభినందించారు. పాడిరైతులను ఆదుకోవడమే కాకుండా ప్రజలకు అవసరమైన సేవలు అందించే సంస్థగా అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని నిర్మలా సీతా రామన్ ప్రసంశించారు. అలాగే చిన్నగా ప్రారంభం అయిన సహకార సంస్థను భారత దేశంలో గుర్తింపు తీసుకువచ్చిన డెయిరీ చైర్మన్ దివంగత ఆడారి తులసీ రావును ఈ సందర్భంగా ఆమె గుర్తు చేసుకున్నారు.

## బంగారు కుటుంబాలకు మార్గదర్శుల మ్యాపింగ్ త్వరితగతిన పూర్తి చేయాలి

7వ తరువాయి ..

అవసరమైన మార్గదర్శులను ఎంపిక త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు ఎంపిక చేయబడిన 2600 మార్గధర్శుల ఒక్కొక్కరికి 10 బంగారు కుటుంబాలు చొప్పున 26 వేల బంగారు కుటుంబాల మ్యాపింగ్ 2 రోజుల్లో పూర్తికావాలని ఆదేశించారు. ఆగస్టు 15 నాటికి 73% లక్ష్యం సాధించే దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. శాఖల వారీగా నిర్దేశించిన లక్ష్యాలను సాధించే దిశగా అందరూ కృషి చేయాలని అన్నారు. సమావేశంలో మొదటగా జిల్లా ప్రణాళికా అధికారి శ్రీనివాసరావు బంగారు కుటుంబాల మ్యాపింగ్ మరియు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ పై జిల్లా అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సత్తిబాబు, జిల్లా పౌర సరఫరాల అధికారి భాస్కరరావు, జిల్లా మత్స్యశాఖ అధికారి లక్ష్మణరావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఈశ్వరరావు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## విప్రో కన్స్యూమర్ కేర్ డిష్ జెల్ బ్రాండ్ జిఫ్ఫీ

విశాఖపట్నం, జూలై 22, ప్రభాతవార్త

ప్రతి వంటింట్లో ఎదురయ్యే జిడ్డు సమస్యకు వినోదభరితమైన పరిష్కారంగా ఈకథనం సత్యరాజ్‌ను ఓ శ్రాంత స్వభావం గల చెఫ్‌గా చూపించి, వెంటనే గట్టిగా పోరాడే యెధుడిగా మలుస్తుంది. రమ్యకృష్ణన్ తనదైన అధారిటీ, స్క్రీన్ ప్రెజెన్స్ తో ఆకట్టుకుంటారు. ఇద్దరూ కలిసి దుర్భరమైన నూనెతో ఏర్పడిన జిడ్డు మరకలపై దాడి చేస్తూ జిఫ్ఫీని నమ్మ దగిన శక్తివంతమైన శుభ్రత మిత్రుడిగా పరిచయం చేస్తారు. ఇందులో టర్బో బూస్టర్ తో కూడిన అధునాతన పార్ములా మార్కెట్‌లో ప్రముఖంగా ఉన్న డిష్‌వాస్‌ల కన్నా 50శాతం మెరుగ్గా మెఉండి జిడ్డును తొలగించగలదు. విప్రో కన్స్యూమర్ కేర్ అండ్ ల్కైటింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ ప్రసన్నరాయ్ మాట్లాడుతూ భారతీయ వంటకాల్లో మసాలాలు ఎక్కువగా వాడతారు. శక్తివంతమైన క్లీనింగ్ అవసరం జిఫ్ఫీ ఈ అవసరాన్ని తీర్చేలా తయారు చేశారు. సత్యరాజ్ రమ్య కృష్ణన్ పట్ల ప్రజలకు ఉన్న అనుబంధం వల్ల ఈ కథనం మరింత ప్రభావతంగా మారింది జిఫ్ఫీ ఉపయెఆగంతో క్లీనింగ్ పనులు ఎంత సులభంగా త్వరగా పూర్తవుతాయో చూపించడానికి ఇది క్రియేటివ్ మార్గం అని వివరించారు. ఇవి 205కి 750మి.లీ బాటిల్ 420కి 2 లీటర్ల రీఫిల్ ఫ్యాక్ రూపాల్లో లభిస్తుంది. 50శాతం వరకు డిస్కౌంట్లు ఉన్నాయ స్టాక్ చేసుకోవడానికి ఇదే సరైన సమయం అని అన్నారు.

## వ్యక్తి అదృశ్యం

(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)



పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి అదృశ్యమయ్యాడు. తటపూడి యోగేశ్వరరావు(29) శేనతివానిపాలెం, వేపగుంటలో నివాసం ఉంటున్నా డు.. బిర్లా జంక్షన్ వద్ద ఓ పేస్ట్రీ దుకాణంలో చెఫ్‌గా పని చేస్తున్నాడు. ఈనెల 20వ తేదీ సాయంత్రం 6 గంటలకు సమయాలు ఇంటి నుండి వెళ్లిన యోగేశ్వరరావు తిరిగి ఇంటికి చేరుకోలేదు..దీంతో అతని కోసం అన్నిచోట్ల గాలించినప్పటికీ ఆచూకీ తెలియకపోవడంతో భార్య గౌరీ పోలీసులకు ఫిర్యాదు చేసింది..అదృశ్యమైన వ్యక్తి 6 అడుగులు పొడవు,తెలుపు రంగు కలిగి ఉండి ఎరుపు రంగు టీషర్ట్, సిమెంట్ రంగు ట్రాక్ ప్యాంట్ ధరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు పెందుర్తి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.అదృశ్యమైన వ్యక్తికి సంబంధించిన సమాచారం తెలిస్తే, వెంటనే 9440796039, 9676797314 ఫోన్ నెంబర్లకు సమాచారం అందించాలని లేదా పెందుర్తి పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## హత్యా .. ఆత్మహత్యా ..!?

### - బావిలో అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతదేహం లభ్యం

(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)



అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన అక్కిరెడ్డి పాలెం గ్రామంలో చోటుచేసుకొంది. పోలీసుల సమాచారం మేరకు పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధి అక్కిరెడ్డిపాలెం గ్రామం వద్ద హైవే పక్కన ఉన్న ఒక నూతిలో సుమారు 30 ఏళ్ళ వయసు కలిగిన వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. మృతుడికి సంభందించిన ఎటువంటి ఆధారాలు లభ్యం కాలేదని సీఐ సతీష్ కుమార్ తెలిపారు. మృతదేహం పరిస్థితిని పరిశీలించగా, సుమారు 72 గంటల క్రితం మరణించి ఉండవచ్చని పోలీసులు అంచనా వేశారు. మృతుని శరీరంపై లేత ఆకాశం రంగు బనియన్, నలుపు–నీలం రంగుల షార్ట్ ఉన్నవి. మృతుని బట్టల ఆధారంగా సమాచారం తెలిసిన వాళ్ళు పెందుర్తి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్‌ని లేదా స్టేషన్‌ను సంప్రదించాలని విజ్ఞప్తి.చేసారు. 96767 97314,94407 96039 లేదా ఫోన్ నెంబర్లకు సమాచారం తెలుపగలరని పోలీసులు విజ్ఞప్తి చేసారు. ఇదిలా ఉండగా గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం ఎవరిదీ ..? హత్య చేసి బావిలో పడేశారా..? లేదా ఆత్మహత్య చేసుకున్నాడా ,,? అనేది పోలీసులు విచారిస్తున్నారు . మృతుడు వివరాలు తెలిస్తే గానీ అన్నీ సందేహాలకు నివృత్తి కాజాలదు.

## ఎన్.బి.డబ్ల్యూ కేసులో నలుగురు అరెస్ట్ - రిమాండ్‌కు తరలింపు

(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)



చీఫ్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆదేశాల మేరకు మంగళవారం ఎన్.బి.డబ్ల్యూ కేసులో నలుగురు ముద్దాయిలను వన్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ముద్దాయిలు చాలా రోజుల నుంచి కోర్టుకు హాజరుకావడం లేదనీ, న్యాయమూర్తి పిలిచినప్పటికీ రాకుండా తప్పించుకొని తిరుగుతున్నట్టు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ జి.డి బాబు తెలిపారు. కోర్టు గానీ, పోలీసులు గానీ న్యాయబద్ధంగా సమన్లు.. ఇచ్చి నోటీసులు గాని ఇచ్చి పిలిపించినప్పుడు కచ్చితంగా రావాలనీ ఈ సందర్భంగా సీఐ జీడీ బాబు సూచించారు. లేకపోతే కోర్టు ఆదేశాలతో అరెస్టు చేసి జైలుకు పంపించడం జరుగుతుందని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

(విశాఖ క్రైమ్ – ప్రభాత వార్త)

ఓ వ్యక్తి ఉరి వేసుకొని ఉసురు తీసుకొన్న ఘటన పిఎంపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకొంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం పీఎంపాలెం చివరి బస్ స్టాప్,బి 2 కాలనీ, బ్లాక్ నెం. 15 లో నివాసం ఉండే మకానా గోవింద రాజు(27) రోజువారీ కూలీ పనులు చేస్తున్నాడు. ప్రతీ రోజు మద్యం సేవించి భార్యను అకారణంగా కొడుతూ ఉండే వాడు.. ఎప్పటిలాగానే సోమవారం రాత్రి 9 గంటలకు తాగిన మత్తులో భార్యను ఇబ్బంది పెట్టాడు.దీంతో ఆమె పుట్టింటికి వెళ్ళి పోయింది. తర్వాత మంగళవారం ఇంటికివచ్చి తలుపు తట్టగా భర్త తలుపు తెరవ లేదు. దీంతో కిటికీలోంచి గమనించగా ఆమె భర్త చీరతో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్టు గుర్తించిం . మద్యానికి బానిస కావడం వల్లే తన భర్త ఆత్మహత్య చేసుకున్నాడనీ మృతిని భార్య ఫిర్యాదులో పేర్కొంది. . ఈ మేరకు పిఎంపాలెం పోలీసులు కేసు నమోదు చేసి మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ కు తరలించారు.

## దాసరి పైడిరాజు ఆధ్వర్యంలో పులిహోర పంపిణి

సింహాచలం, జూలై 22, ప్రభాతవార్త



శ్రీ వరహ లక్ష్మీ నరసింహ స్వామి కొండపై పాదాలమ్మ, బంగారమ్మ అమ్మవారి పండుగ సందర్భంగా సింహగిరి వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు దాసరి పైడ్రాజు ఆధ్వర్యంలో పులిహోర భక్తులకి పంపిణీచేసారు. ముఖ్యఅతిథిగా 98వ కార్పొరేటర్ పిసిని వరాహ నరసింహం,వర్తక సంఘం అధ్యక్షుడు ముగ్గు కిరణ్ ప్రసాదం పంపిణి చేసారు.

CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, GOURI SHANKAR YELAMANCHILI S/O RAJU BABU YELAMANCHILI previously called GOURI SANKAR YELAMANCHILI R/O 31-58-88, HIG-56, VUDA COLONY, KURMANNAPALEM, VIZAG now changed my name from GOURI SANKAR YELAMANCHILI to GOURI SHANKAR YELAMANCHILI Hence forth I will be called as **GOURI SHANKAR YELAMANCHILI** for all purposes.

(Ro.No.15361)

★ I, MOHAMMED WASEEM JAWAID S/O MOHAMMED TAUHEED previously called MD WASEEM JAWVID R/O 14-1-42/20, PRAGATHI REGENT APTS., 4-C, NOWROJI ROAD, VIZAG now changed my name from MD WASEEM JAWVID to MOHAMMED WASEEM JAWAID Henceforth I will be called as **MOHAMMED WASEEM JAWAID** for all purposes.

(Ro.No.15365)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# నామినేటెడ్ పోస్టులు భర్తీలో వాడ బలిజలకు ప్రాధాన్యత ఇవ్వాలి



విశాఖపట్నం, జూలై 22, ప్రభాతవార్త

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం నామినేటెడ్ పోస్టులు భర్తీలో వాడబలిజ కులస్తులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ఫిషింగ్ బోట్ ఆపరేటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మైలపల్లి లక్ష్మణరావు అన్నారు. మంగళవారం ఫిషింగ్ హార్బర్‌లోని అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ పదవిని వాడబలిజలకు కేటాయించగా కూటమి ప్రభుత్వం అగ్నికుల క్షత్రియులకు కేటాయించడం సరికాదన్నారు.మత్స్యకారుల్లో 14 ఉపకులాలు ఉన్నాయని తూర్పు గోదావరి,ఉత్తరాంధ్ర జిల్లాల్లో వాడ బలిజలు 31 శాతం మంది ఉన్నారని జనాభా ప్రాతిపదికన చూసినట్లయితే నామినేటెడ్ పోస్టులు భర్తీలో సముచిత ప్రాధాన్యత కల్పించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు తొలినుండి వాడబలిజలు తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం చేస్తోందో అర్థం కావడం లేదని అన్నారు.టీడీపీ జాతీయ అధ్యక్షులు మరియు మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ విషయంలో చొరవ తీసుకొని అన్ని అర్హతలు ఉన్న తమ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పి సి. అప్పారావుకు పోస్టుల భర్తీలో సముచితమైన స్థానం కల్పించాలని కోరారు.ఏపీ మెకనైజుడ్ ఫిషింగ్ బోట్ ఆపరేటర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పి. సి. అప్పారావు మాట్లాడుతూ అన్నీ రంగాల్లోనూ వెనుక పడ్డ వాడబలిజలకు నామినేటెడ్ పోస్టులు భర్తీలో మొండి చెయ్యి చూపడం దురదృష్టకరమన్నారు. అగ్నికులక్షత్రియులకు అన్నీ పోస్టులు కేటాయించాల్సిన అవసరం లేదని ముఖ్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌లు స్పందించి తెలుగుదేశం పార్టీకి వెన్నంటే ఉన్న వాడబలిజలకు తగిన గౌరవం కల్పించాలని అన్యాయం జరగకుండా చూడాలన్నారు. వాడ బలిజ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. కోస్టల్ మెకనైజ్డ్ ఫిషింగ్ బోట్ ఆపరేటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బర్రి కొండబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వం నామినేటెడ్ పోస్టుల భర్తీలో వాడబలిజలకు అగ్రతాంబూలం ఇవ్వగా ప్రస్తుత ప్రభుత్వం పూర్తిగా ప్రక్కన పెట్టడం దురదృష్టకరమన్నారు. అన్నీ రంగాల్లోనూ వెనుకబడ్డ వాడబలిజలను గుర్తించి అన్నింటా ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సురపతి నర్సింగరావు,జి. పరశురాముడు,మున్నం బాలాజీ, జి.కామేశ్వరరావు, ఎం ఆనంద్,ఆర్ సత్యనారాయణ, జి.రాజు,,జి. అప్పుడు, జి. గరగయ్య, జి. రాజేష్,కె. చిన్న, వి. యల్లారావు, ఎం. మెసేన్, ఎం. రాజ్ కుమార్, కుంజుమన్ పాల్గొన్నారు.

# వేలాదిమంది అశ్రునయనాల మధ్య కానిస్టేబుల్ రామునాయుడు అంత్యక్రియలు

పద్మనాభం,జూలై 22, ప్రభాతవార్త:



గత నెలలో అయినాడ వద్ద ఉన్న ఐదువ పోలీసు బెటాలియన్ ప్రధాన గేటు ముందు జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి విశాఖలో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతిచెందిన పద్మనాభం మండల వైసీపీ అధ్యక్షుడు కె.లక్ష్మణరావు సోదరుడు కె.రామునాయుడు అంత్యక్రియలు మంగళవారం వేలాది మంది అశ్రునయనాల మధ్య జరిగాయి. ఈ సందర్భంగా రామునాయుడు పార్థివ దేహాన్ని భీమిలి వైసీపీ ఇనచార్జి ఎం.చిన్నశ్రీను, మాజీ ఎమ్మెల్యే కర్రి సీతారాము, ఎంపీపీ రాంబాబు, వాసుబాబు,పలు రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, పలు గ్రామాల నుండి తరలి వచ్చిన వేలాది మంది ప్రజలు రామునాయుడు మృత దేహాన్ని సందర్శించి నివాళ్లు అర్పించి, సంతాపం వ్యక్తం చేశారు.మృతుడు భార్య సూర్యకాంత, ఇద్దరు కుమార్తెలను పరామర్శించి భరోస ఇచ్చారు. అయితే మృతుడు రామునాయుడు, కుటుంబ సభ్యులు చేసిన సేవలు వల్ల ఎమ్మెల్యే తరహాలో పలు గ్రామాల నుండి ప్రజలు తరలివచ్చారు.రామునాయుడుకి పోలీసుల లాంచనాలతో అంత్యక్రియలు జరిపారు.

# ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

## నయవంచనకు..అవినీతి..అక్రమాలకు..కుట్రలకు బ్రాండ్ అంబాసిడర్ వైయస్ జగన్ -రాష్ట్ర ప్రజల విశాలమైన ప్రయోజనాలే కూటమి ప్రభుత్వ లక్ష్యం -రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి



గాజువాక,జులై 22,ప్రభాతవార్త:

గత ప్రభుత్వము ప్రజా సంక్షేమాన్ని విస్మరిం చారని కుట్రలు, కుతంత్రాలకు,కక్ష సాధింపులకు పాల్పడిందని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గాజువాక నియో జకవర్గం జీవీఎంసీ 70వ వార్డు డ్రైవర్స్ కాలనీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతీ ఇంటికి వెళ్లి కూటమి అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాల తీరు ను వివరించారు. కూటమి పాలన పని తీరును తెలియజేస్తూ కరపత్రాలను పంపిణీ చేసారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... గత వైకాపా ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు తీస్తుందని అన్నారు. ఆగస్టు 15వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఏపీ టీడీపీ అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి పాలనతో ప్రజలు ఆనందంగా ఉన్నారని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ కూటమి ప్రభుత్వం నెరవేర్చుతుందని అన్నారు. గాజువాకను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పేపా చిరంజీవిరావు, 70వ వార్డు అధ్యక్షులు చట్టి గోపి,నియోజకవర్గం సమన్వయ కర్త ప్రసాదం శ్రీనివాస్, కార్పొరేటర్లు పల్లా శ్రీనివాసరావు,గంధం శ్రీనివాసరావు,బొడ్డ నరసింహ పాత్రుడు, మల్ల ముత్యాల నాయుడు, కూటమి నాయకులు, మహిళలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే..

గాజువాక,జులై 22,ప్రభాతవార్త:



కూటమిపాలనలో ప్రజలంతా ఆనందంగా ఉన్నారని, అభి వృద్ధిసంక్షేమం కూటమిపాలనతోనే అని 62వ వార్డు తెదేపా అధ్యక్షులు మజ్జిమాలి నాయుడు అన్నారు. మంగళవారం వార్డులోని త్రినాథపురం, గుడివాడ అప్పన్న కాలనీ, అల్లూరి సీత రామరాజు కాలనీ, జనతాకాలనీలో వార్డు అధ్యక్షులు మజ్జి మాలి నాయుడు ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులకు ఎస్టిమేషన్ వేయించడం జరిగింది.ప్రభుత్వ విప్, విశాఖ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పి జి వి ఆర్ నాయుడు(గణబాబు) చొరవతో వార్డులో పలు అభివృద్ధి పనులు చేపట్టామని,కొన్ని పూర్తి కాగా మరికొన్ని నిర్మాణ దశలో ఉన్నాయని అన్నారు. త్వరితగతిన నిర్మాణం లో ఉన్న అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని,ప్రజల అవసరాల కొరకు చేపట్టబోయే అభివృద్ధి పనులకు అధికారులతో అంచనా వేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు నర్సింగ్, జీవీఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుల అనుభవాలే మానవ వనరులు



గాజువాక, జులై 22,ప్రభాతవార్త

వృద్ధులే దేశ సంపద అని వృద్ధుల అనుభవాలే మానవ వనరులని సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమకుమారి అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలోని ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించిన "గ్రాండ్ పేరెంట్స్ డే" కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ తాతయ్యలు, నాయనమ్మలు, అమ్మ మ్మలు తమ మనవళ్లకు, మనవరాళ్లకు విలువలను, సత్ప్రవర్తన, సంస్కారాన్ని తెలియచేయాలని అన్నారు. భారతదేశ సంస్కృతికి మూల బిందువు కుటుంబ ఆత్మీయ బంధాలేనని ఆమె అన్నారు. సమావేశంలో "సమాజంలో గ్రాండ్ పేరెంట్స్ పాత్ర"పై కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గిసెల్లా, జాతీయ సేవా పథకం జిల్లా నోడల్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, సీనియర్ హిందీ అధ్యాపకురాలు ఎ.ఆదిలక్ష్మి మొదలైన వారు ప్రసంగించారు. కార్యక్రమంలో భాగంగా గ్రాండ్ పేరెంట్స్ తమ అనుభవాలను పంచుకున్నారు. భారత సంస్కృతి గొప్పతనాన్ని ప్రముఖ సైనికులు లక్ష్మణరావు తమ ప్రసంగంలో తెలియజేశారు. అనంతరం 1971లో ఇండియా–పాకిస్తాన్ మధ్య జరిగిన యుద్ధంలో పాల్గొన్న ప్రముఖ సైనికులు లక్ష్మణరావుని ఘనంగా సత్కరించారు. సమావేశానికి విచ్చేసిన గ్రాండ్ పేరెంట్స్ అందరికీ బహుమతులను పంచారు. సెయింట్ ఆన్స్ ఫీస్ట్ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆటపాటలతో విద్యార్థినులు సందడి చేశారు.

# ఆగస్టు 3న జిల్లాస్థాయి యోగాసన పోటీలు

ఆరిలోవ, జులై 22, ప్రభాతవార్త



యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో విశాఖ జిల్లా యోగాసన పోటీలు ఆగస్టు 3న నిర్వహించడం జరుగుతుందని సోమవారం నిర్వాహా కమిటీ సమావేశంలో తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు అదపాల శంకరరావు మాట్లాడుతూ 10 సంవత్స రాల వయసు నుంచి 55 సంవత్సరాల వయసు వరకు 12 కేటగిరీలలో పోటీలు ఉంటాయని, సెప్టెంబర్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక జిల్లా స్థాయి నుంచి జరుగుతుందన్నారు. ఎంవిపి కాలనీ, ఏఎస్ రాజా గ్రౌండ్స్ లో ఉదయం 8 నుండి పోటీలు జరుగుతాయని ఈ పోటీల్లో పాల్గొనేందుకు 9866022515 నెంబర్కు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఉప ప్రసాదరావు, రవి శంకర్, వైజ ప్రభాకర్, మురళీకృష్ణ, భాను రెడ్డి, శైలజ, పుష్పలత, గణపతిరావు, పుప్పు, నాగేశ్వరరావుతో పాటు సభ్యులందరూ పాల్గొన్నారు.

# కొడుక్కి కిడ్నీ ఇచ్చి పునర్జన్మ ఇచ్చిన తండ్రి



విశాఖపట్నం, జూలై 22 ప్రభాతవార్త

ఆయన స్వయంగా ఉదర క్యాన్సర్ విజేత! కానీ ఇప్పుడు తన కుమారుడికి కిడ్నీ వైఫల్యం అయ్యిందని తెలిసి ఆయన ప్రాణం ఆగలేదు. స్వయంగా తానే కిడ్నీ దానం చేసి, అతడికి రెండో జీవితాన్ని అందించారు. 37 ఏళ్ల ఆ కుమారుడి ప్రాణాలు నిలబెట్టేందుకు విశాఖపట్నంలోని ఏఐఎన్‌యూ ఆస్పత్రి నెఫ్రాలజిస్టులు, యూరాల జిస్టులు తండ్రి కిడ్నీ తీసి అతడికి అమర్చారు. 60 ఏళ్ల వయసున్న ఎడ్ల పైడియ్యకు రెండేళ్ల క్రితం ఉదర క్యాన్సర్ రావడంతో శస్త్రచికిత్స చేశారు. తన కుమారుడి ప్రాణాలు నిలబెట్టాలని ఆయన గట్టి సంకల్పం తీసుకున్నారు. ఆంకాలజిస్టు నుంచి అనుమతి కూడా తీసుకున్న తర్వాత.. అప్పుడు ఆయన కిడ్నీ దానానికి అర్హు లని తేల్చారు. పైడియ్య కుమారుడు లక్ష్మణుడు కిడ్నీ వైఫల్యం కారణంగా అప్పటికే డయాలసిస్ చేయించుకుంటున్నాడు. పరీక్షల కోసం వారిద్దరూ ఏఐఎన్‌యూకు వచ్చారు. అతడికి ఎల్‌పోర్ట్ సిండ్రోమ్ అనే సమ స్య ఉందని తేలింది. జన్యుపరంగా వచ్చే ఈ వ్యాధి వల్ల మూత్రపిండాల వైఫల్యంతో పాటు వినికిడి, చూపు కూడా దెబ్బతింటాయి. ఇది తల్లి నుంచి కుమారుడికి వస్తుంది. ఈ కిడ్నీమార్పిడి గురించి డాక్టర్ ఉదయ్ దీపక్ రావు గజారే మాట్లాడుతూ, "ఇది కేవలం వైద్యపరమై విజయం కాదు.. ప్రేమ, త్యాగాలకు నిజమైన నిదర్శ నం. మామూలుగా కుమారు డికి తండ్రి కిడ్నీ ఇచ్చి కాపాడడమే అసాధారణం. దానికితోడు క్యాన్సర్ విజేత కావడంతో మరింత గొప్పగా ఉంది. దేశంలో రోబోటిక్ యూరాలజీ సర్జరీల్లో ఇది అగ్రగామి. దేశంలో ఈ ఆస్పత్రికి మొత్తం 500 పడకలున్నాయి, లక్ష మంది రోగులకు చికిత్సలు చేశారు. ఎన్ఏబీహెచ్, డీఎన్‌బీ (యూరాలజీ అండ్ నెఫ్రాలజీ), ఎఫ్ఎన్‌బీ (మినిమల్ ఇన్వేజివ్ యూరాలజీ) ఎక్రెడిటేషన్ ఏఐఎన్‌యూకు ఉంది.

# శాఖాంబరి అవతారంలో పద్మనాభం వాసవీ కన్యకా పరమేశ్వరి



పద్మనాభం, జూలై 22,ప్రభాతవార్త:

పద్మనాభం గ్రామంలో వేంచేసియున్న వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు మంగళవారం శాఖాంబరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా వేకువజామున ఆలయ అర్చకులు అమ్మవారికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారిని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సహాయంతో ఇరవై మూడు రకాల కాయగూరలతో శాఖాంబరిగా ఆకర్షణీయంగా అలంకరించారు. తరువాత భక్తులకు దర్శనం కల్పించారు. అమ్మవారికి భక్తులు విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# మహోన్నత వ్యక్తి ఆనంద గజపతిరాజు



## తండ్రి జీవిత చరిత్రను రాసిన ఊర్మిళ గజపతిరాజు

విశాఖపట్నం, జులై 22, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, మాజీ పార్లమెంటు సభ్యుడు. మాన్సాస్ చైర్మన్. సింహాచలం ఆంధ్ర ప్రదేశ్‌లోని 108 దేవాలయాల వంశపారంపర్య ట్రస్టీ డాక్టర్ పి ఆనంద్ గజపతి రాజు 75వ జయంతి వేడుకలను గోవా గవర్నర్ పి.అశోక్ గజపతి రాజు జ్యోతి ప్రజల్వనం చేసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆనంద్ గజపతి రాజు కుమార్తె పి ఊర్మిళ గజపతి రాజు రూపొందించిన స్మారక పుస్తకాన్ని గోవా గవర్నర్,పి. అశోక్ గజపతి రాజు ఆవిష్కరించారు. అశోక్ గజపతి రాజు మాట్లాడుతూ ఆనంద గజపతి రాజు ఎన్‌టి రామారావు ప్రభుత్వంలో మొదటి విద్యాశాఖ మంత్రి చేసారన్నారు. రాజకోటల ను విద్య సంస్థలకు ఇచ్చామన్నారు. ఇప్పటి వరకు తూర్పు ఉన్నానని ఇప్పుడు వెస్ట్ కోస్ట్ వైపు వెళ్తున్నట్టు చెప్పారు. గోవా గవర్నర్ బంగ్లా ప్రాచుగ్రీసు వారు నిర్మించారని బహుసా ఆ కోట చూసి ఋషి కొండ మీద ప్యాలస్ కట్టారు అనుకుంటున్నానని పేర్కొన్నారు. ఆనంద గజపతి ఎప్పుడు ధర్మాన్ని పాటించే వారన్నారు. అందరూ ఆ ధర్మాన్ని పాటించాలని కోరారు. తమ కుటుంబాన్ని ఆశీర్వదించినందుకు అందరికి ధన్యవాదాలు చెప్పారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ అశోక్ గజపతి పదవులకే వన్నె తెస్తారన్నారు. సరైన వ్యక్తికి సరైన పదవి అని చెప్పారు. రాచరిక వంశంలో పుట్టిన ఆనంద్ ఎంపీగా ఎమ్మెల్యేగా చేశారన్నారు. విలువల తగ్గిన రాజకీయాలు నుంచి ఆనంద్ వైదొలగిన ప్రజలకు సేవా చేశారన్నారు. ఎమ్మెల్యే అతిథి గజపతి రాజు మాట్లాడుతూ తండ్రిని గుర్తు చేసుకుంటూ పుస్తకం రాయడం హర్షణీయం అన్నారు. పీవీజీ రాజు మాన్సస్‌ను స్థాపించారన్నారు. పుస్తక రచయిత ఆనంద్ గజపతి రాజు కుమార్తె పి.ఊర్మిళ గజపతి రాజు మాట్లాడుతూ పవర్ ప్రజెంట్ ద్వారా ఆనంద్ గజపతి గొప్ప తనాన్ని వివరించారు. గోపాలకృష్ణమాచార్యులు మాట్లాడుతూ వ్యక్తులు శాశ్వతం కాదు వారు చేసే పనులు శాశ్వతం అని చెప్పారు. యువకులుగా ఉన్నప్పటి నుంచి అన్నదమ్ములు ప్రజాసేవలో వున్నారన్నారు. మంత్రి పదవి కే వన్నె తెచ్చారు. పుస్తకాలు, ఆభరణాలు అన్న ఎనలేని ప్రేమ అని చెప్పారు. పుస్తకావిష్కరణ కు ముందు చిన్నజీయర్ స్వామీజీ వీడియో సందేశంలో ఈశాన్య ప్రాంతంలో పూసపాటి వారు చేసిన సేవలను కొనియాడారు. ఆ సేవలు నిరంతరం కొనసాగాలని అకాంక్షించారు. సింహాచలం ఈవో త్రినాధ్ ఆధ్వర్యంలో దేవస్థానం అర్చకులు అశోక్ గజపతి రాజును సత్కరించి స్వామి వారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ ప్రదీప్ చంద్, వీరేష్ చంద్,విద్యా గజపతి రాజు, పి.సుధా గజపతి రాజు తదితరులు పాల్గొన్నారు.

# పద్మనాభం కె.జి.బి.వి. పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్‌డి ఓ.సంగీత మాదూర్



పద్మనాభం,జూలై 22, ప్రభాతవార్త

పద్మనాభం గ్రామంలో ఉన్న కె.జి.బి.వి.పాఠశాలను మంగళవారం భీమిలి డివిజన్ ఆర్‌డిఓ సంగీత మాదూర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు పద్మనాభం తహాశీల్దారు ఆనందరావు వంటశాల పరిశుభ్రతను, వంటలను పరిశీలించి రుచిచూడడమే కాకుండా విద్యార్థినులతో కలిసిమెలిసి భోజనం చేసారు.అనంతరం విద్యార్థినులతో మాట్లాడుతూ ఇష్టపడి చదివితే ఉన్నతమైన ఉద్యోగాలను పొందవచ్చునని అన్నారు. ముందుగా అనంతపద్మనాభస్వామిని దర్శించి పూజలు చేసారు. అనంతరం కొవ్వాడ, రెడ్డిపల్లి గ్రామాలలో పర్యటించి పలు ఫిర్యాదులను పరిశీలించి,లబ్ధిదారులతో చర్చించారు. అలాగే ప్రభుత్వ భూములను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ శ్యామల పాల్గొన్నారు.

# ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

విశాఖపట్నం, జూలై 22 ప్రభాతవార్త



జాతీయ రహదారి సూర్య నగర్లో వేంచేసి ఉన్న శ్రీ యోగ సిద్ధాంజనేయ స్వామివారికి ఆలయ అర్చకులు శ్రీకాంత్ ఆచార్యులు శ్రీపాంచరాత్ర ఆగమ సంప్రదాయంలో ప్రత్యేక పూజలు, సింధూర అర్చన, తమలపాకుల పూజ ఘనంగా నిర్వహించి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు . ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పెనుమత్స సుబ్బరాజు యశోద దంపతులు, ఆలయ కమిటీ సభ్యులు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్, కే గోపాల్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో చేనేత సహకార సంఘాల

అనకాపల్లి, జూలై 22, ప్రభాతవార్త

రాష్ట్రంలో చేనేత సహకార సంఘాల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని, త్వరలోనే ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయనున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత వెల్లడించారు. మంగళవారం సాయంత్రం అనకాపల్లి పట్టణంలో నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొనడానికి పట్టణానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సవితను బీసీ వెల్ఫేర్, బీసీ కార్పొరేషన్, చేనేత, జౌళి శాఖాధికారులు మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. అనంతరం మంత్రి సవిత డిపార్ట్ మెంట్ల వారీగా అధికారులతో మాట్లాడారు. చేనేత రంగ అభివృద్ధికి సీఎం చంద్రబాబు నాయుడు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. చేనేత సహకార సంఘాలను బలోపేతం చేస్తున్నామన్నారు. దీనిలో భాగంగా త్వరలో చేనేత సహకార సంఘాల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయనున్నామని తెలిపారు. ఆప్కో, లేపాక్షి షోరూమ్ ల ద్వారా అమ్మాయి పెంచాలని ఆయా విభాగాల అధికారులను ఆదేశించారు. అర్హులైన నేతన్నలకు వర్క్ షెడ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. వర్క్ షెడ్లలో సోలార్ లైటింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలని మంత్రి సవిత ఆదేశించారు.

## హాస్టల్ విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడండి

వర్షాకాలం నేపథ్యంలో బీసీ హాస్టల్ విద్యార్థుల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని బీసీ సంక్షేమ శాఖాధికారులను మంత్రి సవిత ఆదేశించారు. వేడి తాజా ఆహారం అందించాలన్నారు. హాస్టళ్ల అభివృద్ధికి సీఎస్సార్, డీఎమ్మార్ ఫండ్స్ సేకరణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఎంపీలను కలిసి ఎంపీ ల్యాండ్స్ నుంచి నిధుల సమీకరించాలన్నారు. రాబోయే పదో తరగతి పరీక్షల్లో ఫలితాలు శాతం పెంపుదలకు ఇప్పటి నుంచే ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మంత్రి సవిత ఆదేశించారు.

## యువత ఉపాధికి యూనిట్లు నెలకొల్పండి

ఖాదీ గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా యువతకు ఉపాధి కల్పనకు సబ్సిడీ రుణాలతో కూడిన యూనిట్లు నెలకొల్పాలని మంత్రి సవిత ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఖాదీ గ్రామీణ బోర్డు ద్వారా ఏర్పాటు చేసే స్వయం ఉపాధి యూనిట్ల గురించి స్థానిక ఎమ్మెల్యేలకు తెలియజేయాలన్నారు. దీనివల్ల కేంద్ర ప్రభుత్వ అవకాశాలను అత్యధిక మంది యువతకు వినియోగించుకునే అవకాశం కలుగుతుందని మంత్రి సవిత తెలిపారు. బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారిణి శ్రీదేవి, ఖాదీ గ్రామీణాభివృద్ధి బోర్డు ఏడీ పద్మ, లేపాక్షి మేనేజర్ కార్తీక్, ఆప్కో మేనేజర్ రమణమూర్తి, ఎంజేపీ స్కూళ్ల కన్వీనర్ వెంకటేశ్వర్లు, బీసీ కార్పొరేషన్ ఉండీ పెంటోజీరావు, చేనేత, జౌళి శాఖ జిల్లా అధికారి ఆర్వీ మురళీకృష్ణ, అధికారులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ హిస్టరీ ఒలింపియాడ్ కు విశాఖ విద్యార్థి అభినవ రెడ్డి

జగదాంబ, జులై 22, ప్రభాతవార్త



ఫ్రాన్స్ రాజధాని పారిస్ లో నేటి నుంచి 27వ తేదీ వరకు జరగనున్న అంతర్జాతీయ హిస్టరీ ఒలింపియాడ్ లో విశాఖలోని ఓక్రిడ్జి పాఠశాల కు చెందిన 12సంవత్సరాల అభినవ రెడ్డి ప్రతిభ చాటనున్నాడు. ప్రపంచం వ్యాప్తంగా 76 మంది పాల్గొనే ఈ పోటీలలో భరత్ నుంచి ఇద్దరు ఎంపిక కాగా వారిలో అభినవ రెడ్డి ఒకరు కావడం విశేషం, చిన్ననాటి నుండి చరిత్రపై మక్కువతో తన తెలివితేటలు ప్రదర్శించి రీజినల్, జాతీయ స్థాయిలో జరిగిన ఆన్లైన్ పోటీల్లో అభినవ రెడ్డి విజేతగా నిలిచాడు. దీనితో ఇంటర్మీడియట్ విభాగంలో అంతర్జాతీయ హిస్టరీ ఒలింపియాడ్ కు అర్హత సాధించాడు.

# 27న వాయుపుత్ర హెల్త్ క్లబ్‌లో స్వచ్ఛంద రక్తదాన శిబిరం

జగదాంబ, జూలై 22, ప్రభాతవార్త

ఈనెల 27వ తేదీన రామాటాకీస్ ఎదురుగా గల వాయుపుత్ర హెల్త్ క్లబ్ లో స్వచ్ఛంద ఆదివారం రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు, ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు దాతల నుంచి రక్తం సేకరిస్తారు. ఈ శిబిరం జాతీయ బాడీ బిల్డర్ కిలాని శ్రీనివాసు జ్ఞాపకార్థం నిర్వహిస్తున్నారు. ఆయన 3 సార్లు మిస్టర్ విశాఖ బాడీ బిల్డింగ్ టైటిల్ సాధించారని తెలిపారు. రాష్ట్ర, జాతీయ స్థాయి బాడీ బిల్డింగ్ పోటీల్లో పాల్గొన్నారు. కిలాని శ్రీనివాసు విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ తరపున మూడుసార్లు ఆల్ ఇండియా మేజర్ పోర్ట్ బాడీ బిల్డింగ్ పోటీల్లో పాల్గొన్నారు. ఆయన తండ్రి కిలాని అప్పలనారాయణ, పెద్దన్న కిలాని గణేష్ జాతీయ బాడీబిల్డర్స్ కావడం విశేషం. విశాఖ జిల్లా బాడీ బిల్డింగ్ సంఘం, ఆంధ్ర అమెచ్యూర్ బాడీ బిల్డింగ్ సంఘాలలో వివిధ పదవులు అలంకరించి విశిష్ట సేవలు అందించారు. వాయుపుత్ర హెల్త్ క్లబ్ సభ్యులు అందరూ ఈ రక్తదాన శిబిరంలో పాల్గొనాలని, రక్తదాతలు ఎవరైనా స్వచ్ఛందంగా పాల్గొనవచ్చన్నారు. సేకరించిన రక్తాన్ని లైఫ్ షేర్ బ్లడ్ బ్యాంక్ కు అందజేస్థామని, మరిన్ని వివరాలకు రక్త దాతలు వాయుపుత్ర హెల్త్ క్లబ్ డైరెక్టర్ కిలాని గణేష్ సెల్ నెంబర్ 8885203519 కు సంప్రదించాలని కోరారు.

# నిద్రిస్తున్న కలాసీలను దోచుకున్న దొంగ

## సెల్ ఫోన్లు ,నగదు దొంగలించిన వైనం - రంగంలోకి ద్వారకా క్రైమ్ పోలీసులు - దొంగ అరెస్ట్ .. మొబైల్, రూ. 17,300 లు స్వాధీనం

(విశాఖ క్రైమ్ -ప్రభాత వార్త)



నిద్రిస్తున్న వారిని టార్గెట్ చేసుకొని దొంగతనానికి పాల్పడిన నేరస్తుడిని ద్వారకా క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేసారు. ద్వారకా క్రైమ్ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి .. ఈ ఎంల 19వ తేదీ రాత్రి మద్దిలపాలెం ఆర్టీసీ డిపో పార్సిల్ కౌంటర్ వద్ద కలాసీ చిటికిల చెల్లం నాయుడు(44) తోటి కలాసీలతో కలిసి నిందించి తెల్లవారుజాము 3గంటలకు నిద్రలేచి చూసేసరికి అతని మొబైల్, రూ. 19,300లు నగదు , మరో కలాసి మొబైల్ కనిపించకుండా పోయాయి. సీసీ ఫుటేజ్ పరిశీలించగా ఓ వ్యక్తి వచ్చి దొంగతనం చేసినట్లు గుర్తించారు. అనంతరం బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసారు. ఈ మేరకు క్రైమ్స్ డీసీపీ లతా మాధురి ఆదేశాల మేరకు ద్వారకా క్రైమ్ సీఐ వి.చక్రదరావు నేతృత్వంలో ఎంవిపి పోలీస్ స్టేషన్ క్రైమ్ ఎస్సై టి.రవికుమార్, సిబ్బందితో కలిసి కేసు విచారణకై రంగంలోకి దిగారు. ఈ మేరకు కేఆర్ఎం కాలనీలో సెల్ ఫోన్ అమ్మడానికి ఓ వ్యక్తి అనుమానాస్పదంగా సంచరిస్తునట్టు సమాచారం అందుకొన్నారు. దీంతో కేఆర్ఎం కాలనీ స్మశానం జంక్షన్ వద్ద వాహనాలను, వ్యక్తులను తనిఖీ చేపట్టారు. ఈ మేరకు అనుమానాస్పదంగా అటుఇవైపు వెళ్తున్న ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా నేరం థానే చేసినట్టు ఒప్పుకున్నాడు. నేరస్తుడు ఆరిలోవకు చెందిన కట్టమ్మరెడ్డి విజయ కుమార్( 22) గా గుర్తించారు. నేరస్తుడి నుండి సెల్ఈ ఫోన్,రూ. 17,300లు స్వాధీనం చేసుకొన్నారు. కేసును త్వరితగతిన చేధించిన ఎంవీపీ క్రైమ్ ఎస్సై టి . రవి కుమార్ సిబ్బంది హెచ్‌సి . వెంకటేశ్వరావు, కానిస్టేబుల్స్ ఎస్.హరి ప్రసాద్, ఎన్. జగత్ కిరణ్, ఎస్ సాయి లను ఉన్నతాధికారులు అభినందించారు.

# ఘనంగా ప్రముఖ ఆధ్యాత్మికవేత్త వాసుపల్లి రావన్న సంతాప సభ



జగదాంబ, జులై 22, ప్రభాతవార్త

శ్రీ ఆదివిరాట్ అవధూత పరమహంస శ్రీ పాల అప్పలాచార్యుల పీఠాధిపతులు స్వర్గీయ శ్రీ వాసుపల్లి. రావన్న సంతాప సభ మంగళవారం శ్రీ స్వామి వివేకానంద సంస్థలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యువ నాయకులు ద్రోణం రాజు, శ్రీ వాత్సవ పాల్గొని రావన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, రెండు నిమిషాలు రావన్న ఆత్మకు శాంతి కలగాలని మౌనం పాటించారు. అనంతరం రావన్న జ్ఞాపకార్థం విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీ వాత్సవ మాట్లాడుతూ, మహానుభావులు, మహా జ్ఞాని శాంతి స్వరూపులు అయిన రావన్న శివైక్యం కావడం చాలా బాధగా ఉందని, ఆయన అనంతరం ఆయన కూటమి సభ్యులు ఆధ్యాత్మిక కార్యక్రమాల కొనసాగించాలని, అప్పుడే ఆయన ఆత్మకు శాంతి కలుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి సభ్యులు రావన్న తనయుడు వాసుపల్లి. సత్తిబాబు, గరికిన అప్పల స్వామి, నూకరాజు, పి. నల్ల రాజు, చెన్న. ఎల్లాజీ , చెన్నా అప్పారావు, వాసుపల్లి వాసుపల్లి. దానయ్య, దుర్గ తదితరులు పాల్గొని రామన్న కూటమికి చేసిన సేవలను కొనియాడారు.

# కుర్రపల్లి దుర్గాలమ్మ అమ్మవారికి సారె

పద్మనాభం,జూలై 22, ప్రభాతవార్త



మండలంలో కుర్రపల్లి గ్రామంలో కొలువు దీరిన దుర్గాలమ్మ అమ్మవారి ఉత్సవంను మంగళవారం గ్రామ ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ప్రతి సంవత్సరం ఆషాఢ మాసం చివరి మంగళవారం ఈ ఉత్సవం చేయడం పూర్వం నుండి వస్తున్న సాంప్రదాయం. అయితే గ్రామ పెద్దలు నిర్ణయం మేరకు గ్రామం నుండి పలు సాంస్కృతిక కార్యక్రమాలతో గుడికి వెళ్లి మొదటి సారిగా అమ్మవారికి బారీగా సారి సామాన్లును సమర్పించారు. అనంతరం అమ్మవారికి పసుపు, కుంకమలతో పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

# చెక్ పోస్ట్‌లను తనిఖీ చేసిన డీసీపీ -2 మేరీ ప్రశాంతి

(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)



పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని సరిపల్లి , పినగడీ చెక్‌పోస్టుల ను డీసీపీ -2 మేరీ ప్రశాంతి మంగళవారం అకస్మాత్తుగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చెక్‌పోస్ట్‌ల సిబ్బందిని కలిసి వారి విధి నిర్వహణను సమీక్షించారు వాహన తనిఖీలు, అనుమానితుల పర్యవేక్షణ, రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై తగిన సూచనలు అందజేశారు. తదుపరి ఆమె పెందుర్తి పోలీస్ స్టేషన్ లో కూడా అకస్మాత్తుగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించి, రికార్డులను పరిశీలించి, పోలీస్ సిబ్బందికి క్రమశిక్షణ, ప్రజా సేవ, నిబంధనల మేరకు విధుల నిర్వర్తనపై సూచనలు ఇచ్చారు.

# 13వ వార్డులో ఇంటింటికి టిడిపి

ఆరిలోవ, జులై 22, ప్రభాతవార్త



తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు స్థానిక 13వ వార్డు లో వార్డ్ అధ్యక్షులు పాత్రికొండ ధర్మారావు ఆధ్వర్యంలో మంగళవారం 'సుపరిపాలనకు తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఆరిలోవలో ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పాలన గడిచిన తరుణంలో సూపర్ సిక్స్ లో భాగంగా ప్రజలకు అందిన సంక్షేమ పథకాలు అడిగి తెలుసుకుని ప్రతి ఇంటికి కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రధాన కార్యదర్శి యల్లమల్లి సురేష్, మహిళా అధ్యక్షురాలు మజ్జి రమణి, క్లస్టర్ ఇంచార్జ్ తురకపూడి బాలస్వామి, యూనిట్ ఇంచార్జ్ సోనాపురం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




## తీర ప్రాంతంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ "విజయ కృష్ణన్"

నక్కపల్లి, ప్రభాతవార్త



మండలంలోని ఏపీఐఐసీ ద్వారా సేకరించిన భూములు వివరాలను తెలుసుకునేందుకు ఇంకా అవసరమైన భూసేకరణ సంబంధించిన పరిస్థితులను పరిశీలించేందుకు మంగళవారం జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆర్డీవో వివి రమణ ముందుగా భూసేకరణకు సంబంధించి ఇంతవరకు జరిగిన పనులు ఇంకా జరుగాల్సిన పనులను కలెక్టర్ కు తెలియజేశారు. తక్షణమే గతంలో గుర్తించిన వాటికంటే ఇంకా వదిలేసిన ప్రభుత్వ భూముల వివరాలను నివేదిక రూపంలో అందజేయాలని తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి కి మండల స్థాయి సర్వే అధికారులకు ఆదేశించారు. బల్క్ డ్రగ్స్ కి అవసరమైన భూములతో పాటు అదనంగా అవసరమైన భూములను తనిఖీ చేశారు. జరుగుతున్న పనులు ఎంతవరకు జరుగుతున్నాయి ఏమి మేరకు జరుగుతున్నాయి అనేది నిర్వాహకులు రమేష్ ను అడిగి తెలుసుకున్నారు. ప్రధానమైన రహదారి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం మండలంలోని పెద్ద తీనార్ల, డిఎల్ పురం తీర ప్రాంతాన్ని కలెక్టర్ సందర్శించారు. అనంతరం పెద్ద బోధిగలం వద్ద ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ద్వారా గృహ సముదాయం కోసం ఏర్పాటు చేస్తున్న లేఔట్ ను పరిశీలించిన అనంతరం మండల స్థాయి అధికారులకు, ఆర్డిఓ వివి రమణ ఆధ్వర్యంలో పలు సూచనలు చేశారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో అధికారులతో భూసేకరణ విషయమై చర్చించారు. ఏపీఐఐసీ జడ్ ఎం నరసింహారావు, సర్వేర్ సత్తిబాబు, వీఆర్వోలు కొప్పిశెట్టి చిట్టిబాబు ,కామరాజు ఉన్నారు.

## బల్క్ డ్రగ్స్ ప్రజాభిప్రాయ సేకరణ రద్దు చేయాలి

నక్కపల్లి, ప్రభాతవార్త



మండలం లోని తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆగస్టు ఆరవ తేదీన బల్క్ డ్రగ్స్ పై జరిగే ప్రజాభిప్రాయ సేకరణ ప్రక్రియను తక్షణమే ఒకసారి ఆ కార్యక్రమాన్ని వెంటనే రద్దు చేయాలని కోరుతూ మండలంలోని రాజయ్య పేట గ్రామంలో మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. జనవరి ఒకటవ తేదీన బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటుకు దేశ ప్రధానమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా విశాఖపట్నం వచ్చి వర్చ్యువల్ గా బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు కు శంఖుస్థాపన చేసిన దగ్గర నుండి బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు ను వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. ప్రజల ప్రాణాలకు, మత్స్యకారుల జీవనోపాధికి నష్టం కలిగించే, కాకినాడ జిల్లా తొండంగి ప్రాంత ప్రజల వ్యతిరేకిస్తే , కూటమి ప్రభుత్వం కేంద్ర బిజెపి ప్రభుత్వం తో కలిసి నక్కపల్లి ప్రాంతంలోని సముద్ర తీరాన్ని డంపింగ్ యార్డ్ గా మార్చి మత్స్యకారుల మనుగడకే ప్రమాదం వచ్చే విధంగా కూటమి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని తెలిపారు. రాష్ట్ర మొత్తం గ్రామ సభల పెట్టి, ప్రజలు, మత్స్యకారుల యొక్క అభిప్రాయం మేరకే పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని తెలిపి పైగా ప్రజలు వ్యతిరేకిస్తున్న బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు చేయడానికి ప్రజాభిప్రాయ సేకరణ ఏర్పాటు చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. వెంటనే బల్క్ డ్రగ్స్ ప్రజాభిప్రాయ సేకరణ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, సిపిఎం శాఖా కార్యదర్శి ఎం.మహేష్ బాబు,జీ.కాశీరావు,కోడా కాశీరావు,కారే భూలోక,బొంది నూకరాజు,మైలపల్లి కాశీ,కారే కాశీరావు, కాలే లక్ష్మి,ఎరు పల్లి సత్తియ్యమ్మ,అర్జిల్లి వెంకటేష్,మైలపల్లి దేముడు,సూదులు సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## కనకమహాలక్ష్మీ అమ్మవారిని దర్శించుకున్న వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ కరణం ధర్మశ్రీ..

ఎలమంచిలి, జూలై 22, ప్రభాతవార్త



పట్టణంలోని ధర్మవరం వీధిలో గల శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారిని ఎలమంచిలి వైసిపి నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన కరణం ధర్మశ్రీ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో బొద్ధపు ఎర్రయ్య దొర,మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు, గుప్త, కొటారు కొండబాబు, డాక్టర్ త్రినాధ్, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## రామారాయుడుపాలెం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం..

ఎలమంచిలి, జూలై 22, ప్రభాతవార్త



మండలం రామారాయుడుపాలెం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బి.మోహన్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భముగా మోహన్ రావు మాట్లాడుతూ విత్తన శుద్ధి రైజోబియం తో పప్పు దినుసులు చేసుకోవడం వలన వేరు బుడుపులు పెరిగి గాలిలొ నత్రజనిని మొక్కలు పీల్చుకోవడం తద్వారా నత్రజని అవశ్యకత పెరుగుతుంది అని, చెవుడు నెలలో ఎం సి ఎం రకము వేసుకోవడం నాట్లు వేసేటప్పుడు నారు చివరలు తుంచి నాటడం వలన వారిలో కాం డం తొలిచే పురుగు ఉధృతి తగ్గుతుంది అని త ద్వార మంచి దిగుబడులు రావడమే కాకుండా అధిక దిగుబడి రావడానికి అవకాశం ఉంటుంది అని, వరి నట్లు మెషిన్ ఉడుపు ద్వారా వేసుకు న్నట్లు అయితే పెట్టుబడి తగ్గి ఎక్కువ దిగుబడి వచ్చే అవకాశం ఉంటుంది అని దీని వలన కూలీల కొరత లేకుండా ఉంటుంది అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాల కులు జాహ్నవి, మండల వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రావు,శాస్త్రవేత్తలు భవాని,కుమారి, నాగేంద్ర,నూకరాజు,వ్యవసాయ సహాయకులు స్వాతి, అరుణా, దీపికా రైతులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడిగా కందర్ప

చోడవరం, జూలై 22, ప్రభాతవార్త




భారతీయ జనతా పార్టీ అనకాపల్లి జిల్లా ఉపాధ్యక్షునిగా కందర్ప రమణమూర్తిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు ఇంతవరకు ఈయన చోడవరం నియోజకవర్గ కన్వీనర్ గా పనిచేశారు ఈయన సేవలను గుర్తించి అధిష్టానం జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నన్ను గుర్తించి నాకు ఈ పదవి ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ గారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు నేను కష్టపడి నాకు అప్పగించిన పదవికి సాయి శక్తుల న్యాయం చేస్తారని తెలియజేశారు

## రాష్ట్ర రవాణా యువజన క్రీడా మంత్రి రాంప్రసాద్‌రెడ్డిని కలిసిన కరణం రవికుమార్..

ఎలమంచిలి, జూలై 22, ప్రభాతవార్త



రాష్ట్ర రవాణా యువజన క్రీడమంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డిని మర్యాద పూరకంగా కలిసిన తెలుగుదేశం పార్టీ క్లస్టర్ కో కన్వీనర్ కరణం రవికుమార్.

### నాణ్యత లోపం.. పాడవుతున్న రహదారులు..

# వృధా అవుతున్న ప్రభుత్వ ధనం..!

నక్కపల్లి, ప్రభాతవార్త



పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా గ్రామీణ రహదారుల పరిస్థితి కనిపిస్తుంది.! మండలంలోని గునుపూడి నుంచి పాయకరావుపేట మండలం గోపాలపట్నం వరకు పంచాయతీరాజ్ ప్రాజెక్టు పనుల్లో భాగంగా సుమారు నాలుగు కిలోమీటర్లు బీటీ రహదారిని నిర్మించాలని, ఎన్నో సంవత్సరాల ఎదురుచూస్తున్న ఆ గ్రామ ప్రజల కోరిక రహదారి వేసిన కొద్ది రోజుల్లోనే వాళ్ళ ఆశలు గాలిలో కలిసిపోయినట్లు ఈ రహదారి పరిస్థితిని బట్టి చూస్తే కనిపిస్తుంది.! పంచాయతీరాజ్ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కోటి 30 లక్షల రూపాయలతో ఈ రహదారిని ప్రాజెక్టు పనుల్లో భాగంగా



నిర్మించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మరుక్షణమే ప్రధానమైన గ్రామీణ రహదారుల నిర్మాణానికి ముందుకు వచ్చారు. అందులో భాగంగా మండలంలోని గునుపూడి నుంచి గోపాలపట్నం రహదారి నిర్మించేందుకు సిద్ధమయ్యారు. కొద్ది రోజుల క్రితం ఈ రహదారి పనులను పూర్తి చేశారు. సక్రమమైన రీతిలో రహదారి నిర్మించారని ఆనందంలో ఉన్న ఆ గ్రామాల ప్రజలకు ఆ రహదారి ప్రయాణికులకు మూడు నెలల్లోనే నిరాశ కనిపించింది. నాణ్యత లోపం కారణంగా ఎక్కడకక్కడ రహదారి పెచ్చులు ఊడిపోవడంతో ఆ రహదారిలో ప్రయాణించే ప్రయాణికులు ఆ గ్రామాల ప్రజలు ముక్కు మీద వేలు వేసుకుంటున్నారు. కోటి 30 లక్షలు రూపాయలతో ఇంత రహదారి నిర్మిస్తే ప్రభుత్వ అధికారులు ఎటువంటి పర్యవేక్షణ లేకపోవడం వలన కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యం వలన వేసిన కొద్దిరోజుల్లోనే రహదారులు పాడైపోతున్నాయని, దీనిపై దృష్టి సారించాలని ఆయా గ్రామాల ప్రజలు "ప్రభాతవార్త" ముందు వాపోయారు. వేసిన కొద్ది రోజుల్లోనే పాడైన రహదారి పరిస్థితిలను రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత దృష్టి పెట్టాలని, ఇటువంటి కాంట్రాక్టర్లకు భవిష్యత్తులో ఎటువంటి పనులు అప్పజెప్పవద్దని గునుపూడి ప్రాంతానికి చెందిన పలువురు కోరారు. ఈ విషయంపై ప్రాజెక్టు డి డి ఈ కుమార్ రాజా నీ "ప్రభాతవార్త, ప్రతినిధి" సంప్రదించగా ఆ రహదారిలో పరిమతిని మించిన భారీ వాహనాలు తిరగడం వలన అక్కడక్కడా సైడ్లు కొద్ది దెబ్బతిన్నాయని, ఆ సైడ్ లో పూర్తి స్థాయిలో మట్టి వేయలేకపోవడం వలన ఒక కారణమని, పూర్తిస్థాయిలో పరిశీలించి ఎక్కడైతే పాడైందో అదంతా సరి చేయడం జరుగుతుందని ఆయన మంగళవారం తెలిపారు.

## ఉదయం లెగిస్తే.. ఆ.. అధికారి గ్రామాల్లోనే..!
## ముమ్మరంగా పారిశుధ్య పనులు..

నక్కపల్లి, ప్రభాతవార్త



ఉదయం లెగిస్తే చాలు ఆ మండల పరిషత్ అభివృద్ధి అధికారి మండలంలోని ఉన్న 32 పంచాయతీలో ఎన్నో కొన్ని పంచాయతీల్లో పారిశుధ్య పనులు, చెత్త సంపద కేంద్రాల నిర్వహణ, సచివాలయాల పరిపాలన విధానం, త్రాగునీటి సమస్య తదితర పనులలో నిమగ్నమవుతారు. ఆ.. అధికారి ఎవరు అనుకుంటున్నారా.. ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు.! ఈయన యధావిధిగా కార్యాలయానికి 10 గంటలకు రావాల్సిన అధికారి ఉదయం 6 గంటలకు మండల కేంద్రానికి చేరుకొని అక్కడి నుంచి డిప్యూటీ ఎంపీడీవో చలపతిరావులను అందుబాటులో ఉన్న పంచాయతీ కార్యదర్శులను, సచివాలయ సిబ్బందిని వెంటబెట్టుకొని ఆయా గ్రామాల్లోకి వెళ్తారు. అక్కడున్న ప్రజాప్రతినిధులతో మాట్లాడి పారిశుధ్యం పరిస్థితులను పరిశీలించి హుటాహుటిన కాలువలను శుభ్రపరచడం చేస్తారు. అందులో భాగంగా ఆ గ్రామాల్లో సచివాలయాలు పనితీరు చెత్త నుంచి సంపద తయారు చేసే కేంద్రాల నిర్వహణ పూర్తిస్థాయి పరిశీలించిన అనంతరం దగ్గర్లో ఉన్న ఐసిడిఎస్ కేంద్రాన్ని తనిఖీ చేస్తారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని చిన్న దొడ్డిగల్లు, వేంపాడు, జానకయ్య పేట గ్రామాల్లో పర్యటించారు. చిన్న దొడ్డుగల్లో పెద్ద ఎత్తున సర్పంచ్ చంద్ర రావు సమక్షంలో కార్యదర్శి పివిపి రాజశేఖర్ పర్యవేక్షణలో దగ్గరుండి కాలవలు ఉన్న పూడికను తీసివేశారు. అనంతరం మంచినీటి ట్యాంకులను పరిశీలించి క్లోరినేషన్ చేయించారు. సీజనల్ వ్యాధులు సంభవించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలు పై సచివాలయ సిబ్బందికి ,వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రధానంగా మండలంలోని ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని పూర్తిస్థాయిలో తగ్గించేందుకు అవగాహన కార్యక్రమంలో పాటు విక్రయిస్తున్న షాపు యజమానులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పలు షాపులు తనిఖీ చేసి కేసు నమోదు చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఆయనతోపాటు కార్యదర్శి మజ్జి శ్రీనివాసరావు ఉన్నారు.

## పొదుపు సంఘాల్లో జీవనోపాధి మార్గాలను మెరుగుపరచాలి: ఏపిఎం

నక్కపల్లి, ప్రభాతవార్త




మండలంలోని ఉన్న పొదుపు సంఘాలను జీవనోపాధి మార్గాలను మెరుగుపరుచుకునే విధంగా అన్ని విభాగాల్లో చైతన్య పరచాల్సిన అవసరం ఎంతైనా ఉందని వెలుగు ఏపిఎం శ్రీనివాసరావు పిలుపు నిచ్చారు. మండల మహిళా సమైక్య కార్యాలయంలో మంగళవారం మం డల మహిళా అధ్యక్షులు, వి ఓ ఏ, సీఆర్పీ లకు ఏర్పాటు చేసిన ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల వారీగా గ్రామీణ సమృద్ధి స్థాపన ప్రణాళిక జిపి డిపి పై పూర్తిస్థాయి వివరాలను తెలియజేశారు. జీవనోపాధి మార్గాలను ఏ విధంగా పెంపొందించుకోవాలనే విషయం పైన యాప్ల నిర్వహణలో ఎటువంటి నైపుణ్యత కలిగి ఉండాలి అనే విషయంపై పలు విషయాలను ఆయన తెలియజేశారు. గ్రామ అభివృద్ధికి సంబంధించిన విషయాల్లో ఏ విధంగా ముందడుగు వేయాలి అందులో గ్రామ సమాఖ్య ఏ విధంగా పనిచేయాలి అనేది పలు సూచన చేశారు. ఈ కార్యక్రమంలో అప్పారావుతోపాటు మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు కే. అనంత లక్ష్మి, కార్యదర్శి మాధురి, తేజ,రాజు, అప్పారావు, కోటి, నాగ ప్రసాద్, దేవినమ్మ తదితరులు ఉన్నారు.

## విద్యార్థి దశ నుంచి నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలి

పాయకరావుపేట జూలై 22 ప్రభాతవార్త




శ్రీ ప్రకాష్‌లో స్కూలు కెప్టెన్, హౌస్ కెప్టెన్ల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో 3వ ఆంధ్రా బాలికల ఎన్.సి.సి. బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ హరీందర్ సింగ్ మానిక్‌విద్యార్థులు విద్యార్థి దశ నుంచి నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలని 3వ ఆంధ్రా ఎన్.సి.సి. బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ హరీందర్ సింగ్ మానిక్ పేర్కొన్నారు. శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల నందు స్కూలు కెప్టెన్, హౌస్ కెప్టెన్ల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కల్నల్ హరీందర్ సింగ్ మానిక్, చదువుకునే వయస్సు లో బాధ్యతగా వ్యవహరించాలని, ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలని పదేళ్లపాటు కష్టపడితే మంచి ఫలితాలు సాధించుకోవచ్చని. మంచి పౌరులుగా మారేందుకు నాయకత్వ లక్షణాలపై పట్టు సాధించాలని తెలిపారు. విద్యార్థి దశలో నేర్చుకున్న చక్కని క్రమశిక్షణ వారి జీవితం అంతా వారికి బాసటగా నిలుస్తుందని తెలిపారు. విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్. విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ, విద్యార్థులు ఎవరి భవిష్యత్తుకు వారే మార్గదర్శ కులని, నాయకత్వం వహించడమంటే బాధ్యత తీసుకోవడమే అని విద్యార్థి దశలో బాధ్యతాయుతంగా ప్రవర్తిస్తే భవిష్యత్తులో ఎవరికీ జవాబుదారిగా వారు ఉండాల్సిన అవసరంలేదన్నారు. వారి భవిష్యత్తుకు వారే మార్గదర్శకులుగా నిలుస్తారని దేశానికి కావాలసిన నాయకత్వ లక్షణాలను విద్యార్థి దశ నుంచి పెంపొందించుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన మార్చ్ ఫాస్ట్ ద్వారా ముఖ్య అతిథి గౌరవ వందనాన్ని స్వీకరించి నాయకులుగా ఎంపికైన విద్యార్థులతో నాయకత్వ లక్షణా లను సక్రమంగా నిర్వహిస్తామని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ ప్రిన్సిపల్ ఎమ్.వి.వి.ఎస్ మూర్తి, ప్రధానోపాధ్యాయులు ఎమ్. అపర్ణ, దాసరి శ్రీనివాస్, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## భజన కళాకారులకు ఘన సన్మానం

నక్కపల్లి, ప్రభాతవార్త



మండలంలోని రేబాక గ్రామంలో మంగళవారం ఉద్దండపురం భజన సమాజం గాయకులను ఘనంగా సత్కరించారు. గూడుపమ్మతల్లి ఆలయంలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ అనేక ఆధ్యాత్మిక గీతాలను భజన సమాజం గాయకులలు ఆలపించారు. డోలు, హార్మోనియం వాద్యాలు ఉర్రూతలూ గించాయి. ఈ సందర్భంగా ఉద్దండపురం భజన సమాజం వారిని ఆలయ ధర్మకర్త గొట్టుముక్కల శ్రీహరిరాజు అమ్మవారి శేషవస్త్రాలతో స త్కరించారు. మధ్యాహ్నం అన్న ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శానాపతి విజయ్ కుమార్ తది తరులు పాల్గొన్నారు.

## సకాలంలో సుపరిపాలన కార్యక్రమం పూర్తిచేయాలి :కొప్పిశెట్టి

నక్కపల్లి, ప్రభాతవార్త



మండలంలోని అన్ని గ్రామాల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం పూర్తయిన సందర్భంగా ప్రతి ఇంటిని కలిసి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించే సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని రాష్ట్ర హోంమంత్రి నాయకత్వంలో ప్రతి ఒక్క కార్యకర్త సకాలంలో పూర్తి చేయాలని పాయకరావుపేట టిడిపి నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం మండలం లోని సారిపల్లి వారి పాలెం వద్ద ఉన్న మంత్రి క్యాంపు కార్యాలయంలో నక్కపల్లి మండలం టిడిపి ముఖ్య నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.హోం మంత్రివర్యులు వంగలపూడి అనిత ఆదేశాలు మేరకు కార్యక్రమం తాలూకా పూర్తిస్థాయి వివరాలను వెంకటేష్ తెలియజేశారు. ఈ సమావేశంలో నక్కపల్లి మండల అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు మాట్లాడుతూ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని మండలంలో మరింత వేగవంతం చేయాలన్నారు.నాలుగు రోజుల్లో 100 శాతం పూర్తి చేయాలని కేడర్ కు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యనాయకులు కురందాసు నూకరాజు,కొప్పిశెట్టి బుజ్జి, వైబోయిన రమణ,దార్లకృష్ణ, మెరుగు నాగేశ్వరరావు ,పళ్ళ రాంబాబు, ఏడిద సత్యనారాయణ, కొరిమి సూరి గణేష్, గింజల శ్రీనివాసరావు, పిక్కి కోదండరావు, నానేపల్లి రాఘవులు, ప్రగడ వీరబాబు, వెలగ శ్రీనివాసరావు తదితరులు తోపాటు యూనిట్, క్లస్టర్,బూత్ ఇంఛార్జ్ లు పాల్గొన్నారు.

## గంటవానిపాలెంలో సుపరిపాలనలో తొలి అడుగు

అనకాపల్లి, జూలై 22, ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వం సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమం గంటవానిపాలెం గ్రామంలో జరిగింది. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెంటకోట విజయ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమర శెట్టి శ్రీనివాసరావు, తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు ఆడారి మంజు, యూనిట్ ఇన్చార్జిలు కె.శంకర్రావు, వి. గోవింద, ఐ టి డి పి అధ్యక్షులు పెంటకోట శ్రీరామమూర్తి, సేనాపతి శ్రీనివాస రావు, గంట విజయ్ హరి, రమణ హరిగా అప్పారావు, లక్క రాజు శ్రీను గంగ రామకృష్ణ కోన అప్పలరాజు సేనాపతి సాయి మల్లి సాయి కుమార్ సాయికుమార్ సేనాపతి బోర్డులు వంగవీటిగొర్ల శీనురమణ వానపల్లి సోమేష్ హరిగా శ్రీను పృధ్వి మరియు గ్రామ తెలుగుదేశం పార్టీ అభిమానులు పెద్దలు పాల్గొనడం జరిగింది.

## ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బుద్ధ

అనకాపల్లి, జూలై 22, ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వం ఏడాది పాలనపై ప్రజలు అభిప్రాయం తెలుసుకోవడానికి మంగళవారం 84వ వార్డు నెయ్యిలు వీధిలో తెలుగుదేశం పార్టీ నాయకులు రేబాక ఈశ్వర అప్పారావు శ్రీకాకుళం గణపతి ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మాజీ శాసనమండలి సభ్యులు తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు పాల్గొని ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు జరుగుతున్న తీరు అడిగి తెలుసుకున్నారని, పెన్షన్ ఒకటో తేదీని అందుతుందా లేదా, ఉచిత సిలిండర్ పథకం, తల్లికి వందనం సక్రమంగా అమలవుతున్నాయా లేదా అడిగిన విషయంపై ప్రజలు స్పష్టమైన ఇచ్చారని, ప్రతి ఒక్కరికి కూటమి ప్రభుత్వం చెప్పిన ప్రకారం అందిస్తున్నారని తమ సంతోషాన్ని వ్యక్తపరుస్తూ, ప్రచారంలో పాల్గొంటున్నారని నాగ జగదీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో రేబాక లోవరాజు చింతపల్లి నరసింహమూర్తి బోడి వెంకట్రావు పిళ్ళా తారకేష్ బత్తుల శ్రీనివాసరావు కాండ్రేగుల జగదీష్ మల్ల గణేష్ పెంటకోట శివరాం బర్నికాన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## గూడుపమ్మను దర్శించుకున్న "ఇందుకూరి" బ్రదర్స్

నక్కపల్లి, ప్రభాతవార్త



మండలంలోని రేబాక గూడుపమ్మ తల్లి ఆలయాన్ని మంగళవారం పాయకరావుపేట కి చెందిన సుధా డెవలపర్స్ డైరెక్టర్లు ఇందుకూరు రవి వర్మ, సుధా రాజు లతోపాటు నక్కపల్లి మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ లు దర్శించుకున్నారు. ఆలయంలో ఉన్న అమ్మవారికి రవి రాజు, సుధా రాజు ,నానాజీలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామానికి వచ్చిన వారికి సర్పంచ్ సాదిరెడ్డి శ్రీను స్వాగతం పలికి పూజా కార్యక్రమాలు అనంతరం అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి సత్కరించారు. మారుమూల గ్రామంలో పచ్చని ప్రకృతి వనాల మధ్య అద్భుతమైన ఆలయాన్ని నిర్మించారని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా సుధా రాజు, రవిరాజు, నానాజీ లు అన్నారు. ఆలయ ధర్మకర్త గొట్టుముక్కల శ్రీహరి రాజు పూజారి దవర సింగ్ రాంబాబు పూజా కార్యక్రమానంతరం శేష వస్త్రంతో సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని అందజేసిన క్రమంలో ఆషాఢ మాసంలో గూడుపమ్మ ఆలయాన్ని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.

## ఇంటింటికి టిడిపి సుపరిపాలన తొలి అడుగులు

నక్కపల్లి, ప్రభాతవార్త



మండలంలోని గోడిచర్ల గ్రామంలో మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు వైబోయినరమణ ఆధ్వర్యంలో మంగళవారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి కరపత్రాలు పంచుతూ అభివృద్ధిని తెలియజేశారు. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు బొండాడరవిశంకర్, కోనేటి నాగు, బొండాడ జగదీశ్వరరావు,కక్కల లోవరాజు, టేక్ రాజేష్, కక్కల తాతబాబు, కక్కల గోవిందు,దుర్గారావు, దుర్గా, సంజయ్,బాబురావు పాల్గొన్నారు.




## ఆదివాసీలకు 100 రిజర్వేషన్ సాధ్యమే

**- కాలయాపన వల్ల ఆదివాసీ నిరుద్యోగులకు తీవ్రమైన అన్యాయం**
**- ఐ.టి.డి.ఏ వర్క్ షాప్‌లో పి. అప్పల నర్స డిమాండ్**

**పాడేరు, జూలై 22, ప్రభాతవార్త**



ఆదివాసులకు నూరు శాతం రిజర్వేషన్ అమలు సాధ్యమే నని ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి. అప్పల నరస గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ గారికి విజ్ఞప్తి చేశారు. రాజ్యాంగం ప్రకారం ఏజెన్సీ ఆదివాసీ లకు నూరు రిజర్వేషన్ కల్పించడమే సాధ్యమని, 5 వ షెడ్యూల్డ్ చట్టం కాదని, రాజ్యాంగం లో ఉన్న ఒక మౌలిక అంశామని వివరించారు. రాష్ట్రపతి ఉత్తర్వులు, గవర్నర్ కి సంక్రమించిన అందుకరినికి వ్యతిరేకం కాదని, 371డి ఏజెన్సీ ప్రాంతం అమలు కావని అన్నారు. విద్య ప్రాథమిక హక్కు అని, ఏజెన్సీ లో విద్య అందించడానికి ఆదివాసీ తెగల బాష తెలిసిన స్థానిక ఆదివాసీ లకు ఉపాధ్యాయ పోస్ట్ భర్తీ చేయాలనీ కోరారు. నూరు శాతం రిజర్వేషన్ ఇచ్చే వరకు పోరాటం సాగుతుందని అన్నారు. 50 రిజర్వేషన్ కల్పించడం మన్న లేదా జనాభా ప్రతిపదికన రిజర్వేషన్ ఇవ్వడం రాజ్యాంగ ఉల్లాంఘనా క్రిందకి వస్తుందనీ వివరించారు. 5 ఐదవ షెడ్యూల్ క్లాస్ టు ప్రకారం ఆదివాసులకు నూరు శాతం ఉద్యోగ ఉపాధ్యాయ రిజర్వేషన్ కు చట్టం చేయాలని డిమాండ్ చేశారు ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు కోల్పోయిన నిరుద్యోగులు అసాంఘిక కార్యకలాపాల వైపు దారిమలుతున్నారు శాంతియూత పరిపాలనకు వ్యవహరించాలని ఆగస్టు 9 నాటికి రిజర్వేషన్ ప్రకటన చేయాలని అప్పటివరకు మెగాడీఎస్ లో పేర్కొన్న ఏజెన్సీ ప్రాంత టీచర్ పోస్టులను మినహింపు ఇవ్వాలని తనం తరం ఆదివాసి స్పెషల్ టీఎస్ నోటిఫికేషన్ జారీ చేయాలని కోరారు. ఏజెన్సీ స్పెషల్ దీఛీది నోటిఫికేషన్ ప్రకటన పై రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక: గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ హామీ: పాడేరు ఐ టి డి. ఏ వద్ద ఆదివాసీ డిఎస్సీ సాధన కమిటీ మరియు ఆదివాసీ నిరుద్యోగుల సంఘం అధ్వర్యంలో డిఎస్సీ అభ్యర్థులు, నిరుద్యోగులు 48 గంటల ధర్నా సందర్బంగా వర్షంలో సైతం లెక్కచేయకుండా గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ వాహనం ను ఐ. టి. డి. ఏ లో నిరుద్యోగులు ఘోరవ్ చేశారు. వర్షం లో దిగివచ్చిన డైరెక్టర్ సదా భార్గవి నిరుద్యోగులతో మాట్లాడారు. వర్షం లో తుడుచుకుంటూ నిరుద్యోగుల సమస్య విన్నారు. డైరెక్టర్ నిరుద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ గిరిజన నిరుద్యోగుల కోసం ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్ జారీ కోసం రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక నివేదిక సమర్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వ చర్యను పాడేరు ద్వారా మీకు తెలియజేస్తామని పేర్కొన్నారు. మెగా డిఎస్సీ నుండి ఏజెన్సీ ప్రాంత టీచర్స్ పోస్ట్ లను మినహించాలని ఆమెను కోరారు. ఇప్పటికీ సెక్రటరీ కి, సి. ఎం. ఓ కార్యాలయం కు లేఖ రాస్తామని పి.ఓ వివరించారు. ఈ కార్యక్రమం లో జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్ పాల్గొన్నారు. ఆగస్టు 9 నాటికీ నూరు శాతం రిజర్వేషన్ ప్రకటించాలి: 48గంటల ధర్నా విరమణ లో డిమాండ్: ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పలనరస మాట్లాడుతూ 48 గంటల ధర్నాను డైరెక్టర్ హామీ తో విరమిస్తున్నట్లు ప్రకటించారు. ఏజెన్సీలో స్థానిక ఆదివాసులకే ఉపాధ్యాయ, ఉద్యోగాలు ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించారు. కానీ ఆచరణ లో జాప్యం కావడం వల్ల వేలాది మంది ఆదివాసి నిరుద్యోగులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని అన్నారు. మెగా డిఎస్సీలో ప్రకటించిన ఏజెన్సి ప్రాంత ఉపాధ్యాయ పోస్టులను స్థానిక ఎస్టి అభ్యర్థులతో భర్తీ చేయాలనీ, ఉద్యోగ నియామకాల చట్టం చేయాలన్న ఆదివాసుల డిమాండ్ నెరవేర్చిన తరువాతనే టీచర్స్ పోస్టులు భర్తీ చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి స్పెషల్ డిఎస్సీ సాధన కమిటీ జిల్లా కన్వీనర్ ఎస్. ధర్మాన పడాల్, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పి.బాల్ దేవ్,నిరుద్యోగుల సంఘం జిల్లా కన్వీనర్ సాగిన సత్యనారాయణ, రావుల జగన్మోహన్ రావు, ఆదివాసి స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ జిల్లా కోకన్వీనర్ రాధాకృష్ణ, భాను, సిహెచ్ రావు, డిఎల్వో నాయకులు కే కొత్తయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కార్తీక్ నాయకులు కార్తీక్, జీవన్, చిన్నారావ్ మహిళా సంఘం నాయకురాలు హైమావతి, విమల, డీఎస్సీ అభ్యర్థులు ఎం. భవాని వి.చిన్న తల్లి కృష్ణంపడాల్ శంకర్, రాజం నాయుడు, ప్రవీణ్, విష్ణుమూర్తి పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలు జోలికి వెళ్లి సమస్యలు తెచ్చుకోవద్దు: ఎస్.ఐ.చిన్నబాబు

**రాజవొమ్మంగి, జూలై 22, ప్రభాతవార్త**



గంజాయి, సారా మత్తు పదార్థాలు జోలికి వెళ్లి ఉజ్వలమైన భవిష్యత్‌ను పాడుచేసుకోవద్దని జడ్డంగి ఎస్.ఐ చిన్నబాబు అవగాహన కల్పించారు. మంగళవారం సంజీవనగరం గ్రామంలో పోలీసు..జనమైత్రి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్.ఐ మాట్లాడుతూ బాల్య వివాహాలను ప్రోత్సాహించవద్దన్నారు. పొలాల్లో ఆక్రమణ విద్యుత్ వైర్లు తో జంతువులను వేటాడటం వల్ల ప్రాణాలకు ముప్పు అన్నారు. కార్యక్రమంలో ఎస్. ఐ చిన్నబాబు, కానిస్టేబుల్ ప్రసాద్ రెడ్డి, సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు. ఒకర్తిలో 10 లీటర్ల సారాతో మహిళ అరెస్టు ఒకుర్తి గ్రామ శివారున ఓ మహిళ సారాను అమ్ముతుండగా జడ్డంగి ఎస్. ఐ చిన్నబాబు సిబ్బందితో కలిసి పట్టుకొని ఆమె వద్ద 10 లీటర్లను సారాను స్వాధీన చేసుకొని అరెస్ట్ చేసామన్నారు.. కేసు నమోదు చేసామని ఎస్. ఐ వెల్లడించారు. కానిస్టేబుల్ ప్రసాద్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగులో విద్యుత్ సమస్య పరిష్కారం

**- మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు**

**రాజవొమ్మంగి, జూలై 22, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి శివాలయవీధిలో విద్యుత్ సమస్యపై అక్కడ ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని బూత్ ఇంచార్జులు క్లస్టర్ ఇటీవల రాజవొమ్మంగిలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి దృష్టికి తీసుకెళ్లారు సమస్యను పరిష్కరించేలా విద్యుత్ శాఖ అధికారులను ఆమె ఆదేశించారు. మంగళవారం శివాలయం వీధిలో కొత్త ట్రాన్స్ ఫార్మర్ వేసి అక్కడ సమస్యను పరిష్కరించారని మండల తెదేపా పార్టీ అధ్యక్షుడు గొల్లపూడి పెద్దిరాజు తెలిపారు మర్రివానిపాలెం,వట్టిగెడ్డ, వనకరాయి,జడ్డంగి, వంచంగి గ్రామాల్లో విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకు రూ. 18. 50 లక్షలు నిధులు మంజూరు అయ్యాయని పెద్దిరాజు అన్నారు. ఈకార్యక్రమంలో పెదిరెడ్డి సత్యనారాయణ, అడ్డేపల్లి చిన్నారావు, ముప్పన మోహన్, చెక్కా లోవరాజు, విద్యుత్ శాఖ స్థానికులు పాల్గొన్నారు.

## వంద శాతం రిజర్వేషన్లు చట్టపరం చేయాలి

**- డైరెక్టర్ భార్గవి గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం వినతి**

**పాడేరు, జూలై 22, ప్రభాతవార్త**

గిరిజన ప్రాంతంలో అన్నిరకాల ప్రభుత్వ శాఖల్లో గిరిజనులకు శత శాతం ఉద్యోగాలు కల్పిస్తూ జీ ఓ నెం 3 ను పునరుద్దరించాలని డిమాండ్ చేస్తూ గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు సదా భార్గవి కి వినతి పత్రం అందజేసినట్టు ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం అల్లూరి జిల్లా అధ్యక్షులు కంబిడి నీలకంఠం,ప్రధాన కార్యదర్శి ఎం.శోభన్ బాబు పేర్కొన్నారు.మంగళవారం పాడేరు ఐటిడిఏ సమావేశ మందిరంలో డైరెక్టర్ భార్గవి అధ్యక్షతన జరిగిన జీ ఓ నెం3 వర్కు షాపుకు హాజరైన సందర్భంగా జీఓ నెం3 పునరుద్దరించి వంద శాతం ఉద్యోగాలు స్థానిక గిరిజనులకు కేటాయించేలా చర్యలు తీసుకొని న్యాయం చేయాలని ప్రభుత్వానికి నివేదిక పంపాలని డైరెక్టర్ ను కోరినట్లు వారు తెలిపారు.రిజర్వేషన్లు పక్కాగా ప్రభుత్వం అమలు చేసి అన్ని శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు స్థానిక గిరిజనులతో భర్తీ చేసి ప్రభుత్వం న్యాయంచేసేలా కృషి చేయాలని కో అన్నారు.స్థానిక ఆదివాసీలకు వంద శాతం రిజర్వేషన్లు చట్టపరంగా పరిరక్షణ కల్పించాలని వినతి పత్రంలో పేర్కొన్నామని అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కంబిడి నీలకంఠం,శోభన్ బాబు తెలిపారు.

## పి. వెలగలపాలెంల్లో సంచార చికిత్స శిబిరం

**రాజవొమ్మంగి, జూలై 22, ప్రభాతవార్త**

చెరుకుంపాలెం పంచాయితీ పి. వెలగలపాలెం, కె. వెలగలపాలెం గ్రామాల్లో మంగళవారం సంచార చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. 42 మందికి యం.ఎల్.హెచ్.పి.ఎస్.వెంకటేశ్వరరావు వైద్య పరీక్షలు చేసి మందులను ఇచ్చారు. కార్యక్రమంలో పి. నీలాది లక్ష్మీ, ఏ.ఎన్.యం కొరకాటి లక్ష్మీ 104 డి.ఇ.ఓ శ్రీనివాస్, పైలెట్ కనకరాజు, హెల్త్ అసిస్టెంట్ సింగిరెడ్డి వర్ధరాజు,ఆశావర్కర్స్ పాల్గొన్నారు.

# మ్యూటేషన్ల పనులు వేగవంతం చేయాలి

**- పిజిఆర్ఎస్ ఫీడ్ బ్యాక్ పై ప్రత్యేక దృష్టి సారించాలి**
**- జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్**

**పాడేరు, జూలై 22, ప్రభాతవార్త**



మ్యూటేషన్ల పనులు వేగవంతం చేయాలని, సంతృప్తికరమైన సేవలు అందించి, పిజిఆర్ఎస్ ఫీడ్ బ్యాక్ పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్ దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి సబ్ కలెక్టర్లు, 22 మండలాల రెవెన్యూ అధికారులతో అన్నదాత సుఖీభవ, అగ్రి గోల్డ్ ల్యాండ్, రేషన్ కార్డు సర్వీసెస్, రెవెన్యూ సదస్సులు గ్రీవెన్స్ రెడ్రెస్సల్ స్టేటస్, పీజీఆర్ఎస్ రెగ్యులరేషన్, హౌసింగ్, పిబిఎస్ఎల్ఎ సర్వీసెస్, ఎపి సేవాపోర్టల్, రెవెన్యూ తదితర అంశాలపై కలెక్టర్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. పెండింగ్ లో ఉన్న 1130 మ్యూటేషన్ పనులపై మండలాలవారీగా రివ్యూ చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మ్యూటేషన్ల ప్రక్రియ సక్రమంగా జరగడం లేదని అసంతృప్తి వ్యక్తం చేసారు. పెండింగ్ లో ఉన్న మ్యుటేషన్లకు సంబందించి ప్రణాళికలు రూపొందించి త్వరితగతిన పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పిజిఆర్ఎస్ నిర్వహణ కలెక్టర్ మాట్లాడుతూ జూన్, జూలై నెలలో ఉన్న లాప్సెస్ పై మండలాల వారీగా సమీక్షించి పనుల పురోగతిపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారానికి ఫీడ్ బ్యాక్ కీలకమని, సమాచారం కొరకు దిగువస్థాయి సిబ్బందికి పంపడం జరుగుతుందని, తహసీల్దార్ సంతకం లేకుండా పిటిషన్ క్లోస్ చేయకూడదన్నారు. సరైన ఎండార్స్మెంట్ ఇవ్వాలని అధికారులకు సూచించారు. సరైన ఎండార్స్మెంట్ లేకుండా పిటిషన్ క్లోస్ చేస్తే క్రమశిక్షణా చర్యలు తీసుకోవడం జరుగుతందని హెచ్చరించారు. నాణ్యతతో కూడిన పరిష్కారం అందించాలన్నారు. పిజిఆర్ఎస్ లో అన్నదాత సుఖీభవ పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష చేపట్టారు. 890 పిటిషన్లు వివిధ కారణాలతో పెండింగ్లో ఉన్నాయని వ్యవసాయ అధికారి సూచించాగా, ప్రధానంగా ఆధార్ నెంబర్ తప్పుగా నమోదు చేయడం, జాయింట్ పట్టాదారు పాసుబుక్ తదితర కారణాలుతో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని వాటిని పరిష్కరించే దిశగా సత్వర చర్యలు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. పిజిఆర్ఎస్,రెవెన్యూ సమస్యలు పరిష్కారానికి తాహశీల్దారులు చొరవ చూపించాలన్నారు. ప్రతీ వారం సమస్యలు పరిష్కారానికి క్షేత్రస్థాయి సిబ్బందితో రివ్యూ చేయాలని సూచించారు. మూడు డివిజన్లలోని సబ్ కలెక్టర్లు సమస్యల పరిష్కారం పై దృష్టి పెట్టాలని చెప్పారు. బదిలీలపై వచ్చిన తహసీల్దార్లు. మ్యాపింగ్ వేగవంతం చేసి రెవెన్యూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేయాలని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వ భూములు పరిరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. చింతూరు, వి.ఆర్ పురం, కూనవరం, ఎటపాక మండలాల తహసీల్దార్లతో వరద పరిస్థితులపై సమీక్షించి చేపడుతున్న పనులపై ఆరాతీసి పలు సూచనలు అందజేశారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో డిఆర్ఓ కె. పద్మలత, ప్రత్యేక ఉప కలెక్టర్, పిజిఆర్ఎస్ నోడల్ ఆఫీసర్ ఎం.వి.ఎస్ లోకేశ్వర రావు, వర్చువల్గా రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ, 22 మండలాల తాహశీల్దారులు తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లి కేంద్రంగా నియోజకవర్గం ఏర్పాటు చేయాలి

**- జడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య డిమాండ్**

**చింతపల్లి జూలై 22 ప్రభాతవార్త**



2026 లో జరిగే నియోజకవర్గపునర్విభజనలో భాగంగా చింతపల్లి కేంద్రంగా నియోజకవర్గం ఏర్పాటు చేయాలని చింతపల్లి జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య డిమాండ్ చేసారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గతంలో చింతపల్లి కేంద్రంగా జికె వీధి ,కొయ్యూరు, గొలుగొండ, నాతవరం మండలం లోని కొన్ని గ్రామాలు నియోజకవర్గం గా ఉండేదని అన్నారు.తరువాత గొలుగొండ నాతవరం మండలాలను నర్సీపట్నం నియోజకవర్గం లో కలిపి, చింతపల్లి కొయ్యూరు జికె వీధి మండలాను పాడేరు నియోజకవర్గం లో కలిపి చింతపల్లి నియోజకవర్గం ఎత్తివేసి కొత్తగా అరకు నియోజకవర్గం ఏర్పాటు చేసారు.దీనివలన ఎంతో చరిత్ర కలిగిన చింతపల్లి నియోజకవర్గం కనుమరుగైపోయింది అని ఆవేదన వ్యక్తం చేశారు.దీనివలన ఈ ప్రాంత ప్రజలు విధ్య, ఆరోగ్యం,ఉద్యోగ, ఉపాధి మరియు ఎటువంటి అభివృద్ధికి నోచుకోక వెనుకబడి పోతున్నారన్నారు.స్వాతంత్ర ఉద్యమం లో బాగంగా అల్లూరి సీతారామరాజు తో సహా ఈ ప్రాంతం మన్యం వీరులు ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారనీ,అదే క్రమంలో ఎంతో మంది జైలు పాలయ్యారని కొంతమంది అండమాన్ జైలులో శిక్షలు అనుభవించారన్నారు.ఇంతటి చరిత్ర కలిగిన చింతపల్లి ని విస్మరించడం తగదన్నారు.ఇప్పటికే చింతపల్లి లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలు ఒక్కొక్కటిగా తరలి పోతున్నాయి.ఎంతో చరిత్ర కలిగిన అల్లూరి సీతారామరాజు నడయాడిన ప్రాంతమై చింతపల్లి నీ 2026 లో జరిగే నియోజకవర్గ పునర్విభజన లో భాగంగా చింతపల్లి కేంద్రంగా నియోజకవర్గం ఏర్పాటుకు ప్రతిపాదనలు చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పంపాలని సంబంధిత అధికారులను కోరుతున్నామన్నారు.చింతపల్లి,జికె.విధి,కొయ్యూరు ,రాజవొమ్మంగి మండలాలను కలుపుతూ చింతపల్లి కేంద్రంగా నియోజకవర్గం ఏర్పాటు చేయాలని భౌగోళికంగా చూసుకొంటే నియోజకవర్గం కేంద్రంగాచింతపల్లి చాలా అనువుగా ఉంటుందని తెలిపారు.చరిత్ర కలిగిన చింతపల్లి ని పునర్విభజన లో భాగంగా చింతపల్లి కేంద్రంగా నియోజకవర్గం ఏర్పాటుకు అధికారులు ప్రజాప్రతినిధులు మేధావులు నాయకులు యువత కలిసి కట్టుగా మన వాణినీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కు తెలియజేయాలనీ ఆయన పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర ఎస్టిసెల్ కార్యదర్శి జల్లి సుధాకర్, మండల వైస్ ఎంపిపి సాగిన వెంగళరావు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు పాంగి గణబాబు, సీనియర్ నాయకులు గంగన్నపడాలు, యువ నాయకుడు కిల్లంగి కృష్ణ పాల్గొన్నారు.

## శిశువు మృతిపై విచారణ

**- వార్త ప్రభావం**

**రాజవొమ్మంగి, జూలై 22, ప్రభాతవార్త**



మంగళవారం వార్తలో " మూడు నెలలు మగ శిశువు మృతి... 5 ప్రభుత్వ ఆసుపత్రులు తిప్పినా దక్కని ప్రాణం " అంటూ వచ్చిన వార్తపై జిల్లా ఐ.సి.డి.ఎస్. పి.డి జాన్సీ బాయి ఆదేశాలుతో రాజవొమ్మంగి ఇన్ ఛార్జి సి.డి.పి.ఓ. ఎల్. దేవమణి ఓకుర్తి గ్రామంలో విచారణను నిర్వహించారు. బిడ్డను కోల్పోయిన బాలింత సరోజ, భర్త లోవరాజులను శిశు మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకొన్నట్లు దేవమణి తెలిపారు.శిశువు పుట్టినప్పుడు 2.500 కిలోలు బరువుతో ఆరోగ్యంగా ఉన్నట్లు దేవమణి అన్నారు. అంగన్వాడీ కేంద్రం ద్వారా సకాలంలో పోషకాహారం ఇచ్చారని సరోజ,లోవరాజు తెలిపారన్నారు. రికార్ధులను పరిశీలించామని వివరాలను జిల్లా పి.డికి అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఇన్ ఛార్జి సి.డి.పి.ఓ ఎల్. దేవమణి, కొయ్యురు సూపర్ వైజర్ మహాలక్ష్మీ,కొమరాపురం వర్కర్ కోసూరి రమాదేవి, ఒకుర్తి హెల్పర్ పూర్ణిమ పాల్గొన్నారు.

## మూడు ఆశవర్కర్ల పోస్టులకు 25 మంది అర్జీ

**రాజవొమ్మంగి, జూలై 22, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి సచివాలయం వద్ద సర్పంచ్ గొల్లపూడి రమణి అధ్యక్షతన మంగళవారం ఆశ వర్కర్ల పోస్టులకు ధరకాస్తులు పరిశీలనలో ఒక్కొ పోస్టుకు ముగ్గురు వంతున మూడు పోస్టులకు తొమ్మిది పేర్లను వి. హెచ్. ఎన్. సి.కమిటీ ప్రతిపాధనలతో పంపించామని రాజవొమ్మంగి పి. హెచ్. సి ఇన్ ఛార్జ్ వై ద్యాధికారిణి డా. పావని తెలిపారు.. రాజవొమ్మంగి 1 సచివాలయంలో రెండు పోస్టులకు ఏడు అప్లికేషన్లు, రాజవొమ్మంగి.. 2 సచివాలయంలో ఒక పోస్టుకు 18 అప్లికేషన్లు వచ్చాయన్నారు. కిమ్మలగడ్డ, కొత్తవీధి ఆశ వర్కర్ల పోస్టుల అర్జీలను పరిశీలించాల్సి ఉందని డా. పావని వివరించారు. కమిటీ ప్రతిపాదన చేసిన మూడు పోస్టులకు తొమ్మిది అప్లికేషన్లను రంపచోడవరం అడిషినల్ డి. యం. అండ్ హెచ్.ఓకు పంపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొల్లపూడి రమణి, గొల్లపూడి పెద్దిరాజు, సి. హెచ్. ఓ పద్మావతి, హెచ్. విలు రమాబాయి, అప్పలనర్స, ఏ. ఎన్. ఎంలు, అంగన్వాడీ వర్కర్స్ పాల్గొన్నారు.

## గిడ్డంగి ప్రారంభోత్సవంలో ప్రోటోకాల్‌కు మంగళం

**- కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్నట్లు ప్రజాప్రతినిధులు వెల్లడి**

**రాజవొమ్మంగి, జూలై 22, ప్రభాతవార్త**





జడ్డంగి గ్రామంలో సొసైటీ బహుళ ప్రయోజన గిడ్డంగును 21 తేదీ సోమవారం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి చేతులు మీదుగా జరిగిన విషయం తెలిసిందే. ఈగిడ్డంగి ప్రారంభోత్సవంలో సొసైటీ ఉద్యోగులు ప్రోటోకాల్ కు మంగళం పాడారు. ఈవిషయంలో జడ్పీటీసీ వడుగుల జ్యోతి, సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, ఎంపిటిసి కానెం అచ్చియ్యమ్మలు కనీసం సమాచారం ఇచ్చి ఆహ్వానించడం పూర్తిగా విస్మరించారని పత్రికా ప్రకటనలో వెల్లడించారు. రాజవొమ్మంగి ఎంపిపి గోము వెంకటలక్ష్మికి కూడా సమాచారం లేదని సర్పంచ్ కొంగర మురళీకృష్ణ అన్నారు. గిరిజన ప్రజాప్రతినిధులను అవమానించారని మురళీకృష్ణ పేర్కొన్నారు. జడ్పీటీసీ వడుగుల జ్యోతి ప్రత్యేక ప్రకటన ఇలా పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను చేస్తున్నప్పుడు స్థానిక ప్రజా ప్రతినిధులకు ఎవరికి సమాచారం ఇవ్వలేదన్నారు. అలాగే జడ్పిటిసి నైన నాకు మా స్వగ్రామం జడ్డంగిలో జరిగిన గోడౌన్ ప్రారంభ కార్యక్రమాన్ని కూడా తెలియజేయలేదన్నారు. రాజవొమ్మంగి మండలం గిరిజన మహిళ జడ్పిటిసి అయిన నాకు గోడెన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సొసైటీ సిబ్బంది కావాలనే పిలువ కుండా అవమానించారన్నారు. జిల్లాకలెక్టర్ కు పిర్యాదు చేస్తున్నట్లు ప్రజాప్రతినిధులు వెల్లడించారు

## నర్సీపట్నం డౌనూరు ఆర్టీసీ సర్వీస్ తులబాడ గెడ్డ వరకు పొడిగింపు

**కొయ్యూరు జూలై 22 ప్రభాతవార్త**



ఇంతకాలం నర్సిపట్నం నుండి డౌనూరు వరకు ఉదయం వచ్చే బడిబస్సు ఇప్పుడు తులబాడ గెడ్డ వరకు పొడిగించడంతో స్థానికులు వర్షం వ్యక్తం చేస్తున్నారు. డౌనూరు గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలకు వచ్చే తులబాడగెడ్డ గ్రామ విద్యార్థులకు ఉపయోగ పడాలనే ఉద్దేశ్యంతో ప్రధానోపాధ్యాయులు పి వి ఎస్ ఎస్వి ప్రసాద్ నర్సీపట్నం ఆర్టీసీ మేనేజర్ ను సంప్రదించి, నర్సీపట్నం నుండి డౌనూరు వరకు నడిచే ఈ బస్ తులబాడ గెడ్డ గ్రామం వరకు నడిచేలా కృషిచేశారు.ఈ బస్ సర్వీస్ వలన తమ పాఠశాల 25 మంది వరకు విద్యార్థులకు లబ్దిపొందుచున్నారన్నారని వివరించారు. కాగా అడిగిన వెంటనే స్పందించిన ఆర్టీసీ మేనేజర్ కు పాఠశాల ఉపాధ్యాయులు ప్రసాద్,నారాయణరెడ్డి,అనురాధ,సత్తిబాబు. పాఠశాల కమిటీ చైర్ పర్సన్ పి.ఉషారాణి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## అకాడమిక్ మోనిటరింగ్ విభాగానికి ప్రతిపాదనలు సిద్ధం చేయండి

**- జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్**

**పాడేరు, జూలై 22, ప్రభాతవార్త**



అకాడమిక్ మోనిటరింగ్ విభాగానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి పి. బ్రహ్మాజీ రావు, సమగ్ర శిక్ష ఎపిసి స్వామి నాయుడులను జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మంగళవారం ఉదయం పిఎమ్ఆర్సి సముదాయంలో గల కార్యాలయాలు ఆహార భద్రత, ఇంజనీరింగ్, ఉపాధి కల్పన, జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్ష కార్యాలయాలను సందర్శించారు. విధులు నిర్వహిస్తున్న ఉద్యోగి విధుల గూర్చి ఆరాతీశారు. అనంతరం ట్రైబల్ వెల్ఫేర్‌ను సందర్శించి విద్యార్థుల అభ్యాసన, సామర్థ్యాలను తెలుసుకొని వాటిని పెంచేందుకు కావలసిన దిశా నిర్దేశాలు చేసే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. సమగ్ర శిక్ష, గిరిజన విద్య విభాగంలతో సమన్వయపరచుకొని కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. పిఎమ్ఆర్సి భవనాన్ని పరిశీలించి మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. ఐటిడిఎ పాడేరు పిఎమ్ఆర్సిలో విధులు నిర్వహిస్తున్న ఎఎంఓ, సిఎమ్ఓలను సమగ్ర శిక్ష కార్యాలయంలో పనిచేయాలని సూచించారు. జిల్లా స్థాయిలో మంచి సబ్జెక్టు ఉన్న టీచర్లను గుర్తించి గ్రేడింగ్ ఇవ్వాలని సూచించారు. ఈ పర్యటనలో జిల్లా విద్యాశాఖ అధికారి పి. బ్రహ్మజీ రావు, సమగ్ర శిక్ష ఎపిసి స్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రకాల ఉద్యోగ అవకాశాలు గిరిజనులకు ఇచ్చే విధంగా ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలి

**- డైరెక్టర్ అఫ్ ట్రైబల్ వెల్ఫేర్‌ను కోరిన: టీడీపీ సర్పంచులు**

**పాడేరు, జూలై 22, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా కేంద్రం ఐటీడిప పాడేరులో ఇంచార్జి పి.ఓ అభిషేక్ గౌడ అధ్యక్షతన జరిగిన జి.వో నెం.3 పై వర్క్ షాప్ లో డైరెక్టర్ అఫ్ ట్రైబల్ వెల్ఫేర్ సదా భార్గవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ సర్పంచులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా టీడీపీ నాయకుడు, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో జీవో నెం.3 వైసీపీ ప్రభుత్వం రద్దు చేయడం వల్ల గిరిజన నిరుద్యోగులు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారని గతంలో ఎన్ టీ ఆర్ హయాంలో 275 జీవో తెచారని అలాగే టీడీపీ ప్రభుత్వం హయాంలో నారా చంద్రబాబు నాయుడు జీవో నెం.3 ని అమలు చేసి గిరిజన ప్రాంతంలో గిరిజనులకు 100 శాతం ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదని ప్రభుత్వానికి మంచి నివేదిక ఇస్తే జీవో నెంబర్.3పై ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుంటుందాని ఆదివాసుల పక్షన నివేదిక ఇస్తే కూటమి ప్రభుత్వనికి మంచి పేరు వస్తుందని గిరిజనులకు అన్ని రకాల ఉద్యోగ అవకాశాలు గిరిజనులకు ఇచ్చే విధంగా చూడాలని టీడీపీ డివిజన్ నాయకుడు పాంగి పాండురంగ స్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, పాంగి పాండురంగ స్వామి,అండీభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, శోభకోట సర్పంచ్ పలాసి శశి భూషణం నాయుడు,మఠం సర్పంచ్ మఠం శాంతి కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ముక్తకంఠంతో జిఓనెం 3పునరుద్ధరణ.. లేదా ప్రత్యామ్నాయ జిఓ కోసం సంఘాలు డిమాండ్



గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు సదా భార్గవి అధ్యక్షతన జరిగిన జిఓనెం 3 వర్క్ షాపులో పై వివిధ సంఘాల ప్రతినిధులు,వివిధ పార్టీల ప్రతినిధులతో అభిప్రాయ సేకరణ నిర్వహించారు.ఈ సందర్భంగా జిఓ నెం 3 రద్దుతో ఆదివాసీలు కోల్పోయిన ఉద్యోగ అవకాశాలు,భవిష్యత్ లో ఆదివాసీలు మనుగడ ప్రశ్నార్ధకంపై.. జిఓ నెం 3 పునరుద్ధరణ లేదంటే స్థానిక ఆదివాసీలకు వంద శాతం ఉద్యోగాలు కల్పనతో జిఓ నెం 3 కు ప్రత్యామ్నాయంగా జిఓ విడుదల చేసి ప్రభుత్వం ఆదివాసీలకు న్యాయం చేయాలని కోరుతూ మాట్లాడుతున్న వివిధ సంఘాల ప్రతినిధులు..ప్రజా ప్రతినిధులు. ప్రభాతవార్త, పాడేరు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి..నాణ్యమైన మెనూ అందించండి

**- గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు సదా భార్గవి**

**పాడేరు,జూలై22, ప్రభాతవార్త**



ఆశ్రమ పాఠశాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు సదా భార్గవి ఆదేశించారు. మంగళవారం గుత్తులు పుట్టు ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా మరుగుదొడ్లను, వసతి గృహాన్ని, వంటశాలను సందర్శించారు. మరుగుదొడ్లను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన మెనూను అమలు చేయాలని స్పష్టం చేశారు. విద్యార్థులతో మాట్లాడి విద్య, వసతి సౌకర్యాలను, మెనూ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఇన్చార్జి ప్రాజెక్టు అధికారి జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం జె అభిషేక్ గౌడ, ఐటీడీఏ సహాయ ప్రాజెక్ట్ అధికారి ఎం. వెంకటేశ్వరరావు,పాడేరు ఎటీడబ్ల్యూఓ అఖిల పాల్గొన్నారు.



## వైద్యాధికారిగా డాక్టర్ తిరుమలప్రసాద్ బాధ్యతలు స్వీకరణ

గరుగుబిల్లి, జూలై 22, ప్రభాతవార్త:
మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా డాక్టర్ ఎన్.ఎం.కె తిరుమలప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వం ఇటీవల చేపట్టిన బదిలీలలో బాగంగా పార్వతీపురం మండలం బందలుప్పి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా పనిచేస్తున్న డాక్టర్ తిరుమల ప్రసాద్‌ను గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా నియమించారు. ఇంతవరకు వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా పనిచేసిన డాక్టర్ సంతోష్ కుమార్‌ను పార్వతీపురం బదిలీ చేశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధి కారి డా.తిరుమలప్రసాద్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు తన వంతు అందిస్తానని పేర్కొన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో సీజన్‌లో వ్యాధు లు ప్రబలే అవకాశం ఉన్నందున ఏ గ్రామంలోనైనా జ్వరాలు, డయేరియా తదితర వ్యాధులు ప్రబలి నట్లయితే తక్షణమే వైద్య సిబ్బందికి సమాచారం అందించాలని డాక్టర్ తిరుమల ప్రసాద్ తెలిపారు.



## చెరుకుపల్లిలో పొలం పిలుస్తోంది

పాచిపెంట, జూలై 22 ప్రభాతవార్త
రైతులు విచక్షణ రహితంగా రసాయన ఎరువులు వాడడం వలన భూమి లో ఉన్న వానపాములు ఉపయోగపడే అనేక సూక్ష్మజీవులు నశిస్తున్నా యని కాబట్టి అవసరమైనంత మేర మాత్రమే రసాయన ఎరువులు విని యోగించా లని వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు అన్నారు. మండలంలో చెరుకుపల్లి లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వరి పంటలో తీసుకోవల సిన జాగ్రత్తలను పాటిస్తే దమ్ముకు పంట దమ్ముకు వారం రోజులు వ్యవధి ఉంచాలని ఒక చదరపు మీటరు కనీసం 33 కుదుర్లు ఉండేటట్లుగా నాటుకోవా లని బురదపదునులో తేలిక పాటి నాట్లు మాత్రమే వేసుకోవాలని సూచించారు. కాంప్లెక్స్ ఎరువులను దమ్ములో మాత్రమే వేసుకోవాలి. పొటాష్ ఎరువులు రెండు భాగాలుగా చేసుకుని దమ్ములో ఒక భాగం చిరు పొట్ట దశలో రెండవ భాగం వేసుకోవాలని సూచించారు. విచక్షణ రహితంగా పురుగు మందులు వాడటం వలన నష్టపరచవు అనుకున్న పురుగులు ఉధృతి పెరిగి నష్టపరిచే స్థాయిని దాటుతున్నాయని ఉదాహరణకు గత సంవత్సరం ఆర్ జి ఎల్ వరి రకంలో వచ్చిన రెల్లరాల్చు పురుగు గతంలో ఎన్నడూ నష్ట పరిమితి స్థాయిని దాటలేదని తెలిపారు. ముందుగా వేప నూనె వేప కషాయం వంటి వాటిని వినియోగించుకోవాలని సుడోమానాస్ ట్రైకోడెర్మా వంటి వాటితో తెగుళ్ళను నివారించుకోవాలని సూచించారు.

## సంపద కేంద్రాల నుంచి పంచాయతీలు ఆదాయం సమకూర్చుకోవాలి

గరుగుబిల్లి, జులై 22, ప్రభాతవార్త



గ్రామ పంచాయతీల్లో నిర్మాణం చేపట్టిన చెత్త నుండి సంపద కేంద్ర తయారీ కేంద్రాల ద్వారా గ్రామ పంచాయతీలు ఆదాయ మును సమకూర్చుకోవాల్సి ఉందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.పైడితల్లి వెల్లడించారు. మండల పరిధిలోని సంతోషపురం గ్రామ పంచాయతీలో మంగళవారం గ్రామపంచా యతీ సర్పంచ్ అంబటి రాంబాబుతో కలిసి చెత్త నుండి సంపద కేంద్రమును పరిశీలించారు. ఈసందర్భంగా ఎంపీడీవో పైడితల్లి మాట్లాడుతూ మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీల్లో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. గ్రామ పంచాయతీల్లో సేకరించిన చెత్తను నిర్మాణం చేపట్టిన చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల్లో వేయాల్సి ఉందని పేర్కొన్నారు. సంతోషపురం ఎంపీటీసీ, ప్రతినిధి యామల శ్రీనివాసరావు, ఈవోపిఆర్‌డి ఎల్.గోపాలరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

## వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షునిగా 'పిల్లల' ప్రమాణ స్వీకారం



పాచిపెంట, జూలై 21. ప్రభాతవార్త
మోసూరు వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షునిగా త్రీ మ్యాన్ కమిటీతో ఏకగ్రీవంగా ఎంపికైన పిల్లల సింహాచలం ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా పరపతి సంఘం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించి వ్యవసాయ పరపతి సంఘం అభివృద్ధికి తన శాయ శక్తుల కృషి చేస్తానని ఆయన అన్నారు. పదవి బాధ్యతలు చేపడుతున్న సింహాచలంకు గ్రామస్తులతో పాటు మండల టిడిపి అధ్యక్షులు యుగంధర్ ఏఎంసీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ, చల్ల కనకబాబు ఘనంగా సత్కరించి ఆహ్వానం పలికారు. మండల టిడిపి సీనియర్ నాయకులు పి.నర్సింగరావు, సీఈవో గాడి శ్రీరాములు ఎంపీటీసీ సభ్యులు ఉమా, నీటి సంఘం అధ్యక్షులు బలరాం, మండల టిడిపి ఉపాధ్యక్షులు పోలు నాయుడు, ఎక్కుడు శివ, కేసలి దేశం పార్టీ నాయకులు పంట భాస్కరరావు ఆకుల శ్రీనివాసరావు గ్రామస్తులు పాల్గొన్నారు.

## 68 మందికి కంటి వైద్య పరీక్షలు



దత్తిరాజేరు, జూలై 22 ప్రభాతవార్త
మండలంలోని రాజుల రామచంద్రపురం ప్రభుత్వ పాఠశాలలో అమ్మా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ విశాఖపట్నం వారి సహకా రంతో 68 మంది కంటి రోగులకు డాక్టర్ జాక్సన్ ఉచిత కంటి వైద్య పరీ క్షలు చేశారు. అందులో 31 మందికి కంటి ఆపరేషన్లు పడతాయని సిఫార్సు చేశారు. వైద్య పరీక్షలు చేసిన వారందరికీ ఉచితంగా మందులు ఇచ్చి ఆపరేషన్ పండిన వారిని శంకర్ పౌండేషన్ బస్సు ద్వారా తీసుకెళ్లి తిరిగి మళ్లీఇంటికి అప్పచెప్తామన్నారు. అమ్మా సేవా ఫౌండేషన్ అధ్యక్షులు దేవవరపు సురేష్ సాయి పాఠశాల ఉపాధ్యాయులు, క్యాంపు జూనియర్ మేనేజర్ సిహెచ్ వెంకటరమణ ఏఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.



## మైన్స్ లీజు పునరుద్ధరించి కార్మికులకు ఉపాధి కల్పించాలి

గరివిడి, జూలై, 22 ప్రభాతవార్త
దేవాడ, సదానందపురం మైన్స్ లీజు పునరుద్ధరణ చేసి మైన్స్‌లో పనిచే స్తున్న 500 మంది కార్మికులకు ఉపాధి కల్పించాలని సీఐటీయూ నాయ కులు చీపురుపల్లి ఆర్డీవోకు కోరారు. ఈ మేరకు వినతిపత్రాన్ని ఆర్డీవో కార్యా లయ పరిపాలనాధికారికి సమర్పించారు. దేవాడ, సదానందపురం మైన్స్ లీజు కాలం పూర్తి అయిందని, ఈ నేపథ్యంలో అక్కడ పనిచేస్తున్న 500 మంది కార్మికులను విధులనుండి తొలగిస్తున్నట్లు ఆర్ ఎం అండ్ ఆర్ బి ఎస్ డి ఎస్ ఎం దాస్ కంపెనీ యాజమాన్యం నోటీసులు జారీ చేసింది. దీంతో కార్మికులు వీధిన పడే ప్రమాదం నెలకొన్నదన్నారు. ఈ పరిస్థితుల్లో కార్మికులకు ఉపాధి కల్పించాలంటే భాగంగా దేవాడ, సదానందపురం మైన్స్ లీజుని ప్రభుత్వం కొనసాగించాలని కోరుతూ సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఏ.గౌరినాయుడు, మైన్స్ నాయకులు పిసిని అప్పలనాయుడు, రమణ వినతిపత్రం సమర్పించారు. కంది రామారావు, ఉత్తరావల్లి ప్రకాష్, జగదీష్, ముఖేష్, సాంబ, పెన్నాడ సాంబ ప్రతినిధులు పాల్గొన్నారు.

## దివి కేగిన కమ్యూనిస్టు దిగ్గజంకు నివాళులు అర్పించిన సీటు నాయకులు



గరివిడి, జూలై22 ప్రభాతవార్త
కేరళ మాజీ ముఖ్యమంత్రి, సిపిఎం వ్యవస్థాపకుల్లో ముఖ్యులు, కమ్యూనిస్ట్ దిగ్గజమైన వియస్ అచ్యుతానందన్ మృతికి గరివిడి సీఐటీయూ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. స్థానిక సీటు కార్యాలయంలో కామ్రేడ్ అచ్యుతా నందన్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి, జోహార్లు అర్పించారు. రైతు సమస్యలపై గళమెత్తిన నేతగా, శాస్త్ర సాంకేతిక రంగాల్లో కేరళ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపిన మహోన్నత వ్యక్తిగా, శ్రామిక శక్తి గా అచ్యుతానందన్ నిలిచారని వక్తలు ఈ సందర్భంగా కీర్తించారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఆంబల్ల గౌరినాయుడు, ఫెర్రో కార్మిక నాయకులు కంది రామారావు, ముఖేష్, రామకృష్ణ, ఉత్తరావల్లి ప్రకాష్, సాంబ, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.



## సస్యరక్షణతో రైతుకు రక్షణ : వ్యవసాయ అధికారి

రామభద్రపురం, జూలై 22 ప్రభాతవార్త
మంగళవారం దుప్పలపూడి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ప్రతి పంటలో రసం పీల్చు పురుగు నివారణ, సూక్ష్మ పోషకాల ఉపయోగం తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి పి.వెంకటరమణ, కె.దీపిక పాల్గొన్నారు.

## వరుణుడు కరుణించక అన్నదాత ఎదురుచూపు




దత్తిరాజేరు, జూలై 22 ప్రభాతవార్త
రైతులు వరి నారుమడులకు నీరులేక ఆకాశం వైపు చూసినా వరుణుడు కరుణించకపోవడంతో అన్నదాతలు నిరాశ చెందుతున్నారు. మండలంలోని దత్తి గ్రామ రైతులు నీరు ట్యాంకు ద్వారా నారుమళ్ళు తడుపుతున్నారు సుమారు పది పదిహేను రోజుల నుండి వర్షాలు లేక నారుమడులు ఎండి పోతున్నాయని వేసవిని తలపించేలా ఉదయం 6గం.ల నుండి సాయంకాలం 6గం.ల వరకు ఏకధాటిగా ఒకేలా ఎండలు మండడంతో అటు వ్యవసాయం ఇటు ప్రజలు ఉక్కపోతతో అల్లాడక తప్పడం లేదన్నారు. రెండు మూడు రోజుల్లో వర్షం పడకపోతే పూర్తిగా వరి నారుమళ్ళు ఎండకు మాడిపోతాయని రైతులు తెలిపారు.



## పచ్చిరొట్ట ఎరువులతో మట్టికి జీవం : విప్ జగదీశ్వరి

కురుపాం, జూలై 24 ప్రభాతవార్త
పచ్చిరొట్ట ఎరువులతో మట్టికి జీవం వస్తుందని, భూమి సారవంతమవు తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. మంగళ వారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వ్యవసాయశాఖ రూపొందించిన పచ్చిరొట్ట విత్తనాలు పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం 100 రాయితీపై వరి నాట్లు యంత్రాలను ఇద్దరు పివిటిజి రైతులకు అందజేశారు. ఆమె మాట్లాడుతూ పచ్చిరొట్ట ఎరువులతో పంటకు బలం వస్తుందని అన్నారు. పది శాతం ఎరువులు ఆదా చేస్తుందని తెలిపారు. ఐటిడిఎ, వ్యవసాయశాఖ సహకారంతో ఈ యంత్రాలను పంపిణీ చేశామన్నారు. వీటి ద్వారా రైతులకు సమయంతో పాటు డబ్బు ఆదా అవుతుందని అన్నారు. ఎడిఎ అన్నపూర్ణ, పిఎం శ్రీనివాసరావు, గుమ్మలక్ష్మీపురం, కురుపాం ఏఓలు శంకరరావు, నాగేశ్వరరావు, ఎఎంసి వైస్ ఛైర్మన్ కొలా శివ, గుమ్మలక్ష్మీపురం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు అడ్డాకుల నరేష్, మాజీ ఏఎంసి ఛైర్మన్ కోలా రంజిత్ కుమార్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రంజిత్‌కు ఆర్థిక సహాయం అందజేత



కోటబొమ్మాళి, జూలై 22 ప్రభాతవార్త:
మండలం విశ్వనాథపురంకు చెందిన వేదం సింహాచలం అనురాధ దంపతుల కుమారుడు రంజిత్ తల సేమియా అనే వ్యాధితో చాలా రోజులు నుండి బాధపడుతున్నారు. కావున ఆ కుటుంబానికి అండగా నిలవాలని కోటబొమ్మాళి నాయి బ్రాహ్మణ సంఘం సుమారు రూ.5000 ఇవ్వడానికి మంగళవారం సంఘ తీర్మానం చేసుకున్నారు. టిడిపి పార్లమెంటరీ సాధికారిక కన్వీనర్, జిల్లా నాయి బ్రాహ్మణ అధ్యక్షులు కుప్పిలి వెంకట్రావు ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, టిడిపి సీనియర్ నాయకులు నౌగాపు నగరాజు, సిహెచ్ కనకరాజు, అప్పలస్వామి, వీరస్వామి, హరీష్, తెలుగు వలస మోహన్ రావు, శంకర్ పోతల రామదాసు, అప్పారావు, బొమ్మలి కృష్ణారావు పాల్గొన్నారు.

## వార్త వార్షికోత్సవ ప్రత్యేక సంచికను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ జగదేశ్వరి



కురుపాం, జూలై 22 ప్రభాతవార్త
నీతి నిజాయితీలతో వాస్తవాలు రాస్తూ 29వ వార్షికోత్సవం చేసుకుం టున్న వార్త దినపత్రికకు తన శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం గుమ్మలక్ష్మీపురంలో గల తన క్యాంప్ కార్యాలయంలో వార్త వార్షికోత్సవ ప్రత్యేక సంచికను ఆమె ఆవిష్కరించారు. మాజీ ఏఎంసీ చైర్మన్ కోలా రంజిత్‌కుమార్ కురుపాం నియోజవర్గ కూటమి నాయకులు పాల్గొన్నారు.



## ఆర్థిక అక్షరాస్యత అందరికీ ఉపయోగకరం

నెల్లిమర్ల, జూలై 22 ప్రభాతవార్త
ప్రతీ ఒక్కరు ఆర్థిక అక్షరాస్యత పట్ల ఎంతో అవగాహన కలిగి ఉండాలని ప్రతీ ఒక్కరు ఆర్థిక అక్షరాస్యత గురించి తెలుసుకుని చుట్టు పక్కల వాళ్ళకి తెలియజేయాలని పలువురు బ్యాంకర్లు తెలియజేసారు. సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నెల్లిమర్ల సికెఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత, సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా భారతీయ స్టేట్ బ్యాంకు చీఫ్ మేనేజర్ సత్యనారాయణ, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు మేనేజర్ శ్రవణ్, డిసిసిబి బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ మూర్తినాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు మేనేజర్ శ్రవణ్ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో ఇలాంటి ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం శుభ పరిణామం అని అందుకు సంస్థకు అభినందనలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు.

## సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్ళు : ప్రభుత్వ విప్ తోయక



కురుపాం, జులై 22 ప్రభాతవార్త
కూటమి ప్రభుత్వనికి సంక్షేమము అభివృద్ధి రెండు కళ్ళు లాంటివని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. మంగళవారం కురుపాం మండలం గుమ్మ, ఏగులవాడ గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ప్రభుత్వ విప్ కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పాల్గొ న్నారు. టిడిపి శ్రేణులు, గ్రామ ప్రజలు ఎమ్మెల్యేని ఘనంగా స్వాగతం పలికారు. కూటమి శ్రేణులతో కలిసి ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలో చేసిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఎంపిసి చైర్పర్సన్ కడ్రక కళావతి, మండల కన్వీనర్ కొండయ్య, నియెజకవర్గ మహిళా కార్యదర్శి వెంపటాపు భారతి, తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్, నాయకులు సుకేష్ పండా, స్థానిక సర్పంచ్, బూత్ ఇన్చార్జిలు, కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## క్లస్టర్ గేమ్స్‌కు నవోదయ క్రీడాకారులు

శృంగవరపుకోట, జూలై 22, ప్రభాతవార్త
క్లస్టర్ గేమ్స్‌లో పాల్గొనేందుకు మండలంలోని కిల్తపాలెం జవహర్ నవోదయ విద్యాలయం క్రీడాకారులు మంగళవారం పయనమయ్యారు. రాష్ట్రంలోని క్రిష్ణ, విశాఖ జిల్లాల్లో అలాగే పాండిచ్చేరి రాష్ట్రం యానంలో ఈ నెల 23 నుంచి రెండు రోజుల పాటు జరగనున్న క్లస్టర్ గేమ్స్‌కు మొత్తం నవోదయ స్కూల్ నుంచి 95మంది క్రీడాకారులు పాల్గొననున్నారని నవోదయ ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్ తెలిపారు. అథ్లెటిక్స్ రీజనల్ గేమ్స్ కు సంభందించి నలుగురు క్రీడాకారులు పాల్గుంటారని తెలిపారు. క్రిష్ణ జిల్లా విజయవాడలో జరగనున్న క్లస్టర్ గేమ్స్‌కు 34 మంది, విశాఖలో ఏడురుగురు, యానంలో 55మంది క్రీడాకారులు ఖోఖో, వాలీబాల్, కబడ్డీ, షటిల్, క్రికెట్, హ్యాండ్‌బాల్ తదతర పోటీల్లో పాల్గుంటారని ఆయన తెలిపారు. క్రీడాకారులందరూ క్రీడల్లో స్కూల్‌కుపేరు ప్రఖ్యాతులు తేవాలని ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్ ఆకాంక్షించారు.

## కెమిశీల హెచ్ఎంకు షోకాజ్ నోటీసు



కొమరాడ, జూలై 22 ప్రభాతవార్త
కొమరాడ మండలం కెమిశీల గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల నిర్వహణ పట్ల అసంతృప్తి వ్యక్తం చేసిన పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి, పార్వతీపురం సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయునికి షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం కెమిసిల పాఠశాలను, పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆకస్మికంగా ప్రాజెక్టు అధికారి తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు పట్టీని తనిఖీ చేసిన ప్రాజెక్టు అధికారి సగానికి పైగా విద్యార్థులు హాజరు కాకపోవడాన్ని గమనించారు. మధ్యాహ్న భోజనంను పరిశీలించిన ప్రాజెక్టు అధికారి ఆహార పదార్థాల నాణ్యత, పరిమాణం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం ఆహార పదార్థాలను తయారు చేయకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. పిల్లల హాజరు పట్టితో సహా ఇతర రిజిస్టర్ల నిర్వహణ లేకపోవడం పట్ల ప్రశ్నించారు. గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు తనిఖీలు నిర్వహించి ఆశ్రమ పాఠశాలలు మంచి ప్రమాణాలతో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



## పురోహితునివలసలో ప్రేమికురాలి బావ దారుణ హత్య

సాలూరు, జూలై 22 ప్రభాతవార్త :
సాలూరు మండలం పురోహితునివలసకు చెందిన యువతిని ప్రేమ పేరుతో వేధిస్తున్న యువకుడు ఆమె బావ దారుణంగా హత్యచేసిన ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే పురోహితునివలస గ్రామంలో నివాసం ఉంటున్న ఇంటర్మీడియట్ చదువుతున్న యువతిని ప్రేమ పేరుతో శ్యామ్ అనే యువకుడు వేధిస్తున్నాడని తెలిసింది. దీంతో ఆమె బంధువులు ఆ యువకుడ్ని హెచ్చరించినా అతను బేఖాతర్ చేయడంతో ఆ యువతి భావ రంగంలోకి దిగాడు. అంతేకాకుండా ఆ యువతి బావ అబ్దుల్ జలీల్ ప్రేమ పేరుతో వెంటపడుతున్న శ్యామ్ మధ్యలో ఘర్షణ చోటు చేసుకుంది. మద్యం మత్తులో ప్రేమికుడు శ్యామ్ ప్రేమికురాలు బావ జిలీల్‌ను కత్తితో పొడవడంతో స్పాట్‌లోనే అతను మృతి చెందడం జరిగింది. శ్యామ్ పోలీసుల ఎదుట లొంగిపోవడంతో రూరల్ ఎస్సై నరసింహుర్తి ప్రాథమిక విచారణ అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాల ప్రిన్సిపాల్‌ని అభినందించిన జిల్లా కలెక్టర్



లక్కవరపుకోట, జూలై 22, ప్రభాతవార్త :
మండలంలోని జమ్మదేవిపేట గ్రామ కేంద్రంగా పని చేస్తున్న మహాత్మా జ్యోతిబా పూలే బీసీ బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ యు.విజయ్ కుమార్ పాత్రోని 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో విద్యార్థినిలు 100 ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేసినందుకు గాను జిల్లా కలెక్టర్ డాక్టర్ అంబేద్కర్ ఆర్ జె డి విజయ్ భాస్కర్, డీఈవో మాణిక్యంనాయుడులు మంగళవారం, విజయనగరంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌ని అభినందించి మెమెంటో బహుకరించడం జరిగిందని ప్రిన్సిపాల్ విలేకర్లకి తెలిపారు. ఆలాగే ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో శత శాతం రిజల్ట్ తెచ్చుకున్న అన్ని పాఠశాలల ఎచ్ఎంలను సన్మానించారు అని జిల్లా కలెక్టర్ ఇతర అధికారులు ద్వారా అభినందనలు అందుకోవడం సంతోషంగా ఉందన్నారు.



## కౌముది స్కూల్‌లో అకడమిక్ వేడుకలు

శృంగవరపుకోట, జూలై 22, ప్రభాతవార్త
ఎస్.కోట కౌముది గ్లోబల్ స్కూల్లో 2025-26 అకడమిక్ సంవత్సరానికి సంబంధించి నాయకత్వ పట్టాభిషేక వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎస్.కోట రూరల్ సీఐ అప్పలనాయుడు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ప్రజాస్వామ్య విధానమైన ఎలక్షన్ ద్వారానే ఎస్పీఎల్, ఏఎస్పీఎల్ ఇతర కేబినెట్ మెంబర్స్‌ను ఎన్నుకోవడం మంచి పద్ధతని తెలిపారు. స్కూల్ అధినేత శాంతి మోహాంతి మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన నాయకత్వ లక్షణాలను నేర్చుకునే విధంగా ప్రతీ ఏడాది ఈ వేడుకలను నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికైన విద్యార్థులకు బ్యాడ్జీలు బహుకరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులకు పంటలపై అవగాహన



గజపతినగరం జూలై 22 (ప్రభాతవార్త)
రైతులకు వివిధ పంటల సాగు యాజమాన్య పద్ధతులపై మండల వ్యవసాయ అధికారి కే.కిరణ్ కుమార్ అవగాహన కల్పించారు. మంగళవారం మండలంలోని లింగాలవలస, కొత్తబగ్గం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్ వరిలో నారు మడి యాజమాన్యం, పత్తి పంటలో సాగు మెలకువలపై అవగాహన కల్పిస్తూ, కౌలు రైతులు రుణాలుపై చర్చించారు. అలాగే వర్షాలు సరిగా లేకపోవడం వలన ఉడవటం ఆలస్యం అయితే, ఆ స్థానంలో మినుమ, పెసర, మొక్క జోన్న పంటలు వేసుకోవాలని సూచించారు. ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.



## అంధకారంగా మారిన అమ్మవారు కాలనీ

రాజాం, జూలై 22, ప్రభాతవార్త.
రాజాం మున్సిపాలిటీ పరిధిలో అమ్మవారి కాలనీ ప్రధాని రహదారిలో చాలా రోజులుగా వీధి దీపాలు వెలగక పోవడంతో స్థానికులు చాలా ఇబ్బందులు పడవలసి పరిస్థితి తలెత్తింది. ఈ విధంగా వీధి దీపాలు వెలగక పోవడంతో రాత్రి సమయంలో ఆ రహదారిలో సర్పాలు, కుక్కలు వలన పాదచారులు స్థానికులు, ద్విచక్ర వాహనదారులు చాలా ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. తక్షణమే మున్సిపల్ సిబ్బంది స్పందించి ఆ రహదారులలో వీధి దీపాలను వెలిగేటట్లు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## అంగన్వాడీలకు వంట పరికరాల పంపిణీ



చీపురుపల్లి జూలై 22 ప్రభాతవార్త
చీపురుపల్లి మండలం చీపురుపల్లి పట్టణంలో గల టీడీపీ కార్యాలయంలో ఇండక్షన్ స్టవ్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మహిళలకు ఇండక్షన్ స్టవ్‌లను రామ్ మల్లిక్ నాయుడు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు, రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్‌మల్లిక్ నాయుడు పాల్గొని, పిల్లలకు పరిశుభ్రమైన ఆహారం తయారు చేయడానికి ఇండక్షన్ స్టవ్‌లను ప్రభుత్వం అందజేస్తుందని ఆయన తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తలతో మాట్లాడుతూ, అంగన్వాడీ పాఠశాలల పరిస్థితులు, పిల్లల హాజరు, పోషకాహార నిర్వహణ, వంట సామాగ్రి, పిల్లల ఆరోగ్య పరిస్థితులు వంటి పలు అంశాలపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, అంగన్వాడీ కార్యకర్తలు, స్థానిక కూటమి నాయకులు రౌతు కామునాయుడు దన్నాన రామచంద్రుడు గవిడి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త

## దబ్బగడ్డలో విజృంభించిన జ్వరాలు



మక్కువ, జూలై 22, ప్రభాతవార్త
మండలంలోని దబ్బగడ్డ గ్రామ పరిధిలో జ్వరాలు విజృంభించాయి. ఇటీవల కురుస్తున్న వర్షాలకు గ్రామంలో ప్రతి ఇంట జ్వర బాధితులు ఎక్కువయ్యారు. గత 20 రోజులుగా జ్వరాలతో ఇబ్బంది పడి ఇటీవల కొంతమంది కోలుకోగా గ్రామంలో సుమారు 30 మంది వరకు ఇంకా జ్వరంతోనే వణుకుతున్నారు. జ్వరం వచ్చిన వ్యక్తులుకు మోకాళ్ళ నొప్పులు, కీళ్ల నొప్పులు ఎక్కువగా ఉన్నాయని జ్వర పీడితులు చెబుతున్నారు. వైద్య ఆరోగ్యశాఖ స్పందించి గ్రామంలో మెడికల్ క్యాంపు నిర్వహించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.



## కందులపదం గ్రామంలో పొలం పిలుస్తుంది : ఏఓ శిరీషా

సాలూరు, జూలై 22 ప్రభాతవార్త
సాలూరు మండలం కందులపదం, మావుడి గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం ఉదయం ఏఓ శిరీషా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ రైతులు మొక్కజొన్న పంటలో కత్తెరపురుగు యాజమాన్య పద్ధతులు వివరిస్తూ పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నయెడల ఇమామెక్టిన్ బెంజోఎట్ అనే రసాయన మందును పిచికారీ చేయాలన్నారు. అలాగే యూరియా మోతాదుకు మించి వినియోగించడం వలన పంట పురుగులు ఇంకా తెగుళ్ల బెడదకు గురవుతుంది కనుక తగిన మోతా దులో మాత్రమే యూరియా పంటకు వినియోగిం చాలని సూచించారు. అంతేకాకుండ కౌలు రైతులు తప్పకుండా కౌలు సర్టిఫికెట్ గ్రామ రెవెన్యూ అధికారి నుండి పొందాలన్నారు. ప్రస్తుతం వరి నారుమడుల్లో జింక్ లోపం ఉన్న చోట జింక్ సల్ఫేట్ 2.5 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచకారి చేసుకోవాల ని సలహా ఇచ్చారు. వ్యవసాయ విస్తరణ అధికారులు, సహాయకులు రైతులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## చంద్రబాబు హామీలు నమ్మి మోసపోయారు



గజపతినగరం, జూలై 22, ప్రభాతవార్త
గడిచిన ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు హామీలు నమ్మి ప్రజలు మోసపోయారని జడ్పిటిసి గార తౌడు అన్నారు. "బాబు షూరిటీ మోసం గ్యారంటీ "పేరిట వైకాపా నాయకులు మంగళవారం మండలం లోని ముచ్చర్ల, లింగలవలస గ్రామాల్లో విస్తృత ప్రచారం చేపట్టారు. ఇంటింటికి వెళ్లి కుటమి ప్రభుత్వ మోసకారి హామీలను వివరిస్తూ, దీనివల్ల ప్రజలకు ఆర్థికంగా జరిగిన నష్టాన్ని విఫలీకరించారు. మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు, నియోజకవర్గ యూత్ కన్వీనర్ కె.పైడపునాయుడు, వైకాపా నాయకులు బెల్లాన త్రినాధరావు, కరణం ఆదినారాయణ, మండల సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## మధ్యాహ్నం భోజనం బియ్యంలో పురుగులు

దత్తిరాజేరు, జూలై 22 ప్రభాతవార్త
మండలంలోని షికారుగాం మోడల్ స్కూల్లో విద్యార్థులుకు వండుతున్న బియ్యంలో సుంకు పురుగులు అధికంగా కనిపిస్తున్నాయి. విద్యార్థి తల్లిదండ్రులు స్థానిక విలేకరులుకు ఫిర్యాదు మేరకు మంగళవారం మోడల్ స్కూల్ వెళ్లి హాస్టల్ వార్డెన్ రూము తెరమని తెలపగా రూమ్‌లో ఉన్నబియ్యం బస్తాలు చూడగా అందులో ^ండు బియ్యం బస్తాలు ఓపెన్ చేయగా ఆ రెండు బియ్యం బస్తాల్లో సుంకు పురుగులు ఎక్కువ ఉన్నాయి. మిగతా ఉన్న బస్తాల్లో కూడా పురుగులు ఉంటాయన్నారు. ఆ పురుగుల బియ్యాన్ని కాలేజీ మరియు స్కూల్స్ సుమారు 400 మంది విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం వండి పెడుతున్నారు. అవికాక ఎప్పటివో పాత బియ్యం బస్తాలు కూడా ఆ రూమ్‌లో నిల్వ ఉన్నాయి. పాత బియ్యం ఎందుకు నిల్వ ఉన్నాయని ఉపాధ్యాయుని అడగగా పాత బియ్యం ఉండగా ప్రభుత్వం మారి కొత్త బియ్యం వేశారన్నారు. పాత బియ్యాన్ని మరి ఎవరు తీసుకువెళ్లలేదన్నారు. విద్యార్థులు పురుగుల అన్నం తింటే వారి ఆరోగ్యాలు పాడైపోతాయని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి నాణ్యమైన బియ్యాన్ని పాఠశాలలకు సరఫరా చేయాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుచున్నారు.

## కాపుశంబాం అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన ఐసిడిఎస్ పీడీ



గరివిడి, జూలై 22 ప్రభాతవార్త
మ్తండలంలోని కాపు శంబాంలో గల రెండు అంగన్వాడీ కేంద్రాలను జిల్లా ఐసిడిఎస్ పీడీ విమలరాణి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా కేంద్రాల్లో చిన్నారి విద్యార్థుల కార్యక్రమాలు, పోషణ అంశాలను పరిశీలించారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు, మూడేళ్ళ లోపు పిల్లలకు ఆధార్ కార్డ్, ఫేస్ మ్యాపింగ్ ద్వారా రేషన్ అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సాంకేతిక లోపాలు సరిదిద్ది రేషన్ అందివ్వాలని ఆదేశించారు. ఐసిడిఎస్ గరివిడి ప్రాజెక్ట్ సీడీపీఓ ఆరుద్ర, సెక్టార్ సూపర్ వైజర్ మల్లాజ్యోషుల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.




## శాకాంబరిగా దర్శనమిచ్చిన పోలమాంబ

మక్కువ, జూలై 22 ప్రభాతవార్త:
మక్కువ మండలం శంబర గ్రామంలో వేంచేసి ఉన్న ఉత్తరాంధ్ర గిరిజన ఆరాధ్య దేవత పోలమాంబ అమ్మవారి ఆలయం నందు ముగ్గురు అమ్మవార్లకు ఆషాడ మాసం సందర్భంగా మంగళవారం శాఖాంబరి ఉత్సవం ప్రతి సంవత్సరం వలే ఈ సంవత్సరం కూడా ఘనంగా నిర్వహించారు. ముందుగా పెద్దమ్మ తల్లి అమ్మవారికి, చదురుగుడి పోలమాంబ అమ్మవారికి, వనంగుడి పోలమాంబ అమ్మవారికి వివిధరకాల కూరగాయలు, వివిధ రకాల పండ్లతో ప్రత్యేక అలంకరణ చేయడం జరిగినది. ప్రత్యేక పూజలు ప్రముఖ అర్చకులు శ్రీపతి వెంకటరమణ నిర్వహించడమైనది. శాఖంబరి అలంకరణలో ఉన్న పోలమాంబ అమ్మవారిని వందలాది మంది భక్తులు విచ్చేసి దర్శనం చేసుకున్నారు. శాఖంబరి ఉత్సవమునకు అవసరమగు వివిధ రకాల కూరగాయలు, పళ్ళు రకాలును విశాఖపట్నం చెందిన తిరుపతిరావు ఇందిరా దంపతులు అమ్మవారికి సమర్పించినారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు. మార్కొండ మురళీ నాయుడు భక్తులకు ఏ విధమైన ఇబ్బందుల కలగకుండా తగు ఏర్పాట్లును పర్యవేక్షించారు.


## దేవాలయాల అభివృద్ధికి రూ.72లక్షల నిధులు మంజూరు : ఎమ్మెల్యే

శృంగవరపుకోట, జూలై 22, ప్రభాతవార్త
ఎస్.కోట నియోజకవర్గంలో దేవాలయాల్లో దూప దీప నైవేద్యం పథకం సర్వశ్రేయోనిధి కింద రూ.72లక్షల నిధులు మంజూరు చేశారని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఎస్.కోట మండలం తిమిడి వీరాంజనేయస్వామి ఆలయం, వేపాడ మల్లిఖార్జునస్వామి, కొత్తవలస రామచంద్ర పురం రామాలయం, జామి పార్వతి బసరేశ్వరస్వామి ఆలయ, లక్కవరపుకోట సీతారాంపురం సీతారాముల ఆలయాలకు సంభందించి అభివృద్ధి కోసం నిధులు మంజూరయ్యాయని తెలిపారు. నెలకు పది వేలు చొప్పున దేవాలయాలకు ఇవ్వనున్నట్లు తెలిపారు. దేవాలయాల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసిన ముఖ్య మంత్రి చంద్రబాబు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## జడ్పీ హైస్కూల్లో మరుగు నిర్మాణాలకు శంకుస్థాపన




చీపురుపల్లి, జూలై 22, ప్రభాతవార్త
చీపురుపల్లి పట్టణంలో గల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థుల కోసం చేపట్టనున్న మరుగుదొడ్ల నిర్మాణంనకు చీపురుపల్లి మండల అధ్యక్షురాలు ఇప్పిలి వెంకట నర్సమ్మ మంగళవారం శంకుస్థాపన చేశారు. బాలుర హైస్కూల్‌లో టాయిలెట్స్ నిర్మాణం కోసం మండల పరిషత్ నిధులు నుండి లక్ష రూపాయలు మంజూరు చేసినట్లు ఆమె తెలిపారు. మరుగుదొడ్ల నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో ఎంపీపీ ఇప్పిలి వెంకట నరసమ్మతో పాటు జడ్పీటీసీ ప్రతినిధి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మండల వైస్సార్ పార్టీ అధ్యక్షులు మీసాల వరహాలనాయుడు, యువజన విభాగం నాయకులు బెల్లాన వంశీ, సర్పంచ్ మంగళగిరి సుధారాణి శ్రీనివాసరావు, స్కూల్ చైర్మన్ గవిడి సురేష్, ఎంపీటీసీ ప్రతినిధులు, ముళ్ళు పైడిరాజు, కోరుకొండ దాలయ్య, కొమ్ము చిరంజీవి, కర్రోతు ప్రసాద్, వార్డ్ మెంబెర్స్, రౌతు పైడిరాజు, బురదా మహేష్, తలచిట్ల రాము, వైస్సార్ పార్టీ నాయకులు అడ్డురి కృష్ణ, మల్లెంపూడి శ్రీను, దీనుపల్లి రాము, హైస్కూల్ ఉపాధ్యాయలు, పాల్గొన్నారు.



## ఏఎంసి చైర్‌పర్సన్ గాయత్రికి చనమల్లు అభినందనలు

నెల్లిమర్ల, జూలై 22, ప్రభాతవార్త
నెల్లిమర్ల నియోజకవర్గం సంబంధించి పూసపాటిరేగ వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసి) చైర్‌పర్సన్‌గా నియమితులైన మండలంలోని దన్నానపేట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకురాలు గేదెల గాయత్రికి జనసేన పార్టీ నాయకులు, డి సి సి బి మాజీ చైర్మన్ చనమల్లు వెంకటరమణ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రైతులకు ప్రయోజనకరమైన కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పోతల రాజప్పన్న, చందక చిన్నమనాయుడు తదితరులు పాల్గొన్నారు.



## అస్తవ్యస్తంగా డ్రైనేజ్ నిర్మాణ పనులు

రాజాం, జూలై 22, ప్రభాతవార్త
రాజాం మున్సిపాలిటీ పరిధిలో కొత్తగా నిర్మాణాలు చేపడుతున్న డ్రైనేజీ నిర్మాణ తరుణంలో చాలా అవకతవకలు జరిగాయని స్థానికుల నుంచి ఎక్కువగా గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ డ్రైనేజీ నిర్మాణాలు చేపడుతున్న కాంట్రాక్టర్లు కాసులకు కక్కుర్తి పడి తూతూ మంత్రంగా నిర్మాణ పనులు చేపడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుత తరుణంలో రాజాం మున్సిపాలిటీ అంటే మురికివాడకి మారుపేరుగా తయారైంది. నూతనంగా నిర్మాణాలు చేపడుతున్న డ్రైనేజీ పనులు అస్తవ్యస్తంగా మారడంతో మరింతగా ఇబ్బందులు పడవలసి వస్తుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ నిర్మాణాలపై సంబంధించిన అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో అధికారుల తీరుపై స్థానికుల మండిపడుతున్నారు. ఈ డ్రైనేజీ నిర్మా ణాలు విషయంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ చేసుకోవలసిన బాధ్యత ఉందని పలువురు ఆరోపిస్తున్నారు.

23-7P□g7exHMNWJQE.qxd:23-7P□g7exHMNWJQE.qxd 1/1/02 6:55 AM Page 1



# బ్యాంకుల రుణమాఫీలో రూ.లక్ష కోట్ల అవినీతి

## మాజీ ఎంపి చింతా మోహన్..

**కడప కార్పొరేషన్ జూలై 22 ప్రభాతవార్త:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 11 సంవత్సరాలలో రూ.14.50 లక్షల కోట్ల లు నాన్ పెర్ఫార్మింగ్ అసెట్ (ఎన్ పి ఏ) బ్యాంకుల ద్వారా రుణమాఫీ చేసిందని, అందులో పది శాతం కమిషన్ తీసుకుని లక్ష కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడిందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు, తిరుపతి మాజీ ఎంపీ చింతా మోహన్ ఆరోపించారు. సోమవారం కడప వైయస్సార్ మెమోరియల్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో, ఎవరెవరికి ఎంత రుణమాఫీ చేశారో వివరాలతో కూడిన జాబితాను వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు. లక్ష కోట్ల రూపాయల అవినీతిపై సిబిఐ, ఈడి ద్వారా విచారణ జరిపించాలన్నారు. అమరావతిలో నీటిపై చంద్రబాబు నాయుడు రాజధాని నిర్మిస్తున్నారని ఆ ప్రయత్నాన్ని విరమించుకోవాలన్నారు. అమరావతిలో ఎక్కడ తనకు దేవతలు కనిపించడం లేదని, కర్ర తుమ్మ చెట్లు మాత్రమే కనిపిస్తున్నాయన్నారు. అమరావతిలో అంతర్జాతీయ విమానాశ్రయం అవసరం లేదన్నారు. రాజధాని విషయంలో రాష్ట్రంలోని 20 జిల్లాల ప్రజల్లో అసంతృప్తి ఉందన్నారు. రాజధాని విషయంలో పునరాలోచించుకోవాలన్నారు. రాయలసీమలో రూ.25 వేల కోట్లు ఖర్చు చేస్తే 25 లక్షల ఎకరాలకు నీరు అందుతుందన్నారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేశాక గోదావరి నీళ్లు, బనకచర్ల గురించి ఆలోచిస్తే బాగుంటుందన్నారు.

## నేడు గాంధీభవన్‌లో ముఖాముఖికి అడ్లూరి లక్ష్మణ్

**హైదరాబాద్,జూలై 22,ప్రభాతవార్త:** మంత్రులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొనడానికి బుధవారం రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ,దివ్యాంగులు సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ గాంధీ భవన్‌కు రానున్నారు.టిపిసిసి చీఫ్ ఆదేశాల మేరకు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1గంటవరకు వారానికి రెండు రోజులు మంత్రులు గాంధీభవన్‌లో అందుబాటులో ఉంటారు. ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే విన్నపాలు మంత్రికి ఇవ్వడానికే ఈ కార్యక్రమం దోహదపడుతోంది. అడ్లూరి లక్ష్మన్ మంత్రిగా ఇటీవలే పదవి బాధ్యతలు తీసుకొని తొలిసారి విన్నపాలు స్వీకరణకు మంత్రులతో ముఖాముఖి కార్యక్రమానికి వస్తున్నారు.



తాటి, ఈత వనంలో కార్మికులతో తెలంగాణ రాష్ట్ర కల్లుగీత పరిశ్రమల ఉద్యోగుల యూనియన్ అధ్యక్షుడు కామారెడ్డి హన్మాండ్లు గౌడ్ తదితరులు

# కల్తీ పేరిట కల్లు నిషేధానికి కుట్రలు

### గీతన్నల వృత్తి గౌరవాన్ని దెబ్బతీయొద్దు

### కల్లుగీత పరిశ్రమల ఉద్యోగుల యూనియన్ అధ్యక్షుడు కామారెడ్డి హన్మాండ్లు గౌడ్

**హైదరాబాద్, జూలై 22,ప్రభాతవార్త:** కల్తీ పేరిట ఔషధ గుణాలు కలిగిన కల్లును నిషేధించేందుకు కుట్రలు జరుగుతున్నాయని తెలంగాణ రాష్ట్ర కల్లుగీత పరిశ్రమల ఉద్యోగుల యూనియన్ అధ్యక్షుడు కామారెడ్డి హన్మాండ్లు గౌడ్ అన్నారు. లిక్కర్ మాఫియాకు తలొగ్గి గీతన్నల వృత్తి గౌరవాన్ని దెబ్బతీయ్యవద్దన్నారు. మంగళవారం సంఘం రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో కామారెడ్డి హన్మాండ్లు గౌడ్‌తో పాటు యూనియన్ కార్యనిర్వాహక అధ్యక్షుడు లింగాల గోవర్ధన్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి పులి లక్ష్మీపతిగౌడ్,కార్యాలయం కార్యదర్శి టి.భిక్షపతి గౌడ్‌లు మాట్లాడారు. తొలుత హన్మాండ్లు గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కల్తీ కల్లు నిరోధానికి చర్యలు తీసుకోవాలన్నారు. కల్తీకి పాల్పడిన దుకాణాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి తమకు అభ్యంతరం లేదన్నారు. కొందరు చేసిన తప్పుకు నగరంలోని కల్లు దుకాణాలన్ని మూసివేసి ఔటర్‌రింగ్ రోడ్డుకు తరలిస్తారని జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. నగరంలో కల్లు సొసైటీలోని దుకాణాలను యధావిధిగా కొనసాగించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

దుకాణాలను ఔటర్ కు తరలిస్తే వేలాది మంది కల్లుగీత కార్మికులు, సొసైటీల్లోని కల్లు డిపో వర్కర్లు, పారిశ్రామికులు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ప్రమాదవశాత్తు ఈత, తాటి చెట్ల పైనుండి పడి మరణించిన కార్మికుల కుటుంబాలకు ఆర్థిక సహాయంలో చాలా జాప్యం జరుగుతున్నదన్నారు. దీనిని నివారించి తక్షణమే ఆర్థిక సహాయం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటు చేసిన నీరాకేఫ్ ప్రాంగణం లోకి తెలంగాణ ట్యాడి ట్యాపర్ కార్యాలయాన్ని తరలించాలని ఆయన ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. కల్లు గీత కార్పొరే షన్‌కు వెంటనే పాలక కమిటీని నియమించాలన్నారు.



హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో ఐక్యత చాటుతున్న బిసి నేతలు

# రాంచంద్రరావు వ్యాఖ్యలపై మండిపడ్డ బిసి నేతలు

### తమిళనాడులో సాధ్యమైనప్పుడు తెలంగాణలో ఎందుకు సాధ్యం కాదు

### సిఎం రేవంత్‌రెడ్డి అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకు వెళ్లి ప్రధానిపై ఒత్తిడి చేయాలి

**హైదరాబాద్ (సైఫాబాద్), జులై 22 ప్రభాతవార్త:** బిసిల 42 శాతం రిజర్వేషన్‌ల అమలుపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచంద్రరావు న్యాయప రమైన అంశాలపై అవగాహన లేదని, పూర్తి అజ్ఞానంతో వ్యాఖ్యలు చేశారని జాతాయ బిసి కమిషన్ మాజీ ఛైర్మన్ జస్టిస్ వి.ఈశ్వరయ్య ఆరోపించారు. తమిళనాడులో 4 సార్లు అఖిల పక్ష సమావేశం నిర్వహించి 3 సార్లు తీర్మానం చేసి రాజ్యసభలో ఏకగ్రీవంగా ఆమోదం చేసి బిసి రిజర్వేషన్లను 9వ షెడ్యూల్డ్‌లో చేర్చడం జరిగిందని ఆయన వివరించారు. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్ లో బిసి ఇంటలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్ లను 9వ షెడ్యూల్డ్‌లో పెట్టె విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు తీవ్రంగా చేయాలని, ప్రభుత్వం చేసిన కులగణను బహిర్గతం చేయకపోవ డమంటే సమాజాన్ని తప్పుదారి పట్టించడమేనని ఆరోపించారు.బిసి ఇంటలెక్చువల్ ఫోరం ఛైర్మన్, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి చిరంజీవులు మాట్లాడుతూ రాంచంద్రరావు ఢిల్లీలో బిసిల రిజర్వేషన్‌లపై చేసిన ప్రకటనను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో బిసి బిల్లుకు అమోదం తెలిపిన బిజెపి, కేంద్రంలో ఎందుకు వ్యతిరేకిస్తున్నదని ప్రశ్నిం చారు. ఇక నుంచి తమ పోరాటాలు ఢిల్లీ నుంచి కొనసాగిస్తామని, తమిళనాడు రిజర్వేషన్‌లు సాధ్యమైనప్పుడు తెలంగాణ రాష్ట్రంలో ఎందుకు సాధ్యం కావని ప్రశ్నించారు. 4శాతం ఉన్న ఒసిలకు 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లను కేంద్రం కల్పించిందని ఆరోపించారు. సిఎం రేవంత్‌రెడ్డి అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్ళి ప్రధాని నరేంద్ర మోదీపై వత్తిడి చేసి బిసి రిజర్వేషన్‌లను 9వ షెడ్యూల్డ్‌లో చేర్చేందుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిసి నేతలు బాలగోని బాలరాజుగౌడ్, అయిలి వెంకన్నగౌడ్, యెలికట్టి విజయ్‌కుమార్‌గౌడ్, ఎస్.దుర్గయ్య గౌడ్, కె.వి.గౌడ్, చామకూర రాజుగౌడ్, అంబాల నారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రతపై డిజిపి ఆధ్వర్యంలో ఉన్నతస్థాయి సమావేశం

**హైదరాబాద్, జులై 22, ప్రభాతవార్త:** హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధుల్లో మహిళల భద్రతకు సంబంధించి డిజిపి జితేందర్ ఆధ్వర్యంలో మంగళవారం ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. మహిళా భద్రతా విభాగం నేతృత్వంలో జరిగిన ఈ సమావేశం డిజిపి కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి సిఐడి చీఫ్ చారు సిన్హాతో పాటు సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మొహంతి, రాచకొండ కొత్వాల్ సుధీర్ బాబు, మహిళా భద్రతా విభాగం డిఐజి రెమా రాజేశ్వరితో పాటు ట్రై కమిషన రేట్ల భద్రతా మండలి అధికారులు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా డిజిపి జితేం దర్ మాట్లాడుతూ ట్రై కమిషనరేట్లలో మహిళల భద్రతకు అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంలో సైబరాబాద్ కమిషనరేట్ ముందంజలో వుందని ఆయన తెలిపారు. మహిళల భద్రతకు సంబంధించి ట్రై కమిషనరేట్ల అధికారులు పరస్పర సహకారంతో ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. మహిళల భద్రతకు సంబంధించి వున్న భరోసా కేంద్రాలు, షీ బృందాలు, మానవ అక్రమ రవాణా నిరోధక విభాగంతో కలిసి చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ విషయంలో ట్రై కమిషనరేట్ల సెక్యూరిటీ కౌన్సిల్స్ సభ్యుల సహకారం తీసుకోవాలని ఆయన కోరారు.

# సిజేరియన్ ప్రసవాల తగ్గింపుపై దృష్టి: మంత్రి సత్యకుమార్

**విజయవాడ,జూలై22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సిజేరియన్ ప్రసవాల తగ్గింపుపై వైద్యారోగ్య శాఖ ప్రత్యేక దృష్టిని సారించింది. ప్రభుత్వాస్పత్రుల్లో సహజ ప్రసవాలు విస్తృతం మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ చేయాలన్నారు. ఈ దిశగా సుశిక్షితులైన మిడ్‌వైవ్స్ (ప్రసూతి సహాయకులు) ద్వారా సహజ ప్రసవాల్ని ప్రోత్సహించే పథకానికి వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆమోదం తెలిపారు. ప్రస్తుతం ప్రసవ సమయాల్లో ప్రభుత్వాసుపత్రుల్లోని స్టాఫ్ నర్సులే ప్రసూతి సేవల్ని అందిస్తున్నారు. వీరికి వివిధ అంశాలపై తగిన పరిజ్ఞానం, శిక్షణ కొరవడడంతో సిజేరియన్ ప్రసవాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఈలోటును తీర్చేందుకు ఎంపిక చేసిన స్టాఫ్ నర్సులకు 18 నెలల పాటు ప్రసవానికి ముందు, ప్రసవ సమయం, ప్రసవానంతర సేవలకు సంబంధించిన అంశాలపై సమగ్ర శిక్షణ అందించి మహిళలు సహజ ప్రసవాల పట్ల మొగ్గు చూపేలా ఈ ప్రత్యేక పథకాన్ని రూపొందించారు.తొలి విడతలో సంవత్సరానికి 600 నుంచి 6000 పైగా ప్రసవాలు జరుగుతున్న 86 ప్రభుత్వాసుపత్రుల్లో సుశిక్షితులైన 1264 మంది ప్రసూతి సహాయకుల్ని(మిడ్‌వైవ్స్) నియమిస్తారు. వీరు వివిధ సమయాల్లో అందించాల్సిన సేవలు, విధులపై సమగ్ర జాబ్ చార్టును రూపొందించి ప్రసూతి సేవల నాణ్యతను ఈ పథకం కింద పెంచుతారు. ఔట్ పేషెంట్(ఓపీ) సర్వీసుల్లో భాగంగా గర్భవతుల పూర్వ ఆరోగ్య వివరాలు, ప్రస్తుత స్థితి, ప్రసవ విషయ పరిజ్ఞానం, సరైన పోషణ, వ్యాయామ అవసరాలు, సహజ ప్రసవాల వల్ల కలిగే లాభాలను శిక్షణ పొందిన మిడ్‌వైవ్స్ అందిస్తారు. లేబర్ రూముల్లో ప్రసవ నొప్పులకు సంబంధించిన విషయ పరిజ్ఞానం మరియు వాటిని భరించే విధానం, సహజ ప్రసవానికి అవసరమైన సలహాలు, ఏవైనా క్లిష్ట పరిస్థితులు ఎదురయ్యే అవకాశాల గుర్తింపు మరియు చేపట్టాల్సిన చర్యలపై వీరు తగు సలహాలిస్తూ అప్రమత్తంగా ఉంటారు. ప్రసవానంతరం తల్లి మరియు బిడ్డ ఆరోగ్య పరిస్థితి అంచనా, తల్లిపాల విశిష్టతను వివరించడంతో పాటు తల్లీబిడ్డల మధ్య మానసిక అనుబంధాన్ని పెంచడం, ప్రసవానంతరం ఎదురయ్యే సమస్యలపై దృష్టి పెడతారు. ప్రస్తుత స్టాఫ్ నర్సుల విషయ పరిజ్ఞానం, శిక్షణా రాహిత్యాల వలన ప్రసవ సమయాల్లో డాక్టర్ల పాత్ర ఎక్కువగా ఉండడంతో...సిజేరియన్ ప్రసవాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఒక అంచనా. కంద్ర ప్రభుత్వ సాయంతో జాతీయ ఆరోగ్య మిషన్(ఎన్ హెచ్ ఎం) కింద అమలయ్యే ఈ పథకానికి సంబంధించిన పలు అంశాల్ని లోతుగా చర్చించి మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆమోదం తెలిపారు. ఈ పథకం విస్తృతిని పెంచాలని, గిరిజన మరియు గ్రామీణ ప్రాంతాల్లో ప్రసవాలు నిర్వహించే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రతి కేంద్రంలోనూ ఒక సుశిక్షిత ప్రసూతి సహాయకురాలు(మిడ్‌వైఫ్) ఉండేలా చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు.

ఈ పథకం కింద ఎంపిక చేసిన ప్రతి స్టాఫ్ నర్సుకు 18 నెలల పాటు సమగ్రమైన శిక్షణ అందించడానికి స్టైపెండ్‌తో కలిపి రూ.2.50 లక్షలు ఖర్చవుతుందని అంచనా.2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో మొత్తం ప్రసవాల్లో 56.12 శాతం సిజేరియన్ ప్రసవాలు జరిగినట్లు సమాచారం.

ఇందులో ప్రభుత్వాసుపత్రుల్లో జరిగిన ప్రసవాల్లో 41.40 శాతం సిజేరియన్లు కాగా ప్రైవేట్ ఆసుపత్రుల్లో 67.71 శాతం మేరకు సిజేరియన్ ప్రసవాలు జరిగాయి.

# ప్రాంతాల మధ్య వైరుధ్యాల సృష్టికి పన్నాగం

### ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్



**హైదరాబాద్, జూలై 22,ప్రభాతవార్త:** ప్రాంతాల మధ్య వైరుధ్యాలను సృష్టించి రాజకీయ పబ్బం గడుపుకోలని బిఆర్ఎస్ నేతల పన్నాగం పన్నుతున్నారని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఆరోపించారు. గాంధీ భవన్‌లో మంగళవారం అందుబాటులో ప్రజా ప్రతినిధుల కార్యక్రమంలో ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ పాల్గొని మాట్లాడుతూ రాజ్యాంగ వ్యతిరేక రాజకీయాలను చేస్తున్న బిఆర్ఎస్‌పార్టీని రద్దు చేస్తే తప్పేంటి అని ప్రశ్నించారు. బనకచర్ల అనే లేని ప్రతిపాదనను వివాదం చేస్తూ తెలంగాణ సెంటిమెంట్‌ను రెచ్చగొడుతున్నారని అద్దంకి దయాకర్ ఆరోపించారు. ఫాం హౌస్ కి పరిమితమైన కెసిఆర్‌కి ప్రతిపక్ష హోదా ఎందుకు అని నిలదీశారు. కెసిఆర్ కుటుంబంలోని నలుగురిలో రాబోయే రోజుల్లో ముగ్గురు కలిసి ఉండే అవకాశం ఉందా? ఇంతకు కవిత ఏపార్టీలో ఉన్నట్లు అని అనుమానం వ్యక్తంచేశారు. ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతు మీరు ఎంపిలు, ఎమ్మెల్యేలుగా ఎలా ఉన్నారని అద్దంకి ప్రశ్నించారు. బిఆర్ఎస్ ఆంధ్ర మీడియా అంటూ దాడులు చేసే పరిస్థితికి దిగజారిందని విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీలో రెండో నెంబర్ వ్యక్తి ఆ పార్టీలో ఉండలేని పరిస్థితి నెలకొంది. ఇప్పుడు ఆ పార్టీలో అదే తంతు కొనసాగుతుందన్నారు. అరెస్టులు,కేసులంటే బిఆర్ఎస్ నేతలకు భయం పట్టుకుంది మీ హయాంలో స్పీకర్ పర్మిషన్ లేకుండా రేవంత్ రెడ్డి, కోదండరాం,కృష్ణయ్యను అరెస్టు చేశారని గుర్తుచేశారు.మేం ప్రశ్నిస్తే అరెస్టు చేశారు.మిమ్మల్ని ఎందుకు అరెస్టు చేయకూడదని అన్నారు. వంటేరు ప్రతాప్ రెడ్డిని బెదిరించి మీ పార్టీలో చేర్చుకున్నారు.ఆయనను పోలీసులు కొట్టిన తీరు చూసి బాధ కలిగిందని గతాన్ని గుర్తు చేసుకున్నారు. బిఆర్ఎస్ ఇచ్చింది రేషన్ కార్డులు కాదు రేషన్ సీట్లు ఇచ్చారని ఎద్దేవా చేశారు. మేము వచ్చాక కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని తెలిపారు. గ్రూప్-1 మీద కేసులు వేయడానికి బిఆర్ఎస్ నేతలు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. బిఆర్ఎస్ నేతలను చూసి శకుని కూడా సిగ్గుపడే పరిస్థితి ఉందని అన్నారు. నిజమైన ఉద్యమకారులు ఎవరో కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలుసని బిఆర్ఎస్ చేసే విషప్రచార మాటలను నమ్మకండని అద్దంకి అన్నారు.అంతకు ముందు గాంధీభవన్‌లో ప్రతి రోజూ నిర్వహించే అందుబాటులో ప్రజా ప్రతినిధుల సమావేశంలో అద్దంకి పాల్గొని ఉద్యోగులు, స్థానికులు, ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించారు. వాటి పరిశీలించి పరిష్కారం కోసం అధికారులతో మాట్లాడారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం వచ్చిన ఆర్జీలను ఎక్కువగా వచ్చాయని ఆయన తెలిపారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బిసి వ్యతిరేకి

### తెలంగాణ బిజెపి ఎంపిలు రాజీనామా చేయాలి: రవాణాశాఖమంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్,జూలై 22,ప్రభాతవార్త:** తెలంగాణ బిజెపి ఎంపిలు రాజీనామా చేయాలి,వారు రాజీనామా చేస్తే ఎందుకు అమలు చేయరో చూద్దాం అంటూ రాష్ట్రరవాణా,బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గాంధీ భవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ తెలంగాణ బిజెపి అధ్యక్షుడు మరోసారి బిసి రిజరేషన్ వ్యతిరేకతతో తన అసలు నిజ స్వరూపాన్ని బయటపెట్టాడని బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ 9 వ షెడ్యూల్ లో చేర్చడం అసాధ్యం అంటున్నారని విమర్శించారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు సాధ్యమే,గతంలో పక్క రాష్ట్రం తమిళనాడులో జరిగిందని ఆయన ఉదహరించారు. తెలంగాణ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బిజెపి ఎంపీలు,ఎమ్మెల్యేలు రాజీనామా చేసి జాతీయపార్టీపై ఒత్తిడి పెంచండి ఎందుకు రిజర్వేషన్లు అమలు కావో చూస్తాం, దీనిని సాధించిపెట్టండని ఆయన కోరారు. సుప్రీంకోర్టులో ఇందిరా సహనీ కేసులో బిసి రిజర్వేషన్ పెంపు విషయంపై స్పష్టంగా చెప్పారు. రాష్ట్రాల దగ్గర ప్రామాణికమైన సమాచారం ఉంటే ఎంపెరికల్ డేటా ఉంటే ఆ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవచ్చని చెప్పారని ఆయన వివరించారు.అందుకే రాష్ట్ర ప్రభుత్వం సర్వే చేసి కేబినెట్ ఆమోదం శాసన సభ ఆమోదం, గవర్నర్ ఆమోదంతో ఢిల్లీలో ఉందని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకో వాల్సిన అంశంతప్పకుండా రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉందని పొన్నం తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నడుపుతున్న బిజెపి 9వ షెడ్యూల్ లో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు తప్పకుండా చేర్చాల్సిందే అని డిమాండ్ చేశారు. గతంలో జనహిత అభియాన్ కేసులో ఇడబ్ల్యూఎస్ సందర్భంగా స్పష్టంగా చెప్పిందిని ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ఇచ్చినప్పుడు 50 శాతం రిజర్వేషన్లు శ్లాబ్ ఎత్తివేశారని గుర్తు చేశారు. ప్రామాణిక నివేదిక ప్రకారం సమా చారం సుప్రీంకోర్టులో ఉందని మభ్యపెడుతుంది మీరు అని ఆయన విమర్శించారు. ముఖ్యమంత్రి బిసి అని మభ్యపెట్టేమీరు కనీసం ఎల్‌పి లీడర్, పార్టీ అధ్యక్షపదవి కూడా బిసిలకు ఇవ్వకుండా బిజెపి కుల వివక్ష పాటిస్తోందని ఆయన దుయ్యబట్టారు.

# బిజెపి బిసి నేతలు రిజర్వేషన్ కోసం నోరు విప్పాలి

### ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్



**హైదరాబాద్,జూలై 22,ప్రభాతవార్త:** తెలంగాణలో విద్య,ఉద్యోగం,రాజకీయ అవకాశాలు పెంపొందించడానికి బిసిలకు 42శాతం రిజర్వేషన్ పెంపు కోసం బిజెపి హైకమాండ్‌పై ఒత్తిడి తీసుకొచ్చి రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చడానికి ఆ పార్టీ బిసి నేతలు నోరు విప్పాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం సిఎల్‌పి కార్యాలయంలో ఆయన మాట్లాడతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు వైఖరీలో బిసి రిజర్వేషన్ వ్యతిరేకంగా కనిపిస్తున్నదని అన్నారు. రాంచంద్రరావు బిసి రిజర్వేషన్లను ఆహ్వానిస్తున్నామని రాష్ట్రంలో చెపుతూ ఢిల్లీ వెళ్లగానే మాట మారుస్తున్నాడని ఆరోపించారు. బిసి రిజర్వేషన్ లపైన మా రేవంత్ రెడ్డి చిత్తశుద్ధిని పశ్నించే నైతిక హక్కు బిజెపి కి లేదని ఆయన అన్నారు. బిసి రిజర్వేషన్ల పైన మా చిత్తశుద్ధిని మేం నిరూపించుకున్నామని, 42 శాతం రిజర్వేషన్ల కోసం పకడ్బందీగా కులగణన చేశామని మంత్రి వర్గంలో ఆమోదించామని అసెంబ్లీలో చట్టం చేశాం గవర్నర్ దగ్గర నివేదించామని ఆది శ్రీనివాస్ వివరించారు. 9వ షెడ్యూల్ లో చేర్చాల్సింది కేంద్ర ప్రభుత్వమే అన్నారు. 9వషెడ్యూల్ లో చేర్చాలని మేం జంతర్ మంతర్ దగ్గర ఇప్పటికే ధర్నా చేశామని కూడా గుర్తుచేశారు.పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించామని ఇప్పుడు బిసి రిజర్వేషన్లకు వ్యతిరేకంగా పనిచేస్తే మేం సహించం అని ఆది హెచ్చరించారు. రామచంద్రరావు కూడా ప్రధాని మోదీ, పార్టీ అధ్యక్షుడు నడ్డాను రిజర్వేషన్లపై నిలదీయాలని ఆదిశ్రీనివాస్ హితవు చెప్పారు.సొంత పార్టీని ఒప్పించుకోవడం చేతకాక మా పైన విమర్శలు చేస్తే సరిపోదని అన్నారు. తెలంగాణలోని వెనుకబడిన తరగతుల ప్రజలు బిజెపి దొంగ నాటకాన్ని గమనించాలని కోరారు. ఈటెల రాజేందర్,ధర్మపురి అర్వింద్ తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చడానికి నోరువిప్పాలని ఎందుకు బిజెపి బిసి నేతలు నోరు మెదపడంలేదని ఆయన ప్రశ్నించారు.

# దాశరథి కృష్ణమాచార్యకు సముచిత గౌరవం ఇవ్వని ప్రభుత్వం

### తెలంగాణ జాగృతి స్థాపకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత




సభలో ప్రసంగిస్తున్న కల్వకుంట్ల కవిత, కె.శ్రీనివాస్, నాళేశ్వరం, అమ్మంగి తదితర అతిథులు

**హైదరాబాద్ (నాంపల్లి), జూలై 22 ప్రభాతవార్త :** నిజాం రాచరిక దుష్టపాలన నుండి తెలంగాణ విముక్తి కోసం కలమనే ఆయుధాన్ని పట్టి తెలంగాణ రాష్ట్ర సాకారానికి ప్రముఖభూమికను పోషించిన ఉద్యమ చరిత్ర కలిగిన మహోన్నతకవి దాశరథి కృష్ణమాచార్య శతజయంతి ఉత్సవాలను ఏడాదిపాటు నిర్వహించడంలో నేటి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి విఫలమై సముచిత గౌరవం ఇవ్వలేదని తెలంగాణ జాగృతి స్థాపకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విచారం వ్యక్తపరిచారు. నాంపల్లిలోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో తెలంగాణ జాగృతి నిర్వహణలో జరిగిన దాశరథి శతజయంతి ఉత్సవాలకు కె.కవిత ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రముఖకవి డా. నాళేశ్వరం శంకరం, సాహితీవేత్త డా. అమ్మంగి వేణుగోపాల్, సీనియర్ పాత్రికేయుడు కె.శ్రీనివాస్, దాశరథి కుమారుడు లక్ష్మణ్ తదితరులతో కలిసి దాశరథి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘననివాళులర్పించి ప్రసంగించారు.

మారుమూల గ్రామం చిన్నగూడూరు లోని పేద కుటుంబంలో జన్మించిన ఆయన గిరిజనులు, పేదప్రజల దీనస్థితిపై చైతన్యం కలిగించే ఎన్నో రచనలు చేశారని వివరించారు. సామాజిక వివక్షను తుడిచి పెట్టాలంటే కవిత్వమే ఆయుధమని ఉద్యమ కవితలు రాసారన్నారు. నిజామాబాద్‌లో దాశరథిని నిర్బంధించిన జైలు వద్ద ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించి పెద్దయెత్తున అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అగ్నిశిఖ పుస్తకాన్ని కవిత ఇతర అతిథులతో కలిసి ఆవిష్కరించారు.

అనంతరం కె.శ్రీనివాస్, నాళేశ్వరం శంకరం తదితరులు ప్రసంగించారు. సభా కార్యక్రమం అనంతరం అగ్నిశిఖ పేరిట జరిగిన కవిసమ్మేళనంలో పలువురు కవులు తమ తమ కవితా గానం చేసి ఆహుతులను ఆకట్టుకున్నారు.

## ప్రధానమంత్రి శ్రమయోగి మాన్‌ధన్ కింద ఎపి నుంచి తక్కువ మంది నమోదు

**విజయవాడ,జులై 22,ప్రభాతవార్త ప్రతినిధి:** దేశంలో 60 ఏళ్ళు నిండిన అసంఘటిత రంగ కార్మికులకు వారు కట్టే చందా ఆధారంగా నెలకు రూ.3 వేల పింఛను అందించే ప్రధానమంత్రి శ్రమయోగి మాన్‌థన్ పథకం క్రింద ఏపీ నుండి తక్కువ మంది నమోదైనట్లు మంత్రి శోభా కరంద్లాజే తెలిపారు. మచిలీపట్నం జనసేన వల్లభనేని బాలశౌరి అడిగిన ప్రశ్నకు ఆమో ఈ మేరకు సమాధానమిచ్చారు. గత నాలుగేళ్ళలో దేశ వ్యాప్తంగటా ఈ పథకం కింద 5,94,074 మంది నమోదు కాగా ఆ ంధ్రప్రదేశ్‌లో ఆ సంఖ్య 20,275(3.41%) పరిమితమైనట్లు తెలిపారు. ఇందులో 88% మంది కేవలం 2022-23లో నమోదయ్యాయని,మిగిలిన సంవత్సరాల్లో రిజిస్ట్రేషన్లు చాలా తక్కువగా ఉన్నాయని చెప్పారు. పదేళ్ళలో 78.9% పెరిగినట్లు కేంద్ర ఆర్థిక శాఖ సహాయమంత్రి పంకజ్ చౌదరి లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా తెలిపారు. ఇది 2014-15లో రూ.79,174 మేర ఒడగా,2024-25 నాటికి రూ.1,41,609కి చేరి 78.9% వృద్ధిని నమోదు చేసిందన్నారు.

## బిసి ద్రోహిగా మిగిలిపోనున్న బిజెపి

### 42శాతం ఆర్డినెన్స్ అడ్డుకోవడానికి బిజెపి బిఆర్ఎస్ లోపాయికారి ఒప్పందం

### ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**హైదరాబాద్ జూలై 22,ప్రభాతవార్త :** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు వైఖరితో బిసి ద్రోహిగా మిగిలిపోతుందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆగ్రహం వ్యక్తంచేశారు. సిఎల్‌పి కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్లు అమలు కావొద్దన్నదే రామచంద్రరావు వైఖరీగా ఉందని ఆవేదన చెందారు. బిసిలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతారనే రామచంద్రరావు మొసలికన్నీరు కారుస్తున్నారని దుయ్యబట్టారు. తెలంగాణ నుంచి ఎనిమిది మంది బిజెపి ఎంపిలు గెలిపించినా రాష్ట్రానికి నిధులు తీసుకురాలేకపోతున్నారని కనీసం బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కోరుతూ రాష్ట్ర అసెంబ్లీ ఆమెదించిన బిల్లు కేంద్రానికి పంపితే ఆర్థికేతర అంశమైనా దానిని పట్టించుకోవడం లేదని ఆరోపించారు. వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ తొమ్మిదవ షెడ్యూల్‌లో పొందుపరిచేందుకు కేంద్రంతో పోరాటం చేయలేని చేతగాని దద్దమ్మలు బిజెపి ఎంపిలని ఆయన విమర్శించారు.బండి సంజయ్, ఈటెల రాజేందర్, ధర్మపురి అర్వింద్ లాంటి వాళ్లు కేంద్రాన్ని ఎందుకు ఒప్పించలేకపోతున్నారు? అని ఆయన ప్రశ్నించారు.స్థానిక సంస్థల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం కోసం మా రేవంత్ రెడ్డి ఆర్డినెన్స్ తీసుకువస్తున్నారని ఆయన తెలిపారు.బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు రిజర్వేషన్ల పైనచేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. బిజెపి, బిఆర్ఎస్‌లోపాయికారీ ఒప్పందం తో ఆర్డినెన్స్‌ను అడ్డుకోవాలని ప్రయత్నం చేస్తున్నాయని ఆయన ఆవేదన చెందారు.

## సంతోష్‌నగర్ పోలీసు స్టేషన్‌లో యువకుడి అక్రమ నిర్బంధంపై హెచ్‌ఆర్‌సి సీరియస్

**హైదరాబాద్, జులై 22, ప్రభాతవార్త:** సంతోష్ నగర్ పోలీసు స్టేషన్‌లో ప్రశాంత్ కుమార్ అనే యువకుడిని పోలీసులు అక్రమంగా నిర్బంధించడంతో పాటు చేయనితప్పును ఒప్పుకోమని బలవంతం చేయడంపై రాష్ట్ర మానవ హక్కుల సంఘం తీవ్రంగా స్పందించింది. దీని పై బాధితుడు కోర్టులో పోరాడుతుండగా దీనిని వెనక్కు తీసుకోవాలని సదరు యువకుడిని పోలీసులు మళ్లీ వేధిస్తుండడం సరైంది కాదని, ఈ విషయంలో వెంటనే పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిజిపి జితేందర్‌కు హెచ్‌ఆర్‌సి సిఫార్సు చేసింది. ఫిర్యాదుదారుల భద్రతను పోలీసులు కాలరాయడం సరికాదని హెచ్‌ఆ ర్‌సి పేర్కొంది. ఫిర్యాదిదారుడిని పోలీసులు పదేపదే బెదిరించడం సరైంది కాదని హెచ్‌ఆర్‌సి పేర్కొంది.

## గీత కార్మికులకు ఎక్స్‌గ్రేషియా ఎప్పుడిస్తారు?

### సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

**హైదరాబాద్, జులై 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రమాదాలకు గురై మరణించిన కల్లుగీత కార్మికులకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు. కల్లుగీత కార్మికులు వృత్తిలో భాగంగా అనేక విధాలా ప్రమాదాలకు గురౌతున్నారని.. వారిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకునే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గీత కార్మికులు ప్రభు త్వానికి ఎన్నిసార్లు మొర పెట్టుకుంటున్నా హామీ లే ఇస్తున్నారు తప్ప అమలు చేయడం లేద న్నారు. ప్రమాదాలకు గురైన వారికి తక్షణమే రాష్ట్రప్రభుత్వం బాధితులకు ఎక్స్‌గ్రేషియా నిధులు విడుదల చేయాలని జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. ఈ కాలంలో దాదాపు 710 మంది వృత్తిదారులు ప్రమాదాలకు గురైతే వారిలో 130మంది మరణించగా 120 మంది శాశ్వత వికలాంగులయ్యారని సుమారు 460 మంది వికలాంగులయ్యారని గుర్తు చేశారు. ప్రమాదాలకు గురైన వారికి రూ.12.96 కోట్ల నిధులు విడుదల చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తుందన్నారు.

# అందానికి గులాబీ..



రంగురంగుల గులాబీలను చూస్తే మనసుకు ఆహ్లాదంగా అనిపిస్తుంది. అయితే సౌందర్య పరిరక్షణలోనూ గులాబీల పాత్ర ఎంతో ఉందంటున్నారు నిపుణులు. అదెలాగో తెలుసుకుందామా?

**నల్లటి వలయాలు దూరం...** కళ్ల కింద వలయాల సమస్యకు చెక్ పెట్టడానికి గులాబీలను ఉపయోగించవచ్చు. కొద్దిగా రోజ్‌వాటర్‌ని తీసుకొని అందులో కాటన్‌ను ముంచి కళ్లకింద మృదువుగా మర్దన చేయాలి. ఇలా కనీసం రెండు రోజులకోసారి చేస్తే ఫలితం ఉంటుంది. గులాబీ రేకల్లో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు చర్మంపై వచ్చే దురద, మంటను తగ్గిస్తాయి.

**క్లెన్సర్‌గానూ :..** గులాబీ మంచి క్లెన్సర్‌గా కూడా పని చేస్తుంది. రోజ్‌వాటర్ మన ముఖంపై ఉన్న జిడ్డుని, పేరుకుపోయిన మురికిని తొలగించి చర్మాన్ని తాజాగా మార్చుతుంది. అంతేకాదు.. గులాబీ రేకల్లోని సహజసిద్ధమైన నూనెలు చర్మాన్ని తేమగా ఉంచేందుకు సహకరిస్తాయి. అందుకే స్నానం చేసే నీటిలో కొద్దిగా రోజ్‌వాటర్ లేదా కొన్ని గులాబీ రేకలను వేసుకుంటే చర్మం మెరుపును సంతరించుకుంటుంది.

**విటమిన్ 'సి' పుష్కలం...** గులాబీల్లో విటమిన్ 'సి' శాతం ఎక్కువ. ఇది యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేసి అతినీల లోహిత కిరణాల నుంచి రక్షణ కల్పిస్తుంది. అందుకే ఎండలోకి వెళ్లేముందు రోజ్‌వాటర్ అప్లై చేసుకొని వెళ్లడం మంచిదంటున్నారు నిపుణులు. అంతేకాదు. గులాబీ ట్యాన్‌ని కూడా తొలగిస్తుంది. దీనికోసం కీరా దోస, గులాబీ, గ్లిజరిన్‌లు కలిపిన ప్యాక్‌ని వేసుకుంటే ఫలితం ఉంటుంది.

**జుట్టు ఆరోగ్యానికి ...** గులాబీల్లో ఉండే సహజ సిద్ధమైన కండిషనింగ్ గుణాలు జుట్టును పట్టుకుచ్చులా మెరిసేలా చేస్తాయి. దీనికోసం మీరు వాడే షాంపూ లేదా కండిషనర్‌లో కొన్ని చుక్క రోజ్ వాటర్ కలుపుకొంటే సరి లేదా గులాబీ రేకల పేస్ట్‌ను జుట్టుకు, కుదుళ్లకు పట్టించి కాసేపయ్యాక తలస్నానం చేస్తే జుట్టు ఆరోగ్యం మెరుగుపడుతుంది.



# జనాభా వృద్ధి స్థిరంగా ఉండాలంటే..



**జనాభా వరమా? శాపమా? జన భారత్ ఇకపైన ఎలా అడుగులు వేయాలి. దీన్లో మహిళల పాత్ర ఏంటి.. లాంటి సందేహాలెన్నో! వీటిపైన 'పాప్యులేషన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా' ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పూనమ్ ముత్రేజా ఏం చెబుతున్నారో తెలుసుకుందాం.**

భారత్‌లో ప్రస్తుతం సంతాన సాఫల్య రేటు (టిఎఫ్ఆర్) రెండుగా ఉంది. అంటే సగటున ప్రతి మహిళా ఇద్దరు బిడ్డలకు జన్మనిస్తోంది జనాభా వృద్ధి స్థిరంగా ఉండాలంటే అది 2.1గా ఉండాలి. కానీ ఇలా తగ్గడం ఒకసారి మొదలైతే, క్రమంగా అది తగ్గుతూ పోతుంది.

ఆ మార్పు ఇప్పుడు చూస్తున్నాం. అధిక జనాభాతో సవాళ్లు ఉన్నాయి. తగు రీతిలో వనరులు అవకాశాల్ని అందించకపోతే సామాజిక, ఆర్థిక సమస్యలు పెరుగుతాయి. విద్య, ఉపాధి దక్కకుంటే యువత పక్కదారి పడుతుంది. అందుకే అధిక సంఖ్యలో స్కూళ్లు, కాలేజీలు, ఆసుపత్రులు తీసుకురావాలి. నైపుణ్య శిక్షణ ఇవ్వాలి. ఉపాధి అవకాశాలు పెరగాలి. ముఖ్యంగా మహిళలకు విద్య, పోషకాహారం, వైద్యం, ఆదాయ వనరుల్ని అందించాలి. జనాభా గురించి ఆందోళన చెందకుండా. ప్రతి భారతీయుడూ ఒక ఆస్తి అనుకొని ప్రణాళికలు రచించాలి.

**ఆ స్వేచ్ఛ ఇవ్వండి...** కొన్నిచోట్ల పిల్లలు కనడంపైన ఆంక్షలు పెడితే, ఇంకొన్నిచోట్ల ప్రోత్సాహకాలు చేస్తున్నారు. వీటి ప్రభావం ప్రత్యక్షంగా పడేది మహిళలపైనే. ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలుంటే స్థానిక ఎన్నికల్లో పోటీకి అనర్హులని గతంలో కొన్ని రాష్ట్రాలు ప్రకటించాయి. వీటి కోసం కొందరు కాగితం మీద విడాకులు తీసుకున్నారు. దీంతో వివాహ బంధం అనిశ్చితిలోకి వెళ్తుంది. కొందరు పిల్లల్ని దత్తత ఇచ్చారు. అప్పుడూ బాధపడేది తల్లే కాబట్టి పిల్లల్ని ఎప్పుడు కనాలి, ఎంతమందిని కనాలనే నిర్ణయం మహిళలు తాముగా తీసుకునే స్వేచ్ఛ రావాలి. పిల్లల్ని కనాలని చెప్పడం. వద్దనడం.. మహిళల్ని అగౌరవ పరచడమే. పిల్లల్ని కనడమనేది స్విచ్ కాదు ఆన్ ఆఫ్ చేయడానికి కెరియర్, ఆర్థిక, సామాజిక కోణాల్లో ఆలోచించి పిల్లల విషయంలో మహిళలే నిర్ణయానికి వస్తారు.

**భారం మహిళలదేనా? ••**

1970 నాటికి దేశంలో 30 శాతం వాసెక్టమీ ఆపరేషన్లు జరిగేవి. ఇప్పుడవి 0.3 శాతానికి తగ్గాయి. వాసెక్టమీ పదినిమిషాల్లో ముగుస్తుంది. కావాలనుకుంటే వెనక్కి మరల్చవచ్చు. ట్యూబెక్టమీలో కోత, కుట్లు ఉంటాయి. దురదృష్టవశాత్తూ పుట్టిన వాళ్లు చనిపోతే ట్యూబెక్టమీలో వెనక్కి వెళ్లి పిల్లల్ని కనే పరిస్థితి ఉండదు. అప్పుడు మగవాళ్లు వేరే పెళ్లి చేసుకునేందుకు ఆస్కారం ఉంది. మరోపక్క ఏటా భారత్‌లో 1.6కోట్ల అబార్షన్లు జరుగుతున్నాయి. లెక్కకి అందనివి ఇంకెన్నో. వీటిలో సగం అవాంఛిత గర్భధారణలు కాగా, మగ పిల్లలు కావాలనుకోవడం మరో కారణం.



రెండో త్రైమాసికంలోకి వెళ్తే అబార్షన్లతో ప్రాణహాని ఉంటుంది. అంతేనా... గర్భనిరోధకాలు వాడటం మగవాళ్లకు సంబంధంలేనిదిగా కేవలం పనే అన్నట్టుగా ఉంది. వీటన్నింటివల్ల మహిళల ఆరోగ్యమూ దెబ్బతింటుంది. జేజరే టాటా చెప్పినట్టు "మగవాళ్లు మారినప్పుడే దేశం మారుతుంది. వాళ్లలో ఎలాంటి మార్పు రావాలంటారా... పిల్లల పెంపకంలో బాధ్యతలు తీసుకోవాలి. ఇంటిపనుల్లో మహిళలకు భాగమవ్వాలి. కుటుంబ నిర్ణయాల్లో మాటకు విలువ ఇవ్వాలి. అప్పుడే జనాభా పెరిగినా, తగ్గినా సమస్యలు తగ్గుతాయి. జనాభా లెక్కల్లో మహిళలకు సంబంధించిన డేటా తక్కువగా వెలుగులోకి వస్తోంది. 2027 జనాభా లెక్కలతోనైనా దీన్లో మార్పు రావాలి. జనాభా లెక్కింపు సమయంలో ఇంటి వివరాలు మగవాళ్లే చెబుతారు. అలా కాకుండా మహిళల్ని అడగాలి. మహిళలు, బాలికలకు సంబంధించి సరైన సమాచారం లేకుంటే పథకాల రూపకల్పనలో పొరపాట్లు జరుగుతాయి. అది ఎన్నటికీ పూడ్చలేని లోటుగా మిగిలిపోతుంది. 2050 నాటికి జనాభాలో 20 శాతం(34కోట్లు) వృద్ధులు ఉంటారని అంచనా. మహిళల ఆయుష్షు ఎక్కువ కాబట్టి వీరి కోణంలోనూ ప్రణాళికలు రచించాలి. కొత్త విషయాలను. నైపుణ్యాల్ని నేర్చుకునేలా అలవాటు చేయాలి. దాని వృద్ధాప్యంలోనూ పనిచేసే సామర్థ్యం వస్తుంది. □

# ఆధారం ఇస్తేనే ఆరోగ్యంగా..



ఎండా, వానా, చలీ.. వంటివాటి నుంచి మనం రక్షణ ఏర్పాటు చేసుకున్నట్లే మొక్కల విషయంలోనూ జాగ్రత్తలు తీసుకోవాలి. అప్పుడే అవి ఆరోగ్యంగా ఉంటాయి.

- వర్షం, బలమైన గాలుల వల్ల పొడవుగా ఉన్నవీ, కాయలూ, పండ్లతో ఉన్న మొక్కలు రకాలూ ఇట్టే విరిగిపోతుంటాయి. అలాకాకుండా ఉండాలంటే మొక్కలను గ్రిల్‌కో, పెద్ద చెట్టుకో తాడుతో కట్టేయాలి.
- వర్షాకాలంలో కుండీల్లో అదనపు నీరు నిలిచి మొక్కలు కుళ్లిపోయే ప్రమాదం ఉంది. వీలైతే వాటిని రూఫ్ కిందకో, పెద్ద చెట్టు నీడకో తెచ్చి పెట్టడం మేలు. ఆ అవకాశం లేకపోతే మొదలు చుట్టూ ప్లాస్టిక్ షీట్ కప్పేయండి.
- తరచూ వర్షాల్లో తడవడంవల్ల ఆకులూ, పూలూ వాడిపోవడం, కుళ్లిపోవడం జరగొచ్చు. అలాంటివాటిని ఎప్పటికప్పుడు తీసేయాలి. లేదంటే ఈ సమస్య మిగిలిన భాగాలకూ వ్యాపించొచ్చు. ఇలాంటప్పుడు బేకింగ్ సోడా, కార్న్‌పౌడర్, దాల్చినచెక్క పొడి వంటివి చల్లుకుంటే సరి. తెగుళ్లను నియంత్రించొచ్చు. □

**చెలి చిట్కా** వాష్‌బేసిన్ రంధ్రాల్లో వాసనరాకుండా ఉండటానికి బేకింగ్‌సోడావేసి వేడినీరు పోయండి.

- పూరీపిండి 2 స్పూన్‌ల బొంబాయిరవ్వ మరో 2 స్పూన్లు మైదా కలిపితే పూరీలు చాలా రుచిగా ఉంటాయి. □

# స్నేహితురాలు ఉండాల్పిదే..



పనిలో బిజీగా ఉన్నా, కుటుంబ బాధ్యతల్లో పడిపోయినా కొంతమంది అమ్మాయిలు మొదట త్యాగం చేసేది స్నేహితులనే కానీ, మనల్ని మనం మలుచుకోవాలన్నా, భావోద్వేగాలను పంచుకోవాలన్న స్నేహానికి మించిన బంధం ఏముంటుంది చెప్పండి. నిజానికి అమ్మాయిల మధ్య ఉండే స్నేహం ఒకింత ప్రత్యేకమైంది. ఎందుకంటే, మనసువిప్పి మాట్లాడుకోవడానికి ప్రతి ఒక్కరికీ ఓ స్నేహితురాలు ఉండాల్సిందే. యూసిఎల్ఎ పరిశోధన ప్రకారం, మహిళలకు ఒత్తిడి కలిగినప్పుడు.. దాన్ని ఎదుర్కోవడంలో భాగంగా మెదడులో కొన్ని రసాయనాలు విడుదలవుతాయి. వాటిలో ఆక్సిటోసిన్, ఈస్ట్రోజన్ కొన్ని. అవే మనం పిల్లలతో ఆడుకునేలా, ఇతర మహిళలతో స్నేహం చేయడానికి కారణమవుతాయట. దాంతో ఒత్తిడి దూరమై ప్రశాంతంగా ఉండగలుగుతాం. అయితే, ఈ కామింగ్ ఎఫెక్ట్ మగవారిలో ఉండదట. ఎందుకంటే వాళ్లు ఒత్తిడికి గురైనప్పుడు టెస్టోస్టిరాన్ హార్మోన్ ఎక్కువగా ఉత్పత్తయ్యి, ఆక్సిటోసిన్ ప్రభావాన్ని తగ్గిస్తుందట. కాబట్టి, ఒత్తిడి ఎదురైనప్పుడు అబ్బాయిలూ, అమ్మాయిలూ వేరుగా స్పందిస్తారట. అంతేకాదు, స్నేహితులతో ఎక్కువ సమయం గడిపే మహిళల్లో వయసు పైబడ్డాక వేధించే శారీరక బలహీనతలు వచ్చే అవకాశం తగ్గుతుందని హార్వర్డ్ మెడికల్ స్కూల్ పరిశోధనలో తేలింది. అంతేనా, మన భావాలు పంచుకునే స్నేహితులు లేకుంటే, ఒత్తిడి గూడుకట్టుకుపోయి బరువు పెరిగే అవకాశాలు ఉన్నాయట. ఇక, సుమారుతొమ్మిదేళ్లపాటు స్నేహితులతో నాణ్యమైన సమయం గడిపిన వారిలో మరణించే ప్రమాదం 60శాతానికి పైగా తగ్గిపోతుదనీ పరిశోధనలు చెబుతున్నాయి. దీన్నిబట్టి దీర్ఘాయుష్షును అందించే జీవనమంత్రం స్నేహమే అని అర్థమవుతుంది. □

# క్యాలీఫ్లవర్ పకోడీ

**కావలసిన పదార్థాలు :** చిన్నగా తుంచిన క్యాలీఫ్లవర్ పూలు-రెండు కప్పులు, శనగపిండి-కప్పు, ఉప్పు, పసుపు-పావు చెంచా చొప్పున, అల్లం వెల్లుల్లి ముద్ద-అరచెంచా, కొత్తిమీర తరుగు చారెడు,కచ్చాపచ్చాగా నూరిన పచ్చిమిర్చి-చెంచా, నూనె-వేయించేందుకు సరిపడా.

**తయారీ :** ఒక పాత్రలో శనగపిండి,ఉప్పు, పసుపు, అల్లం వెల్లుల్లి ముద్ద, నూరిన పచ్చిమిర్చి, కొత్తిమీర తరుగు వేసి కొద్దికొద్దిగా నీళ్ల పోస్తూ కొంచెం గట్టిగా కలుపుకోవాలి. చిన్నగా తుంచిన కాలీఫ్లవర్ పూలను పిండిలో ముంచి తీసి కాగిన నూనెలో దోరగా వేయించుకుంటే సరిపోతుంది. కమ్మటి క్యాలీఫ్లవర్ పకోడీ చిన్నా పెద్దా అందరికీ నచ్చుతాయి. □



# ఓట్స్‌తో మెరిసే చర్మం



మీది జిడ్డు చర్మమా? మొటిమలూ, మచ్చలూ ఇబ్బంది పెడుతున్నాయా? అయితే, కీరదోస, ఓట్స్ ఫేస్‌మాస్క్‌ను ప్రయత్నించండి. ముందుగాతొక్క తీసిన కీరదోస ముక్కలను మిక్సీలో వేసి మెత్తని ముద్దగా చేసుకోండి. దానికి రెండు టేబుల్ స్పూన్ల ఓట్స్‌ను కలిపి మరోసారి మిక్సీ పట్టండి. ఆ మిశ్రమానికి ఓ టీస్పూన్ తేనె వేసి కలిపి.. శుభ్రపరచుకున్న ముఖానికి రాయాలి. అరగంట అయ్యాక, గోరువెచ్చని నీటితో ముఖం కడిగేసుకుంటే సరి. కీరదోస చర్మాన్ని చల్లబరిచి వాపును తగ్గిస్తుంది. మచ్చలు మానేలానూ చేస్తుంది. ఓట్స్‌లో అధికంగా ఉండే జింక్.. ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించి, మొటిమలు పెరగకుండా చేస్తుంది. కాబట్టి, తరచూఈమాస్క్‌ను వేసుకుంటే మెరిసే చర్మం మీ సొంతమవుతుంది. □

# పనులు పూర్తవడం లేదా?



ఉద్యోగాల్లో కొన్ని సందర్భాలు డెడ్‌లైన్‌తో ఉంటాయి. మరో పక్క ఇంట్లో పనులూ ఓ పట్టాన తెమలవు. దీంతో తెలియని ఆందోళన.. దేనిపైనా దృష్టిపెట్టలేకుండా చేస్తుంది. అలాకాకూడదంటే..

మల్టీ టాస్కింగ్ చేయడంలో మహిళలు సమర్థులంటారు! కానీ ఆ అలవాటు అన్ని సమయాల్లోనూ మంచిది కాదు. ముఖ్యంగా పని ఒత్తిడి ఎక్కువగా ఉన్నప్పుడు దీని జోలికి పోవద్దు అంటారు. కెరియర్ నిపుణులు. దేనికి మొదటి ప్రాధాన్యం ఇవ్వాలో గుర్తించగలిగితే దానిమీదే శ్రద్ధపెట్టి త్వరగా పూర్తి చేయొచ్చు. ఇలా పనులన్నింటికీ ఓజాబితా రాసుకుంటే.. మనలో ఆందోళన తగ్గించడానికి ఈ స్పష్టత చాలు. పని పూర్తి చేయాలనే తొందరలో విరామం తీసుకోకుండా పనిచేస్తుంటారు కొందరు. దీనివల్ల అనుకున్న లక్ష్యం చేరకపోగా మరింత ఒత్తిడికి గురవుతుంటారు. ఇలాంటప్పుడు పనిని కాసేపైనా వాయిదా వేయడం మంచిదే. ఆ సమయంలో ఓ మంచి కాఫీ తాగండి. నచ్చిన మరో అంశంపై దృష్టిపెట్టండి లేదా ఓ చిన్న కునుకు తీయండి. ఇవన్నీ మీ కంగారుని తగ్గిస్తాయి. తిరిగి ఉత్సాహంగా పనులు మొదలు పెట్టే శక్తినిస్తాయి. ఒక్కోసారి ఒత్తిడితో కూడుకున్న పనులు రెండుమూడురోజులు కూడా కొనసాగొచ్చు. అలాంటప్పుడు రోజుకి కనీసం గంటైనా ఏదైనా వ్యాయామం చేయండి. అది ఆందోళనని ఎదుర్కొనే శక్తినిస్తుంది. మెదడుని చురుగ్గా మార్చగలిగే బాదం, వాల్‌నట్స్ వంటివి తినండి. మనసుని ప్రశాంతంగా ఉంచే కొన్ని గుమ్మడి గింజల్ని నోట్లో వేసుకోండి. ఇవన్నీ ఒత్తిడిని తట్టుకుంటూ పనిచేయగలిగేఏకాగ్రతనీ పెంచుతాయి. □

# ఈ కాలంలో ఆరోగ్యంగా..

వాతావరణం మారినప్పుడు..అందులోనూ వర్షాకాలంలో వివిధ వ్యాధుల బారిన పడడం మామూలే. అయితే ఇమ్యూనిటీ తక్కువగా ఉన్నవారిలో ఈ సమస్యలు మరింత అధికం. ఈ క్రమంలో-వానలు కురిసే వేళ దగ్గు, జలుబు, జ్వరాల వంటి సమస్యల బారిన పడకుండా ఈ పానీయం ఉపయోగపడుతుందంటున్నారు నిపుణులు.

**కావాల్సిన పదార్థాలు :** మరిగించిన నీరు-2 కప్పులు, నిమ్మకాయలు-ఒకటిన్నర, తాజా అల్లం రసం-ఒకటిన్నర టేబుల్ స్పూన్, మామిడి అల్లం-టేబుల్ స్పూన్, తేనె-2 టేబుల్ స్పూన్లు, తేనె-2 టేబుల్ స్పూన్లు, ఉప్పు-చిటికెడు, దాల్చిన చెక్క -(రుచి కోసం).

**తయారీ :** ముందుగా ఒక గిన్నె/టీపాట్ లోకి తేనె, నిమ్మరసం, అల్లం రసం, మామిడి అల్లం, దాల్చిన చెక్క, ఉప్పు తీసుకుని బాగా కలపాలి. ఈ మిశ్రమానికి మరిగించిన నీటిని జత చేసి తేనెతో పాటు మిక్స్ చేసిన పదార్థాలన్నీ కరిగిపోయే వరకు బాగా కలపాలి. ఆ తర్వాత దీనిపై మూత పెట్టి 5-6 నిమిషాల పాటు పక్కన పెట్టాలి. ఆపై ఒక కప్పులోకి వడకట్టుకుని తాగాలి.



**వేటితో ఏ ప్రయోజనం:** ◆. తేనెలో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు అధికంగా ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థ పనితీరును క్రమంగా మెరుగుపరుస్తాయి.

◆ అల్లంలో పుష్కలంగా ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు శరీరాన్ని డీటాక్సిఫై చేస్తాయి. దీంతో జీర్ణ సంబంధిత సమస్యలు తగ్గిపోతాయి. జీవక్రియల రేటు కూడా మెరుగుపడుతుంది.



◆ నిమ్మలో సహజంగా ఉండే సి-విటమిన్, పొటాషియం రోగ నిరోధక శక్తి పెరగడానికి సహకరిస్తాయి. అలాగే శరీరంలోని విష పదార్థాల ప్రభావాన్ని తగ్గిస్తాయి.

◆ ఇక మామిడి అల్లం పోషకాల సమూహం. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్,యాంటీ ఫంగల్, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి కీళ్లనొప్పులు, చర్మంపై దురద, గాయాల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. అదే విధంగా దగ్గు, అజీర్తి సమస్యలను తగ్గిస్తాయి. □

# చెరపకురా చెడేవు



ఒక వేటగాడు తన విల్లంబులు, కుక్కలను వెంటబెట్టుకొని అడవికి బయలు దేరాడు. దారిలో అతడికి ఒక బౌద్ధభిక్షువు ఎదురయ్యాడు. "ఈ దరిద్రుడు తారస పడ్డాడు. ఇక నాకు ఈరోజు వేట దొరుకుతుందా" అని మూఢనమ్మకాలను నమ్మే ఆ వేటగాడు అనుకొన్నాడు. ఆరోజు అతడికి నిజంగానే నిరాశ ఎదురైంది. ఎలాంటి జంతువు, పక్షి అతడికి చిక్కలేదు. ఉసూరుమంటూ తిరుగు పయనమయ్యాడు. దారిలో మళ్లీ అతడికి ఆ భిక్షువు కనిపించాడు. కోపంతో ఊగిపోతూ వేటగాడు తన కుక్కలను ఆ భిక్షువు మీదకి ఉసిగొలిపాడు. అవి వెంటపడుతుంటే భిక్షువు భయపడి దగ్గరలో ఉన్న చెట్టు ఎక్కాడు. అక్కడికి చేరిన వేటగాడు అతణ్ణి రాళ్లతో కొట్టడం మొదలుపెట్టాడు. భిక్షువు మరింత పైకి ఎక్కే అతడు కప్పుకున్న వస్త్రం జారి ఆ వేటగాడిపై పడింది. ఆ వేటగాడినే భిక్షువని భ్రమపడిన కుక్కలు అతడి కండలు చీల్చి చంపేశాయి. వేటగాడి మరణానికి భిక్షువు చాలా బాధపడ్డాడు. ఆ తర్వాత బుద్ధుడికి తెలియజెప్పి కన్నీరుపెట్టుకున్నాడు. "ఇందులో నీ తప్పేమీ లేదు. పరులకు ఎలాంటి హానీ తలపెట్టని నీలాంటి వాడిపైకి కుక్కలను వదిలి ఆ వేటగాడు తన అంతం తానే కొనితెచ్చుకొన్నాడు" అని ఊరడించాడు. అనంతరం బుద్ధుడు ఇలా చెప్పాడు. "మనసులో ఎలాంటి కల్మషం లేకుండా పదిమంది మంచి కోరుతూ సన్మార్గంలో పయనించేవాడికి ఎవరైనా అపకారం తలపెడితే, అది తిరిగి వారికే తగులుతుంది. గాలికి ఎదురుగా నిలిచి మట్టిని విరజిమ్మితే ధూళి వారి కంట్లోనే పడుతుంది కదా!" మన పెద్దలు దీన్నే 'చెరపకురా చెడేవు' అని మరొక విధంగా చెబుతారు! □

ఆధ్యాత్మికం

# పోషకాల 'పుట్ట'



ఒక్కో సారి మనసు దిగులుగా ఉంటుంది. భావోద్వేగాలూ పెల్లుబుకుతూ ఉంటాయి. కానీ, ఇలా తరచూ జరుగుతూ ఉంటే మాత్రం మీ డైట్‌లో కొన్నిరోజులు మాష్రూమ్‌ని చేర్చుకుని చూడండి. ఇందులోని పొటాషియం ఆ భావనని పోగొట్టి కొన్ని రోజులు మష్రూమ్‌ని చేర్చుకుని చూడండి. ఇందులోని పొటాషియం ఆ భావనని పోగొట్టి మిమ్మల్ని చురుగ్గా మారుస్తుందని చెబుతోంది పెన్ యూనివర్సిటీ పరిశోధన. ఇది కాదు..గతంలో ఓ అధ్యయనం పుట్టగొడుగుల్లో లభించే ఎర్గోథియోనీన్ అనే యాంటీకానఇసడెంట్‌కి..రొమ్ము క్యాన్సర్ కణాలతో పోరాడి అకాల మృత్యు ముప్పుని తగ్గించే శక్తి ఉందనీ వెల్లడించింది. ఇంతేనా మరెన్నో ఆరోగ్య ప్రయోజనాలనూ వీటిని తినడం వల్ల అందుకోవచ్చు.

సాధారణంగా వర్షాకాలంలో మష్రూమ్స్ ఎక్కువగా దొరుకుతాయి. ఇవి రుచిలోనూ, పోషకాల్లోనూ నాన్‌వెజ్‌కిపోటీనివ్వ గలుగుతాయి. అందుకే, వీటికి సూపర్‌ఫుడ్ అనే పేరూ ఉంది. అయితే, ప్రపంచ వ్యాప్తంగా పుట్ట గొడుగుల్లో రెండు వేల రకాలు ఉంటే, మన దేశంలో 283 జాతులున్నాయి. వాటిల్లో వైట్ బటన్ మాష్రూమ్, ఆయిస్టర్ మష్రూమ్, చైనీస్ మష్రూమ్, మిల్కీ మష్రూమ్ వంటివాటినే మనం ఎక్కువగా పెంచుతాం. తింటుంటాం. వీటిల్లోని యాంటీ ఆక్సిడెంట్లు, ఫైటో కెమికల్స్..యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్‌గా పనిచేస్తాయి. ఇందులోని పోషకాలు కొలెస్ట్రాల్‌ని తగ్గించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఎముకల్ని దృఢంగా మార్చే డి విటమిన్, ఆహారాన్ని శక్తిగా మార్చి శరీరానికి అందించే బి12 వంటి కీలకమైన పోషకాల్నీ అందిస్తాయి. కండరాల పనితీరుని, వ్యాధినిరోధకశక్తినీ పెంపొందించే ప్రొటీన్ కూడా పుట్ట గొడుగుల నుంచి తగినంతగా అందుతుంది. □

# తెర

## విజయ్ కింగ్డమ్ కోసం సందీప్ వంగ?

టాలీవుడ్ సెన్సేషనల్ స్టార్ ది విజయ్ దేవరకొండ హీరోగా భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా దర్శకుడు గౌతమ్ తిన్ననూరి తెరకెక్కించిన భారీ పాన్ ఇండియా చిత్రం కింగ్డమ్ కోసం అందరికీ తెలిసిందే. ఈ చిత్రం ఇంకొన్ని రోజుల్లోనే విడుదల కాబోతుండగా సాలిడ్ ప్రమోషన్స్ కోసం సినిమా సిద్ధం అవుతుంది. కింగ్డమ్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తుండగా ఈ ప్రమోషన్స్‌లో విజయ్ బ్లాక్ బస్టర్ దర్శకుడు సందీప్ రెడ్డి వంగ భాగం కానున్నట్టుగా తెలుస్తుంది. విజయ్‌తో ఒక స్పెషల్ ఇంటర్వ్యూని వీరు ప్లాన్ చేస్తున్నారని సమాచారం.

# ప్రీమియర్ షో అ'ధర' హో..

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న హరి హర వీరమల్లు చిత్రం జూలై 24న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమా రిలీజ్‌కు ఒకరోజు ముందుగానే ప్రీమియర్ షోలకు ఏర్పాట్లు చేశారు. ఇందులో భాగంగానే హైదరాబాద్‌లోని కొన్ని థియేటర్లలో హరి హర వీరమల్లు బుకింగ్స్ ప్రారంభమయ్యాయి.

బుక్‌మైషోలో మాత్రమే కాకుండా డిస్ట్రిక్ట్ యాప్, బ్రో యాప్ వంటివి వేదికలలో టికెట్లు అందుబాటులో ఉన్నట్లు తెలుస్తోంది. జూలై 23న రాత్రి 9 గంటలకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకలలో ప్రీమియర్ షోలు వేయనున్నారు. దీనికోసం బుకింగ్స్ ఇలా ఓపెన్ అయ్యాయో లేదో అలా సోల్డ్ అవుట్ చూపిస్తుండటం విశేషం. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు హరి హర వీరమల్లు చిత్రానికి టికెట్ ధరలను పెంచుతూ ప్రత్యేక అనుమతులు మంజూరు చేశాయి.

ఏపీలో జూలై 23న పెయిడ్ ప్రీమియర్ షోల కోసం ఒక్కో టికెట్ ధరను రూ.600 వరకు నిర్ణయించారు. ఎంపిక చేసిన సింగిల్ స్క్రీన్, మల్టీప్లెక్స్‌లలో ప్రీమియర్ షోను ప్రదర్శించనున్నారు. రెక్లయినర్/సోఫా సదుపాయం కలిగిన టికెట్ ధర దాదాపు రూ.1000 దాటింది. అలాగే బాల్కనీ ధర రూ.830 దాటగా.. సెకండ్ క్లాస్ రూ.790 (బుకింగ్ ఛార్జీలు అదనం)గా ఉన్నాయి.

ఇక జులై 24 నుంచి మల్టీప్లెక్స్‌లలో పెంచిన ధరల ప్రకారం.. రాయల్ సీటింగ్‌లో రూ.495, ఎగ్జిక్యూటివ్ సీటింగ్‌లో రూ.377 ధర కనిపిస్తోంది. అదే సమయంలో సింగిల్ స్క్రీన్ థియేటర్‌లలో బాల్కనీ రూ.250 కాగా.. ఫస్ట్ క్లాస్ రూ.150గా నిర్ణయించారు. తెలంగాణ ప్రభుత్వం కూడా టికెట్ ధరల పెంపునకు ఆమోదం తెలిపింది. అయితే తెలంగాణలో పెయిడ్ ప్రీమియర్‌కు సంబంధించి ఇంకా బుకింగ్స్ ప్రారంభం కాలేదు. జూలై 24 నుంచి మల్టీప్లెక్స్‌లలో రాయల్ సీటింగ్ కోసం రూ.500గా నిర్ణయించారు. అలాగే ఎగ్జిక్యూటివ్ కోసం రూ.413 (బుకింగ్ ఛార్జీలు అదనం)గా ప్రముఖ టికెట్ బుకింగ్ యాప్ బుక్‌మై షోలో చూపిస్తోంది. అదే సమయంలో సింగిల్ స్క్రీన్‌లో బాల్కనీ రూ.300 కాగా, ఫ్రంట్ సర్కిల్‌లో రూ.200గా నిర్ణయించారు.

### 20 నిమిషాల తర్వాతే హరిహర ఎంట్రీ?

హరిహర వీరమల్లు సినిమాని నిర్మాత ఏ.ఎం.రత్నం, పవన్ కళ్యాణ్ కళ్యాణ్ కలిసి కొంతమంది స్నేహితులకు అలాగే రాజకీయవేత్తలకు, పారిశ్రామికవేత్తలకు చూపించినట్టు సమాచారం.



సినిమా చూశాక వాళ్ళు తమ అభిప్రాయాన్ని షేర్ చేసుకున్నారు. హరిహర వీరమల్లు మొదటి 15 నిమిషాలకే అందరూ కథలో ఇన్వాల్వ్ అయిపోతాం అని, దాదాపు 20 నిమిషాల తర్వాత పవన్ కళ్యాణ్ ఎంట్రీ ఉంటుందని, ఆ తర్వాత ప్రేమ కథ, కామెడీ సన్నివేశాలు వస్తాయని చెబుతున్నారు. సనాతన ధర్మం గురించి వచ్చే డైలాగులు పవన్ వీరాభిమానులు మెచ్చే విధంగా ఉంటాయని చెబుతున్నారు.

### వీరమల్లు వచ్చేది నిశ్శబ్దంగా కాదు

ప్రీ రిలీజ్ వేడుకలో రచయితగా క్రిష్‌కి పవన్ గౌరవం ఇస్తూ మాట్లాడిన నేపథ్యంలో ఇప్పటివరకు సైలెంట్‌గా ఉన్న క్రిష్ ఓపెన్ అయ్యాడు. 'ఈ ప్రాజెక్ట్ మరెవరి వల్ల సాధ్యపడదు. పవన్ కళ్యాణ్‌లోని ఫైర్‌ను ఏ కెమెరా క్యాప్చ్యూర్ చేయలేదు. ఏ.ఎం.రత్నం అకుంఠిత దీక్ష మాత్రమే ఈ సినిమా పూర్తవ్వడానికి



కారణం. ఇప్పుడు వీరమల్లు ప్రపంచంలోకి అడుగు పెట్టబోతోంది. కానీ నిశ్శబ్దంగా కాదు ఈ సినిమాకి ఇద్దరు లెజెండ్స్ ఫ్యాషనేటెడ్ జర్నీతో వస్తోంది. ఈ చిత్రం చేయడం తన కెరీర్ లోనే ఒక ఉద్వేగభరితమైన యుద్ధాల్లో ఒకటి. సినిమా రిలీజ్ అయ్యి మంచి విజయం సాధించాలని ఆకాంక్షి స్తున్నాను' అని పేర్కొన్నారు. అయితే.. క్రిష్ తన ట్వీట్‌లో ఎక్కడా ప్రస్తుత దర్శకుడు జ్యోతి కృష్ణ పేరును ప్రస్తావించకపోవడం గమనార్హం.

### కొట్టుకో.. కొట్టుకో.. తీన్ మార్

పవన్ కళ్యాణ్ సినిమాకు కీరవాణి పని చేయడం ఇదే మొదటిసారి. అందులోనూ పవన్ అంటే ఆయనకు విపరీతమైన అభిమానం. ఆ అభిమానాన్ని పవన్ సినామా టైటిళ్లతో ఓ పాట రూపంలో తీర్చిదిద్ది హరిహర వీరమల్లు పీ రిలీజ్ వేదికపై చాటుకొన్నారు. గోకులంలో సీత వెదికింది.. అత్తారింటికి దారేదని.. అక్కడ అమ్మాయికి ఇక్కడ అబ్బాయి దొరికితే ఖుషి.. తమ్ముడూ.. హే తమ్ముడూ ఎక్కడున్నాడు ఆ కాటమరాయుడు? తమ్ముడూ.. హే తమ్ముడూ ఆ అజ్ఞాతవాసిని వెదికి పట్టుకో.. నేడుపులి పంజాకైనా దొరకని గబ్బర్ సింగ్ వాడూ సర్దార్ గబ్బర్ సింగ్ వాడూ..బెదిరిస్తే వస్తాడా.. నెవ్వర్.. హీ హీజ్ గుడుంబా.. శంకర్ పెరిగి పోతోందిక్కడ.. ఫీవర్.. కొట్టుకో.. కొట్టుకో.. తీన్ మార్. మా బంగా



రానికి నీపై తొలిప్రేమ పుట్టింది బ్రో.. ఈ వకీలు సాబే తన లైఫ్‌లోన జానీ అంటోంది బ్రో. ఈ బాలుని.. ఈ బద్రిని.. ఈ భీమ్లా నాయక్‌ని గోపాల గోపాల మాంగళ్య మంత్రాల అన్నవరంలో పెళ్లాడు.. మంత్రాల జల్సాల వేదికకి సుస్వాగతం.. ఆ సునామికి సుస్వాగతం. ఇది అరాచకం.. ఇది అరాచకం రాం బాబూ.. నువ్వు రెడీ అయిపో.. నీ కెమెరాతో.. నువ్వు రెడీ అయిపో ఆ గంగతో.. ఇకరెచ్చిపో..వస్తున్నాడొస్తున్నా దొస్తున్నా డహో.. వచ్చేశాడొచ్చేశాడోచ్చేశాహో.. ఎవ్వడూ.. హరి హర వీర మల్లు..!


### సీక్వెల్ ఆశలు సజీవం

ఈ సినిమా సీక్వెల్‌ను ఉద్దేశించి పవన్ చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. హరిహర వీరమల్లు మొదటి భాగం చాలా బాగా వచ్చిందని. సినిమాలో మంచి మెసేజ్ ఉంటుందని, చరిత్రని కళ్ళకు కట్టినట్టు చూపించడానికి నిర్మాత ఏ.ఎం.రత్నం ముందుకొచ్చారని. 2వ భాగాన్ని కూడా జనాల ముందుకు తీసుకొచ్చే ప్రయత్నం ఆయన చేస్తున్నారని పవన్ అన్నారు.

## బుల్లితెర రాకుమారి



యాంకర్ శ్రీముఖి ఆరెంజ్ లెహంగాలో రాకుమారిలా ముస్తాబైన లేటెస్ట్ ఫొటో షూట్ సోషల్ మీడియాలో అందరి దృష్టిని ఆకర్షించింది. బుల్లితెర బ్యూటీ యాంకర్ శ్రీముఖి ప్రస్తుతం చేతి నిండా షోలు, ఈవెంట్లతో కెరీర్‌ని సక్సెస్ ఫుల్‌గా లీడ్ చేస్తోంది. ఓ వైపు షోలు ఈవెంట్లతో బిజీగా ఉన్నప్పటికీ తన యూట్యూబ్ ఛానెల్, ఇన్‌స్టాగ్రామ్‌లోనూ ఫుల్ యాక్టీవ్ కనిపిస్తుంది. వ్లాగ్స్, రీల్స్, లేటెస్ట్ ఫొటోషూట్లత్ ఎప్పటికప్పుడు ఫ్యాన్స్‌ని ఆకట్టుకుంటూ ఉంటుంది ఈ ముద్దుగుమ్మ. తాజాగా ఆరెంజ్ లెహంగాలో రాకుమారిలా ముస్తాబైన శ్రీముఖి అందాలు సోషల్ మీడియాలో అందరి దృష్టిని ఆకర్షించాయి. ఈ ఫొటోలపై అభిమానులతో సహ బుల్లితెర నటులు లైకుల వర్షం కురిపిస్తున్నారు. సూపర్, బ్యూటిఫుల్ అంటూ కామెంట్లు పెడుతున్నారు. ప్రస్తుతం శ్రీముఖి స్టార్ మా ఛానెల్‌లో ఆదివారం విత్ స్టార్ మా పరివారం, కిర్రాక్ బాయ్స్ కిలాడీ గర్ల్స్ షోలు హోస్ట్ చేస్తుంది. వీటితో ప్రీ రిలీజ్ ఈవెంట్స్, స్పెషల్ ఈవెంట్స్‌తో బిజీగా ఉంటోంది. షోలు, హోస్టింగ్ మాత్రమే కాదు నటిగా కూడా తన టాలెంట్ ప్రూవ్ చేసుకుంది శ్రీముఖి. జులాయి, నేను శైలజ, భోళా శంకర్ వంటి సినిమాల్లో స్టార్ హీరోలతో నటించే అవకాశం దక్కించుకుంది. శ్రీముఖి పటాస్ కామెడీ షోతో ప్రేక్షకులకు బాగా దగ్గరైంది. ఆ తర్వాత బిగ్ బాస్ సీజన్ 3 రన్నరప్ మరింత పాపులారిటీ తెచ్చుకుంది. శ్రీముఖి డ్రామా జూనియర్స్, సరిగమపా, అదుర్స్ వంటి పాపులర్ షోస్ హోస్ట్ చేసింది.



## వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్



పవన్ కళ్యాణ్ డైరెక్టర్ హరీష్ శంకర్ కాంబోలో రాబోతున్న ఉస్తాద్ భగత్ సింగ్ మూవీలో శ్రీలీలతో పాటు రాశీ ఖన్నా కూడా మరో ఫీమేల్ లీడ్‌గా కనిపించబోతున్నారని గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పుడీ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు మేకర్స్. ఉస్తాద్ భగత్ సింగ్‌లో రాశీ పాత్రను పరిచయం చేస్తూ ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల చేశారు. ఇందులో రాశీ శ్లోక అనే పాత్రలో కనిపించబోతున్నట్లు తెలిపారు. పోస్టర్ లో రాశీ మెడలో కెమెరా వేసుకొని స్టైలిష్ గా కనిపించింది. చూస్తుంటే.. సినిమాలో రాశీ ఓ వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్ అన్నట్లుగా అనిపిస్తోంది.

ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇటీవలే హైదరాబాద్ లో కొత్త షెడ్యూల్ ప్రారంభించారు.

మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవి శంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రాక్ స్టార్ డీఎస్పీ సంగీతం అందిస్తున్నారు. పవన్ ఫ్యాన్స్‌ని అలరించే మాస్ అంశాలు, ఎలివేషన్స్, విజిల్ మార్క్ సన్నివేశాలు ఈ సినిమాలో పుష్కలంగా ఉంటాయని తెలుస్తోంది.

అంతేగాదు కథ, కథనం పాత్రలు అన్నీ కొత్తగా ఉంటాయని, పవన్ ని ఇప్పటివరకు చూడని ఒక డిఫరెంట్ యాంగిల్‌లో చూడబోతున్నారని హరీష్ శంకర్ తెలిపారు.



## 25 వసంతాల వేళ..

జూనియర్ ఎన్టీఆర్, హృతిక్ రోషన్ ఇద్దరూ సినీ పరిశ్రమలో అడుగుపెట్టి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్నారు. జులై 25న ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వార్ 2 ట్రైలర్ విడుదల చేయాలని నిర్ణయించినట్లు మేకర్స్ ప్రకటించారు. మరోవైపు ఈ చిత్ర తెలుగు ప్రీరిలీజ్ ఈవెంట్‌ను విజయవాడలో ఘనంగా నిర్వహిస్తారని.. దీని కోసం ఎన్టీఆర్ స్వయంగా బాధ్యతలు తీసుకున్నాడని.. ఇక ఈ ఈవెంట్ కోసం హృతిక్ రోషన్ కూడా వస్తాడని సినీ సర్కిల్స్‌లో టాక్ వినిపిస్తోంది. ఈ గ్రాండ్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఆగస్టు రెండో వారంలో నిర్వహించేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారని సమాచారం. అయితే, దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇక ఈ సినిమాలో కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తుండగా ఈ చిత్రాన్ని ఆగస్టు 14న గ్రాండ్ రిలీజ్ చేసేందుకు మేకర్స్ సన్నాహాలుచేస్తున్నారు. 2019 లో బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించిన వార్ సీక్వెల్‌గా వార్ 2 రూపొందించారు. అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో హృతిక్ కబీర్ పాత్రలో తిరిగి వస్తుండగా.. ఎన్టీఆర్ మరో కీలక పాత్రలో కనిపించబోతున్నారు. ఇందులో బాలీవుడ్ నటి కియారా అద్వానీ ఫీమేల్ లీడ్‌గా నటించింది. జూనియర్ ఎన్టీఆర్ బాలీవుడ్ ఎంట్రీ ఇవ్వబోతున్న ఈ సినిమాను తెలుగు, తమిళ్, హిందీ, కన్నడ భాషల్లో ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు.

## పరాశక్తికి రానా కీలకం?

తమిళ స్టార్ హీరో శివ కార్తికేయన్ హీరోగా నటిస్తన్న పరాశక్తి లేటెస్ట్ షెడ్యూల్‌ను తమిళనాడులోని కోయంబత్తూరు, పొల్లాచిలో నిర్వహిస్తున్నారు. హీరో శివ కార్తికేయన్, హీరోయిన్ శ్రీలీల..లపై కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. ఈ షెడ్యూల్‌లో హీరో రానా కూడా పాల్గొన్నట్టు తెలుస్తోంది. రానాకి సంబంధించిన ఓ వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఇందులో మీసాలు పెంచి కనిపిస్తున్నాడు రానా. దాదాపు శివ కార్తికేయన్ లుక్ కూడా ఇలానే ఉంది. దీంతో ఈ సినిమాలో టాలీవుడ్ హీరో రానా కూడా కీలక పాత్ర పోషించనున్నారన్న వార్తలు వస్తున్నాయి. దీనిపై టీం అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. గురు ఆకాశం నీ హద్దురా వంటి సూపర్ హిట్ సినిమాలు అందించిన సుధా కొంగర ఈ చిత్రానికి దర్శకుడు. జయం రవి అలియాస్ రవి మోహన్ ఈ సినిమాలో విలన్‌గా నటిస్తుండగా శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది.



మరో తమిళ హీరో అథర్వ మురళి కూడా కీలక పాత్ర పోషిస్తున్నాడు. డాన్ పిక్చర్స్ బ్యానర్‌పై తిరుచిరాపల్లి, ఆకాష్ భాస్కరన్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే చాలా భాగం షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ సినిమా.. సెప్టెంబర్ 5కి రిలీజ్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.



## వింత జంతువుల నుంచి ప్రతిఘటన

చాలా గ్యాప్ తర్వాత హాలీవుడ్ నుంచి ఓ ప్రిడేటర్ చిత్రం ప్రిడేటర్ బ్యాడ్ ల్యాండ్స్ ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది. గతంలో ప్రే, 10 కల్వర్ ఫీల్డ్ వంటి విజయవంతమైన చిత్రాలను రూపొందించిన డాన్ ట్రాచ్టెన్‌బర్గ్ ఈ సినిమాకు దర్శకత్వం వహించగా 20 సెంచరీ స్టూడియోస్ నిర్మించింది. ఎల్లే ఫానింగ్, డిమిత్రియస్ షుస్టర్కో లోమాతంగి లీడ్ రోల్స్‌లో నటించారు. నవంబర్ 7న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ తాజాగా ఈ మూవీ ట్రైలర్ విడుదల చేశారు.

ఇక.. ఈ ట్రైలర్ విషయానికి వస్తే చూసే ప్రతిఒక్కరికి గూస్‌బంప్స్ వచ్చేలా ఉంది. ఇప్పటివరకు ఈ ప్రెడేటర్ సిరీస్ ఫ్రాంఛైజీలో ఆరు చిత్రాలు రాగా ఇది ఎడవ చిత్రం. అంతేగాక ఈ ఆరు చిత్రాలలో ప్రతీసారి మనుషులతోనే పోరాడిన ప్రెడేటర్..

ఈ సినిమాలో మాత్రం కథ భిన్నంగా ఉండనుంది. అనుకోకుండా ఓ గ్రహం పైకి వచ్చిన ప్రెడేటర్‌కు అక్కడి వింత, భయంకరమైన జంతువుల నుంచి ప్రతిఘటన ఎదురవుతుంది.

అంతేగాక అక్కడే ఉండే రోబోట్స్, హై లెవల్ టెక్నాలజీని ఉపయోగించే మనుషులతోనూ పోరాడాల్సిన పరిస్థితి వస్తుంది. ఈ పరిస్థితుల్లో మొండెం వరకు మాత్రమే ఉండే ఓ యువతి ఆ ప్రెడేటర్‌కు సాయం చేస్తుంది. ఈ క్రమంలో వారు అక్కడి నుంచి సురక్షితంగా బయట పడ్డారా లేదా, అక్కడి జంతువుల, రోబోట్స్‌ను ఎలా ఎదుర్కొన్నారనే స్టోరీతో ప్రెడేటర్ బ్యాడ్ ల్యాండ్స్ సినిమా ఉండనుంది.

ఈ నేపథ్యంలో.. తాజాగా విడుదల చేసిన ట్రైలర్‌ను చూస్తే ఇప్పటివరకు వచ్చిన చాలా హాలీవుడ్ సినిమాలను మించిన విజువల్స్, గ్రాఫిక్స్‌ను తలదన్నేలా ఉన్నాయి. ముఖ్యంగా యానిమల్స్ అయితే నెవర్ భిఫోర్ అనేలా ఉన్నాయి. ఒక్కసారి ట్రైలర్

## గుర్రం పాపిరెడ్డికి స్పెషల్ అట్రాక్షన్

నరేష్ అగస్త్య, ఫరియా అబ్దుల్లా జంటగా నటిస్తున్న సినిమా గుర్రం పాపిరెడ్డి. ఈ చిత్రాన్ని డా. సంధ్య గోలీ సమర్పణలో ప్రొడ్యూసర్స్ వేను సడ్డి, అమర్ బురా, జయకాంత్ (బాబీ) నిర్మిస్తున్నారు. డార్క్ కామెడీ కథతో ఇప్పటి వరకు మనం తెరపై చూడని కాన్సెప్ట్‌తో దర్శకుడు మురళీ మనోహర్ రూపొందిస్తున్నారు. త్వరలో గుర్రం పాపిరెడ్డి సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది. ఈ సినిమా నుంచి ప్రముఖ నటుడు యోగిబాబుకు జన్మదిన శుభాకాంక్షలతో స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ చిత్రంలో యోగిబాబు ఉడ్రాజు అనే పాత్రలో సందడి చేయబోతున్నారు. ఆయన పర్ఫార్మెన్స్ ఈ చిత్రానికి అదనపు ఆకర్షణగా నిలుస్తుందని మేకర్స్ చెబుతున్నారు. పర్ఫెక్ట్ డార్క్ కామెడీ మూవీగా గుర్రం పాపిరెడ్డి సినిమా రూపొందుతోంది. ఈ చిత్రంలో డిఫరెంట్‌గా డిజైన్ చేసిన క్యారెక్టర్స్‌ను హైదరాబాద్ సిటీ బ్యాక్ డ్రాప్‌లో కాంటెంపరరీగా, స్టైలిష్‌గా ప్రెజెంట్ చేస్తున్నారు దర్శకుడు మురళీ మనోహర్. నటీనటులు నరేష్ అగస్త్య, ఫరియా అబ్దుల్లా, బ్రహ్మానందం, యోగి బాబు, తదితరులున్నారు.



## వాళ్లు నన్ను అలా పిలవమనేవాళ్లు

అందాల హాట్ యాంకర్ అనసూయ గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. జబర్దస్త్ ద్వారా గుర్తింపు తెచ్చుకున్న అనసూయ సినిమాల్లో కూడా బిజీ అయ్యింది. ఇక అనసూయ కెరీర్ లో బిగ్గెస్ట్ హిట్ అంటే రంగస్థలమే. రామ్ చరణ్, సమంత జంటగా సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో రంగమత్త పాత్రలో అనసూయ నటనకు ఫ్యాన్స్ ఫిదా అయ్యారు. ఈ సినిమా హిట్ తరువాతనే టాలీవుడ్ అనసూయ బిజీగా మారింది. తాజాగా ఒక ఇంటర్వ్యూలో రంగమత్త పాత్ర తనకు ఎలా వచ్చిందో అనసూయ చెప్పుకొచ్చింది. ఈ పాత్ర కోసం చాలామందిని ఆడిషన్ చేశారని, ఆడిషన్ జరిగిన 3 నెలల తరువాత తనను ఫైనల్ చేసినట్లు తెలిపింది. రంగస్థలంలో నన్ను సెలక్ట్ చేసే సమయానికి సుకుమార్ సార్.. నేను నటించిన క్షణం సినిమా కూడా చూడలేదు. సుక్కు సార్ తో పాటు ఆ సినిమాకు ముగ్గురు రైటర్స్ పనిచేశారు. ఇప్పుడు పెద్ది సినిమాకు డైరెక్షన్ చేస్తున్న బుచ్చిబాబు .. అప్పుడు రంగస్థలంకు ఒక రైటర్‌గా పనిచేశాడు. వారితో పాటు కాశీ, శ్రీనివాస్ అని ఉండేవారు. వారు ముగ్గురు నాచేత మాయ్యా అని పిలిపించుకొనేవారు. బుచ్చి మాయ్యా.. కాశీ మాయ్యా.. శ్రీనివాస్ మాయ్యా.. వాళ్ల ముగ్గురు చాలామందిని ఆడిషన్ చేశారు. కనీసం ఒక 20 మందిని ఆడిషన్ చేశారు. చిన్నవాళ్లు.. పెద్దవారు చాలామంది ఉన్నారు. ఆ తరువాత నాకు ఆడిషన్ కు రమ్మని కాల్ వచ్చింది. నేను వెళ్లి వచ్చిన మూడు నెలల తరువాత ఒకే అని చెప్పారు. అప్పటికీ ఆశలు వదిలేసుకున్నా.. నన్నెందుకు తీసుకుంటారులే అనుకున్నా... తరువాత షెడ్యూల్ ఇది అని చెప్పారు.



## మెగాఫోన్ అందుకున్న జోషీ

లెజెండరీ డైరెక్టర్ జోషీ ఓ హై-ఒక్టేన్ యాక్షన్ ఎంటర్టైనర్‌కి మెగాఫోన్ పట్టేందుకు సిద్ధం అయ్యారు. ఉన్ని ముకుందన్ ఫిలింస్ ఐన్సిన్ మీడియా బ్యానర్లపై ఈ సినిమా రాబోతోంది. జోషీ తన పుట్టినరోజు వేళ ఈ ప్రాజెక్ట్‌ను ప్రకటించారు. ఆయన డైరెక్షన్‌లో వచ్చిన బ్లాక్‌బస్టర్లు తర తరాలకు స్ఫూర్తిగా నిలిచాయి. ఇప్పుడు ఆ అనుభవంతో, ఈ తరం స్టోరీ టెల్లింగ్ పవర్‌తో, ఒక భారీ యాక్షన్ మూవీ తీసేందుకు రెడీ అవుతున్నారు. నేషనల్ అవార్డు గెలుచుకున్న మెప్పడియాన్ తర్వాత వంద కోట్ల గ్రాస్ కలెక్షన్‌తో దూసుకెళ్లిన మార్కో వంటి సినిమాలతో గేలీనీ స్టాండర్డ్‌ను నెక్స్ట్ లెవల్‌కి తీసుకెళ్లింది. ఇప్పుడు జోషీ లాంటి మాస్టర్ డైరెక్టర్‌తో చేతులు కలపడంతో భారీ అంచనాలు నెలకొన్నాయి. అభిలాష్ ఎన్. చంద్రన్ ఈ సినిమాకి కథ స్క్రీన్‌ప్లే అందిస్తున్నాడు. పొరించు మరిఅమ్ జోస్ కింగ్ ఆఫ్ కొథా వంటి సినిమాలకు రాసిన ఈయన ఎమోషన్ డెప్త్ ఉన్న క్యారెక్టర్‌లు రాయడంలో మంచి పేరు తెచ్చుకున్నారు. ఈ సినిమా కూడా యాక్షన్‌తో పాటు బలమైన భావోద్వేగాలుతో ఉండబోతోంది. హీరోగా ఉన్ని ముకుందన్ తన కెరీర్‌లో ఎప్పుడూ చూడని లుక్‌లో, మాస్ యాక్షన్ అవతారంలో కనిపించబోతున్నాడు. ఈ సినిమా నిర్మాణంలో భాగమైన ఐన్స్టిన్ మీడియా ఇటీవలే ఆంటోనీ, పురుష ప్రేతం వంటి యూనిక్ సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. డిఫరెంట్ కాన్సెప్ట్స్, క్వాలిటీ కంటెంట్‌కి పేరు తెచ్చుకున్న ఈ బ్యానర్ కూడా ఈ సినిమాతో సత్తా చాటబోతోంది.



## వరల్డ్ స్క్వాష్ ఛాంపియన్‌షిప్ తొలి రౌండ్‌లో మహిళా ప్లేయర్స్ విక్టరీ

**న్యూఢిల్లీ:** ప్రపంచ జూనియర్ స్క్వాష్ ఛాంపియన్‌షిప్-2025 ప్రారంభ రోజున భారతీయులు అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. ఆరుగురు భారత మహిళా క్రీడాకారిణులలో ఐదుగురు తమ తొలి రౌండ్ మ్యాచ్‌లను గెలిచారు. ఈజిప్టులోని కైరోలో జరిగిన వ్యక్తిగత స్క్వాష్‌లో భారత స్క్వాష్ క్రీడాకారులు విజయాలతో ఆరంభించారు. అండర్ 19 ఆసియా బాలికల స్క్వాష్ ఛాంపియన్ అనాహత్ సింగ్ మొదటి రౌండ్‌లో బై పొందగా, అండర్ 17 ఆసియా జూనియర్ స్క్వాష్ ఛాంపియన్‌షిప్ కాంస్య పతక విజేత అనికా దుబే పోలాండ్‌కు చెందిన తోలా ఒట్రాజ్సెక్‌ను 3-1 (9-11, 11-7, 11-9, 11-3) తేడాతో ఓడించింది. రుద్ర సింగ్, నవ్య సుందరరాజన్, మరియు ఆరాధ్య పోర్వాల్ తమ ప్రత్యర్థులపై ఏకపక్ష విజయాలు సాధించారు. రుద్ర దక్షిణాఫ్రికాకు చెందిన చాంటే లెప్పన్‌ను 3-0 (11-6, 11-3, 11-3) తేడాతో ఓడించగా, నవ్య దక్షిణాఫ్రికాకు చెందిన డెనే వాన్ జైల్‌ను 3-0 (11-5, 11-8, 11-3) తేడాతో ఓడించింది. ఆరా ధ్య పోర్వాల్ దక్షిణాఫ్రికాకు చెందిన మకైలా నాయుడును 3-0 (11-3, 11-3, 11-4) తేడాతో ఓడిం చింది. మరో వైపు ఉన్నతి త్రిపాఠి ఏకైక భారతీయురాలు, పోలాండ్‌కు చెందిన నటాలియా మియర్జె జ్యూస్కా చేతిలో 0-3 (11-13, 8-11, 9-11) తేడాతో ఓడిపోయింది. కాగా పురుషులలో అరిహంత్ కెఎస్, శివన్ అగర్వాల్ వారివారి మొదటిరౌండ్ మ్యాచ్‌లను గెలిచారు. అరిహంత్ జర్మనీకిచెందిన రూఫస్ గెబార్ట్‌ను 3-0 (11-2, 11-4, 11-5) తేడాతో ఓడించగా, శివన్ ఐర్లాండ్‌కు చెందిన ఫ్రాంక్ ఓ ఫ్లిన్‌ను 3-0 (11-3, 11-3, 11-8) తేడాతో ఓడించాడు. అయితే, కరణ్ యాదవ్ ఈజిప్ట్‌కు చెందిన ఇయాద్ దౌద్ చేతిలో 3-0 (3-11, 4-11, 5-11) తేడాతో ఓడిపోయి టోర్నమెంట్ నుంచి నిష్క్రమించాడు.






## వరల్డ్ యూనివర్సిటీ గేమ్స్‌లో.. నిరాశతో ముగిసిన భారత్ ప్రచారం

### పరుగులో గురిందర్‌వీర్, మణికంఠ ఓటమి

**న్యూఢిల్లీ:** వరల్డ్ యూనివర్సిటీ గేమ్స్-2025లో స్ప్రింటర్లు మణికంఠ, గురిందర్వీర్ ఆకట్టుకోలేకపోయారు. పురుషుల 100 మీటర్ల పరుగులో మణికంఠ హోబ్లీధర్ మరియు గురిందర్‌వీర్ సింగ్ సెమీస్‌కు చేరుకోలేకపోయారు. వరల్డ్ యూనివర్సిటీ గేమ్స్ 2025లో పురుషుల 100 మీటర్ల ఈవెంట్‌లో భారతదేశం యొక్క ప్రచారం నిరాశతో ముగిసింది, దేశంలోని ప్రముఖ స్ప్రింటర్లలో ఇద్దరు గురిందర్‌వీర్ సింగ్, మణికంఠ హోబ్లీదార్ ఇద్దరూ సెమీఫైనల్స్‌కు అర్హత సాధించడంలో విఫలమయ్యారు. హీట్ 7లో, గురిందర్‌వీర్ సింగ్ నిరాశపరిచే 11.00 సెకన్లు పూర్తి చేసి, నాల్గవ స్థానంలో నిలిచాడు మరియు ఆటోమేటిక్ అర్హత స్థానాలకు వెలుపల ఉన్నాడు. ఈ సంవత్సరం ప్రారంభంలో ఇండియన్ గ్రాండ్ ప్రిక్స్‌లో 10.20 సెకన్లు పూర్తి చేసి వార్తల్లో నిలిచిన ఈ పంజాబ్ స్ప్రింటర్, ప్రారంభం నుంచే లయ తప్పి ఎప్పుడూ తన గరిష్ట వేగాన్ని అందుకోలేకపోయాడు. ఇటీవలి సంవత్సరాలలో భారతదేశపు అగ్రశ్రేణి స్ప్రింటర్లలో స్థిరంగా స్థానం సంపాదించిన 100 మీటర్ల స్పెషలిస్ట్ ఫామ్‌లో ఇది ఆశ్చర్యకరమైన క్షీణత. అతను రౌండ్ 1 లో పాల్గొన్న వారిలో మొత్తం 40వ స్థానంలో నిలిచాడు. ఇంతలో, 10.23 సెకన్ల మార్కుతో మాజీ జాతీయ రికార్డు హోల్డర్ అయిన మణికంఠ హోబ్లీదార్, హీట్ 8లో మరింత పోటీతత్వంతో కూడినా కాని నిరాశపరిచే పరుగును అందించాడు, 10.74 సెకన్ల సమయంతో మూడవ స్థానంలో నిలిచాడు. ప్రతి హీట్‌లో మొదటి ఇద్దరు ఫినిషర్లు, మొత్తం మీద అత్యంత వేగంగా చేరే తదుపరి ఎనిమిది మందితో పాటు, సెమీఫైనల్‌కు చేరుకుంటాయి. అయితే మణికంఠ సమయం వేగంగా కటాఫ్‌ను చేరుకోలేక పోవడంతో పోటీ నుండి నిష్క్రమించాడు. అతను ఫీల్డ్‌లో మొత్తం 26వ స్థానంలో నిలిచాడు.






## వాషింగ్టన్ డబుల్స్ ఓపెనర్‌లో.. వీనస్ విలియమ్స్ విజయం

**న్యూఢిల్లీ:** ఏడుసార్లు గ్రాండ్ స్లామ్ ఛాంపియన్ వీనస్ విలియమ్స్ 16 నెలల్లో తన తొలి ప్రొఫెషనల్ టెన్నిస్ మ్యాచ్‌లో విజయం సాధించింది. హైలీ బాప్టిస్ట్‌తో కలిసి దీది ఓపెన్ మొదటి రౌండ్‌లో తోటి డబుల్స్ వైల్డ్ కార్డ్‌లు యూజీని బౌచర్డ్ మరియు క్లెర్వీ న్గౌనౌలను ఓడించింది. 3-1 తేడాతో వెనుకబడి, బ్రేక్ పాయింట్‌ను ఎదుర్కొన్న వీనస్ మరియు బాప్టిస్ట్ గత 12 ఆటలలో 11 ఆటలను గెలుచుకుని పుంజుకున్నారు. 2022లో మొదటి రౌండ్‌లో ఓటమి తర్వాత, వీనస్ దీది ఈవెంట్‌లో ఇది రెండవసారి. టోర్నమెంట్ కోసం వైల్డ్‌కార్డ్‌ను అంగీకరించిన 45 ఏళ్ల మాజీ ప్రపంచ నంబర్ వన్, మార్చి 2024లో మయామి ఓపెన్ తర్వాత పోటీ పడలేదు. చివరిగా ఆగస్టు 2023లో సిన్సినాటి ఓపెన్‌లో గెలిచింది. కాగా విలియమ్స్ సోదరీమణులు చాలా సంవత్సరాలుగా క్రీడలో ఆధిపత్యం చెలాయించడంతో, ర్యాంకింగ్ లేని వీనస్, మహిళల డబుల్స్‌లో సెరెనాతో కలిసి 14 ప్రధాన టైటిళ్లను గెలుచుకుంది. కాగా సింగిల్స్ పోటీలోని మొదటి రౌండ్‌లో ఆమె మరో అమెరికన్ పేటన్ స్టెర్న్స్‌తో తలపడనుంది. ఇక వాషింగ్టన్‌లో జరుగుతున్న పురుషుల సింగిల్స్‌లో బ్రిటన్‌కు చెందిన డాన్ ఎవాన్స్ మరియు కామెరాన్ నోరీ రెండో రౌండ్‌కు చేరుకున్నారు. 2023లో వాషింగ్టన్ టైటిల్ గెలుచుకున్న ఎవాన్స్, జిజౌ బెర్గ్స్‌పై 36, 64, 63 తేడాతో కఠినమైన విజయాన్ని సాధించాడు. 35 ఏళ్ల వైల్డ్ కార్డ్ తదుపరి 13వ సీడ్ అమెరికన్ అలెక్స్ మైఖేల్‌సెన్‌తో తలపడనుంది. అలాగే నోరీ బ్రిటిష్ క్వాలిఫైయర్ బిల్లీ హారిస్‌ను 63 76 (74) తేడాతో ఓడించాడు మరియు రెండవ రౌండ్‌లో ఫ్రెంచ్ ఓపెన్ సెమీ ఫైనలిస్ట్ మరియు ఇటలీకి చెందిన రెండవ సీడ్ లోరెంజో ముసెట్టిని ఎదుర్కొంటాడు.

# నేడు బిగ్ ఫైట్

## భారత్‌కు డూ ఆర్ డై మ్యాచ్.. సిరీస్ కైవసం కోసం ఇంగ్లండ్




**న్యూఢిల్లీ:** ఇంగ్లాండ్‌తో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో మూడు మ్యాచ్‌లు ముగిసే సమయానికి భారత్ ప్రస్తుతం 1-2 తేడాతో వెనుకబడి ఉంది. ఈ నెల 23 నుంచి మాంచెస్టర్ వేదికగా ఓల్డ్ ట్రాఫోర్డ్ మైదానంలో నాలుగో టెస్టు మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ టీమిండియాకు డూ ఆర్ డై మ్యాచ్ కానుంది. ఇందులో గెలిచి సిరీస్‌ను 2-2తో సమం చేయాలని భారత్ భావిస్తోంది. ఈ మ్యాచ్‌లో ఓడినా లేదా డ్రా చేసుకున్నా, సిరీస్‌ను గెలిచే అవకాశం భారత్‌కు ఉండదు. ఈ నాలుగో కీలక టెస్టు మ్యాచ్‌లో ఇంగ్లాండ్ ఒక్క మార్పుతో బరిలోకి దిగుతోంది. టెస్టు కోసం ఇంగ్లాండ్ జట్టు తమ ప్లేయింగ్ 11ను ప్రకటించింది. గాయంతో సిరీస్ నుంచి తప్పుకున్న ఆఫ్ స్పిన్నర్ షోయబ్ బషీర్ స్థానంలో లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ లియమ్ డాసన్‌కు అవకాశం లభించింది. ఇంగ్లాండ్‌కు ఇది కీలకమైన టెస్టు కావడంతో అనుభవజ్ఞులైన ఆటగాళ్లకు అవకాశం ఇచ్చారు. దీంతో దాదాపు 8 ఏళ్ల తర్వాత డాసన్ టెస్టు జట్టులోకి వచ్చాడు. షోయబ్ బషీర్ గాయంతో దూరం కావడంతో డాసన్‌కు ఇంగ్లాండ్ జట్టు నుంచి పిలుపు వచ్చింది. లార్డ్స్ టెస్టు మూడో రోజు షోయబ్ బషీర్‌కు గాయం అయింది. రవీంద్ర జడేజా కొట్టిన హిట్టింగ్ డ్రైవ్‌ను అడ్డుకోవడానికి ప్రయత్నించిన సమయంలో అతని ఎడమ చేయి చిటికన వేలికి గాయం అయింది. భారత జట్టు విషయానికి వస్తే పేస్ బౌలింగ్ విభాగంలో గాయాల వల్ల సవాళ్లను ఎదుర్కొంటోంది. ఆకాష్ దీప్ ఇంకా గాయాల నుంచి కోలుకోలేదు. అర్ష్‌దీప్ సింగ్ చేతి గాయంతో టెస్టు మ్యాచ్‌కు దూరమయ్యాడు. అతను చివరి మ్యాచ్ కు కూడా అందుబాటులో ఉండే అవకాశం లేదని సమాచారం. జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, శార్దూల్ ఠాకూర్, ప్రసిద్ధ్ కృష్ణ, అన్షుల్ కంబోజ్ మాత్రమే ప్రస్తుతం భారత పేస్ బౌలింగ్ విభాగంలో ఫిట్ గా ఉన్నారు. 24 ఏళ్ల అన్షుల్ కంబోజ్‌ను రిజర్వ్‌గా జట్టులోకి తీసుకున్నారు. అతని లైన్‌లెంగ్త్ బౌలింగ్, క్రమశిక్షణ గౌతమ్ గంభీర్, అజిత్ అగార్కర్ సహా కోచింగ్ సిబ్బందిని మెప్పించడంతో జట్టులోకి వచ్చాడు. ఇక భారత వికెట్ కీపర్ రిషబ్ పంత్ కు గత మ్యాచ్ లో చేతికి గాయం అయింది. భారత ఇన్నింగ్స్ సమయంలో పంత్ బ్యాటింగ్ చేయడానికి వచ్చారు. ప్రస్తుతం గాయం తగ్గడంతో తిరిగి కీపింగ్ బాధ్యతలు చేపట్టనున్నాడు. ప్రాక్టీస్ సెషన్‌లో స్వల్పంగా అసౌకర్యంగా ఉన్నా, అతను కీపింగ్ చేస్తూ కనిపించాడు. ఇది భారత జట్టుకు పెద్ద బలంగా మారనుంది. అయితే ఆకాష్ దీప్ గాయం మరోసారి తీవ్రతరం కావడంతో అతను ఆడటం కష్టమేనని సమాచారం.

## చైనా ఓపెన్‌లో వటనాబేను ఓడించిన ప్రణయ్




**న్యూఢిల్లీ:** చైనా ఓపెన్ 2025, ఓపెనర్‌లో వటనాబేను హెచ్‌ఎస్ ప్రణయ్ ఓడించాడు. ప్రపంచ 18వ ర్యాంక్‌లో ఉన్న ఆటగాడిని ఓడించడానికి 5 మ్యాచ్ పాయింట్లను ప్రణయ్ ఆదా చేశాడు. మంగళవారం జరిగిన చైనా ఓపెన్ తొలి రౌండ్‌లో భారత అనుభవజ్ఞుడు ప్రణయ్ అద్భుతమైన పునరాగమనం చేశాడు. ప్రపంచ 35వ ర్యాంకర్ ప్రణయ్, ఆ సంవత్సరం జరిగిన చివరి సూపర్ 1000 టోర్నమెంట్‌లో 57 నిమిషాల థ్రిల్లర్‌లో ప్రపంచ 18వ ర్యాంకర్ కోకి వటనాబేను 8-21, 21-16, 23-21 తేడాతో ఓడించాడు. ఈ సారి ప్రణయ్ తన ప్రచారాన్ని అస్థిరంగా ప్రారంభించాడు, దీంతో మొదటి గేమ్‌ను 8-21 తేడాతో కోల్పోయాడు. అయితే, అతను తిరిగి పుంజుకుని రెండవ గేమ్‌ను 21-16 తేడాతో కైవసం చేసుకున్నాడు. చివరి సెట్ అత్యంత నాటకీయంగా మారింది. ఒక దశలో 2-11 తేడాతో వెనుకబడిన ప్రణయ్, 5 మ్యాచ్ పాయింట్లను కాపాడుకుని గేమ్‌ను కైవసం చేసుకుని 23-21 ఆధిక్యంతో మ్యాచ్‌ను ముగించాడు. కాగా ప్రపంచ ఛాంపియన్‌షిప్ దగ్గర పడుతున్న తరుణంలో, ప్రణయ్ తన కాంస్య పతక విజేత ప్రదర్శన కోసం ఎదురు చూస్తున్నాడు. డెన్మార్క్‌లో జరిగిన మునుపటి ఎడిషన్‌లో ప్రపంచ నంబర్ 1 విక్టర్ అక్సెల్సెన్‌ను ఓడించి సెమీఫైనల్‌కు చేరుకున్నాడు. ఇక భారత్ మరో ప్లేయర్ లక్ష్యయ్ సేన్ మరోసారి మొదటి రౌండ్ నుండి నిష్క్రమించాడు, ఐదవ సీడ్ లీ షిఫెంగ్ చేతిలో 21-14, 22-24, 11-21 తేడాతో గంటలో ఓడిపోయాడు.

# వాణిజ్యం

## అనిల్ అంబానీని 'ఫ్రాడ్'గా వర్గీకరణ

**న్యూఢిల్లీ, జూలై 22:** భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్‌బీఐ) కీలక నిర్ణయం తీసుకుంది. రిలయన్స్ కమ్యూనికేషన్స్ (ఆర్ కామ్), దాని ప్రమోటర్ డైరెక్టర్ అనిల్ డి. అంబానీలను అధికారికంగా 'ఫ్రాడ్'గా వర్గీకరించినట్లు పార్లమెంట్ తెలిపింది. ఈ నేపథ్యంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ)కు ఫిర్యాదు చేసే ప్రక్రియలో బ్యాంక్ ఉన్నట్టు ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లోక్‌సభకు రాత పూర్వక సమాధానంలో తెలిపారు. భారతీయ రిజర్వు బ్యాంకు (ఆర్బీఐ) నిర్దేశించిన మోసం రిస్క్ మేనేజ్‌మెంట్ మాస్టర్ డైరెక్షన్స్, ఎస్‌బీఐ బోర్డు ఆమోదించిన పాలసీకి అనుగుణంగా జూన్ 13 న ఈ వర్గీకరణ జరిగినట్లు మంత్రి చౌదరి వివరించారు. ఈ వర్గీకరణను బ్యాంక్ జూన్ 24న ఆర్బీఐకి నివేదించింది. ఎస్‌బీఐకి ఆర్‌కామ్ పెద్ద మొత్తంలో బకాయి పడింది. ఇందులో రూ.2,227.64 కోట్ల ఫండ్ బేస్డ్ ప్రిన్సిపల్ బకాయి (ఆగస్టు 26, 2016 నుంచి వడ్డీ, ఇతర ఖర్చులు సహా), రూ.786.52 కోట్ల నాన్ ఫండ్ బేస్డ్ బ్యాంక్ గ్యారెంటీ ఉన్నట్టు మంత్రి తెలిపారు. ఆర్‌కామ్ మొత్తం రుణం మార్చి 2025 నాటికి రూ. 40,400 కోట్లుగా ఉన్నట్టు నివేదించింది. చట్టపరమైన చిక్కులు ఆర్‌కామ్ ప్రస్తుతం 2016 నాటి ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్ (ఐబీసీ) కింద కార్పొరేట్ ఇన్సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రక్రియలో ఉంది. కమిటీ ఆఫ్ క్రెడిటర్స్ రిజల్యూషన్ ప్లాన్‌ను ఆమోదించి, మార్చి 6, 2020న ముంబైలోని నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ) వద్ద దాఖలు చేసినప్పటికీ, దాని ఆమోదం ఇంకా పెండింగ్‌లో ఉంది. ఈ పరిణామాలకు తోడు ఎస్‌బీఐ అనిల్ డి. అంబానీపై వ్యక్తిగత ఇన్సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రక్రియను కూడా ప్రారంభించింది. ఇది ప్రస్తుతం ఎన్‌సీఎల్‌టీ ముంబై వద్ద విచారణలో ఉంది. గతంలో కూడా ఈ మోసం వర్గీకరణకు సంబంధించిన వివాదం తలెత్తింది. నవంబర్ 10, 2020న ఎస్‌బీఐ ఈ ఖాతాను, అనిల్ డి. అంబానీని మోసంగా వర్గీకరించి, జనవరి 5, 2021న సీబీఐకి ఫిర్యాదు చేసింది. అయితే, జనవరి 6, 2021న ఢిల్లీ హైకోర్టు స్టేటస్ కో ఇచ్చింది. అనంతరం, సుప్రీం కోర్టు మార్చి 27, 2023న ఇచ్చిన తీర్పు (స్టేట్ బ్యాంక్‌ఆఫ్ ఇండియా.. ఇతరులువర్సెస్ రాజేష్ అగర్వాల్.. ఇతరులు కేసు) ప్రకారం, రుణగ్రహీతలకు మోసం వర్గీకరణకు ముందు తమ సమర్థనను వినిపించుకునే అవకాశం ఇవ్వాలని స్పష్టం చేసింది. ఈ తీర్పు నేపథ్యంలో, సెప్టెంబర్ 2, 2023న బ్యాంక్ గత మోసం వర్గీకరణను రద్దు చేసింది. అయితే, జులై 15, 2024న ఆర్బీఐ జారీ చేసిన కొత్త సర్క్యులర్ ప్రకారం తిరిగి ప్రక్రియ నిర్వహించి, ఖాతాను మళ్లీ మోసంగా వర్గీకరించింది.




## ఆల్‌టైమ్ గరిష్టానికి ఎటెర్నల్ షేర్లు

**ముంబై, జూలై 22:** జొమాటో, బ్లింకిట్ పేరిట వ్యాపారాలు నిర్వహిస్తున్న ఎటెర్నల్ షేర్లు కొత్త మైలు రాయిని అందుకున్నాయి. త్రైమాసిక ఫలితాల నేపథ్యంలో మంగళవారం కంపెనీ షేర్లు రూ.311 వద్ద ఆల్‌టైమ్ గరిష్టాన్ని తాకాయి. దీంతో కంపెనీ మార్కెట్ విలువ రూ.3 లక్షల కోట్లు దాటింది. నిఫ్టీ 50లో ప్రముఖ కంపెనీలైన విప్రో, టాటా మోటార్స్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, నెస్లే ఇండియా వంటి కంపెనీలను అధిగమించింది. మార్కెట్ ముగిసే సమయానికి ఎన్ఎస్ఇలో ఎటెర్నల్ షేర్లు 10 శాతం లాభంతో రూ.299.75 వద్ద ముగిశాయి. త్రైమాసిక ఫలితాల్లో ఎటెర్నల్ లాభాల్లో 90 శాతం క్షీణత నమోదైంది. కేవలం రూ.25 కోట్ల నికర లాభాన్ని మాత్రమే నమోదు చేసింది. అదే సమయంలో ఆదా యంలో మాత్రం 70 శాతం వృద్ధి నమోదు చేసింది. గతేడాది రూ.4,206 కోట్లుగా ఉన్న ఆదాయం రూ.7,167 కోట్లకు పెరిగింది. దీనికితోడు క్విక్ కామర్స్ విభాగమైన బ్లింకిట్ రాణించ డంతో ఎటెర్నల్‌కు కలిసొచ్చింది. జొమాటో నెట్ ఆర్డర్ వాల్యూను (ఎన్‌వీజు) తొలిసారి బ్లింకిట్ దాటేసింది. గతేడాదితో పోలిస్తే గ్రాస్‌ఆర్డర్ వాల్యూలో 140 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఇది ఇన్వెస్టర్లను మెప్పించింది. త్రైమాసిక ఫలితాల నేపథ్యంలో పలు బ్రోకరేజీ సంస్థలు కూడా ఎటెర్నల్‌కు బై రేటింగ్ ఇచ్చాయి. నొమురా ఎటెర్నల్ టార్గెట్ ప్రైస్‌ను రూ.280 నుంచి రూ.300కు పెంచగా, నువామా ఇన్‌స్టిట్యూషనల్ ఈక్విటీస్ తన టార్గెట్ ప్రైస్‌ను రూ.290 నుంచి రూ.320కి సవరించింది. జెఫ్రీస్ అయితే ఏకంగా ఎటెర్నల్ టార్గెట్ ప్రైస్‌ను రూ.250 నుంచి రూ.400కు పెంచడం గమనార్హం. ఈ కారణంగా ఎటెర్నల్ షేర్లు దూసుకెళ్లాయి. గత 12 నెలల్లో ఎటెర్నల్ షేర్లు 33 శాతం రాణించగా, 2025 లో 7 శాతం మేర పెరిగాయి. మరోవైపు ఫుడ్ డెలివరీ, క్విక్ కామర్స్ విభాగంలో ఉన్న స్విగ్గీ షేర్లు కూడా రాణించాయి. ఎటెర్నల్ ఎఫెక్ట్‌తో 5 శాతానికి పైగా లాభంతో రూ.418 వద్ద ముగిశాయి.



## పేటీఎం నికర లాభం రూ.122.5 కోట్లు

**ముంబై, జూలై 22:** ఏప్రిల్-జూన్ త్రైమాసిక ఫలితాలను మంగళవారం పేటీఎం పేరెంట్ సంస్థ వన్ 97 కమ్యూనికేషన్స్ లిమిటెడ్ విడుదల చేసింది. 2025-06 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో నికర లాభం రూ.122.5 కోట్లుగా ప్రకటించింది. ఈ యేడాది ఈ సంస్థ భారీగా లాభాల్లోకి దూసుకెళ్లింది. గత త్రైమాసికంలో నివేదించబడిన రూ.540కోట్ల నికర నష్టంతో పోలిస్తే ఈ యేడాది భారీగా పెరిగింది. కార్య కలాపాల ద్వారా కంపెనీ ఆదాయం రూ.1,918 కోట్లుగా ఉంది.




## ఎంఅండ్ఎం ఫైనాన్షియల్ సర్వీసెస్ లాభం 3.2% వృద్ధి

**ముంబై, జూలై 22:** మహీంద్రా అండ్‌మహీంద్రా (ఎంఅండ్ఎం) ఫైనాన్షియల్ సర్వీసెస్ 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసిక ఫలితాలను మంగళవారం విడుదల చేసింది. స్టాండ్ ఎలోన్ నికర లాభం రూ.3.2శాతం పెరిగి రూ.530 కోట్లకు చేరుకుంది. గత యేడాది ఇదే కాలంలో ఇది రూ.513 కోట్లుగా ఉంది. ముంబై ప్రధాన కార్యాలయం కలిగిన గ్రామీణ నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ (ఎన్‌బిఎఫ్‌సి) మొత్తం ఆదాయం 18శాతం పెరిగి రూ.4,438 కోట్లకు చేరుకుంది. ఇది గత సంవత్సరం ఇదే కాలంలో రూ.3,760 కోట్లుగా ఉంది. దేశవ్యాప్తంగా 1000 కంటే ఎక్కువ కార్యాలయాలతో భారతదేశంలోని అగ్ర ట్రాక్టర్ ఫైనాన్సర్లలో ఇది ఒకటి.

## ఆరంభంలో లాభాలు..చివరికి ఫ్లాట్‌గా సూచీలు

**ముంబై, జూలై 22:** తొలి త్రైమాసిక ఫలితాల జోష్‌తో ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు, చివరికి ఫ్లాట్‌గా ముగిశాయి. ఎటెర్నల్, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లలో కొనుగోళ్ల మద్దతు సూచీలకు కలిసొచ్చింది. అయితే, అమెరికాతో ట్రేడ్ డీల్‌పై ఇంకా స్పష్టత రాకపోవడం, ట్రంప్ నిర్దేశించిన గడువు ఆగస్టు 1 దగ్గర పడుతుం డడంతో మదుపర్లు అప్రమత్తత పాటించారు. దీంతో సూచీలు స్వల్ప నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ ఉదయం 82,527.43 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 82,200.34) లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 82,110.63 82,538.17 మధ్య కదలాడిన సూచీ.. చివరికి 13.53 పాయింట్ల నష్టంతో 82,186.81 వద్ద ముగిసింది. నిఫ్టీ 29.80 పాయింట్ల నష్టంతో 25,060 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 86.36గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఎటెర్నల్, టైటాన్, బీఈఎల్, మారుతీ సుజుకీ, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. టాటా మోటార్స్, అదానీ పోర్ట్స్, ఎస్‌బీఐ, రిలయన్స్, ఎల్‌అండ్‌టీ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 68.49 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 3,396 డాలర్ల వద్ద కొనసాగింది.




## గూగుల్ 11వేల యూట్యూబ్ ఛానళ్లపై వేటు

**ముంబై, జూలై 22:** వివిధ దేశాలకు సంబం ధించి అసత్య ప్రచారాలను వ్యాప్తి చేస్తున్నా యని ఆరోపిస్తూ గూగుల్ దాదాపు 11వేల యూట్యూబ్ ఛానళ్లను తొలగించింది. వీటిలో చైనా, రష్యాకు చెందిన ఛానళ్ల టాప్ లిస్టులో ఉన్నట్లు వెల్లడించింది. తొలగించిన వాటిలో కేవలం చైనాకు సంబంధించినవే 7,700 యూట్యూబ్ ఛానళ్లు ఉన్నట్లు తెలిపింది. అవి భారత్‌లో పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా పార్టీకి సంబంధించి ప్రచారాలు చేస్తున్నాయని.. ఆ దేశాధ్యక్షుడు జిన్‌పింగ్‌ను ప్రశంసిస్తూ పలు కంటెంట్‌లను పోస్టు చేస్తున్నాయని ఆరోపించింది. రష్యాకు చెందిన 2,000లకు పైగా యూట్యూబ్ ఛానళ్లు, ఇతర వెబ్‌సైట్లను తొలగించి నట్లు గూగుల్ వెల్లడించింది. ఈ ఖాతాల్లో ఉక్రెయిన్, నాటోలను విమర్శిస్తూ.. రష్యాకు మద్దతిచ్చేలా సందేశాలను వ్యాప్తి చేస్తున్నట్లు గుర్తించామని పేర్కొంది. రష్యాలోని పలు సంస్థలకు కూడా ఈ ఛానళ్లతో సంబంధాలు ఉన్నట్లు తెలిపింది. ఇటీవల గూగుల్ 20 యూట్యూబ్ ఛానెల్‌లు, నాలుగు ఖాతాలు, రష్యా ప్రభుత్వ నియంత్రణలో ఉన్న మీడియా సంస్థకు సంబంధించిన ఓ బ్లాగును తొలగించినట్లు వివరించింది. చైనా, రష్యాలతో పాటు ఇరాన్, తుర్కియే, ఇజ్రాయెల్, రొమేనియా, అజర్‌బైజాన్, ఘనాకు చెందిన యూట్యూబ్ ఛానళ్లను కూడా తొలగించినట్లు గూగుల్ తెలిపింది. ఆయా దేశాలకు చెందిన యూట్యూబ్ ఛానళ్లు శాంతిభద్రతలకు విఘాతం కలిగించే.. మత విద్వేషాలు రెచ్చగొట్టేలా అసత్య వార్తలు ప్రసారం చేస్తున్నందువల్ల వాటిని నిలువరించడానికే ఈ చర్యలు తీసుకున్నట్లు పేర్కొంది. 2025 మొదటి త్రైమాసికంలో గూగుల్ 23,000లకు పైగా ఖాతాలను తొలగించింది. మెటా సైతం ఇటీవల దాదాపు 10 మిలియన్ల నకిలీ ప్రొఫైల్‌లను తొలగిస్తున్నట్లు ప్రకటించింది.




## కాల్గేట్-పామోలివ్ లాభం రూ.363.98 కోట్లు

**ముంబై, జూలై 22:** ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో కాల్గేట్-పామోలివ్ లిమిటెడ్ నికర లాభం రూ.363.98 కోట్లకుచేరుకుంది. 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో కార్యకలాపాల ద్వారా కంపెనీ ఆదాయం కూడా 4.4శాతం తగ్గి రూ.1,420.64 కోట్లకు చేరుకుంది. వేగంగా కదిలే వినియోగ వస్తువుల మేజర్ యొక్క కార్యాచరణ లాభం రిపోర్టింగ్ త్రైమాసికంలో రూ.431.95 కోట్లు, ఇది గత సంవత్సరం రూ.489.25 కోట్ల కంటే తక్కువ. 'పట్టణ డిమాండ్ తగ్గడం, పెరిగిన పోటీ తీవ్రత కారణంగా కఠినమైన ఆపరేటింగ్ పరిస్థితుల నుంచి నిరంతర ఎదురుదెబ్బలను మా తొలి త్రైమాసిక ఫలితాలను ప్రతి బింబిస్తాయి. ప్రస్తుత త్రైమాసిక పనితీరు మునుపటి సంవత్సరం కంటే అధిక బేస్ సైకిల్ ద్వారా కూడా ప్రభావిత మవుతుంది' అని మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ప్రభా నరసింహన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుత సవాళ్లను అధిగమించాలని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండవ భాగంలో క్రమంగా కోలుకోవాలని ఆశిస్తున్నట్లు యాజమాన్యం తెలిపింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.